8853

3

ఆంధ్ర - రత్నావళీ నాటిక

[శ్రీహర్షరచితమునకు ఆంధ్రమున అనువాదము]

వేదము వేంకటరాయశాస్త్రి

ప్రణీతము.

ఆంధ్ర-రత్నావళీ నాటిక

శ్రీ ధరణికోట వెంకటసుబ్బయ్య ఎం. ఏ., బి. ఇడి., గారును
ఉభయభాషాప్రవీణ సంగుభొట్ల నారాయణశర్మగారును
రచియించిన 'ప్రభా'-'పరిష్కారముల' తో

తృతీయముద్రణము

వేదము వేంకటరాయశాస్త్రి అండ్ బ్రదర్స్.
4. మల్లికేశ్వరగుడిసందు, మన్నడి.
జి. టి. మదరాసు.

1938

మున్రాపకులు:
చంద్రికాప్రెస్సు, చాకలపేట,
మదరాసు.

కడచినవత్సరము జూలై మొదలు ఆముక్తమాల్యదకు తత్పూర్వలిఖితావశిష్టమైన టీకను వ్రాయుచుంటిని. అది నవంబరులో సమాప్తింజెందినది. అందులకైన పరిక్లేశము వలన అనారోగ్యము పైకొనినది. తత్పరిహారోపాయముగా డిసెంబరు జనవరి నెలలలో రత్నావళీవిక్రమోర్వశీయములను ఆంధ్రీకరించితిని.

ఆవృత్తాంతమును—పూర్వము మదీయమాళవికకు ముద్రణవ్యయము నొసంగిన వారు కావ్యనాటకాలంకారవాఙ్మయరసజ్ఞశిఖామణులు నిడవలూరుగ్రామవాస్తవ్యులు పంటకులపావనులు సదాచారధురంధరులు

నెల్లూరిజిల్లా నిధిపతులు

శ్రీయుత - దొడ్ల రామిరెడ్డిగారు

విని, అత్యంతప్రత్యుత్సాహములతో వీని ప్రచురింపుచు నన్నభినందనము తెలుపుచు వీనిద్వయము ముద్రణమునకు పర్యాప్తమైన ధనమును నాకుం బంపినారు.

శ్రీరామిరెడ్డిగారు 20 ఏండ్లకుముందు విక్రమోర్వశీయము నాంధ్రీకరింపుమని హెచ్చరించిరి. వారి యాయాకాంక్షితము నావలన నిప్పటికి నెఱవేఱినది.

నాదు ప్రజ్ఞాతిక్రమణమునకు ముద్రణార్థము అప్రార్థితముగా తోడ్పడినట్టి యీ సరస్వతిసరస్వత్పుత్రీలాలితునికి అత్యంతకృతజ్ఞుఁడను.

ఆయత్తకోడండ్రిరువురును శ్రీరెడ్డిగారికి విద్యకన్న ఐశ్వర్యమును ఐశ్వర్యముకన్న విద్యను పోటీలుమెఱసి యొసంగుచుందురుగాక.

అక్టోబరు, 1921. మదరాసు. వేదము వేంకటరాయశాస్త్రి.

ఈ తృతీయముద్రణమున మామిత్రులు తమవ్యాఖ్యను విపులీకరించినారు. నాటకలక్షణప్రతి యందును ఆం. సా. ప. నుండి కొంత చేర్చినారు. శ్రీ తాతగారు తమ సొంతప్రతిలో తాము కాలేజీలో పాఠము చెప్పునప్పుడు వ్రాసికొనియుండిన జ్ఞాపికాదులలో పెక్కింటిని, వారు ప్రకటనకొఱకై రచియింపలేదని యెఱింగియు, విద్యార్థిజనోపయోగమని ఆయాపుటలలో నధోజ్ఞాపికలుగా నొసంగితిని. వారుఇంకను చూపిన పాఠభేదములను ఈ తెలుఁగుముద్రణమున మార్చితిని. పలుకారణములచే నీముద్రణము ఆలస్యమై అచ్చులో నొకమారు తమవ్యాఖ్యను సరిచూడఁదలంచుచుండిన మామిత్రులకు కొన్నిప్రూఫులను పంపియు కొన్నిటిని పంపకయు ముద్రింపవలసివచ్చినది. ఈవిషయములో నేఁజేసిదోసంగు లేర్పడిన క్షంతవ్యుఁడనని విన్నవించుకొనుచున్నాఁడను.

జూలై ౧౯౨౪
మదరాసు. } వేదము వేంకటరాయఁడు.

ఇందలి పాత్రములు.

పురుషులు

ఉదయనుఁడు—వత్సరాజు.

యౌగంధరాయణుఁడు—అతనియమాత్యుఁడు.

వసంతకుఁడు—విదూషకుఁడు.

వసుభూతి—సింహళేశ్వరునియమాత్యుఁడు.

బాభ్రవ్యుఁడు—వత్సరాజుకంచుకి.

శంబరసిద్ధి—ఐంద్రజాలికుఁడు.

విజయవర్మ—వత్సేశసేనానాయకుఁడగు రుమణ్వంతుని మేనల్లుఁడు.

స్త్రీలు

వాసవదత్త—వత్సేశునిదేవి.

రత్నావళి (సాగరిక)—కథానాయిక, సింహళేశ్వరుని కూఁతురు.

కాంచనమాల—దేవిచేటి.

సుసంగత—మఱియొకచేటి, సాగరికచెలికత్తె.

నిపుణిక
మదనిక } చేటికలు.
చూతలతిక

వసుంధర—ప్రతీహారి.

ప్రస్తావితులు

విక్రమబాహువు—సింహళేశ్వరుఁడు.

రుమణ్వంతుఁడు—వత్సేశునిసర్వసేనాపతి.

రత్నావళీపరిష్కారము.

"చాతుర్విధ్య మముష్య పఙ్కజభువా దేవేభ్య ఉత్థాపితం,
కస్త్వం భూత భవిష్యతో రల మిదం ప్రత్యక్షతా మర్థయోః,
అంగత్వం ప్రతిపాద్య చాస్య సకలాః కామం స్వదంతే కలాః,
సామ్రాజ్యస్య సమం న కస్య హృదయోల్లాసాయ నాట్యామృతమ్."

శ్రీహర్షుఁడు, తద్గ్రంథములు ను.

సంస్కృతమున రత్నావళీనాటికను రచియించినవాఁడు శ్రీహర్షుఁడు. ఆయన ప్రియదర్శిక, నాగానందము అను మఱిరెండు దృశ్యకావ్యములఁ గూడ సంతరించియున్నాఁడు. ఈ మూఁడురూపకములందును, "ఇంద్రోత్సవము" (నాగా); "వసంతోత్సవము" (రత్నా); "సిద్ధరాజచరితము" (నాగా); "వత్సరాజచరితము" (ప్రియ, రత్నా), అను నలఁతి మార్పులు-ప్రకృతోపయోగమునకై చేయఁబడినవి - ఒకటి రెండు దక్క, ప్రరోచనయు, ప్రస్తావనయు ఒకటిగనే యున్నవి. అంతియగాక "వ్యక్తిర్వ్యంజనధాతునా", "అంతఃపురాణాం విహితవ్యవస్థః" ; అను రెండు శ్లోకములు నాగానంద ప్రియదర్శికలలో సమానములు. మఱియు ప్రియదర్శికా రత్నావళులలో భరతవాక్యశ్లోక మొకండే. ఇత్యాదికారణములచే నీరూపకత్రయము నేకకవి కృతమని చెప్పనొప్పును.

శ్రీహర్షుని కాలము.

శ్రీహర్షులు పెక్కురున్నట్లు చరిత్రచేఁ దేటపడుచున్నది. అందు ఈరూపకత్రయ ప్రణేతను నిర్ణయించువిషయమున మతభేదములు కలవు. నైషధమును విద్వదౌషధముగా రచియించిన శ్రీహర్షుఁడొకఁడు కలఁడు. ఆయన రత్నావళ్యాదులకవి కాఁడు. ఈ మామల్లదేవీ హీరపండిత పుత్త్రుఁడగు నైషధశ్రీహర్షుఁడు తనవిగాఁ జెప్పికొన్న గ్రంథములలో రూపకములు లేవు; రత్నావళ్యాదులు లేనే లేవు. గ్రంథశైలియందును భేదము మిక్కుటముగఁ గలదు. కన్యాకుబ్జేశుఁడగు జయంతచంద్రునియాస్థానమున నితఁడు ఆసన తాంబూలద్వయమర్యాదలఁ బొందుచుండినట్లు నైషధమునఁ జెప్పికొనియున్నాఁడు. దానశాసనములచే ఈ జయంతచంద్రుని కాలము క్రీ. శ. 12-వ శతాబ్ది యని చరిత్రకార నిర్ణయము. రత్నావళ్యాదికృతికర్త ఇతనికన్న మిక్కిలి ప్రాచీనుఁడని ప్రమాణాంతరములచే నిర్ణీతము. మఱియు నితఁడు రాజు కాఁడు. రత్నావళీ శ్రీహర్షుఁడన్ననో, తద్రూపక ప్రస్తావనలంబట్టి రాజనియు, నానాదిగ్దేశాగతరాజు లనేకులు తత్పాదపద్మోపజీవులనియు తేటపడుచున్నది. అందుచే వీరిరువురు భిన్నులని తేలినది.

మఱి, ప్రకృతహర్షుఁడు రాజతరంగిణియందు కాశ్మీరదేశాధీశుఁడుగ నభివర్ణితుఁడని విల్సనుపండితుని యాశయము. అంతితఁడు కవి యని కలదుగాని ప్రియదర్శికాది

అదియుంగాక హర్షుడు క్రీ. శ. 12-వ శతాబ్దివాఁడని చరిత్ర కారులు తెల్పియుండ, రత్నావళ్యాదుల ప్రణేత అంతకునుం బూర్వుఁడని ప్రమాణములు కానవచ్చుచున్నవి. క్రీ. శ. 1042 కాలపువాఁడు భోజుఁడు తన సరస్వతీకంఠాభరణము నందును, తత్పితృవ్యుఁడగు ముంజభూపాలుని యాస్థానిని నలంకరించిన యాలంకారికసోదరులు ధనికధనంజయులు దశరూపక తదవలోకములయందును రత్నావళ్యాదిరూపకముల నుండి శ్లోకముల నుదాహరించియున్నారు. అందుచే నీ శ్రీహర్షుఁడు కాశ్మీరదేశాధీశుని కన్న వేఱనియుఁ, దత్పూర్వుఁడనియుఁ దెల్లము కదా.

దామోదరమిశ్రుఁడు - క్రీ. శ. 8-వ. శతాబ్దిని కాశ్మీరమునేలిన జయాపీడుని మంత్రి-స్వవిరచిత కుట్టనీమతములో "ఉదయగిరితటాంతరితమియం" అను రత్నావళీ ప్రథమాంకస్థశ్లోకము నుద్ధరించుటేగాక, రత్నావళికథ చెప్పి,—

"అశ్లిష్టసంధిబంధం...రత్నావళీరత్నమ్." (చూ. 8. పుట) అని కొనియాడియున్నాఁడు. అందుచే రత్నావళికవి 8వ శతాబ్దికంటెను బూర్వుఁడు కావలెను.

ఇఁక, స్థానేశ్వర కన్యాకుబ్జేశ్వరుఁడును, ఆర్యావర్తము నేలినవాఁడును అగు శ్రీహర్షవర్ధనుఁ డొకఁడు కలఁడు. ఆయన యశోవతీ ప్రభాకరవర్ధనుల పుత్త్రుఁడు. ప్రకృత దృశ్య కావ్యరచయిత అతఁడేయగునని పెక్కురు చరిత్రకారుల యభిప్రాయము. ఈ శ్రీహర్షవర్ధనుఁడు క్రీ. శ. 7వ శతాబ్ది ప్రథమార్ధమువాఁడు. తదాస్థానకవిగానుండిన భట్టబాణుఁడు ఈతనిచరిత్రమునే "హర్షచరిత్ర" యను నాఖ్యాయికగా రచించెను. అందు భట్టబాణుఁడు శ్రీహర్షవర్ధనుని మహావిద్వాంసునిగా నభివర్ణించినను రత్నావళ్యాదిరూపకకర్తనుగాఁ జెప్పలేదు. హర్షచరిత్ర హర్షవర్ధనుని పూర్వచరిత్రముతోడనే సమాప్తమూటచేతను, ఆ పూర్వభాగము యుద్ధమయ మగుటచేతను, హర్షచరిత రచనా కాలమునను హర్షుఁడు రూపకముల వ్రాయమియు, తర్వాత వ్రాయుటయు, అందుచేతనే బాణుఁడు హర్షచరితమునఁ దాని బ్రస్తావింపమియు నుసంభవములే. ఇదిగాక, బాణభట్టుని శ్వశురుఁడగు మయూరకవి రచియించిన సూర్యశతకమునకు మధుసూదనుఁడు, క్రీ. శ 1658 ప్రాంతమువాఁడు, భావబోధిని యనువ్యాఖ్య వ్రాసి, అందు బాణాభివర్ణితుఁడగు శ్రీహర్షుఁడే రత్నావళీనాటకకవి యని వక్కాణించియున్నాఁడు. శ్రీహర్షుని మరణానంతరము భారతదేశమునకు వచ్చిన చైనాదేశయాత్రికుఁడు ఇత్సింగు స్వయాత్రోదంతమునందు "శీలాదిత్యమహారాజు (ఇది హర్షవర్ధనునికి నామాంతరము) బోధిసత్త్వ జీమూతవాహనునికథను రచియించి, పేర్వరులైన నటులచేత నాడించి దానిని బహుజనీన మొనర్చెను." అని వ్రాసెను. ఈవాక్యములు నాగానందమును గూర్చినవని పెక్కురు చరిత్రకారుల యభిప్రాయము.

ఈమూఁడునాటకముల నాందీశ్లోకములు శ్రీహర్షవర్ధనుని మ[illegible] తెలిని జాటుచున్నవి. ఎట్లన శ్రీహర్షుఁడు మొదట శైవమతావలంబిగానుండెను. ఇందులకు బాణుని హర్షచరిత్ర ప్రమాణము. మఱియు, "పరమసౌగతః సుగతఇవ పరహితైకరతః పరమభట్టారక మహారాజాధిరాజ శ్రీరాజ్యవర్ధనః తస్యానుజ స్తత్పాదానుధ్యాతః పరమ మాహేశ్వరో మహేశ్వర ఇవ సర్వసత్త్వానుకంపీ పరమభట్టారక మహారాజాధిరాజ శ్రీహర్షః...స్వహస్తో మమ మహారాజాధిరాజ శ్రీహర్షస్య" అని హర్షశకము 22 లో, అనఁగా క్రీ. శ. 628-629 లో, తాను రాజ్యాధికారము దాల్చిన యిరువదిరెండేండ్లకు పిమ్మట, వ్రాయఁబడిన శ్రీహర్షవర్ధనుని యీ (బన్‌స్ఖేరా) శాసనవాక్యములును ప్రమాణములు. ఇందులకు అనుగుణములై ప్రియదర్శికారత్నావళుల నాందీశ్లోకములు ఆయన శైవ మతాభిమానమునకు నిదర్శనములుగానున్నవి. అనంతరము హ్యూనుత్సాంగు ప్రోత్సాహమున శ్రీహర్షుఁడు బౌద్ధమత మవలంబించెనని చరిత్ర నుడువుచున్నవి. నాగానంద నాంది జినస్తోత్ర పరమగుటయు, నాటకము బౌద్ధమత ప్రధాన సిద్ధాంతమైన దయాధర్మము నాచరింపసమకట్టి నాగులయానందమునకై స్వశరీరమును సమర్పించిన జీమూతబోధిసత్త్వునికథ యగుటయు, శ్రీహర్షుని నవీనమతావలంబనమునకు సరిగ నున్నవి. ఈకారణముచేతను ఈనాటకముల మూఁటిని రచించినవాఁడు శ్రీహర్షవర్ధనుఁడే యని సిద్ధాంతిత మగుచున్నది.

రత్నావళ్యాదిరూపకములకవి శ్రీహర్షుఁడు కాఁడనియు భాసుఁడను పేరిటి ధావకుఁడు (=చాకలి), ఘటకర్పర కావ్యరచయిత, రత్నావళ్యాదినాటకముల రచియించి ధనాశచే తన కాశ్రయుఁడైన శ్రీహర్షుని పేరుపెట్టినట్లు రాజశేఖరుఁడు (క్రీ. శ. 10శ) చాటినాఁడు. మమ్మటుఁడును కావ్యప్రకాశికలో కావ్యప్రయోజనములను "కావ్యం యశసేఽర్థకృతే" అని చెప్పుచు, "అర్థకృతే" అనుదానికి "శ్రీహర్షాదే ర్ధావకాదీనాం ధనమ్" అని ఉదాహరణము చెప్పెను. వ్యాఖ్యాతలు,—

"శ్రీహర్షోరాజా, ధావకో రత్నావళీకారః, తేన రాజనామ్నా రత్నావళీ కావ్యం కృత్వా ధనం లబ్ధమ్" అని మహేశ్వరపండితుఁడును—

"శ్రీహర్షస్య రాజ్ఞో నామ్నా రత్నావళీనాటకం కృత్వా ధావకాఖ్యకవి ర్బహు ధనం లేభే ఇతి ప్రసిద్ధమ్" అని ప్రభాకరుఁడును వివరించిరి. అనుపపత్తులు పెక్కులుండుటచే ఈమతము సరికాదు. ఈధావకుఁడు భాసుఁడేయగుచో, భాసుఁడు కాళిదాసునిచే (మాళవికలో) "ప్రథితయశసాం భాససౌమిల్లక కవి పుత్త్రాదీనాం" అని కీర్తింపఁబడినవాఁడు కావున కాళిదాసునికంటె పూర్వుఁడు కావలయును. అందుచే శ్రీహర్షుఁడును కాళిదాసునికిఁ బూర్వుఁడగును. దానికిఁజాలిన ప్రమాణము లేవియు నుపలబ్ధములు కాకపోవుటేకాక, రత్నావళ్యాదులందు కాళిదాస గ్రంథానుకరణములు పెక్కులు గాన

... ను, అది సరిగాదు. మఱి ఈకష్టము తప్పించుకొనుటకై మఱియొక భాసుని కల్పించి, ఆభాసుని నిలువఁబెట్టుటకై కొందఱు పెక్కు ప్రయాసములపాలైనారు. ఇందులకై శారదారంజనరేగారి పాటులు శ్రీరత్నావళీ పీఠికలోఁ గనవచ్చును. ఇట్టి కల్పనమునకు మఱియేయాధారమును లేదు కావున వ్యర్థము.

మఱి కావ్యప్రకాశికా వాక్యమునకు "బాణాదీనాం ధనమ్" అనియుఁ బాఠాంతరము కలదు. తదనుసారి పండితుఁడు రత్నావళిని బాణవిషయము చేసినాఁడు. బాణుఁడు శ్రీహర్షునినుండి యపారధనముఁ గైకొనుట కనేకప్రమాణములు కలవు—

"హేమ్నాం భారశతాని వా, మదముచాం బృందాని వా దంతినాం,
శ్రీహర్షేణ సమర్పితాని కవయే బాణాయ కుత్రాద్య తే,
యా బాణేన తు తస్య సూక్తినికరై రుట్టంకితాః కీర్తయః."

సారసముచ్చయము.

శ్రీహర్షో వితతార గద్యకవయే బాణాయ వాణీఫలమ్,
సద్యస్సత్క్రియయాభినందమ ... శ్రీ ... ప్రహర్షే ...

రామచరితమహాకావ్యము.

స్వయముగ బాణుఁడే హర్షచరిత మున—

"స్వల్పైరేవ ... పరమప్రీతేన ప్రసాదజన్మనో మానస్య
ప్రేమ్ణాం విస్రంభస్య ద్రవిణస్య నర్మణః ప్రభావస్య పరాంకోటి
మానీయత రాజేంద్రేణ" అని చెప్పికొంచెను.

కాని, వీనిలో నీధనము రత్నావళ్యాదినాటకములకై శ్రీహర్షుఁ డిచ్చెననుటకు ప్రమాణము లేదు. పరిప్రాప్తి తన్ను నిట్లు ప్రియుని విరాజితునిగ నొనర్చిన బాణునకు శ్రీహర్షుఁడు అందులకే ఇంక చయిమడుంగులు ధనమిచ్చినను యుక్తమేయగును. రాజు గ్రంథము వ్రాసినంగానే కాని సేవనితో పండితునకు అంటఁగట్టుట కలదు. ఈయాలంకారికులమాటలు నట్టివి కానోపును. అందుచే ప్రియదర్శికారత్నావళీ నాగానందములు అరూపకములం దున్నట్లే శ్రీహర్షకృతము లని సిద్ధాంతముచేయుటయే సముచితము.

రచనాక్రమము.

ప్రియదర్శికా రత్నావళీ నాగానందములు ఆవరుసనే రచియింపఁబడినవి. నాగానందము కడపటిదని ఇదివఱకే నిరూపించితిమి. కడమ రెండునాటికలలో ప్రియదర్శిక మొత్తముమీఁద 'శృంగారరసఘుటిక' యనందగి 'సూక్ష్మములోనే మోక్షమన్నట్లు చిఱుతుకతనములోనే రసవత్తరంబుగా' వెలయుచున్నను, నన్ని వేళ సౌభాగ్యమున రత్నావళి కన్న తక్కువదే యనుట నిస్సంశయము. మఱియును ఆయక్కచెల్లెండ్రలో చెల్లెలు రత్నావళియే ఆలంకారికుల మనసును హెచ్చుగ హరించినది. అందుచే వారు అధికముగ నన

కును రత్నావళిని స్మరించియున్నారు. అందుచే రత్నావళి శ్రీహర్షుని నాటకకళాపరిపాక మున మధ్యేమార్గమున నెసలారుచున్నది.

నాటికలు:—మాళవికా ప్రియదర్శికా రత్నావళులు.

శ్రీహర్షుని మూడు రూపకములలో రెండు నాటికలు, ప్రియదర్శికారత్నావళులు. నాటిక ఒక రూపక విశేషము. భరతముని పదియని నిబంధించి లక్షణము ప్రపంచించినరూపకములు 'శుద్ధరూపకములు.' నాటిక యందులోనిది కాదు. దానిని భరతముని యుద్దేశింపకయు లక్షించినాడు. పిమ్మట భరతముని ననుసరించిన ధనంజయుడు దశరూపకమునందు నాటికను సంకీర్ణరూపకమని పేర్కొనెను. దీనిని సింగభూపాలుడు విపులీకరించెను. నాటకమునుండి "ప్రఖ్యాతనృపనేతృత్వమును", ప్రకరణమునుండి "బుద్ధికల్పితవస్తుత్వమును" గైకొని నాటికను కల్పించి నట్లు తన్మతము. సంకీర్ణములలోను నాటిక ఒక్కటి మాత్రమే ప్రయోగార్హమని దశరూపకము. సాహిత్యదర్పణకారుడు పదునెనిమిది యుపరూపకములందేర్కొని అందు నాటికను ఒకదానినిగా పరిగణించెను. అతడు చెప్పిన నాటికా లక్షణము,—

"నాటికయందు వృత్తము కవికల్పితము. స్త్రీలబాహుళ్యము, అంకములునాలుగు. ప్రఖ్యాతుడు ధీరలలితుడు నగు నృపుడు నాయకుడు. రాణికిచెందినదిగాని, సంగీత వ్యాపారమున నున్నదిగాని, నృపకులముది నవానురాగ కన్య నాయిక.

"నాయకుడు దేవినలని వెఱపుచేత ఆకులుడగుచు ఆనాయికయందు ప్రవర్తిల్లును. దేవి నాయికకన్న వయోధికురాలు. నృపవంశసంభూత ప్రగల్భ. మాటిమాటికి మానము౦ బూనునది. నాయికానాయకుల సంగమము ఆమెవశముననుండును. ఇందు వృత్తి కైశికి. విమర్శసంధి యుండదు."

సా. ద.

ఈలక్షణమున "విమర్శసంధియుండదు" అనుభాగమునకు విరుద్ధముగా ధ్వనికారుడును దశరూపకకారుడును రసార్ణవసుధాకరకారుడును రత్నావళి నుండియే విమర్శ సంధికి లక్ష్యము చూపియున్నారు. ఇందు "నాలుగంకములు" అనుభాగముచేం గాకున్నం గడమలక్షణము కాళిదాసుని మాళవికాగ్నిమిత్రమునకు సరిపోవుచున్నది. చతురంకికాత్వమును భేదకముగాం జెప్పుట కేవలము జఘన్యముగా నున్నది. "చతురంకాది భేదకంచేన్న తత్త్వమ్" అని రసార్ణవసుధాకరకారుడు దానిని ఖండించెను. మఱి, ఉపపత్తులబాహుళ్యముచే మాళవిక నాటికయే యని చెప్పవలసియున్నది. ఇందులకై కొన్ని కారణములను ఇట చూపుదుము,—

(1) ప్ర. మాళవిక నాటకమని యందే కలదు. మఱినాటికయను టెట్లుపొసగును?
ఉ.—నాటకమనుశబ్దము సర్వరూపకపర్యాయము. ఇట్లు భరతనాట్య శాస్త్రవ్యాఖ్యాత యభి

నవగుప్తాచార్యాదుల యనుశాసము కలదు. "కావ్యేషు నాటకం రమ్యమ్", "నాటకాంతం హి సాహిత్యమ్," ఇత్యాది వ్యవహారములయందు ప్రకరణముకానిది నాటిక కానిది అని నాటకశబ్దార్థము కాదు. అది రూపకమాత్రవాచకము "నాటకశాల" లో కదమరూపకము లాడరా? ఇదిగాక "నాటికా" నామము ఆకాలమున ప్రసిద్ధముకామిచే కాళిదాసుడు మాళవికకు నాటకమను పేరిడియుండును. విక్రమోర్వశీయ త్రోటకమునకును మాలతీమాధవీయ ప్రకరణమునకును నాటకవ్యవహారము బహుళముగా గలదు. కావున ఇది బాధకము కాజాలదు.

(2) ప్ర. నాటికలలో నెల్ల నాలుగంకములుండగా మాళవికలో నైదంకములు గలవే ఇదియెట్లు? ఉ. "చతురంకత్వము భేదకముగా జెప్పుట పొసగదను రసార్ణవసుధాకరవాక్యములు ముందే చెప్పబడినవి. అది వర్ణనమాత్రము. దశరూపకాదులయందు రూపకములకు పరస్పర భేదకములుగా చెప్పబడిన లక్షణములలో అంకసంఖ్య లేదు. ఆ భేదకములు మూడు (1) వస్తువు (2) నాయకుడు (3) రసము. ("వస్తు నేతా రసస్తేషాం భేదకాః" దశ.) ఈ మూటినిబట్టి పరిశీలించినచో మాళవిక నాటికయే యని యేర్పడును. ఎట్లన (1) రసము శృంగారమే. ఇందు విప్రతిపత్తిలేదు. (2) నాటకనాయకుడు ధీరోదాత్తుడు కదా కావలెను. మఱి నాటికలందువలె మాళవికయందు నాయకుడు ధీరలలితుడు. అతనికి ధీరలలితలక్షణమే సరిపోవును. రత్నావళీ ప్రియదర్శికలలోని వత్సరాజునకు అగ్నిమిత్రుడు- మాళవికనాయకుడు- సర్వవిధముల సజాతీయుడు, శ్రీరామాదులకు కాడు. అగ్నిమిత్రునకు ధీరోదాత్తలక్షణము సరిపోవదు. (3) వస్తువు నాటకములందు ప్రసిద్ధముగ నుండవలెను కదా. మాళవికాగ్నిమిత్రకథాలేశమైనను పూర్వగ్రంథములందు లేదు. విష్ణుపురాణాదులందు అగ్నిమిత్రుని పేరుమాత్రమే కలదు. దానిచే నాయకుని ప్రఖ్యాతత్వముమాత్రము ఏర్పడును. మాళవిక పేరుకాని ఆమెను అగ్నిమిత్రుడు వలచి పెండ్లాడెనని కథాబీజమేని ఎందును లేదు. అందుచే మాళవికకథ ప్రఖ్యాతము కానేరదు. అట్లుకాకున్న మాళవిక నాటకము కాజాలదుకదా. 'కాళిదాసుని కాలమునకు ఈ కథ ప్రసిద్ధముగ నుండి యుండును' అనుటకును ప్రమాణము వలయునుకదా. అది యెందును కాన్పింపదు. బుద్ధికల్పితవస్తుత్వమును ప్రఖ్యాతనృపనేతృత్వమును మాళవిక నాటికయే యను సిద్ధాంతమువైపునకే ముల్లుసూపుచున్నవి.

ఇట్లు నాటకశిరోమాణిక్యమగు శాకుంతలమునను, త్రోటకతల్లజమగు విక్రమోర్వశీయమునను, నాటికాప్రథమమగు మాళవికాగ్నిమిత్రమునను, కాళిదాసుని ప్రతిభ గంగయుంబోలె ముప్పాగను ప్రవహించి సర్వసారస్వతలోకపవిత్రీకరణక్షమమైనదను సిద్ధాంతము కరముశ్రేయముకదా. అందుచే మాళవిక నాటికలకెల్ల కన్నతల్లియని మా మతము.

నాటిక ప్రకరణాదులంత పెద్దదికాదు. ("నాటికా స్వల్పవృత్తాస్యాత్."), దశ

రూపకములలో నిది నాటక ప్రకరణముల సారభూతము. సూక్ష్మములో మోక్షముగనుండు చిన్న శృంగారమయ రూపకవిశేషమును కల్పించు కవిసంకల్పమే ఈనాటికకు జన్మ కారణము కానోపును. నాటిక నాటకమంత భావోద్వేగకారియును (Serious) గాదు- "గ్రీకుల" "Neo comedy" కిని నాటికకును సన్నిహితసంబంధ మున్నదని పోల్చిచూచిన తేటపడును. ఆంగ్లమున దీనిని "Court Comedy" అనందగునని కొందఱి యాశయము. షేక్స్పియరుమహాకవికృతము లగు "Romantic Comedies"తో నీనాటికలు కొంతమట్టుకు సరిపోలును. పదునెనిమిది యుపరూపకములలో నాటికయే అగ్రస్థానమున వెలయును. ఏలన అదొక్కటే ప్రయోగార్హము. అది శృంగారరస గుళిక. కడమ రసముల నేదియు నందు ప్రధానముగా నేరదు. నాయికానాయకులు నృపకులసంభూతులు. అందుచేతనే ఒకరీతియు నుదాత్తతయు—సాధారణ జననేతృత్వముచే గలుగనివి-రూపకమునకుం గల్గునని మఱొక సందర్భమున బ్రాడ్లే చెప్పినవాక్యము ఇట లెస్సగా సరిపడును.

నాటికలలో విదూషకుని ప్రాముఖ్యము హెచ్చు. నాటకములలో మౌళిభూతమైన శాకుంతలమున విదూషకుడు "మృత్పిండబుద్ధి". అభిశాకుంతలమైన యుత్తరరామచరితములో విదూషకుడే లేడు. ముద్రారాక్షసమునను లేడు. నాటకములు భావోత్కటములు ("Serious") అగుట, నందు నాటికలలో బలె విదూషకునకు అకుంఠితప్రాధాన్యము లేదు. నాటికలయందన్ననో విదూషకుడు నాయకునకు "కార్యాంతర సచివుడు" (మాళవిక). నాయకుడు-ధీరలలితుడు కావున- రాజకార్యములను మంత్రి యాధీనము చేసి "కామవ్యవహారములలో" వ్యాపృతుడు కాగా, విదూషకుడు అంతఃమంత్రియై ఈ 'సంధివిగ్రహచింతలో అమాత్యయౌగంధరాయణుని మించినవాడు' (రత్నా. పుట. 30) అగును. నాయకున కతడు 'విశ్రామస్థానము' (రత్నా 4. అం.). అతడులేక నాటికయే లేదు. అతని కార్యకౌశలము అద్భుతము.

ఈ నాటికలలో కథాసార మొక్కటియే. మాళవికా రత్నావళీ ప్రియదర్శికలు కథలో చాల బోలును. నాయిక తొలుతనే నాయకునకు పత్నిగా సంకల్పితయగును. సంకల్పము నెఱవేఱకపూర్వమే నాయిక ఏదో యొక యలవోక యిక్కట్టుపాలై స్వజనమును బాసి ఎట్లో నాయకుని యంతఃపురము చేరును. అచట రాణికి దాసిగానుండు నాయికను నాయకుడు మొదట (మాళవికారత్నావళులయందువలె) చిత్తరువులోనో, కాదా (ప్రియదర్శికయందువలె) ప్రత్యక్షముగనో చూచి వలపుగొనును. విదూషకుని కామతంత్రకౌశలమువలన సమాగమము సంఘటిల్ల అంతలో దేవేరియాటంకములచే బెడిసి పోవును. దేవి నాయికను చెఱయందుంచును. చెఱ తప్పించుట కద్భుతోపాయకల్పనము. కడపట నాయికను తదీయులు, రాజాస్థానికి కార్యాంతరమున వచ్చినవారు, గుఱు

లింతురు. ఆమె రాణికి బంధుగురాలగును. రాణి నాయిక నాదరించి, తన పూర్వకాశీ వృత్తమునకు అనుశయమొంది తన చేతితోనే యామెను నాయకున కర్పించును. ఇందు రాణిగారిదే ప్రాభవము. మాళవికలో దేవేరియే రాజును "ఆర్యపుత్త్రుఁడా, నీకు ఇంకను ఏమి ప్రియము చేయవలెను" అని యడుగుటయు, రాజు "ఇంకను ప్రియ మున్నదా? అయిన నిట్లగుఁగాక—"నీవు ప్రసన్నవక్త్రయు నిత్యము నన్ననుమంపు చండిరో" అని ప్రార్థించుటయు రాణిగారి ప్రాభవమునకుఁ దలపోలము. ప్రియదర్శికయందును అట్లే.

కొన్ని నాటికలలో నర్మ బోధ్య పరివ్రాజిక నాయికకు తోడ్పాటు సాహాయ్యము చేయుచుండును. ఉదా.—మాళవికలో పండితకౌశికి, ప్రియదర్శికలో సాంకృత్యాయని, మృగాంకలేఖలో సిద్ధయోగిని. కొన్నిట భృంగములో వానరములో కథ పెంపకమునకుఁ దోడ్పడుచుండును. ఉదా.— మాళవికలో పింగళవానరము, రత్నావళిలో సాహిణంపుఁ గపి, ప్రియదర్శికలో తేటితుటుము.

అన్ని నాటికలలో నించుకయుఁ ప్రస్తావము కలదు. ఇంకను చిల్లరసాదృశ్యము లనేకములు.

ఈ నాటికలకవులకు నేలుబంతి కాళిదాసుఁడు. నాటికారచనమున 'నిపుణ కవి' శ్రీహర్షుఁడు. ఈయన మూఁడుగూపకములలోను రెండునాటికలే.

రత్నావళీనాటిక.

"అశ్లిష్టసంధిబంధం, సత్పాత్ర సువర్ణయోజితం సుతరామ్,
నిపుణ పరీక్షక దృష్టం, రాజతి రత్నావళీ రత్నమ్."

అని దామోదర మిశ్రుఁడు కుట్టనీమతమున రత్నావళిని ప్రశంసించియున్నాఁడు. అందు (1) నిర్మాణ నైపుణి (2) పాత్రపోషణకౌశలము (3) కవితాదీప్తి (4) సహృదయపరితోషకత్వమును-రత్నావళియొక్క యుత్కృష్టతాహేతువులుగా నుక్తములు.

(1) రూపక నిర్మాణకళలో రత్నావళి కరమొచ్చిలిని గాంచినదనవచ్చును. ఇందు ఆలంకారికు లనుశాసించు సంధులు, సంధ్యంగములు చక్కఁగా నతుకఁబడినవి. దశరూపక-రసార్ణవసుధాకర-సాహిత్యదర్పణములలో వీనికి రత్నావళి లెస్సగ నుదాహరింపఁ బడియున్నది. ఇది శాస్త్రమునకై కట్టుపట్టి తెచ్చినిల్పినట్లుండదు. నేర్పరియైన నగలపని వాఁడు కెంపులను కుందనములో నతుకులు తెలియనట్లు నిపుణముగా, చక్కఁగా, నందముగా బిగించి రచించిన యుక్తమాలంకారమువలె రత్నావళి శోభించును. కథపాటికి కథ సర్వాంగసుందరముగ సాగుచు ముద్దులొల్కుచుండును.

"సంధి సంధ్యంగ ఘటనా రసాభివ్యక్త్యపేక్షయా,
న తు కేవలయా శాస్త్రస్థితిసంపాదనేచ్ఛయా."

అను నాలంకారికసూక్తికి రత్నావళి లక్ష్యభూతముగ నున్నది. (సంధుల సమన్వయము. చూ. "రత్నావళీకథానిర్మాణము.") కళాగోపనముచే కళను విలసిల్లఁజేసిన 'నిపుణుఁడు' శ్రీహర్షుఁడు.

(2) ఇఁక పాత్రములవిషయము. రత్నావళియందలి పాత్రములు చాలమట్టుకు బృహత్కథామూలములే. యౌగంధరాయణుఁడు, రుమణ్వంతుఁడు, వసంతకుఁడు, వాసవదత్తావత్సరాజులు ను బృహత్కథలోనివారే. బృహత్కథలోని వాసవదత్తాహరణసమయమున తనస్వామినియొక్క గుట్టు గాచి యామె మదికెక్కినది కాంచనమాల. మఱి శ్రీహర్ష ప్రతిభకుఁ బుట్టిన సాగరిక (అరణ్యకైదోహ) రసజ్ఞశేఖరుల మనసులను, వత్సరాజు చిత్తమునుండియు, కొల్లగొను ముద్దుగుమ్మ. సాటిలేని విభవముచే వెలుఁగొందు సీతతోడను, శకుంతలతోడను, ఆమె సరిపోలకపోయినఁ బోవుఁగాక ని మాళవికకుఁ దగిన చెచ్చెలియని చెప్పవచ్చును.

శ్రీహర్షుఁడు వ్రాసిన మూఁడు నాటకములలో రెంటికి వత్సరాజు నాయకుఁడు. రెండింటను వాసవదత్తదే ప్రాభవము. ఇఁక కథలు లేవా? నాయకులు లేరా? లేరనియే శ్రీహర్షుని యాశయము. ఏలన, శ్రీరాముఁడే నాయకుఁడు, వత్సరాజే నాయకుఁడు. సంస్కృత నాటక వాఙ్మయమునందు వీరిరువురికథలవలె కవిజన మనోమోహకములు మఱి వెక్కు లేవు. అనేకమహాకవుల భారతులు శ్రీరామచంద్రుని కల్యాణోత్తరగుణవశీకృతములై పరించినవి. ఆద్యావతారపురుషుని చరిత్రాభివర్ణనము పరమార్థసాధనమనియు కవులు తలంచిరి. మఱి వత్సరాజువిషయమున నట్టి పారమార్థిక పారలౌకికబుద్ధులు లేవు. కాని ఆర్థరు, చార్లిమెను, హరూన్ అల్ రషీద్ మున్నగువారలకథలు ఆయాదేశీయుల కెట్లు మనోహరములో, వత్సరాజకథలు నట్లె ప్రాచీనభారతదేశవాసుల మనసులను హరించినవని, తన్నాయకముగ రచింపఁబడిన బహుకావ్యములే సాక్ష్య మిచ్చుచున్నవి. కథల సారస్వతమున మకుటాయమానము బృహత్కథ. అది వత్సరాజు, వాసవదత్త, తత్పుత్త్రుఁడు నరవాహనదత్తుఁడు— వీరల కథయే. భాసమహాకవి ప్రతిజ్ఞాయౌగంధరాయణ స్వప్నవాసవదత్త నాటకములందు ఈవస్తువు చేతనే రసజ్ఞులను సేవించెను. కాళిదాసుఁడు మేఘసందేశములో వత్సరాజుకథను తాఁకక తనివి సనలేదు.-('ఉదయనకథాకోవిద గ్రామవృద్ధాన్'). అనంగహర్షుఁడు కరుణరసస్రావిగా తాపసవత్సరాజనాటకమును వ్రాసెను. అజ్ఞాతకవి యొకఁడు వీణావాసవదత్తమును వ్రాసెను. శూద్రకుఁడు 'వత్సరాజచరిత' నాటకమును రచించెను. (సుబంధుకృత వాసవదత్తకథ ఈ యుదయనప్రియ వాసవదత్త కథయే యని వ్రాసిన మాక్డొనాల్డు పండితునివాక్యము అవిచారిత రమణీయము; అందుచే వాసవదత్తా వత్సరాజసారస్వతమున సుబంధుకృత వాసవదత్తను చేర్చుకొనుట ప్రామాదికము.) మఱి యెన్నియున్నవో వత్సరాజకావ్యములు! అందుచే శ్రీహర్షుఁడు "లోకేహారిచ వత్సరాజ చరితమ్" అని తానా కథనుగ్రహించుటకు హేతువును చెప్పెను. మహాకవులు తమ ప్రతిభాధనమును లోకప్రసిద్ధకథ యను పేలసంచిలోఁ గట్టుటాచారము.

ఇట్లు పైకొన్నపాత్రములచే సముచితములును, ఆదీర్ఘములును, మనోహరములును, అగు సంభాషణములమూలమున తత్తదుచితభావములను చక్కఁగా శ్రీహర్షుఁడు ప్రకటింపఁజేసినాఁడు.

కొండఱనాటకములలో పాత్రములు ప్రకరణోచితముగఁగాక, తార్కికులవలెనో, భాషాపండితులవలెనో భాషించుట కలదు. ఇందులకుఁ గొన్నియెడల వేణీసంహారమందును, పెక్కుచోటుల ప్రసన్నరాఘవమునందును, ఉదాహరణములుగలవు. మఱి. భాస, కాళిదాస, భవభూతి, శూద్రక, శ్రీహర్షులు సహజరమణీయభాషితములను వెలయించుటలో మిన్నలు. అందుచే నీపాత్రములు అచ్చునఁదీసిన ప్రతిబింబములుగాక విశిష్టలక్షణములచే విలసిల్లుచు, జీవ ముట్టిపడుచు, పఠితలఁ దన్పుచుండును.

పాత్రప్రవేశములకై చేయు పూర్వనిర్దేశములను శాస్త్రమునకే చేయునట్టివిగాఁ గనపట్టక, సహజముగ ఘటిల్లినట్లు సరిపోవుచుండును. ఈవిషయమున రత్నావళి అద్వితీయముగ విలసిల్లుచున్నది.

(3) ఇఁక రత్నావళీనాటికలోఁ గవనమునుగూర్చి. శ్రీహర్షుని మూఁడునాటకములలోను రత్నావళిలో నుత్తమకవనము తక్కువగా నున్నది. వేసవిప్రస్తావై I అం ౧౬; ననుఁ గృపఁజూడుమా II అం ౪౫. దయితుముఖంబు III అం ౫౫; నయనానందకరుండు III అం ౫౯. ఇత్యాదిపద్యములలో భావము మనోహరముగ నున్నను, శాకుంతలోత్తరరామచరితల కవనమహిమ యిందు కానరాదు. ప్రథమాంకములోని వసంతోత్సవ వర్ణనాత్మకములు రంగమున రాణింపనే రాణింపవు. అందు కొన్ని రసవత్త్వము నను మందములు. రాజుపద్యములు చాలవఱకు కాముకుల మామూలు "ప్రాఁతవడ్డ" మాటలుగా నున్నవి. కొన్నిమాత్రము రత్నములనఁ జెల్లియున్నవి. రత్నావళిలో కవనమేది యనఁగా దాని యద్భుతశక్తితోఁ గనఁబడు సన్నివేశములే. మొదట మదనుఁడనుకొని సాగరిక వత్సరాజుపై పూలు చల్లుట - పిమ్మట శారికావృత్తాంతము - సాగరిక వాసవదత్త వేషమున నభిసరించునని ఎఱిఁగి, వాసవదత్తయే రాజును జేరుట - తత్పూర్ణామాద్భుతము - ఐంద్రజాలికాగ్ని - ఇవెల్ల కడుంగడు సరసములు. ఐంద్రజాలికాగ్నిచే నిర్వహణమున నద్భుతము నేర్పుతో నెలకొల్పఁబడినది. నాటకము చదివినను, ఆటలోఁజూచినను, శ్లోకముల కవనమహిమచే నటుండ, సన్నివేశసౌభాగ్యమహిమచే నెంతయు రసోత్తరముగా నుండును.

(4) కొన్ని సంస్కృతనాటకములు అనర్ఘరాఘవ ముద్రారాక్షసాదులు కడమ రీతుల నెంత ప్రసిద్ధములైనను ప్రయోగమున రక్తిగట్టవు. కాళిదాస శ్రీహర్ష శూద్రక కృతులును, ఉత్తరరామచరిత్రమును తప్పక "చాక్షుషక్రతువులే". ప్రాచీనకాలమునందు రత్నావళి నాడిరి. "దామోదరమిశ్రుఁడు తనతోఁడు వసంతోత్సవములో మంచినాటక మాడింపుమని యడుగఁగా ఈరత్నావళీనాటకము నాడించెను. ప్రయోగమందు మహా

మంత్రి నాటకార్థమై తమవారలే ఆగ్రంథములో వర్ణింపఁబడినట్లు స్త్రీలతోఁగూడ సర్వాభరణ భూషితులై విభవోత్తరముగా క్రతువులతో నెల్లనీ కొండొరులపైని వసన్తుల పైసిం జల్లుచు, ఎఱ్ఱబుక్కాపొడుముచే సంధ్యారాగముం గావించుచు, బోగముమేళములతోఁగూడ నృత్తగీతవాద్యములతో జేసినిప్పుల నాటికాప్రయోగములో వలెని మేడ వెంబడి నేఁగునట్లు గావించెను. ఈవృత్తాంతమును, నటసంఘమునకు రాజిచ్చిన బహుమతులవివరమును, ఈనాటకకర్తను ఆ మహామంత్రియే ఆర్యావృత్తములలో (కుట్టనీమతములో) రచియించినాఁడు. ఇందువలన నీనాటకముపై మనపూర్వులకు ఎంతగుఱియుండెనో ఎఱుకపడును." శాస్త్రులవారి భారతాభారతీయాపకిమర్యాదలు ౧౦ వ శ్లోకి.

ఇట్లే, రత్నావళీనాటిక కావ్యరత్న నిపుణపరీక్షకులైన యాలంకారికసార్వభౌములచే - అభినవగుప్త భోజ మమ్మట విశ్వనాథాదులచే,-కడుబహూకృతమైనది. శ్రవ్యముగను దృశ్యముగను సజ్జనులమది కెక్కినది. నాటికలలో మిన్నయని పన్నిగాంచినది.

శ్రీహర్షుని ప్రతిభావికము.

సంస్కృతనాటకకర్తలలో శ్రీహర్షుఁడు ప్రసిద్ధుఁడు. దశరూపకము, సరస్వతీకంఠాభరణము, సాహిత్యదర్పణము, రసార్ణవసుధాకరము, మున్నగు సాహిత్యశాస్త్రగ్రంథములందు అతని గ్రంథములనుండి మెండుగ నుదాహరణములు గ్రహింపఁబడుచున్నవని పూర్వోక్తము. దీనిచే నాలంకారికులకు అతనిపై నెంతగౌరవము కలదో ప్రకటమగుచున్నది. జీమూతవాహనుని యుత్తమనాయకతను వీరరసనిరూపణ సందర్భమున దశరూపకకారుఁడు మిక్కిలి కీర్తించినాఁడు. జయదేవుఁడు,—

"యస్యాశ్చోరశ్చికురనికరః, కర్ణపూరో మయూరో,
భాసో హాసః, కవికులగురుః కాళిదాసో విలాసః,
హర్షో హర్షో, హృదయవసతిః పంచబాణస్తు బాణః,
కేషాం నైషా కథయ కవితాకామినీ కౌతుకాయ?"

అని కవితాకామినికి శ్రీహర్షుని హర్షముగా నభివర్ణించెను. శ్రీహర్షుఁడే తన్నుంగూర్చి "నిపుణః కవిః" అని చెప్పుకొనియున్నాఁడు. ఇతని నాటకములు భాసకృతములను కొందఱివాదము యథార్థముకాదు కాని అదియు శ్రీహర్షరూపకములకు ప్రశంస చెప్పునదిగ నున్నది. దామోదరమిశ్రుని రత్నావళీప్రశంస పూర్వోక్తము.

కాని, హర్షుని ప్రతిభ భాస కాళిదాస భవభూత్యాదుల ప్రతిభమందర మెచ్చుగాఁ బ్రకాశింపదనుట సత్యమే. ఆమహనీయులకు వారెకదా దీటు. అందును కాళిదాసుని నాటకములను శ్రీహర్షుఁడు మిక్కిలి యనుకరించెను. విక్రమోర్వశీయ రత్నావళులలో కొన్ని సంభాషణములు సంవదించుచున్నవి. ఉదా,—

(1) "ధౌతదుకూలయుగ్మమును దాలిచి మంగళమాత్రభూషుడై
భూతములైన లేఁగఱికె మోసులఁ జార్చకచాళి దెచ్చియుం

చేలములోనిగర్వ మపచిత్యపదేశమునన్ ద్యజించియున్
గాలరచేత్ర నాపయినిగన్న ప్రసాదము దెల్ప మేననే."

ఈ విక్రమోర్వశీయపద్యము రత్నావళిలోని "నూతనమజ్జనప్రభవ" (అం. 1) పద్యమునకును, ప్రియదర్శికలోని "సోలుచుతీణాస్యు" అనుపద్యమునకును, మేలుబంతిగా నున్నది.

(2) "ఇప్పుడు నావల్ల ప్రియవచనం వినడంచేత నా ప్రియవయస్యుడికి ఎంత హృదయానందముకలుగుతుందో అంత ఆనందము కౌశాంబీరాజ్యం రావడంచేత గూడ కలుగలేదు." (రత్నా. పుట 31) ఇదేయర్థము విక్రమోర్వశిలో,—

"నా కేరాలపహారణంబిడ దటుల్ నానావసీరాజ చూ
డాకల్పోజ్జ్వల రత్నభాసి పదపీఠాస్తాధరాజ్యంబు తాన్
ఈ కంఠేక్షణపాదపీఠమున నే నేకాంతసేవాకృతి
శ్రీకిన్ బాత్రమనౌట యెట్లిడునో పూర్తింబెందు ధన్యత్వమున్."

(3) వాస—"అయనకు కనపడకుండా వెనుకపైపువెళ్లి కంఠము కౌగిలించుకొని ప్రసాదింప జేస్తాను." (రత్నా.)

"వెనుక కల్లన వచ్చి నావీక్షణముల
ముగ్ధకరపంకజములతో మూయునొక్కొ." (విక్రమోర్వశి.)

వాసవదత్తకు అట్టిసంవిధానము కలుగలేదుగాని ఉర్వశికి కలిగినది.

ఇత్యాద్యనుకరణములు మెలకువతో పరికించి చూచ్చు కనిపట్టవచ్చును. భావములలోనేగాక కథావస్తువునందును అనుకరణములుకలవు. మాళవికకు ప్రతిబింబములు ప్రియదర్శికారత్నావళులు. ఆకారణమునుబట్టి శ్రీహర్షుని ప్రతిభ నలకరింపరాదు. ఏలన కాళిదాసాదుల నెల్లరు ననుకరించిన వారే.

ఎరవుసొమ్ముల నొప్పుగ నుపయోగించుకొనుటలో శ్రీహర్షుడు సిద్ధహస్తుడు. శాకుంతలములో కాళిదాసుడొక భృంగమును పెట్టగా శ్రీహర్షుడొక తేటిచిటుటుమునే ప్రియదర్శికలో నిబంధించినాడు. ప్రియదర్శికలో ఆసంవిధానము అత్యంతము మనోహరము. శాకుంతలమునందలి సమకంవిధానమునకన్న రమణీయతరము. కాళిదాసుని మాళవికలోని పింగళవానరవృత్తాంతమునకన్న రత్నావళిలోని సాహిణంపుగపివృత్తాంతము ప్రయోజనమున మరింత సొంపుగనున్నది. మాళవికలోని విషప్రయోగమునకన్న తదనుకృతియగు ప్రియదర్శికలోని విషవృత్తాంతమే రమణీయతరము.

శ్రీహర్షుడు అద్భుతసంవిధానములను కల్పించుటలో నిపుణుడు. రత్నావళిలో సాగరిక వాసవదత్తవేషమున నభిసరించునని యెఱిగి వాసవదత్త తానె రాజును చేరిన సంవిధానము ఎంతయు నందమైనది. ఈ మాఱువేషములను ప్రియదర్శికలోను కవి పెట్టినాడు. ప్రియదర్శికలో నంతర్నాటకమున, వత్సరాజే — నాయకవేషధారిణి — మనోరమకు బదులు వాసవదత్తయెదుటనే, తన ప్రియను ఆరణ్యకను— వాసవదత్తా వేషధారిణిని.

కామించునట్లును, ఒక్కపెట్టున వాసవదత్తా ప్రణయకథయు, ఆరణ్యకా ప్రణయకథయు సొంపుగ నొకటిగ జతపడునట్లు కలయనేసి శ్రీహర్షుఁడు సహృదయపరితోషముం గూర్చినాఁడు. ఇట్టిరచనలు నాటకప్రపంచములో చాలలేవు.

మఱి, నాగానందమున చతుర్థపంచమాంకములు తత్ప్రహృదయములనేసి యుదాత్తములఁ జేయఁజాలుభంగిని రసోత్తుంగముగా రచింపఁబడినవి. జీమూతవాహనుని యస్వార్థబుద్ధింగాంచి యొకవృద్ధనాగుఁడు,-

"అహోభరణకీర్తి యొకపూఁటయైనలేదు, శ్లాఘ్యముగ తానియానతి సలుపనైతి,
నేల వాబ్రదుకొరుఁడు నాకిచ్చెఁబ్రాణ, మయ్యయో! ఛీ! చెడితిని! నేనయ్యొ! చెడితి,

కనుక నేనిట్టిబ్రదుకు క్షణమైనను బ్రదుక పరిహాసాస్పదము కాను. ఇతనితోఁగూడ పోవుటకు యత్నించెదను." అని యుదాత్తతం గాంచెను. గరుడుఁడు తాఁ బొడిచిపొడిచి తినుకొలఁది ఆనందమగ్నుఁడై యొప్పు మహాసత్త్వుని జీమూతవాహనుని జూచి ఇతఁడు నాగుఁడు కాఁడని భక్షణముడుగఁగా. జీమూతవాహనుఁడు—

"నాడులందునింక నెత్తురొల్కెడుఁజూడు, మేన నింకనెఱచి మెసవఁగలదు,
కానరావు తృప్తిగైనయట్లు మహాత్మ, బోసపేల గరుడి, మానితయ్య?"

అని ప్రార్థింపఁజొచ్చెను. ఇట్టియద్భుతమైన యుదాత్తసంవిధానములు పెట్టఁడయ్యెనని కదా షేక్స్పియరును టాల్‌స్టాయి దూఱెను. ఇట్లు ఉత్తమరసవత్తర సన్నివేశసౌభాగ్యమును కల్పించుటలో శ్రీహర్షుఁడు అసదృశుఁడు.

రత్నావళీనాటికా పాత్రములనుగూర్చి చెప్పినవాక్యములు శ్రీహర్షునిరూపకములందలి పాత్రములకన్నిటికిని చెల్లును. నాటికలలో బహువిధపాత్రసృష్టికి చోటుచాలదు. కాని, ఉన్నపాత్రములు జీవల్లోకస్త్రీపురుషప్రాయములు. నాగానందమున కొంతవఱకు పాత్రవైవిధ్యమునుం గలదు.

శ్రీహర్షుని దృశ్యకావ్యరచనాప్రతిభ యమేయము. నాగానందమున నాయకుని తొలింటి ప్రణయకథ వెనుకటి యాత్మార్పణకథతో చక్కఁగ నతుకుటలేదు. ఇది లోపము. ఇట్టివి తన్నాటికలలో లేవు. అవి సర్వాంగసుందరములు. సంభాషణములు సహజమనోజ్ఞములు. భాషయు సంవిధానసముచితమును పాత్రోచితమును. వృత్తములు నాటికలలో చాలమట్టుకు పెద్దపెద్దవి. శార్దూలముల హడావిడి హెచ్చు. కవనమహిమచే కాళిదాసభవభూతులను శ్రీహర్షుఁడు పరిపోలకున్నను సన్నివేశసౌభాగ్యకల్పనము చేతను, పాత్రపోషణనైపుణియందును వారికిఁ దీసిపోఁడు. అందుచే "శ్రీహర్షోనిపుణఃకవిః" అనుటెంతయు సరిపడియున్నది.

ధరణికోట వేంకటసుబ్బయ్య.
సంగుభొట్ల నారాయణశర్మ.

నాటకలక్షణప్రతి.

దృశ్యము శ్రవ్యము అని కావ్యము రెండువిధములు. అందు దృశ్యము అభినయింపఁబడును. దానికే నటునియందు రామాదిరూపము నారోపించుటచేత రూపకమని నామాంతరము. అభినయమనఁగా అవస్థను అనుకరించుట. రూపకము ఉపరూపకము అని రూపకము రెండువిధములు. అందు నాటకము ప్రకరణము భాణము ప్రహసనము డిమము వ్యాయోగము సమవకారము వీథి అంకము ఈహామృగము అని రూపకము పదివిధములు. ఉపరూపకము పదునెనిమిదివిధములు. రత్నావళి నాటికయను నుపరూపకజాతిది. [కడమ రూపకములకును ఉపరూపకములకును దానిదానికి చెప్పఁబడువిశేషము దప్ప సామాన్యలక్షణ మెల్ల నాటకమునకు ఎట్లో అట్లే యుండవలయును.]

నాటక లక్షణము. (చూ. ఉపోద్ఘాతము- పుట 5.)

అంకలక్షణము:—అందు ముఖ్యనాయకుని చరితము ప్రత్యక్షముగా చూపఁబడును. రసభావములు వెలుఁగుచుండును. శబ్దార్థములు అగూఢముగాను గద్యవాక్యములు చిన్నవిగాను ఉండవలయును. ఏదే నొక యవాంతరప్రయోజనము సమాప్తిచెందవలయును. బిందువు కొంచెము అంటియుండవలయును. కార్యములు పెక్కుగా నుండఁగూడదు. బీజమునకు సంహారము కూడదు. నానాసంవిధానములు వలయును. పద్యములు మిక్కుటముగా నుండఁగూడదు. ఆవశ్యక కార్యములను భంగము కలుగఁగూడదు. కథ అనేకదినములు పట్టునదిగా నుండఁగూడదు. నాయకుఁడు ఆసన్నుఁడుగా నుండవలయును. పాత్రములు మువ్వురు నలుగు రుండవలయును.

ఈవక్ష్యమాణములు అందుండఁగూడవు.—దూరమునుండి పిలుచుట, చంపుట, యుద్ధము, రాజ్యము దేశము లోనగువానికి ఉపప్లవము, పెండ్లి, భోజనము, శాపము, ఉత్సర్జనము, మరణము, రతము, దంతక్షతములు సేయుట, నఖక్షతములు సేయుట, ఇట్లు లజ్జాకరములగు నితరకృత్యములును, శయనించుట, మోవియానుట, ఇత్యాదులు, నగరాదులను ముట్టడించుట, స్నానమాడుట, మైపూఁతపూసికొనుట,— ఇవి అంకమందు చూపఁగూడదు. అంకము మిక్కిలి దీర్ఘముగా నుండఁగూడదు, దేవీపరిజనాదులయు మంత్రులయు వణిజులయు భావరసోద్భవములైన ప్రత్యక్షచిత్రచరితములతోఁ గూడినదై యుండవలయును; దానియంతమున పాత్రము లందఱును నిష్క్రమింపవలయును.

రంగద్వార ప్రస్తావనాదులు కలదై బీజమును ఫలమునుగలదై ఒక యంకము గర్భములోపల ప్రవేశించినదైన మఱియొకయంకము గర్భాంక (Interlude) మనఁబడును. ఉదా. బాలరామాయణమందలి సీతాస్వయంవరమును ఉ. రా. చరితమందలి కుశలవ జననభాగమును, వేంకటరాయశాస్త్రులవారి ప్రతాపరుద్రీయమందు అష్టమాంకమున ఢిల్లీ సుల్తాను మ్రోల వర్తకు లాడించినభాగమును.

నాటకమందు ముందుగా పూర్వరంగము, అటుపిమ్మట సభాపూజ, తర్వాత కవిని పేర్కొనుట, నాటకమును గూడ పేర్కొనుట, తర్వాత ప్రస్తావన. అందు నాట్య

వస్తువుకంటె ముందుగా రంగవిఘ్నోపశాంత్యర్థము నటులు గావించునట్టిది పూర్వరంగ మనఁబడును. దీని యంగములలో ముఖ్యమైనది నాంది యనునది. ఆశీర్వచనముతోఁ గూడినట్టిది దేవద్విజ నృపాదుల స్తుతి నాంది యని చెప్పఁబడును. అది మంగళకరము లైన శంఖ చంద్ర కమల చక్రవాక కైరవములను వచించునదియు, పండ్రెండు కాని, యెనిమిది కాని పదములు గలదియుఁ గావలయును. ప్రాయికముగా నాటకములలో నాంది యని తెలుపఁబడుచున్నట్టిది పూర్వరంగముయొక్క రంగద్వారనామకమైన యంగముగాని నాంది గాదని కొందఱ మతము.

సూత్రధారుఁడు మధురములును కావ్యార్థసూచకములును అగు శ్లోకములచేత రంగమును ప్రసన్నముగాఁ గావించి రూపకనామమును కవినామ గోత్రాదులను కీర్తింపవల యును. భారతీవృత్తి నవలంబింపవలయును. ప్రాయికముగా నేదేని యొక ఋతువును ప్రస్తావింపవలయును. భారతి యనఁగా సంస్కృతప్రాయమును నరాశ్రయము నగు వాగ్వ్యాపారము.

సూత్రధారుఁడు నటితోఁ గాని విదూషకునితోఁ గాని పారిపార్శ్వకునితోఁ గాని, తాఁ జేయఁబోవు కార్యమును సూచించుచు సంభాషించునది ప్రస్తావన యనఁబడును. కొన్నిచోట్లఁ దమకార్యములనుండి యుత్పన్నములైన ప్రస్తుతమును ఆక్షేపించునవైన చిత్ర వాక్యములచేత చేయు సంలాపము ఆముఖ మనియుఁ బ్రస్తావన యనియుఁ జెప్పఁబడును.

విదూషకుఁడు— కుసుమవసంతాదినామములు, పని, దేహము, వేషము, భాషితము, లోనగువానిచేత హాస్యము కలిగించువాఁడు, కలహప్రియుఁడు, భోజనప్రియుఁడు.

కంచుకి— అంతఃపురచారుఁడు, వృద్ధుఁడు, విప్రుఁడు, గుణగణాన్వితుఁడు, సర్వ కార్యార్థకుశలుఁడు.

ఏవస్తువు నాటకమునకు అనుచితమో, రసమునకు విరుద్ధమో, అట్టిదానిని వదల వలయును. వేఱువిధముగా నేని కల్పింపవలయును.

అంకములయందు చూపరానిదై యుండినను అవశ్యము తెలుపవలసినది యగునేని అర్థోపక్షేపకములచేత చెప్పవలయును. అర్థోపక్షేపకములు అయిదు—విష్కంభక ప్రవే శక చూళికాంకావతారాంకముఖములు.

విష్కంభకము భూతభవిష్యత్కథాంశములను తెలుపును, సంక్షిప్తార్థముగా నుండును, అంకమునకు మొదటిలోఁ జూపఁబడును. ఒకరో యిద్దరో మధ్యపాత్రముల చే జరుపఁబడిన యెడల శుద్ధమనఁబడును, నీచమధ్యపాత్రములచే జరుపఁబడినచో సంకీర్ణమగును. రత్నావళి I అం. మొదట శుద్ధవిష్కంభకము.

ప్రవేశకము నీచపాత్రములచే నీచవాక్యములచే చేయఁబడును. రెండంకముల నడుమ వచ్చును. మిగత లక్షణము విష్కంభకమునకుఁ బోలె. రత్నావళిని ప్రథమద్వి తీయ, ద్వితీయ తృతీయ, తృతీయచతుర్థాంకములనడుమ ప్రవేశకములు గలవు.

చూళిక యనునది పరదాలోనివారు, చేయునట్టి యర్థసూచన. ఉదా. రత్నావళి లో 12, 16, 52, పుటలలో.

అంకాంతసూచిత పాత్రములు ఆయంకమునకు తెంపు లేనియట్లుగానే పైయంక మును తొడంగుట అంకావతారమనఁబడును.

ఒకయంకములో అన్నియంకముల సూచనయు చేయఁబడునేని దానిని అంక
ముఖ మందురు.

స్వగతము— ఇతరులు వినఁగూడనిదేదో అది ఇట స్వగతమని యంగీకృతము.

ప్రకాశము— అందఱు వినఁదగినది.

అపవారితకము— తానుచోటుమాఱి అన్యునికి చెప్పెడిగుహ్యము.

జనాంతికము— కథామధ్యమున త్రిపతాకాహస్తముతో ఇతరులను ఎడసేసి జన
సమీపమున ఇరువురు ఒండొరువులతో రహస్యము భాషించుట జనాంతిక మనఁబడును.

ఆకాశభాషితము— వినెడుపాత్రములేకయే 'ఏమిచెప్పెదవు' అని చెప్పనియర్థ
మునే వినుట నభినయించి ప్రయోగించుట ఏదికలదో అది ఆకాశభాషితము.

బీజ బిందు పతాకా ప్రకరీ కార్యములు అయిదు అర్థ ప్రకృతులు.

ఇంచుకగా ఉద్దేశింపఁబడి బహుప్రకారముల వ్యాపించునది ఫలమునకు ప్రథమ
హేతువు బీజ మనఁబడును.

అవాంతరకథ విచ్ఛేద మొందినప్పుడు దానిని పైకథతో సంధానము చేయు
నట్టిది బిందువు.

వ్యాపి యగు ప్రాసంగికవృత్తము పతాక యనఁబడును.

ప్రాసంగికమై ఏకదేశస్థమగు చరితము ప్రకరి.

ఏది సాధింప నపేక్షితమో దేనికొఱకై యత్నారంభమో దేని సిద్ధిచే సమాప్తియో
అది కార్య మనఁబడును.

ఫలార్థులు తొడంగిన కార్యమునకు అయిదు అవస్థలు:—ఆరంభ యత్న ప్రాప్త్యాశా
నియతాప్తి ఫలాగమములు.

వరుసగా ఈయైదవస్థలును మున్ను చెప్పిన యర్థ ప్రకృతులతో యోగముం
బొందుటచేత ఇతివృత్తము అయిదుభాగము లగును. అవి క్రమముగా ముఖ ప్రతిముఖ
గర్భ విమర్శోపసంహారము లని అయిదు సంధు లగును.

[సంధ్యాదుల సమన్వయము "రత్నావళీనాటికానిర్మాణము"నఁ దెలియనగును.]

నాట్యపరిభాష—

రాజును 'స్వామీ, దేవా' అని భృత్యులును, 'భట్ట' అని అధములును, 'వయస్యా'
అని విదూషకుఁడును వచింతురు. విదూషకునిరాజు 'వయస్యుఁడా' అనియేని పేరిచేతనేని
వచింపవలయును. నటీసూత్రధారులు ఒండొరులను 'ఆర్య' నామముచేత వచింపవల
యును. అధములు సములను 'హండే' అనునది, రాణిని చేటిని విదూషకుఁడు 'భవతి'
అనవలయును. భూపతిని 'మహారాజ' 'స్వామి' అనవలయును. ప్రకృతులు రాజు కూఁ
తును 'భర్తృదారిక' అనవలయును. జ్యేష్ఠమధ్యమాధములు స్త్రీని తత్పతినెట్లో అట్లు
సంబోధింపవలయును. విస్తరము. ఆం. సా. ద. షష్ఠపరిచ్ఛేదమున నెఱుంగఁదగును.

శ్రీ

రత్నావళీనాటిక.

నాంది

శా. పాదాగ్రస్థిత [illegible], [illegible] ప్రత్యగ్రయిక్
హా సేఁ దాసోహంబు [illegible], హైమగిరి [illegible] స్వేదైయు, పూజా[illegible]
[illegible] నాయకటుక్ [illegible] తోయముల్ [illegible] నుండగా, మాళిక్రై చిమ్మ, నం
దేవమం [illegible] మా పుష్పాంజలి యనంతశ్రీలు మీ కిచ్చుతన్. ౧

మఱియు,

మ. స్వలిగోత్రన్ మది చింతయగున్, సహజ యాదృష్ట్ లజ్జ పెనక్కగన్,
[illegible] బాష్పలీలసత్ సాముఖ్యమును [illegible]గా,
[illegible] గురిన్ [illegible]
[illegible] మేలుతన్. ౨

మఱియుఁ,

తే. 'ప్రకృతిని గాంచి [illegible] మాను [illegible] సివ, గాఢమన సీకుఁ దగుర
మత్సమత్కి మై [illegible] ; దాసినే భాగమిటులను దన్పుకొర,
కృష్ణకంధరా ప్రహ ముజ్జగింపు, మానగండ.'—యనుఁ గిన్క నెవని సగ్రఫువయు
నర్ధభవయు నాదేవుఁ డనల్పకరుణ, సర్వసౌభాగ్యములు మీ కొసంగుఁ గాత. 3

మఱియు,

తే. 'కినుక జ్వలియించుదృక్త్రయిఁ గినినయంత
మూఁడుపహాన్నలునుక్ మచ్చుమడీఁగి నమసె;
చికురశరగణములు శలచీర లాడియ
వద్దిరిలి బుఱ్ఱెజాలు భీతి ధరణిఁ బడెరి;
దత్కుఁడు నులించు, నేడ్చుఁ దక్షుత్ని జాలి,
మందలుంగ వేల్పులును మటుమాయ మైరి'—

అని హసించుచు దేవికి యజ్ఞ సిహాపిఁ
జెప్పెడు శివుండు మిమ్ము రక్షించుఁ గాత. ౪

[ఇదియుఁగాక,

తే. జయము రిక్కలదొరకు, నంజలి సురలకు,
ద్విజవృషుల్ నిరుపద్రవస్థితిఁ బడయుత,
పుడమి సస్యసమృద్ధిఁ బొలుపొందుఁగాత,
విభుఁడు సంప్రహృష్టుఁడు ప్రతాపించుఁ గాత.] ౪(a)

ప్రస్తావన.

నాంద్యనంతరము.

సూత్రధారుఁడు:—అతివిస్తర మేల ? నేఁడు విక్రమసింహపురీ శ్రీరంగనాయక స్వామి వసంతోత్సవమునకు మిళితులైన రసికపరిషత్సభ్యులు సభ తీరి నన్ను సబహుమానంబుగా పిలువంపించి యిట్లానతిచ్చినారు.— "మామిత్రులు వేదము వేంకటరాయ శాస్త్రిగారు శ్రీహర్షప్రణీత రత్నావళీనాటికకు ఆంధ్రంబున రచించిన యనువాదమును పఠించితిమేగాని ఆటలోఁ జూడనైతిమి. కావున నీవు మా మ్రోలనాడించి మా కానందంబు గావింపవలయును." అని. [పరిక్రమించి చూచి] కావున నిప్పుడు నేపథ్యరచనం గావించి వారి యభిలషితమును నెఱవేర్చెద: [పరిషత్తువంకఁ జూచి] ఆహా! సకలసామాజికులయొక్క మనస్సులు వశీకృతము లయ్యె నని నా నిశ్చయము. ఏల యన—

శా. శ్రీహర్షుండు కృతిప్రణేత, సభయుం జేరె గుణగ్రాహి, యీం
తే హృద్యంబగు వత్సరాజకథయుం, నేర్పొప్పు మా నాటలో;
ఈవాసిద్ధి నొసర్చు నిం దొకొకం డొకండే; యేమి భాగ్యంబొ నేఁ!
డాహా! సర్వగుణంబులుం గలిగె నా కానందరాజ్యంబుగాన్ ! ౫

శా. వేంకటరాయశాస్త్రి కవి, కీనులవిందులు వత్సరాట్కథల్,
కొంకము లేము నాట్యమునఁ, గోవిదసత్తము లీసభాసదుల్ ;
ఇంకను నేమి గావలయు, నిం దొకఁ డొక్కఁడె కార్యసిద్ధి కా
టెంకి, యి వన్నియుం గలయు శీవిని దైవ మొసంగెఁ నేఁటికిన్. ౬

కావున నింటికరిగి యిల్లాలిం బిలిచి సంగీతక మారంభించెదను. [పరిక్రమించి నేపథ్యాభిముఖము గాంచి] ఇది మాయిల్లు. లోనికిం బోయెద. [చొచ్చి] ఆర్యా! ఇటురమ్ము.

నటి [ప్రవేశించి]—ఆర్యపుత్రా, ఇదుగో వచ్చినాను. ఏమనుపు చేయమంటావో ఆజ్ఞాపించు.

సూత్ర.—ఆర్యా, ఈసభవారు చిత్తానికి సంతోషోత్సుకులై యున్నారు. కావున నేపథ్యము దాల్పుము.

నటి.—[నిశ్వసించి సనిర్వేదము] ఆర్యపుత్రా, నీకు చింత లేదు మఱి నీవు ఆడకేమి? నే నంతోనో అదృష్టహీనురాలిని. నాకు ఒక్కతే కూతురు. దాన్ని నీవు ఏలాగో దేశాంతరంలో ఇచ్చినావు. మఱి దూరదేశంలో ఉన్న పసిపిల్లతో దానికి పెండ్లి ఏలా గవుతుందా అనే చింతచేత నాకు ఏమీ తోచడం లేదు. ఇటువంటి యవస్థలో నేను ఆడడం యేమిటి?

సూత్ర.—ఆర్యా, [illegible] దిగులుపడకు, ఇది చూడు.

తే. కడచినదుముననూ, [illegible]
యొండు [illegible], తెచ్చి,
[illegible]
[illegible]. ౭

[నేపథ్యమున]

బళీ! భరతపుత్రుడా, బళీ! ఏమి యుక్తి, సందేహము లేదు. "కడచినదుము" ఇత్యాది.

సూత్ర.—[విని, నేపథ్యాభిముఖముగా గాంచి] ఆర్యా, ఇంకను తామసించెద వేమి? వీడుగో నాతమ్ముడు యౌగంధరాయణ వేషమును దాల్చి వచ్చుచున్నాడు. రా మఱి. మనమును అనంతరకరణీయము లయిన యితర వేషముల ధరించి సిద్ధపడుదము.

[అని నిష్క్రమింతురు.]

ప్రస్తావన సమాప్తము.

విష్కంభకము.

[అంతట, హృష్టుఁడు యౌగంధరాయణుఁడు ప్రవేశించును.]

యౌగంధరాయణుఁడు.—ఇదియిట్లే. సందేహములేదు. ["కడలినడుమ" ఇత్యాది మరలం బఠించి] కాదేని, *సిద్ధుని యాదేశమును విశ్వసించి నేను సింహళేశ్వరుని ప్రార్థించిన యాతని కూఁతురు సముద్రములో ఓడ పగిలి మునిఁగినట్టిది ఒకపలకం బడసి లేచుటయుం, కౌశాంబివాఁడు వణిజుఁడు సింహళమునుండి వచ్చుచు ఆయవస్థలో నున్న యాబాలను కాచుటయుం, అతఁడు రత్నమాలాచిహ్నముచేత ఆమెను ఆనవాలుపట్టి యిటకుం దెచ్చుటయును, ఇది యెట్లు ఘటిల్లును? [హర్షముతో] ఎల్లవిధములను నాయేలికకు అభ్యుదయములు ఒనఁగూడుచున్నవి. [ఆలోచించి] నేను ఈమెను †సగౌరవముగా దేవిచేతం బెట్టుటయు యుక్తమే. వింటిని గదా ఇచ్చటికంచుకి బాభ్రవ్యుఁడు సింహళేశ్వరమంత్రియగు వసుభూతితోఁ గూడి ఎట్లో సముద్రమునుండి గట్టెక్కినవాఁడై, ‡కోసలుని సమయింపంబోయియున్న రుమణ్వంతునితోఁ గలసినాఁ డని. ఈ విధముగా ప్రభుప్రయోజనము సిద్ధప్రాయమ య్యెనను నాకు ధృతిం గూర్ప కున్నది! కష్టము గదా భృత్యభావము.

తే. ఒడయనికి మేలు కూర్చుసీయుద్యమమున, నిట్లు దైవంబు చేయూఁత యిచ్చియుండె,
నగును నిచ్చలు సిద్ధి; య ట్లైనఁ బలికి, జంకుచున్న డెందు స్వచ్ఛందచారి నగుట.

[నేపథ్యమునం గలకలము] [రా

[విని] అహో! మృదుమధుర మృదంగవాదనానుగతం బయిన సంగీతముతోడి పౌరులచర్చరీధ్వని మ్రోల నుద్గమించుచు వీనులకు విం దొనర్చుచున్నది! ఇందువలన నే నూహించెద - మదనమహోత్సవముచే పెంపొందుచున్న యీ పౌరజనప్రమోదముం గాంచువాఁడై ప్రభువు ప్రాసాదమునకు తరలినాఁ డని. [ఊర్ధ్వము చూచి] అహో! అప్పుడే ప్రభువు ప్రాసాదము నెక్కినాఁడే! ఇదె యీతఁడు—

తే. ప్రియవసంతుండు, విశ్రాంతవిగ్రహుండు, జనమనోనిలయుండు, రతిసంగతుండు;
స్వమహమును జూచువిపుట సాక్షాత్కరించు, ప్రసవధనుఁ డన నదె వత్సరాజు వచ్చు.

కావున నేను మహాదేవికిం జని కార్యశేష మరసెద. [అని నిష్క్రమించును.

విష్కంభకము సమాప్తము.

---

*సిద్ధాదేశః—యోఽస్యాః పాణిగ్రహణం కరిష్యతి స సార్వభౌమో రాజా భవిష్యతీతి సిద్ధస్యాదేశః.

† సగౌరవమ్—"భగినీబుద్ధ్యా." ప్రియ.

‡ కోసల—ఉత్తరకోసల కాదు. 'విన్ధ్యదుర్గావస్థితస్య కోసలనృపతేః'

ప్రథమాంకము.

[అంతట ఆసనస్థుఁడు ధృతవసంతోత్సవవేషుఁడు రాజు ప్రవేశించును, విదూషకుఁడును.]

రాజు.—[హాస్యముతోఁ గాంచి] సఖుఁడా, వసంతక!

విదూషకుఁడు—ఆనతియ్య వయ్యా.

రాజు.—

మ. సమయం జేసితి నైటిలల్, వసుమతిన్ సన్మంత్రిపై నుంచితిన్,
శమితోపద్రవలన్ జనుల్ వినూతనప్రాప్తి రక్తుల్ సుఖుల్,
సమయం బామని, యూ, వసంతి భవనగున్; సంకేతసూత్రన్ ధృతిన్
సుమబాణుండు ధరించుఁగాకఁ దన వంచు; స్వాంత యాంపందు గా. ౧౦

విదూ.—[హాస్యములో] వయస్యుడా, నీవు చెప్పినది సరే. దీన్ని గురించి నీ వీలా గన్నావు గదా, అయినా నే నంటాంటాను, ఈ మదనమహోత్సవం నీదీ గాదు నాదు దేవుడిదీగాదు. బాపన *వటుకస్యైన నావాక్యనిదే అని. [చూచి] ఈమాట కేమి గాని, చూడవయ్యా చూడు, సారాయి తాగి కైపెక్కిన యువకామినులు స్వయంగా పైకొని చిమ్మనగ్రోవుల నెత్తి గురిపెట్టి చల్లిన వసంతముతో పౌరజనులు ఉల్లాసం మీరఁ ఆడుతూవున్న యీనృత్యముచేతను ఎక్కడ చూచినా ఇచ్చట మెచ్చుగా హెచ్చుగా వాయిస్తూవున్న మద్దెళల ధ్వనితోటి చర్చరీశబ్దాలచేతనున్ను రాజమార్గపు మొగాలాలు మోగుతూవుండగా బుక్కాచల్లకాలచేత దిట్టమయిన దశదిక్కుల మొగాలతో ఈ మదనమహోత్సవం ఎంత శోభిస్తూవుందో చూడు.

రాజు.—[హర్షముతోఁ గలయం గని] అహో! పౌరుల ప్రమోదము పరమోచ్ఛ్రితిం బొందియున్నది!

తే. కాంతుమశీోదగౌర బుక్కాప్రవృష్టి, సకలదిశలవు సిడఁ దొలుసంజసిరిని,
శిరములను వంప †వంజాలశేఖరములు, మేనులను ముంప నగలకడానిడాలు,
తవదువేసమున ధనేశుధనగృహంబు, జవురుగొని నాఁగ నొప్పెకాంతి యిపుడు
బంగరుమొలాము గొనిరి సర్వజను లనఁగఁ, బసిమి యొగ్గఁడె వస్నెఁగాఁ బరిధవిల్లె.

---

*వటుకస్య—బాలకస్య.

†Spring-flowers—కిక్కరాళ, చూత, వకుళ, చమ్పక, అశోక...

మఱియును,

శా. పౌరుల్ ముంగిటఁ గ్రొవ్వులన్ గురిసి గాల్వ[illegible], ధృతుల్
మూరింబో, నటియింపఁ, గ్రొక్కడులయుపుల్ [illegible]
నారీమండలి[illegible]చెంద్ర ము[illegible], [illegible]
యిం[illegible] [illegible] చెం[illegible] [illegible] [illegible]. ౧౨

విదూ.—[చూచి] ప్రియవయస్యుఁడా, బలేజాణలయినసరుసులు గూటి [illegible] గ్రొవ్వలతో చిమ్మిన [illegible] వసంతా[illegible] [illegible] [illegible] ఈబోగాల యిమ్మైకత్తెలు [illegible] విలసిస్తున్నారో చూడు.

రాజు.—[చూచి] [illegible], [illegible]. [illegible],

ఉ. [illegible] [illegible] బలుమబ్బులు [illegible] [illegible]
[illegible] [illegible] [illegible] [illegible].
[illegible] [illegible] [illegible] [illegible] భుజం[illegible]
[illegible] మీఱి సన్ను [illegible] [illegible] జేసెనే. ౧౩

విదూ.—[చూచి] ఓ వయస్యుఁడా, ఇదుగో [illegible] [illegible] తగినట్లు వసంతాభి[illegible] [illegible] [illegible] [illegible] [illegible], [illegible] [illegible]. చూడు ప్రియవయస్యా.

[అంతట [illegible] [illegible] [illegible] [illegible] పాడుచు
ఇరువురు చేటీలు ప్రవేశింతురు.]

గేయము

[illegible] [illegible] వచ్చెనే! [illegible] [illegible] [illegible]!
[illegible] [illegible] [illegible] [illegible]! [illegible] [illegible] [illegible]!
[illegible] [illegible] [illegible] [illegible], [illegible] [illegible] [illegible],
తొగకంటి యీలువ [illegible]ంచెనే, చిగురుఁబోఁడి [illegible]. ౧౪

క. మానుమును మధుమాసం బిటు, [illegible] [illegible] [illegible], జయ్యన నంతన్
అను [illegible] [illegible], [illegible], [illegible] [illegible] [illegible] [illegible].

రాజు.—[చూచి] ఆహా! ఈ [illegible] [illegible] [illegible] మనోహరముగా నున్నది. అట్లేగదా:

ఉ. [illegible] [illegible] చెదరి [illegible] [illegible],
*[illegible] పాద మంటి యునుమట్టుగఁ గ్రందిలుచున్న [illegible],

---

* [illegible] (అకవివ) స్తనభర...[illegible] క్రీడన్త్యా అస్యాః—[illegible] ...[illegible], [illegible]...క్రన్దతీ, [illegible]...హన్తి.

ఘూర్ణమానం [illegible] మన్మథనక్,
కాను కుచాగ్రిసక్రము [illegible]ంబడ నక్త నటించుచున్నది [illegible]. ౧౬

విదూ.—[సవ్వుచు] వయస్యుడా, నేనుకూడా [illegible] నెట్టిన [illegible] దేవేలమన్న ఆడుతూ పాడుతూ [illegible] సేపు హోళీపండుగని గొంతించినస్తాను.

రాజు.—[చిఱునవ్వుతో] వయస్యా. [illegible].

విదూ.—సరేదా. [అని లేచి [illegible] నటించుచు] ఓ మదనికా, ఓ చూతలతికా, [illegible] నన్ను [illegible].

మదని.—[illegible] [illegible]. [illegible].

[illegible].—[illegible] ?

[illegible].—[illegible].

[illegible].—[illegible] ?

[illegible].—[illegible].

విదూ.—[illegible] [illegible] ! [illegible] [illegible] [illegible] ? [illegible].

[illegible] అయిన [illegible].

[illegible].—[illegible] ; [illegible] ? [illegible] ; [illegible].

విదూ.—[illegible] [illegible] [illegible].

రాజు.—[illegible] [illegible] !

విదూ.—[illegible] [illegible].

చూతలతిక.—[illegible], [illegible] సేపు ఆడినాను. [illegible] [illegible] [illegible].

మద.—[illegible], [illegible], అలాగే చేతాము.

ఇద్దరు.—[illegible] జయం జయం [illegible]. దేవరా, దేవిగారు ఆజ్ఞ [illegible] - [అని [illegible] లజ్జను నటించుచు] కాదు, కాదు, విజ్ఞాపిస్తున్నారు.

రాజు.—[సంతోషముతో నవ్వి ఆదరముతో] మదనికా, ఆజ్ఞాపించుచున్న దను టయే రమణీయము, మఱి మదనోత్సవములో అది మఱియు రమణీయము. కావున చెప్పుము దేవి ఏమాజ్ఞాపించుచున్నదో.

విదూ.—ఓసి దాసికూఁతురా, ఏ మాజ్ఞాపిస్తున్నారే దేవిగారు ?

చేటికలు.—దేవిగారు ఈలాగు ఆజ్ఞాపిస్తున్నారు, ఏమనంటే,—నే నిదుగో వెళ్లి మకరందోద్యానములో ఎఱ్ఱయశోకముకింద ప్రతిష్ఠచేసిన దేవుణ్ణి పూవిల్తుణ్ణి పూజ చేస్తాను. ఆర్యపుత్రుడు అక్కడికి విజయంచేయవలెను.—అని.

రాజు.—వయస్యుఁడా, ఏ మందువు? ఉత్సవముమీఁద ఉత్సవము వచ్చినది!

విదూ.—మఱి లే, అక్కడికే వెళ్లాం ఎందుకంటే అక్కడికి వెళ్తే భోజన కుఱ్ఱవాడికి నాకు స్వస్తివాచనం ఏమయినా దొరుకుతుంది.

రాజు.—మదనికా, పోయి దేవికి నివేదింపుము, ఇదె నేను మకరందోద్యానమునకు వచ్చితి నని.

చేటికలు.—ఏలినవారియాజ్ఞ. [అని నిష్క్రమింతురు.

రాజు.—వయస్యుఁడా, రా దిగుదము.

[అని యిరువురును ప్రాసాదావరోహణము నటింతురు.

రాజు.—వయస్యుఁడా, మకరందోద్యానమునకు దారి చూపుము.

విదూ.—ప్రభూ, ఇటు రమ్ము. [అని పరిక్రమింతురు.

విదూ.—[ఎదురుగా గాంచి] ఓయి ఇదే ఆమకరందోద్యానము. రా మఱి ప్రవేశింతాము. [అని ప్రవేశింతురు.

విదూ.—[ఆశ్చర్యముతో] మహారాజా, చూడుచూడు, ఈమకరందోద్యానము, పిల్లతెమ్మెరలచేత ఊగులాడుతూవున్న నవచిన మొలమావి పూగుత్తుల పుప్పొడి ముత్తాలతో మేలుకట్టు కట్టినట్లై కెక్కిన తేనెతిండుల ఝంకారగానాలతో కోయిలల చేత తియ్యబల్కులు నీకు చెవులపండువుగా పలికించుచు నీరాకకోసం మహాదరము చూపుతూ వున్నది. మఱి ప్రవేశించు.

రాజు.—[కలయం గని] ఆహా! మకరందోద్యానము ఎంత రమణీయముగా నున్నది! ఏలన నిచ్చట,—

ఉ. మోసుల వైద్రుమంబులను మొట్టెడు లేఁతచివుళ్ల సెట్టునై,
గాసటబీసటే *యళులక్రందుకలార్భటిఁ గేలిఁ బల్కుచున్,
త్రోసెడి తెమ్మెరన్ గొమలులోడుకఁ దూలఁగఁ దామఁ దూలుచున్,
భాసిలుఁ గైపు గాంచె మధుభక్తము లాట నన్ మహీజముల్. ౧౪

మఱియును,

* 'అళి' So that the hum may be tumultuous like the gabbling in an alehouse.

తే. పొగడ *గురిసెను మాలానఁ బూలవానఁ
గల్లగండూషముల వెలిఁ గ్రక్కెననఁగ ;
వెనుకఁ జిక్కెనసంపెంగ ననిచె మువ్వ
తామ్రతరుణీముఖేందు సంధానగరిమ ;
అలకించి యశోకపాదాహతులను
గుబ్బెతలయందియల †రొద, లుబ్బి మీఱి,
తేఁటితుటుములు ‡ఝుంకారదీర్ఘగీతి
ననుకరణ మొనరించెడి ననఁ జెలంగు. ౧౮

విదూ.—[విని] వయస్యా, ఇది తుమ్మెదలు అందెలశబ్దాన్ని అనుకరించడం కాదోయి, ఇది దేవిపరిజనంయొక్క అందెల శబ్దమే.

రాజు.—అవునోయి, సరిగా కనిపట్టితివి, వయస్యా.

[అంతట కాంచనమాల వాసవదత్తయు పూజోపకరణములు చేఁగొని సాగరికయు విభవంబుగ పరివారంబును ప్రవేశింతురు.]

వాసవదత్త.—ఓసీ కాంచనమాలా, నాకు మకరందోద్యానానికి దారి చూపు.

కాంచనమాల.—భట్టిని, ఇటు ఇటు.

వాస.—[పరిక్రమించి] ఓసీ కాంచనమాలా, నేను మదనపూజ దేని కింద చేయనున్నానో ఆ రక్తాశోకము ఇంకా ఎంతదూరమే ?

కాంచ.—భట్టిని, ఇదుగో దగ్గరనే ఉన్నది, చూడు భట్టినీ. భట్టిని పెంచుకొన్న ఆ బండిగురుగింజ ఇదే దట్టంగా పొడమిన పువ్వులతో వెలుగొందుతూవున్నది. దీనికవల ఆకాలంలో పువ్వులు పూచేలాగ చేయడానికోసం ఏలినవారు ప్రతిదినము శ్రమపడుతూవున్న §ఆనవమాలిక. దీని కవతల దేవిపూజకు తావయిన ఆ యెఱ్ఱ అశోకము, అదుగో కనబడుతూ వుంది.

వాస.—అయితే రా, అక్కడికే త్వరగా వెళ్దాము.

కాంచ.—రా భట్టినీ, రా. [అందఱు పరిక్రమింతురు.]

---

* పొగదగురిసెను—మూ. వకులైర్వ్యాప్యతే. వామ్యతే is better.

† రసతాంనిర్భరం—రసతం నిర్భరం or రసతాంనిస్వనం.

‡ ఝుంకారస్యానుగీతైః—ఝుంకారస్వనగీతైః seems to be the correct reading.

§ నవమాలికా is a variety of జాజి. [జాజి Tel. జాజి and నవమాలిక = విరజాజి.] "నవ్యోజ్జాతివసన్తే" దర్పణః. Hence అకాలత.

వాస.—ఇదే పూజాస్థానము ఆ రక్తాశోకము. రా మతీ, నాకు పూజోపకరణములను తే.

సాగరిక.—[సమీపించి] భట్టిని, ఇదుగో సమస్తమూ సిద్ధముగా వుంది.

వాస.—[చూచి, ఆత్మగతము] అయ్యో, పరిజనులు ఎంతపొరబాటు చేసిరి ? ఎవనికంటి కగపడకుండా దాస్తూ వున్నానో అతని కంటియెదటనే పడనున్నది. కానీ, ఈలాగు చెప్తాను గాక. [ప్రకాశము] ఒసే సాగరికా, ఏమే నీవు పరిజను లందఱూ మదనమహోత్సవంలో మైమరిచివుండగా గొరవంకను విడిచి యిక్కడికి వచ్చినావు ? దానికాడికే తక్షణం వెళ్లు. ఈపూజాద్రవ్యాన్ని కాంచనమాలచేతికి అప్పగించు.

సాగ.—భట్టినియాజ్ఞ. [అట్లు చేసి కొలఁదియడుగులు నడచి ఆత్మగతము] శారికనేమో నేను పదిలంగా సుసంగతచేత అప్పగించితిని. ఇక్కడ దీన్ని చూడడానికి నాకు ఆశ గలదు. ఏమంటే, దేవుణ్ణి కుసుమాయుధుణ్ణి మానాయనగారి అంతఃపురంలో ఏలాగు పూజచేస్తారో ఇక్కడకూడా ఆలాగే చేస్తారా, కాక మఱోకలాగుచేస్తారా, చూతామని. అందుకోసము నేను ఎవరికీ కనపడకుండా వుండి చూస్తాను [పరిక్రమించి చూచి] కనక ఇక్కడ పూజాసమయం వచ్చేలోపల నేనున్ను భగవంతుణ్ణి పూజించడానికి పువ్వులు కోస్తాను. [అని పువ్వులు కోయుంటను అభినయించును.

వాస.— కాంచనమాలా, అశోకమూలమ్మున, భగవంతుణ్ణి కుసుమాయుధుణ్ణి ప్రతిష్ఠించు.

కాంచ.—భట్టిని యాజ్ఞ. [అని యట్లు చేయును.

విదూ.—వయస్యా, అంతెలరవళి నిలిచినది, కనక దేవి అశోకమూలానికి వచ్చిందని నేను తలుస్తాను.

రాజు.— [చూచి] చక్కఁగా ఊహించితివి. ఇదిగో దేవి, చూడు. * పుణ్యశీల,—

తే. *కుసుమసుకుమారమూర్తి యీబిసరుహాక్షి, వ్రతముచేఁ గొను †సూక్ష్మతరంబు గాఁగఁ
దనరుచున్నది ‡మకరకేతనుఁడు పజ్జ,నునిచికొన్నధనుర్యష్టియో యనంగ. ౧౯

కావున యిమ్ము సమీపింతము. [సమీపించి] ప్రియా వాసవదత్తా—

వాస.—[చూచి] ఓహో ఆర్యపుత్రుడే ! జయము జయము ఆర్యపుత్రునికి. మహా

---

* cr. క్షామాంమఙ్గళ etc. ప్రియ.

† ప్రాగేవతను, ఇదానీం నియమేన తనుతరమ్.

‡ మకరకేతోః—అశోకమూలే ప్రతిష్ఠాపితస్య. పార్శ్వస్థా నతుకరస్థా అతర్షా న కృష్టా, యతఇదానీం కామయితుం నోచిత అవసరః, నియమవ్యాపృతత్వాత్.

రాజు ఈచోటిని ఆసనగ్రహంచేత అలంకరించునుగాక ఇదుగో ఆసనము ఆర్యపుత్రుడు ఇక్కడ కూర్చుండవలెను. [రాజు నాట్యముచే కూర్చుండును.

కాంచ.—దేవీ, శోభించుచున్న యీ యశోకవృక్షముకాడికి వెళ్లి నీచేతితో నే పువ్వులు కుంకుమ చందనము వస్త్రాలు అర్పించి భగవంతుణ్ణి ప్రద్యుమ్నుణ్ణి పూజించు.

వాస.—నాకు పూజోపకరణాలను అందీ.

[కాంచనమాల అందిచ్చును. వాసవదత్త పూజించును.

రాజు.—ప్రియా, వాసవదత్తా,

ఉ. *నూతనమజ్జనప్రభవనూత్నవివిక్తవిశిష్టశోభతోఁ
ఖ్యాతకుసుంభరాగరుచిరాతిపరిస్ఫురదంశుకాంతతోఁ
ఆతతమోదముం గొలిపె డబ్బదళాయతనేత్రరో, మనో
జాతుని నోముచుఁ †మృదులశైశవవిద్రుమశాఖకైవడిన్. ౨౦

మఱియు,

క. దయితరో, మదనుని నోమెడుకయితో నీవంటినంతఁ గంగేళి నవో
దయ ‡మృదుతరాపటకిసాలయ మన నానేత్రయుగళి లాలన గొల్పన్. ౨౧

ఇదియునుం గాక,

క. బాలరో, యనంగుఁ డిప్పుడు* చాలఁ దనయనంగతను నిజముగా దూఱున్ ;
ఏలనఁ దాను భవత్కరహేలా స్పర్శోత్సవంబు నెనయ నికతనన్. ౨౨

కాంచ.—భట్టినీ, భగవంతుణ్ణి ప్రద్యుమ్నుణ్ణి పూజించినావు. మఱి ప్రభువు గారికి తగిన పూజాసత్కారం కానీ.

వాస.—నాకు పువ్వులున్ను మైపూతనున్ను అందీ.

---

* A fresh lustre is imparted to the body by a bath; saffron and other powders are applied to the body which enhance the above said effect of the bath. Not that the queen was dirty before bathing like a kitchen maid. 'అస్త'—'మృతాన్యవసితేరమ్యే సమాప్తావస్త ఇష్యతే' శబ్దార్ణవః. cr. మేఘ "త్వయ్యాయస్తం ...జమ్బ్వావనాన్తాః"—see మల్లి's commentary.

† బాల-బాలేతికోమలతాతిశయలాభాయ. ప్రవాళః-విద్రుమః.

‡ మృదుతర-The hand is more tender than the కిసలయ.

cr. అన్యేభ్యోవనదేవతాకరతలై రాపర్వభాగోత్థితైః
దత్తాన్యాభరణాని తత్కిసలయోద్భేదప్రతిద్వన్ద్విభిః.

కాంచ.—భట్టినీ, ఇదుగో సమస్తము సిద్ధము.

[వాసవదత్త నాట్యముచే రాజును పూజించును.

సాగరిక.—[పూవులు తెచ్చుకొని] కట్టా కట్టా! పూవులు కోసుకొనే తమిలో మరిచి చాలా అలసిస్తిని. అందుచేత ఇదిగో ఈ వావిలిచెట్టుచాటున కనబడకుండా దాగి చూస్తాను. [చూచి] ఏమి! ప్రత్యక్షుఁడే అపూర్వుఁడు కుసుమాయుధుఁడు! మా నాయన గారి అంతఃపురంలో చిత్రరూపున ఈతని అర్చిస్తారు. ఇక్కడ ప్రత్యక్షుణ్ణిచేసి అర్చిస్తూ వున్నారు. కనక నేనున్ను ఇక్కడినుంచే ఈపువ్వులతోటి భగవంతుణ్ణి కుసుమాయుధుణ్ణి పూజిస్తాను. [అని కుసుమములను చిమ్మును.] భగవంతుఁడా కుసుమాయుధుఁడా, నీకు నమస్కారము. నాకు శుభదర్శనుఁడవు అగుదువుగాక. చూడదగిన దానిని చూస్తిని. నాకు అమోఘదర్శనుఁడవు కమ్ము. మఱి నన్ను ఎవరున్నూ చూడకముందే వెడలి పోతాను. [అని కొలఁదియడుగులుఁ నడచును.

కాంచ.—ఆర్యా, వసంతకుఁడా, రా, మఱి నీవు స్వస్తివాచనం గ్రహించు.

[విదూ.—సమీపించును.

వాస.—[విలేపనకుసుమదానపూర్వకముగా] ఆర్యా, ఇదిగో స్వస్తివాచనం పుచ్చుకో. [అని అర్పించును.

విదూ.—[హర్షముతో గ్రహించి] నీకు మేలగుగాక.

[నేపథ్యమున వైతాళికుఁడు పఠించును.]

చ. చరమగిరిన్ సమస్తరుచి జాఱిచి హేళి నభోంత మంటఁగా,
నరపతు లెల్లరుం గలసినారు భవత్సభ సంజప్రొద్దునన్
హరువుగ నిప్పుడో యుదయనా, కనువిందుల సారసప్రభా
హరముల నీదుపాదముల నబ్జునిపాదములట్లు గొల్వఁగాన్. ౨౨

సాగ.—[విని హర్షముతో రాజును చూచి సస్పృహాముగా] ఏమి! ఈయన నన్ను మా నాయన యిచ్చిన ఆ ఉదయనమహారాజా! [నిట్టూర్పునిగిడించి] కనక ఒరుల కొలువుచేత నొగిలిన దైనప్పటికీ ఈతనిదర్శనంచేత నాశరీరము నాకు బహుమత మైనది.

రాజు.—ఏమి! ఉత్సవముచేత వ్యగ్రచిత్తుఁడ నై సంధ్యాతిక్రమమును సయితము పరికింప నైతిని! దేవీ, కనుము.

క. ఉదయగిరితటాంతరితుని, నదె సూచించెడిని ప్రాచి యామినినాథున్
వదనసరోపాండిమముచే; హృదయస్థితుఁ డైనదయితుఁ బ్రియయేయును బోలెన్. ౨౩

దేవీ, మఱి లేతము, లోఁగిటికే పోవుదము.

[అందఱును లేచి పరిక్రమింతురు.

సాగ.—ఏమి! దేవి తరలిందే! కానీ. త్వరగా వెళ్తాను. [రాజును ఆసతో చూచి నిట్టూర్చి] ఏమి నామందభాగ్యత! ఈయనను చాలాసేపు చూడడానికైనా నోచనైతిని. [అని నిష్క్రమించును.

రాజు.—[పరిక్రమించుచు]

శా. దేవీ, నీముఖకాంతిచే నమృతరుక్తేజస్తిరస్కారతిచే
వేవే నాన సహించి యబ్జములివే విచ్ఛాయతం బొందెడిన్;
నీవిన్నాణపుటాడికంపుగణికల్ నిస్తంభితం బాడఁగాఁ
బూవుంగ్రోవుల లజ్జ డాఁగెడి నివే పుష్పంధయవ్రాతముల్.

[అందఱు నిష్క్రమింతురు.

వసంతమహోత్సవ మను ప్రథమాంకము
సమాప్తము

ప్రవేశకము.

[అంత శారికాపంజరమును చేకొని సుసంగత ప్రవేశించును.]

సుసంగత.—ఆర్యా! మరి యీగోరువంకను నాచేత బెట్టి ఎక్కడికి వెళ్లివుండును నాప్రియసఖ సాగరిక? [మఱియొకవంక చూచి] ఇదిగో నిపుణిక, ఇక్కడికే వస్తూవుంది. దీన్ని అడిగి చూస్తాను.

[అంతట నిపుణిక ప్రవేశించును.]

నిపుణిక.—తెలుసుకొన్నానుగదా ఏలినవారి వృత్తాంతాన్ని. మఱివెళ్లి భట్టినికి విన్నవిస్తాను. [అని పరిక్రమించును.

సుసం.—ఒసే నిపుణికా, ఎక్కడికో ఆశ్చర్యంచేత మైమరచినదాని లాగ నీవు ఇక్కడనే వున్న నన్ను లక్ష్యంచేయక దాటిపోతూవున్నావు?

నిపు.—ఏమి! సుసంగతా! ఒసే సుసంగతా, నీవు సరిగానే కనుక్కొన్నావు. నాయాశ్చర్యానికి కారణ మున్నది. ఏమంటే? నేడు దొరవారు శ్రీపర్వతంనుంచి వచ్చిన శ్రీఖండదాసుడనే పేరుగల ధార్మికుడివల్ల అకాలములో పుష్పించే లాగు చేసే దోహదాన్ని నేర్చుకొని తాను పెంచుకొన్న నవమాలికని దానిచేత పూలమొత్తముతో శోభించేలాగ చేస్తారట. ఆక్కడికి ఈవృత్తాంతాన్ని కనుక్కొమ్మని దేవిపంపగా వెళ్లి వస్తూవున్నాను. నీ వెక్కడికి వెళ్తున్నావు?

సుసం.—నాప్రియసఖిని సాగరికని వెదకడానికి.

నిపు.—ఓసీ, రంగులపెట్టె, చిత్తరుబలక, తూలిక, వీటిని చేతబెట్టుకొని సాగరిక అరటిచెట్ల యింటిలోపలికి వెళ్తూవుండగా నేను చూచినాను. అక్కడికి వెళ్లవే చెలీ. నేనున్న దేవికాడికే వెళ్తాను. [అని నిష్క్రమింతురు.

ప్రవేశకము సమాప్తము.

ద్వితీయాంకము.

[అంతట సాగరిక చిత్రఫలకపత్రికలం గొని మదనావస్థను నటించుచు ప్రవేశించును.]

సాగ.—హృదయమా, దయదాల్చు దయదాల్చు. ఎందుకు నీకు ఆయాసంతప్ప వేరే ఫలం లేని యీ దుర్లభజనప్రార్థనాహఠము? ఇది గాక, ఎత్తణ్ణి చూచిన మాత్రాన నీకు ఇటువంటి సంతోషం పెరుగుతూవుందో [ఆశ్చర్యముతో] మళ్లీ అత్తణ్ణి చూడ గోరుతూ వున్నావు. ఈనీమూఢత్వానికి ఏ మందును! కృతఘ్నుమా! ఓహృదయమా, పుట్టినప్పటినుంచి కూడా పెరిగిన యీనన్ను వదలి క్షణమాత్రదర్శనపరిచితుడైన ఆజనుని తగులుకొని పోతూ లజ్జపడవు! అయినా నిన్ను అననేల? నీయందేమి తప్పు? ఆ మేనులేనివాడిసారసాలధాకకు ఆగలేక నీవు ఈలాగు చేయబూనినావు. కానీ. ఆ యనంగుణ్ణి నిందిస్తాను. [కన్నీళ్లతో కేలుమోడ్చి, మోకారించి] భగవంతుడా, కుసుమాయుధుడా, సకలసురాసురులను జయించిన వాడవు. నీవు స్త్రీజనాన్ని కొట్టుతూ లజ్జపడవేమి? [ఆలోచించి] నిశ్చయంగా మందభాగ్యురాలికి నాకు ఈదుర్నిమిత్తంచేత అవశ్యం మరణము మూడినది. [చిత్తరుబలకను చూచి] మఱి యిక నెవ్వరూ రాకముందే చిత్రఫలకాన ఈయభిమతజనుణ్ణివ్రాసి చూచి, నాయిష్టాన్ని నెఱవేర్చుకొంటాను. [సావష్టంభముగా ఏకాగ్రచిత్తయై నాట్యమున చిత్తరుబలకం గొని నిట్టూర్చి] నాకొనచేయి అతిభయంచేత అమితంగా వణుకుతూ వున్నప్పటికి అత్తణ్ణి చూడడానికి ఉపాయం లేనందున వ్రాసిచూస్తాను. [అని వ్రాయుటను నటించును.

[అంతట సుసంగత ప్రవేశించును.]

సుసం.—ఇదిగదా ఆయరటియిల్లు. ఇందులో ప్రవేశిస్తాను. [ప్రవేశించి చూచి ఆశ్చర్యముతో] ఇదే నాప్రియసఖి సాగరిక, ఏమి! ఇది యేమో బలమైన అనురాగం హృదయాన్ని లాగుతూవున్నలాగు ఏమోవ్రాస్తూ నన్ను చూడకున్నది. కానీ, దీనికంటికెదుట బడకుండా ఇదేమిటో కనిపెడతాను. [స్వచ్ఛందముగా ఆమెవెనుక నిలిచి కాంచి సంతోషముతో] ఏమి! ప్రభువును వ్రాసింది! బళీ ప్రియసఖి బళీ! కాకేమి! కమలాకరాన గాక రాజహంసి మరియొక్కడ ప్రియపడుతుంది!

సాగ!—[బాష్పములతో] ఇతణ్ణి వ్రాసితిని, కాని ఎడతెరపిలేకుండా రాలుతూవున్న బాష్పాలచేత నాదృష్టి చూడలేకున్నది. [మొగ మెత్తి అశ్రువులను తొలంచుకొనుచు సుసంగతను చూచి ఉత్తరీయముతో చిత్రఫలకను కప్పుచు చిఱునవ్వు నవ్వి] ఓహో ప్రియసఖి సుసంగత ! [అని లేచి చేపట్టి] సఖీ. సుసంగతా, ఇక్కడ కూర్చో.

సుసం.—[కూర్చుండి, బలాత్కారమున ఫలకముం గొని చూచి] సఖీ, ఎవరిని నీ విక్కడ వ్రాసినావు ?

సాగ.—[లజ్జతో] ఈజరుగుతున్న మదనోత్సవంలో కామదేవుణ్ణి వ్రాసినాను.

సుసం.—[చిఱునగవుతో] ఎంతటిజాణవే ! మఱి యీచిత్తరువు శూన్యంగా కనబడుతున్నది. కనక నేనున్ను ఇందులో ఆయనసరసను రతీదేవిని వ్రాస్తాను.

[వర్తికం గొని నాట్యమున రతీమిషచేత సాగరికను వ్రాయును.

సాగ.—[చూచి కోపముతో] సఖీ, నీవు నన్నేల యిక్కడ వ్రాసినావు ?

సుసం.—[నవ్వి] ఎందుకే కారణం లేకనే కోపగిస్తావు ! నీవు ఎటువంటి కామదేవుణ్ణి వ్రాసినావో నేనున్ను అటువంటి రతినే వ్రాసినాను. మఱి వేఱువిధంగా భావించడం మాను. ఈదాపరిక మెందుకే ? వృత్తాంత మంతా చెప్పు.

సాగ.—[లజ్జతో స్వగతము] ప్రియసఖి నాగుట్టు కనిపట్టినది. [ప్రకాశము] ప్రియసఖీ. నాకు లజ్జ బలీయముగానున్నది. అందుకోసము, సఖీ, ఈవృత్తాంతము ఇతరుల కెవ్వరికిగాని తెలియకుండా వుండేలాగు చేయవే.

సుసం.—సఖీ, లజ్జపడకు, ఇటువంటికన్యారత్నానికి ఇటువంటి వరునిమీద అవశ్యంగా వలపు కలుగుతుంది. అయినప్పటికీ ఇతరుల కెవ్వరికీ ఈవృత్తాంతము తెలియకుండేలాగ చేస్తాను. అయినా ఈశారిక మేధావిని ఈగుట్టు బైటబెట్టినా పెట్టును. ఒకవేళ ఇది మనయీలాపాన్ని యథాక్షరంగా గ్రహించి యెవరి యెదట నైనా పలికినా పలుకును.

సాగ.— *[ఉద్వేగముతో] సఖీ, నన్ను సంతాపము మరీయెక్కువగా బాధిస్తున్నది. [అని మదనబాధను నటించును.

---

* సోద్వేగమ్—The ఉద్వేగ serves the dramatic purpose of preventing సుసంగతా from removing the శారికా from that scene. Hence the శారికా overheard and reiterated the conversation of సాగరికా and సుసంగతా before the king afterwards.

సుసం.—[సాగరికయెదను హస్తముంచి] సఖి, ఓఅడిల్లు ఓఅడిల్లు. ఇదుగో నేను వెళ్లి ఈదిగుడుబావిలోనుంచి తామరాకులు తామరతూళ్లు క్షణంలో తెస్తాను.

[నిష్క్రమించి మరల ప్రవేశించి నాట్యమున తామరాకులతో సెజ్జ చేసి తూండ్లతో వలయములు చేసి మిగిలిన యాకులను సాగరిక యెదపై కప్పును.

సాగ.—సఖి, తీసివేయి యీ తామరాకులను తూటికడియాలనున్ను. ఇవేల? వృథాగా ఏల నన్ను ఆయాసపెట్టుకోవడము? చెప్తాను విను.

(గేయము).

అందరానిపండు గోరితిగా; డెందమందు నాన నన్ను డిందఁజేయునే; సఖి,
పరవశాత్మఁ జేసె దైవము; కరుణ లేనివలపు నన్ను గళము పట్టెనే; సఖి,
ఒక్కటే శరణము నా కిఁక, ఒక్క యుసురు నీవిరాళి దాఁటెదను బలే. సఖి,

[అని మూర్ఛిల్లును.

సుసం.—[సకరుణము] ప్రియసఖి, సాగరికా, ఓఅడిల్లు ఓఅడిల్లు.

[నేపథ్యమున కోలాహలము]

ఉ. దారితశిష్టఁ గంఠగ నధఃస్థిత నీడ్చుచుఁ దైఁడిశృంఖలన్
ద్వారములందు దాఁటుచు నుదార*రణత్పదకింకిణీక పై
భీరుల భీతిగొల్పు చనువిద్రవదాకులి †తాశ్వశాలపై
చేరెను సాహిణంపుఁ గపి చెచ్చెర దాఁటుల రాజవేశ్మమున్ ౨౭

మఱియు,

చ. పరువిడి లెక్క పూరుషతఁ బాఱిరి షండులుఁ నానగండలై,
ముడిఁగిరి వామనుల్ భయము ముంపఁగఁ గంచుకికంచుకంబులన్,
కదలఁ ‡కిరాతకు ల్నిలిచి కాంచిరి సార్థకనామభావమున్,
నడిచిరి క్రుంగి కుబ్జులు కనంబడ నోడుచు మెల్లమెల్లఁగాన్. ౨౮

---

* రణత్—పుట. 19. పద్యము. 22. నుతమంజీరరవత్.

† Why అశ్వశాలైః?—obs—
"'మర్కటం వారయేద్యత్నా త్ప్రవిష్టం హయాలయే
మన్దురాగ్రే తథాధార్యో రక్తవక్త్రోమహాకపిః'
ఇతినకులః" ఇతి శార్ఙ్గధరః.

"ఇతఇతో పరిహాసశ్వానాం శిశకల్పనా క్రియతే. అయమపరః పాటచ్చర ఇవ దృఢబద్ధో మన్దురాయాం శాఖామృగః."—మృచ్ఛకటి ౪.

‡ కిరాతః—సర్వస్తే అవస్కరా అత్రేతి—కృ—+క—కిరః పర్యన్తదేశః—తమత్తి—అత్.

సుసం.—[విని త్రాలం గాంచి సంభ్రమముతో లేచి సాగరిక చేయి పట్టుకొని] సఖి, లేవే లేవే, ఇదుగో చెదుకోతి ఇక్కడికే వస్తూవున్నది.

సాగ.—అయితే ఇప్పుడు ఏమి చేతాము ?

సుసం.—రా, ఈ ఓకటిచెట్ల ఓకటిలోజొచ్చి దీన్ని తప్పించుకొందాము.

[పరిక్రమించి యిరువురు భయముతో చూచుచు ఏకాంతమున నిలుతురు.

సాగ.—సుసంగ తా, ఏమే చిత్తరుపలక వదలి వచ్చినిది ? ఒకవేళ ఎవరైనా దాన్ని చూచేరు.

సుసం.—ఓసి స్వస్థంగా వుండు. ఇప్పుడుకూడా చిత్తరుపలకతో పని యేమే ? ఈ పెరుగుకూటియూసపోతు చెదుకోతి ఈపంజరాన్ని తెరిచి దాటిపోయింది. మఱిమేధావిని ఎక్కడికైనా పోతుంది. అందుకోసం త్వరగా కూడావెళ్లి దాన్ని పట్టుకొందాము రా. మనమాటల అక్షరాలు గ్రహించి ఎవరిదగ్గరనైనా వెళ్లబెదుతుంది.

సాగ.—సఖి, అలాగే చేతాం. [అని పరిక్రమింతురు.

[నేపథ్యమున]

బలే బలే ! ఆశ్చర్య మాశ్చర్యం !

సాగ.—[చూచి] సుసంగతా, మళ్లీ ఆచెదుకోతే వస్తూ వున్నట్టుంది.

సుసం.—[చూచి నవ్వి] ఓసి పిరికీ, భయపడకు, ఇతడు ఏలినవారి పార్శ్వవర్తి వసంతకయ్య.

[అంతట వసంతకుడు ప్రవేశించును.]

వసం.—బలేబలే ! ఆశ్చర్యమాశ్చర్యం! బళిరా ! శ్రీఖండదాసుడా ధార్మికుడా, బళి !

సాగ.—[అక్కఱతో చూచి] సఖి సుసంగతా, ఇతణ్ణి చూడవలసినదే సుమా.

సుసం.—సఖి, ఇతణ్ణి చూస్తే ఏమి ఫలం! ఆశారిక దూరం వెళ్లింది. రా వెంబడింతాము. [అని నిష్క్రమింతురు.

వసం.—బళిరా ! శ్రీఖండదాసుడా బళి!—నీ ఆదోహదాన్ని ఉపయోగించిన మాత్రాన నవమాలిక ఈలాటిదైనది. దట్టంగా మొలిచిన పూవుమొత్తాలతో వెలుగుతూ వున్న కొమ్మలచేత దేవిపెంచుకొన్న మాధవిని చూచి నవ్వుతూ వున్నట్లు కనబడుతున్నది.—కనక వెళ్లి ప్రియవయస్యుడికి నివేదిస్తాను. [పరిక్రమించి] ఇదుగో ప్రియవయస్యుడు ; ఆదోహదముమీది నమ్మకంచేత నవమాలికని పూచినదాన్ని పరోక్షాన్నే ప్రత్యక్షంగా చూస్తూ వున్నట్టు సంతోషంచేత కండ్లు వికాసం పొందగా ఇక్కడికే వస్తూవున్నాడు. ఇతనిదగ్గిరికి వెళ్తాను. [అని రాజుకడకుం బోవును.

[అంతట యథానిర్దిష్టుఁడు రాజు ప్రవేశించును.]

రాజు.—[హర్షముతో]

తే. పాండువును సోత్కలిక దీనిఁ బ్రాప్తజృంభ
నవిరళశ్వసనోద్గమాయాసితాత్మఁ
*గంతుయంత్ర లాఁతిసకిఁ బోలెఁ గనుచు లతను
బొనరిచెద దేవిముఖమునఁ గినుక †కెంపు. 29

విదూ.—[తటాలున సమీపించి] జయంజయం ప్రియవయస్యుడికి. వయస్యా బళిబళి! నీకు మేలు కలుగుతున్నది. ఏలాగంటే.—

["అదోహ దాన్ని" ఇత్యాది మరల పఠించును.

రాజు.—వయస్యుఁడా, సందేహమేమి? మణిమంత్రౌషధుల ప్రభావము ఊహింపను నలవిగానిది గదా. చూడు.—

మ. కలశా్ శ్రీపలికంఠ కౌస్తుభమణిన్ గన్నంతనే శాత్రవుల్
తలఁగం బారరె? పన్నగంబులు ధరన్ దాఁకోవె మంత్రాహతిన్?
తొలి రామానుజవీరవానరభటాదుల్ మేఘనాదాహతుల్
బలుదివ్యౌషధిగంధ మాని మరలన్ బ్రాపింపరే జీవముల్? 30

మఱి దారిచూపు, దానిని చూచి నేత్రసాఫల్యము ననుభవించెదము.

విదూ.—[ఆటోపముతో] రా, నీవు రా.

రాజు.—ముందు పొమ్ము. [ఇరువురు గర్వముతో పరిక్రమింతురు.

విదూ.—[విని భయపడి వెనుకకు మరలి తేనిచేయి పట్టుకొని సంభ్రమముతో] వయస్యుడా రా పాఱిపోదాం.

రాజు.—ఎందుకోసము?

విదూ.—ఈపొగడచెట్టులో ఏదో భూత మున్నది.

రాజు.—ఛీ మూర్ఖుఁడా, భయపడక నడువుము; ఇట్టివానికి ఇక్కడ ప్రభావ మెక్కడిది?

విదూ.—స్పష్టాక్షరంగా పలుకుతున్నది. నామాట నమ్మకం గాకపోతే ముందు నడిచి నీవే స్వయంగా విను.

రాజు.—[అట్లు చేసి విని]

---

* సమదనామితి— అమదనాయాదర్శనే కోపో నజాయతే.

† పాటల— స్వభావగౌరస్యైవ కోపరాగస్యావేశాత్.

తే. విస్ఫుటంబుగ వర్ణముల్ వినఁగ నగుట,
స్త్రీస్వభావోచితంబుగాఁ దియ్య నగుట,
నల్పతను బాటచే నని ప్రోఁదిగా దియగుటఁ,
బలుకుచున్నది శారిక యటంచుఁ దలఁతు నేను. ౩౧

[పైని చూచి నవ్వి] ఏమీ ! శారికసుమా.

విదూ.—[పైని చూచి] ఏమి ! నిజంగా శారికే.

రాజు.—[నవ్వి] అవునోయి.

విదూ.—ఓయి వయస్యుఁడా, నీవు బలే పిరికివాడవే, శారికని భూతమన్నావు ?

రాజు.—చీ మూర్ఖుఁడా, నీ చేసినదానిని నామీఁద పెట్టెదవు !

విదూ.—ఓయి అట్లైతే నన్ను నివారించకు. [రోషములో చేతికఱ్ఱ నెత్తి అన్నా ! దాసికూతురా. నిజంగా నేను భయపడతా నని నీవు అనుకొన్నావా ! అట్లైతే] క్షణ ముండు. నేను, కొండెగాళ్ల హృదయంలాగ కుటిలమైన యీచేతికఱ్ఱతో పండిన వెలగపండులాగ ఈ పొగడచెట్టునుంచి నిన్ను నేలకి పడేలాగ కొడతా.

[అని కొట్ట నుంకించును.

రాజు.—[నివారించుచు] మూర్ఖుఁడా, ఇది దేనినో రమణీయమైనదానిని పలుకుచున్నది. దీని నేల బెదరఁగొట్టెదవు ? విందము గాక. [ఇరువురును విందురు.

విదూ.—[విని] ఇది పలుకుతూ వుంది, ఈ బ్రాహ్మడికి అన్నం పెట్టా అని.

రాజు.—కుక్షింభరికి సర్వము భోజనవిషయముగానే పర్యవసించును. సరిగా చెప్పు, శారిక ఏమి పలుకుచున్నదో.

విదూ.—[విని] వయస్యుఁడా, ఇది అన్నమాట నీవు విన్నావా ? ఇది అంటున్నది—'సఖి, ఎవరిని నీవిక్కడ వ్రాసినావు ? ఈజరుగుతూవున్న మదనోత్సవంలో కామదేవుణ్ణి వ్రాసినాను,' అని. మళ్లీ చెప్పుతూవుంది—'సఖి, నీవు నన్నేల యిక్కడ వ్రాసినావు ? ఎందుకే కారణంలేకనే కోపగిస్తావు ? నీవు ఎటువంటి కామదేవుణ్ణి వ్రాసినావో నేనున్ను అటువంటిరతినే వ్రాసినాను. మరి వేఱువిధంగా భావించడంమాను. ఈ దాకారికం ఎందుకే ! వృత్తాంత మంతా చెప్పు.' అని. ఓయి వయస్యుఁడా, ఏమి తోఁచు యిది ?

రాజు.—వయస్యుఁడా, నాకు ఇట్లు తోఁచుచున్నది. ఎవతెయో హృదయవల్లభుని చిత్తరువున వ్రాసి సఖిమ్రోల కామదేవుఁ డని మిష పెట్టి కప్పుకొన్నది. అంతట సఖి గుట్టు కనిపట్టి నేర్పుచేత ఆచిత్తరువులోనే ఆ చెలువ ప్రతిమను వ్రాసి రతి యని మిష పెట్టి చూపించినది.

విదూ.—[చిటికె వైచుచు] వయస్యా, ఇది సరిపడుతూ వుంది.

రాజు.—ఓయి వయస్యుఁడా, సందడిచేయకు. మరల పలుకుచున్నది. విందము గాక. [ఇరువురు విందురు.

విదూ.—ఓయి, ఇది మళ్లీ యీలాగు అంటున్నది.—'సఖి, లజ్జపడకు. ఇటువంటి కన్యారత్నానికి ఇటువంటి వరునిమీద అవశ్యంగా వలపు కలుగుతుంది.' అని. కనక ఆ వ్రాయబడినది కన్య; దర్శనీయ కూడా.

రాజు.—అట్లయిన, సావధానముగా విందముగాక. ఇందు మాకు కుతూహలమునకు అవకాశ మున్నది.

విదూ.—ఓవయస్యుఁడా, నీవేమో మహాపండితుడ నని గర్వపడకు. నేను దీని నోటినుంచీ విని సర్వమూ నీకు వక్కాణిస్తాను. [అని యిరువురును విందురు.

విదూ.—విన్నావా ఇది చెప్పినమాట? 'సఖి, నా సంతాపము మరీ యెక్కువగా బాధిస్తూవున్నది. సఖి, తీసివేయి యీ తామరాకులనున్ను తూటికడియాలనున్ను. ఇవేల? వృథాగా ఏల సన్నాయాస పెట్టుకోవడము ?'

రాజు.—వయస్యుఁడా, వినుట మాత్రమే గాదు, అభిప్రాయమును కూడ కనిపట్టితిని,

విదూ.—ఓయి వయస్యుఁడా, ఈశారిక ద్దాసీకూతురు ఇంకా ఏమేమో కుకుకురు మంటున్నది.

రాజు.—సరిగానే చెప్పితివి. [అని యిరువురు విందురు.

విదూ.—వయస్యా, ఈశారిక దాసీకూతురు నాలుగువేదాలు చదివినబ్రాహ్మడిలాగ బుక్కులు పఠించ నారంభించిందే !

రాజు.—వయస్యుఁడా, నేను *పరధ్యానములోవినలేదు, చెప్పు ఇదేమి పలికినదో.

విదూ.—ఓహో ఈలాగ పలికింది.

గేయ. అందరాని పండుగోరితిఁ ; డెందమందు నాన నన్ను డిందఁజేయుచునే. సఖి,
పరవశాత్మఁజేసె దైవము; కరుణ లేని వలపు నన్ను గళముపట్టెనే. సఖి,
ఒక్కటే శరణము నా కిఁక,తక్కి యుసురు నీ విరాళి దాఁటెదను బళే. సఖి,

రాజు.—(స్మితములో) వయస్యుఁడా ఇటువంటిబ్రాహ్మణుఁడవు నీవు దక్క మఱి యెవ్వరు ఇటువంటి బుక్కులు ఎఱిఁగినవారు ?

విదూ.—అటయితే మఱి యిదేమిటి !

---

* అన్యచేతసా–He was meditating who that damsel could be and for whom she was suffering thus the pangs of love.

రాజు.—ఇది పాటసుమా.

విదూ.— పాటా ఇది ! అయితే ఏమి చెప్పినట్లు ?

రాజు.—వయస్యుఁడా, ఎవతెయో శ్లాఘ్యయౌవన ప్రియతమునిపొందు అలవడమిచే ప్రాణముమీఁదియాస వదలి యిట్లు పలికినది.

విదూ.—[బిగ్గరగా నవ్వి] ఓయి, ఎందుకీ వంకరమాటలు, తిన్నగా ఎందుకు చెప్పవు—నన్నే పొందనందున అసి ? నిన్ను గాక మరి యెవ్వని పూవిల్తుఁ డనేమిషచే కమ్మనగును. [చేతులతో చప్పట్లుకొట్టి బిగ్గరగా నవ్వును.

రాజు.—[ఊర్ధ్వము చూచి] ఛీ మూర్ఖుఁడా, బిగ్గరగానవ్వి. పాపము ! ఆశారికను బెదరఁగొట్టితివి? అందుచేత అది ఎక్కడికో ఎగిరిపోయినది. [అని నిరూపింతురు.

విదూ.—[చూచి] వయస్యుడా మరెక్కడికీ గాదు. అది అరటిచెట్లయింటికి వెళ్లింది. రా, మరి, వెంబడింతాము. [అని పరిక్రమింతురు.

రాజు.—

తే. కామిని వచించుఁ దాళక కంతుబారి, దేని నెయ్యంపుసకులతో, దాని నట్లె
వెండి శుకశిశుశారికల్ వెల్లడింప, ధన్యులకు నగు శ్రవణసుధారసంబు. 33

విదూ.—వయస్యుఁడా, ఇదుగో అరటిచెట్ల యిల్లు. ఇందులోపలికి వెళ్దాము. [అని యిరువురు ప్రవేశింతురు.

విదూ.—ఏ మయ్యోవు ? ఎందుకు దాసికూతురిని ఈశారికని వెదికే ప్రయాస ! ఇక్కడ మలయమారుతంచేత కదులుతూవున్న లేతయరటాకులచేత చల్లనైన యీ రాతితిన్నెమీద క్షణంసేపు విశ్రమింతాము.

రాజు.—నీకు రుచించినట్లే చేయుందము.

[అని కూర్చుందురు. రాజు నిట్టూర్చి "కామిని" ఇత్యాది మరలం బఠించును.

విదూ.—[పార్శ్వమునం జూచి] వయస్యా, ఇది ఆశారికపంజరము గావలెను, దీనితలుపును అదుష్టవానరము తెరిచియుండబోలును.

రాజు.—నిరూపింపుము.

విదూ.—నీయాజ్ఞ. [అనిపరిక్రమించి చూచి] ఇదుగో చిత్రఫలక ఒకటి ఉన్నది. దీన్ని పుచ్చుకొంటాను. [పుచ్చుకొని చూచి హర్షము నటించును.

రాజు.—[కుతూహలముతో] వయస్యా. ఏ మది ?

విదూ.—వయస్యా, నీయదృష్టము దొడ్డది-ఇదే నేను చెప్పినది అది. నిన్నే ఇక్కడ వ్రాసి ఉన్నది. కాక మరెవ్వని పూవిల్తు డని మిష పెట్టగలదు?

రాజు.—[హర్షముతో చేతులం జాచి] మిత్రమా, చూపు చూపు.

విదూ.—నీకు చూపను. ఆకన్యప్రతిమకూడా ఇందులోనే వుంది. ఏమీ పారితోషికం లేకుండా ఇటువంటి కన్యారత్నాన్ని చూపిస్తారా?

రాజు.—[కడియమును తివిచి యిచ్చుచునే చిత్రఫలకం బలిమిం గైకొని చూచి ఆశ్చర్యముతో] వయస్యా, చూడవోయి.

తే. తొయ్యలి యెవర్తో లీలావధూతపక్ష, పక్షపాతంపుఁ జేర్చి నాపయిఁ దెలుపుచుఁ,
చిత్రగత మానసమును విచిత్రసరణిఁ జేరుచున్నది రాజహంసియును బోలె. 34

మఱియు,

తే. ముదితవదనం బనునపూర్వపూర్ణచంద్రు నించు వేడుకఁ దా సృజయించి ధాత,
అంత మొగిడిన నిజపీఠికాంబుజమునఁ జిక్కి యుక్కిరిబిక్కిరిఁ జెందె నిజము. 35

[అంతట సాగరికయు సుసంగతయు ప్రవేశింతురు.]

సాగరిక.—సఖి, సుసంగతా, మనకు శారిక దొరికింది గాదు. మరి చిత్రఫలక సైనా యీయరటిచెట్ల యింటిలోనుంచి తెచ్చుకొని త్వరగా వత్తాము.

సుసం.—సఖి, అలాగే చేతాం. [అని ఉపసర్పింతురు.

విదూ.—వయస్యుడా, ఎందుకు ఈమె ముఖము వంచుకొన్నదిగా వ్రాయబడినది!

సుసం.—[విని] సఖి, వసంతకయ్యమాట వినబడుతూవున్నది. అందుచేత నే ననుకొంటాను దొరవారుగూడ ఇక్కడనే ఉన్నారని. కనక అరిటిగుబురుచాటున ఉండి చూతాము. [అని యిరువురు విందురు.

రాజు.—వయస్యా, చూడుచూడు.

["ముదితవదనంబు" ఇత్యాది మరల పఠించును.

సుసం.—సఖి, సాగరికా, నీయదృష్టము పండినది. ఇదుగో నీ హృదయవల్లభుడే నిన్ను వర్ణిస్తూ వున్నాడు.

సాగ.—[లజ్జతో] సఖి, ఏల నీవేళాకోళస్వభావముచేత నన్ను చులకన చేస్తావు?

విదూ.—[రాజును కదిపి] అడుగుతున్నానే—'ఎందుకయ్యా ఈమె మొగము వంచుకొన్నదిగా వ్రాయబడినది?' అని.

రాజు.—వయస్యా, శారికయే అంతయు తెలియఁజేసినది.

సుసం.—[నవ్వి] సఖి, శారిక తన మేధావిత్వాన్ని చూపించింది.

విదూ.—ఇది నీకు నేత్రానంద మవునా కాదా!

సాగ.—[సాధ్వసముతో స్వగతము] ఈయన ఏమి చెప్పునో ఎరుగను. నిశ్చయముగా మరణజీవితాలమధ్యలో ఉన్నాను.

రాజు.—వయస్యుఁడా, నేత్రానంద మని చెప్పవలయునా!

ఉ. ఊరుల *నెట్టులో కడచి, యూరు భ్రమించి నితంబమండలిన్,
హారివళిత్రయీవిషమ మాకవుఁ దీవఁ †జలింపకుండి, దు
ర్వారతృషంబలెన్ గుచధరంబుల నల్లన నెక్కి, చూ పిదే
వారక కాంచు బాష్పలవవాహినిఁ గోర్కి విలోచనద్వయిన్. ౩౧

సాగ.—[విని స్వగతము] హృదయమా, తేరుకో తేరుకో, ఊరడిల్లు ఊరడిల్లు. నీకోరికకూడా ఇప్పుడు ఈయంతస్థు ఎక్కినది!

సుసం.—సఖీ, విన్నావా?

సాగ.—[నవ్వి] నీవే విను. నీచిత్తరువ్రాతనేర్పునే గదా పొగుడుతున్నారు!

విదూ.—[పలకను చూచి] వయస్యుడా, ఇటువంటి సొబగురాళ్లు సమేతూ ఎవ్వని ప్రియసమాగమానికై ఉవ్విళ్లూరుతారో అటువంటి నీమీద నీకే ఎందుకు ఈతిరస్కారము? అందులోనే కూడానే వున్న నీప్రతిమ కేసి చూడవేమి?

రాజు.—[చూచి] వయస్యా, ఈసుందరి నన్ను వ్రాసినందులకు ‡నిశ్చయముగా నాయందు నాకు గౌరవమే. మఱి చూడ కేమి? చూడు.

తే. చెలువ చిత్రంబు వ్రాయుచోఁ జిందినట్టి బాష్పజలశీకరాళి నావపువుమీఁద
భాసిలెడు నిది తత్కరస్పర్శచేత్ర బొటమరించినఘర్మాంబుపుంజ మనఁగ. ౩౨

విదూ.—[పార్శ్వమందుం గని] వయస్యా, ఇది నిశ్చయంగా అబిడకోసము సరసములైన లేఁతతామరాకులతోటిన్ని తామర తూళ్లతోటిన్ని చేసినది, అబిడయొక్క మదనసంతాపానికి సూచకంగా కనబడుతూవున్నది.

రాజు.—వయస్యా, నేర్పుతో కనిపట్టితివి. అట్లే—

చ. ఇరుగడల న్గురుస్తనసమిద్ధనితంబము లొత్త మ్లానమై,
హరితమ మైయె నథః ప్రతిమ మాకవునంటమి నంతరంబునన్,
కరము భుజాలతల్ విసరఁగా నిట నోరల వీటతాట మై,
తరుణమృణాళినీచ్ఛదనతల్పము తెల్పెడి లేమతాపమున్. ౩౩

మఱియు,

---

* కృచ్ఛాత్—సన్నదనముచేతను, నిలువుఁదనముచేతను, లావణ్యప్రవాహము జాఱఁజేయుంటచేతను (మిఱుమిట్లుగొల్పుటచేతను).

† నిష్పందతామ్—ఎక్కువ కదఁబాటుగలదగుటను. cf. 'నిరతి నాన్షభియరంగ మీఁగి etc" వను.

‡ యత్సత్యమ్— 'అసంభావ్యతుయత్సత్యమ్'

తే. లేమ పయ్యెద యగుదొడ్డతామరాకు తెలుప దట్లుగ లోనిపూవిలుతుకడిమిఁ
దెలుపు సెట్లు వేఁడిమికిఁ గమలినయట్టి మడలంబులఁ బాలిండ్లదండితనము. 3౯

విదూ.—[నాట్యముచే తామరతూఁడుకైకొని] వయస్యుడా, ఇది ఆమెదే. మరి యొకటి, గబ్బిగుబ్బల నడమనుంచి జాఱిపడి క్లేశపడుతూవున్నది నున్నని తామరతూటి హారము. దీన్ని చూడు నీవు.

రాజా.—[కైకొని ఉరమున నుంచుకొని నిందించుచు] ఓజడమా,

తే. *చెలువచనుగిండ్లనడిమికిఁ దొలఁగి రాలి యేల వసివాడె దిట్లు మృణాళసరమ ;
నీదుపోఁగున కే నట లేదు తావు, నీకు నేరీతిఁ గల్గునో నీవ చెపుమ ౪౦

సుసం.—[ఆత్మగతము] అయ్యో! ప్రభువు మితిమించినమరులుచేత హృదయాన తల్లడపడి ఏమేమో అసంబద్ధము పలుకుతున్నాడు ! మరి యింక ఉపేక్షించడం సరికాదు. కనక ఇలాగవుగాక. [ప్రకాశము] సఖి నీవు ఎవరికోసము వచ్చినావో అతడు నీయెదటనే వున్నాడు.

సాగ.—[అసూయతో] నేను ఎవరికోసము వచ్చినాను ! ఇక్కడ ఎవరు ఉన్నారు

సుసం.—[నవ్వి] ఏమో శంకిస్తావేమే. చిత్తరుపలకలోని పూవిల్తునికోసం గదా నీవు వచ్చినావు ? పుచ్చుకో చిత్తరువుపలకను.

సాగ.—[రోషముతో] నీతో ఇటువంటిమాట లాడడానికి నేను జాణను కాను. కనక అవతలికి వెళ్తాను.

సుస.—ఓసి ఓర్పులేనిదానా, ఇక్కడనే క్షణముండు నేనే వెళ్లి ఈయరిటి యింటిలోనుంచి చిత్తరుపలకను తెస్తాను.

సాగ.—సఖి, అలాగే చేతాం.

[సుసంగత కదళీగృహాభిముఖముగా పరిక్రమించును.

విదూ.—[సుసంగతను జూచి సంభ్రమముతో] వయస్యుడా, ఈచిత్రఫలకాన్ని కప్పివేయి. ఇదే దేవిపరిచారిక సుసంగత వస్తూవున్నది.

[రాజా వస్త్రాంతముతో ఫలకమును కప్పును.

సుసం.—[సమీపించి] జయం జయం ఏలినవారికి.

రాజా.—సుసంగతా, స్వాగతము ఇక్కడ కూర్చుండు.

[సుసంగత కూర్చుండును.

---

*cf. కథ న్ను తం బన్ధురోమలాఙ్గులిం కరంవిహాయాసి నిమగ్నమంథసి
అచేతనానామ గుణం నలక్షయేత్ మయైవ కస్మా దవధీరితా ప్రియా.
అన్యోన్య ముత్పీడయ దుత్పలాక్ష్యాః స్తనద్వయం పాణ్డు తథా ప్రవృద్ధం
మధ్యే యథా శ్యామముఖస్యతస్య మృణాళసూత్రాన్తర మప్యలభ్యమ్.

రాజు.—సుసంగతా, నే నిక్కడ నున్నానని నీ కెట్లు తెలిసినది ?

సుసం.—[నవ్వి] దేవర యిక్కడ నుండడమాత్రమే గాదు, చిత్రఫలకతో కూడా సకలవృత్తాంతమున్ను నాకు తెలిసినది. కనక వెళ్లి దేవితో చెప్తాను.

[అని పో నుంకించును.

విదూ.—[అపవారించి భయముతో] వయస్యుడా, ఇది యింతా చేసేదే, గర్భదాసి యిది వేలుదుగుణం గలది. అందుకోసం దీనికి ఏమయినా లంచ మియ్యవోయి.

రాజు.—నీవు చెప్పినది యుక్తమే. [సుసంగతచేయి పట్టుకొని] సుసంగతా, ఇది ఉత్తవినోదము. నిష్కారణముగా నీవు దేవిని వ్యథపెట్టుట సరిగాదు. ఇదుగో, పారితోషికము పుచ్చుకో. [అని ఆభరణమును విడిచి ఇయ్యబోవును.

సుసం.—ప్రభూ, అక్కఱలేదు ఈకర్ణాభరణము. నేను భట్టిని ప్రసాదంచేత ఎంతెంతో పొందివున్నాను. ఇదే నాకు గొప్పయనుగ్రహము. ఏమంటే, 'ఎందుకోసం చిత్రఫలకలో *నన్ను వ్రాసినావు?' అని నాప్రియసఖి సాగరిక నామీద కోపం చేస్తూవున్నది. వెళ్లి ఆమెను చేయిపట్టుకొని కోపము తీర్చు.

రాజు.—[సంభ్రమముతో లేచి] ఎక్కడ నున్నది? చూపు చూపు.

సుసం.—ఇదుగో ఇక్కడే అరటిగుబురుచాటున వున్నది.

రాజు.—[హర్షముతో] దారి చూపుము.

సుసం.—ఇటు ఇటు ఏలినవారు. [అందఱును కదళీగృహమునుండి వెలువడుదురు.

సాగ.—[రాజునుగని సహర్షముగా సభయముగా సకంపముగా సలజ్జముగా స్వగతము] ఈయనను గని అతిభయముచేత అడుగెత్తి అడుగు పెట్టలేకుండా ఉన్నాను. మఱి యిక నే నేమిచేతును ?

విదూ.—ఓయి, ఈచిత్రఫలకాన్ని నేను వదిలం చేస్తాను. ఒకవేళ దీనితో మళ్లీ పని రావచ్చును. [సాగరికను చూచి] హీహీ! వాహా! ఆశ్చర్య మాశ్చర్యం ! ఇటువంటి కన్యకారత్నము మనుష్యలోకంలో కనబడదు. నే ననుకొంటాను బ్రహ్మకూడా ఈమెను సృజించి ఆశ్చర్యములో మునిగివుండును.

రాజు.—వయస్యా, నాకును మనస్సులో ఇట్లు తోఁచుచున్నది.

తే. కనదుగద్దియరుచి మీఱుకనులఁ దఱచి †పలికె నలువమోముల స్వధి బళిబళి యని,
అబ్బురంపోయి శిరము లిట్టట్టు నూఁచెఁ, ద్రిజగతీలలామముగ నీతెఱవఁ జేసి. ౪౧

---

* 'అనామాలికా తేతి'—To inform the king that the sweet maid whom he was so much admiring in portrait was near at hand and he might actually see her.

† పా. నలుమొగముల నోట విధి బళిబళియన.

సాగ.—[అసూయతో సుసంగతం గాంచి] సఖి, ఇదా నీవు తెచ్చినచిత్రఫలకము ! [అని పో నుంకించును.

రాజు.—

చ. కనలుచుఁ జూడ్కి వైచెదవు గావుత భామిని, యట్లు లైనను
గొన దది రూక్షభావము నకుంఠితమా ననురక్తిపెంపునన్ ;
చను మెలమెల్ల, సంభ్రమము జార్చు, తడంబడె నేని పాదముల్,
ఘన మగునీనితంబ మిది కాంతరొ చెందు నమందఖేదమున్. ౪౨

సుసం.—ప్రభూ, ఈమె ఎప్పుడూ అతికోపకత్తె. కనుక కొనచేయి పట్టుకొని ఈమెకోపాన్ని తీర్చు.

రాజు.—[ఆనందముతో] నీవుచెప్పినదిసరి. [సాగరికను కేలఁబట్టి స్పర్శసుఖము నభినయించును]

విదూ.—వయస్యా, నీకు ఈమె నిక్కంగా అపూర్వశ్రీ దొరికింది.

రాజు.—వయస్యుఁడా, నిజముగా

క. శ్రీదేవియ యగు నిజ మీ పైదలి, కేల్ పారిజాతపల్లవ మయగున్ ;
కాదేని యేల తొరుఁగున్ స్వేదచ్ఛద్మమున నమృతశీకరగణమున్. ౪౩

సుసం.—సఖి, నీవు ఇప్పుడు అదక్షిణురాలవుగా వున్నావు, ఈవిధంగా ఏలిన వారు చేయిపట్టినా కోపం మానవు.

సాగ.—[*అభ్యసూయతో] సుసంగతా, ఇప్పటికిన్నీ, మానవా ?

రాజు.—ప్రియా, సాగరికా, సఖీజనముమీఁద చిరకోపము యుక్తము కాదు.

విదూ.—ఏ మమ్మా, ఆకలిగొన్న బ్రాహ్మణుడిల్లాగ కోపగిస్తావు ?

సాగ.—సఖి, నీతో నేను మాట లాడను.

రాజు.—ఓసి కోపనురాలా, సమానగౌరవ లయిన సఖులయెడ నిది తగదు.

విదూ.—ఓహో ! నిశ్చయంగా ఈమె మరిఒకతె, కోపగత్తె వాసవదత్త?

[రాజు భయముతో సాగరికచేతిని వదలును.

సాగ.—[సంభ్రమముతో] సుసంగతా, ఇప్పుడేమి చేయుదును ?

సుసం.—ఈకదళీవాటికలోగా వెళ్లి పోదాము. [అని నిష్క్రమింతురు.

రాజు.—[పార్శ్వమునం బరికించి, ఆశ్చర్యముతో] ఏదోయి దేవి వాసవదత్త?

విదూ.—అయ్యా, ఆమె యెక్కడనో నాకు తెలియదు. మరి నేను దీర్ఘకోపంలో ఈమె ఇం కొకవాసవదత్త అని చెప్పినాను.

[*భావముడితో]

రాజు.—ఛీ మూర్ఖుఁడా !

తే. దైవవశమున నెట్లొకో తా దొరకియుఁ గాంత రత్నావళియుఁ బోలెఁ గఢితరాగ
కంఠమునఁ దాల్పముగ్ద్న నాకరమునుండి దుసికిలం బడె నీదు తుందుడుకువలన. ౪౪

[అంతట వాసవదత్త కాంచనమాలయుఁ బ్రవేశింతురు]

వాస.—ఓసి కాంచనమాలా, ఆర్యపుత్రుఁడు పెంచుకొన్న ఆ నవమాలిక ఇంకా ఎంతదూరము ?

కాంచ.—ఇదుగో ఈయరిటియింటికి అవతల.

వాస.—అయితే దారి చూపు.

కాంచ.—ఇటు ఇటు భట్టిని. [అని పరిక్రమింతురు.

రాజు.—వయస్యా, ఇప్పుడు ప్రియతమను ఎక్కడ చూడ నగును !

కాంచ.—భట్టిని, సమీపాన ఏలినవారిమాట వినబడుతూవున్నది. కనుక నే నను కొంటాను భట్టినినే ఎదురుచూస్తూవున్నా రని. మరి సమీపించు భట్టిని.

వాస.—[సమీపించి] జయం జయం ఆర్యపుత్రునికి.

రాజు.—[అపవారించి] వయస్యా, చిత్రఫలకము దాఁచియుంపుము.

[విదూషకుఁడు గ్రహించి చంకలో పెట్టుకొనును.

వాస.—ఆర్యపుత్రా, నవమాలిక పనిచినదా ?

రాజు.—[ఆశ్చర్యముతో] దేవీ, నీవు విలంబించుచున్నందున మేము ముందుగా వచ్చియు దానిని చూడకున్నాము. ఇప్పుడు రా, కలిసియే పోయి చూతము.

వాస.—[చూచి] ఆర్యపుత్రుని ముఖదర్శనం చేతనే తెలిసినది, నవమాలిక పనిచిన దని. కనుక నే నక్కడికి వెళ్లను.

విదూ.—అమ్మా, అట్లైతే జయము మాదే గదా !

[అని చేతులు చాఁచి, నృత్యము చేసి, చంకలోనుండి పడిన చిత్రఫలకముం గాంచి విషాదముం జెందును.

[రాజు అపవారించి వ్రేలితో చూపుచు వసంతకుని ముఖమును చూచును.

విదూ.—[అపవారించి] ఓహోయి కోపగింపకు, ఇందుకు నేను ఉత్తరము చెప్ప నేర్తును.

కాంచ.—[ఫలకమును పుచ్చుకొని] భట్టిని, చూడు, ఇక్కడ చిత్రఫలకంలో ఏమి లిఖితమై యున్నదో.

వాస.—[చూచి స్వగతము] ఇతడు ఆర్యపుత్రుఁడు, ఇది మరి సాగరిక. [ప్రకాశముగా రాజును జూచి సోపహాసముగా] ఆర్యపుత్రా, దీన్ని ఎవరు వ్రాసినారు !

రాజు.—[సవైలక్ష్యస్మితముతో, అపవారించి] వయస్యా, ఏమి చెప్పుదునోయి!

విదూ.—[అపవారించి] ఓయి చింతించకు. ఇందుకు ఉత్తరం నేను చెప్తాను. [ప్రకాశము వాసవదత్తనుగూర్చి] అమ్మా, వేరువిధంగా తలచకు; ఎవ్వరుగాని తన్ను తాము వ్రాసుకోలేరని నేనడగా విని ప్రియవయస్యుడు తన చిత్తరువువ్రాతనేర్పును చూపినాడు.

రాజు.—వసంతకుఁడు ఏమి చెప్పినాఁడో అదే వాస్తవము.

వాస.—[ఫలకమును చూచి] ఆర్యపుత్రా, ఈమెకూడా ఇంకొకతె నీ పక్కను చిత్తరువులో నున్నదే ఇదేమి ఆర్య వసంతకుని శిల్పనైపుణ్యమా ?

రాజు.—[సవైలక్ష్యస్మితముతో] దేవి, వేఱువిధముగా శంకింపకు. ఈ కన్యను నేను నాబుద్ధిచేత కల్పించివ్రాసినదే గాని పూర్వ మెప్పుడును నేను చూచినది గాదు.

విదూ.—నిజము. నాజందెముసాక్షిగా చెప్తాను, ఇటువంటిదానిని మేము ఎన్నఁ డెప్పుడును చూచినవారము గాము.

కాంచ.—[అపవారించి] భట్టినీ, ఒకవేళ ఇటువంటిది ఘుణాక్షరంలాగ సరి పడిన పరిపడవచ్చును. కనుక కోపము మాను.

వాస.—[అపవారించి] ఓసి సరళహృదయురాలా, ఇతనివంకరమాటలను ఎఱుగవు. ఇతడు వసంతకుడుగదా. [ప్రకాశము రాజునుగూర్చి] ఆర్యపుత్రా, నాకు మరి ఈచిత్తరువు చూడగా తలనొప్పి వచ్చినది. మరి ఆర్యపుత్రుడు సుఖముండు గాక. వెళ్తాను. [అని పోనుంకించును.

రాజు.—[వస్త్రాంతమునం బట్టుకొని] దేవీ,

చ. *ననుఁగృపఁజూడుమా యనుట నాయమె టయ్యెడిఁ గిన్కఁ దేనిచోఁ ?
బొనరుప నింక ని ట్లనుట పొచ్చెము సేసితి నంచు నొప్పుటే ;
అనిన ననాగసుండ నని, యూపలుకున్ మృష యందు ; వేమి ప
ల్కిన నుచితంబొ నేఁ దెలియ లేకిటఁ గుందెదఁ బ్రాణనాయికా. ౪౫

వాస.—[సవినయముగా వస్త్రాంతమును లాగుకొనుచు] ఆర్యపుత్రా, వేరువిధంగా తలచకు, నిజంగానే నన్ను తలనొప్పి బాధిస్తూవున్నది. కనక నేను వెళ్తాను.

[అని నిష్క్రమించును.

* cf. త్వాం ప్రత్యేవ మయాపినర్మకృత మిత్యుక్తే కుతో మన్యసే,
నిర్దోషాహ మితి బ్రవీమి సహసా దృష్టవ్యళీకః కథమ్,
ఉక్తవ్యం మయి సర్వమిత్యపి భవే ద్దీర్ఘోప్యయం విధిః,
కింవక్తుం మమ యుక్తమిత్యనుగుణం దేవిత్వమేవాదిశ. కర్ణసున్దరీ

విదూ.—ఓహోయి నీయదృష్టము మంచిది! ఈ అకాలపు పెనుగాలి వాసవదత్త నిన్ను క్షేమంగానే వదిలి వెళ్లింది.

రాజు.—ఛీ మూర్ఖుఁడా, సంతోషపడెద వేమి? పోవుటలో దేవి పైకి తెలియనీకుండ మనస్సులో వహించిన దీర్ఘకోపమును నీవు కనిపట్టలేవైతివి. చూడు.

ఆ. *బొమల ముడిఁచికొనియు మొగముఁ దద్దరియు వాంచె,
పెడ నగియుఁ గటూక్తి నుడువదాయె,
అంతరస్థు జడము నణఁచిని విప్పదు,
కొరపెఁ గిన్కఁ జెలి వినీతి విడక. ౪౬

విదూ.—వెళ్లినది దేవి వాసవదత్త. నీ వెందుకు ఇక్కడ †అరణ్యరుదితం చేస్తూవుంటావు!

రాజు.—మూఢుఁడా, దేవికోపమును నీవు కనవైతివి. కావున అన్నివిధములను దేవీప్రసాదనము తప్ప ఇంక వే ఉపాయమును కనలేకున్నాను. మఱి రా రమ్ము. దేవిని తేర్చుటకు లోఁగిటికి పోవుదము. [అని నిష్క్రమింతురు.

కదళీగృహ మనెడు ద్వితీయాంకము సమాప్తము.

ప్ర వే శ క ము.

[అంతట మదనిక ప్రవేశించును.]

మదనిక.—[ఆకాశమున] కాకాంబికా, నీవు భర్తకాడ కాంచనమాలని చూచి నావా లేదా! [చెవి యొగ్గి విని] ఏ మంటావు! ఆమె వచ్చి వెళ్లి ఎంతో సేపయింది అంటావా అయితే ఆమెని ఇప్పుడు ఎక్కడ చూడగల్గును! [ఎదురకాంచి] ఏమి ఇదే కాంచనమాల ఇక్కడికే వస్తూ వుంది. కనక ఈమెదగ్గిరికి వెళ్తాను.

[అంతట కాంచనమాల ప్రవేశించును]

కాంచ.—[సోత్ప్రాసముగా] బళే గట్టివాడవురా వసంతకుడా, బళే. ఈ సంధివిగ్రహచింతలో నీవు అమాత్యయౌగంధరాయణ్ణి మించినావురా.

మద.—[చిఱునగవుతో సమీపించి] ఓసీ కాంచనమాలా, ఏమి చేశాడు వసంతకుడు నేడు, ఈవిధంగా అతణ్ణి శ్లాఘించడానికి!

* cf. భ్రూభఙ్గం న కరోతి, రోదిషి—ప్రియ ౪ అం. 3 శ్లో.

† Literally also, as ఉద్యానవన is also a వన.

కాంచ.—ఓసీ మదనికా, దీన్ని అడగడంచేత నీ కేమి ప్రయోజనం? నీవు ఈ రహస్యాన్ని దాచడానికి దంటవు గావు.

మద.—ఎవరితోనూ చెప్ప నని దేవిపాదములమీద ఒట్టుపెట్టుకొంటాను.

కాంచ.—అటయితే విను మరి, చెప్తాను, నేడు రాజగృహమునుంచి మరలి వెళ్లుతూ నేను చిత్రశాల ద్వారంలో వసంతకుడు సుసంగతతో ఆడుతున్నమాటలు విన్నాను.

మద.—[కౌతుకముతో] సఖీ, చెప్పు ఆమాటలు ఎటువంటివో.

కాంచ.—వసంతకు డన్నమాట ఇది. అమ్మా సుసంగతా, ప్రియవయస్యుడికి అస్వస్థతకి సాగరికకన్న వేరే కారణం లేదు. కనక ఈ విషయంలో ప్రతీకారాన్ని ఆలోచించు.

మద.—అందుకు సుసంగత యే మన్నది?

కాంచ.—అంతట అది యీలాగన్నది.—'నేడు దేవి చిత్రఫలకవృత్తాంతంచేత సందేహపడి సాగరికని నాచేతి కప్పగిస్తూ, నాకు నేపథ్యాన్ని మూటకట్టి బహుమానంగా ప్రసాదించినది; ఆనేపథ్యంతోనే సాగరికకి దేవీవేషము వేసి నేను కాంచనమాలవేషం వేసుకొని భర్తకడకు వస్తాము. నీవున్ను ఈచిత్రశాల ద్వారాననే కనిపెట్టుకొని వుండవలసింది. అంతట బండిగురివెందతీగలమండపంలో ప్రభువునకు దానితో సంగమము కలుగుతుంది.' అని.

మద.—ఓసి సుసంగతా, పరిజనవత్సలని దేవిని ఈవిధంగా వంచించి నీవు చెడిపోతావే.

కాంచ.—ఓసీ మదనికా, ఇప్పుడు నీ వెక్కడికి వెళ్లుతున్నావు?

మద.—అస్వస్థశరీరు డైనప్రభువుయొక్క కుశలవృత్తాంతాన్ని తెలుసుకొని రమ్మని నిన్ను దేవిపంపితే వెళ్లి నీవురావడం ఆలస్యం అయిన దని దిగులొందినదై, ఆమె నీకడకే కనుక్కొని రమ్మని నన్ను పంపినది.

కాంచ.—దేవిమనస్సు మిక్కిలి తిన్ననిది. కనుకనే యిట్లు నమ్ముతుంది. [పరిక్రమించి చూచి] ఏమి! ప్రభువు ఈలాగ అస్వస్థతామిషచేత మదనబాధను కప్పుతూ దంతతోరణవలభిమీద కూర్చుండి ఉన్నాడు. రామరి ఈవృత్తాంతాన్ని దేవికి చెప్పుదాం. [అని నిష్క్రమింతురు.

ప్రవేశకము సమాప్తము.

తృతీయాంకము.

[అంతట మదనావస్థను నటించుచు రాజు ప్రవేశించును.]

రాజు.—[ఉత్కంఠతో నిశ్వసించి]

చ. స్మరశిఖితాపముల్ హృదయమా, సయిరింపుము ; యిప్డు దీనికిన్
బరఁగదు శాంతి, బాలకయి వందురె దేల వృథా సదా యిటుల్ ?
పొరసియుం నెట్ట కే నపుడు మూఢుఁడనై యిడనైతి నీపయిన్
జిరముగఁ జందనద్రవసుశీమముఁ దత్కరపంకజాతమున్. ౪౩

అహో యెంతయాశ్చర్యము ! అట్లే గదా.—

తే. ప్రకృతిచేతను మన సస్థిరమ్ము, మఱియు వీక్షణాగోచరము గుఱిపెట్టి యేయ :
అట్టిదాని నాదుమనస్సు నెట్టు లేసె మారుఁ డొక్కమ్మడిసె యెల్ల నారసముల! ౪౪

[ఊర్ధ్వ ౨ చూచి] ఓయి కుసుమాయుధుఁడా,

చ. అలఁగులు చిత్తజాతునికి నైదె యటంచును, వాని కెందు ల
త్యలుమముఁబోంట్లసంఖ్యలనియున్, జగమందుఁ బ్రసిద్ధ మెప్పుడున్
కలఁప విరుద్ధ మయ్యె నది దర్పక నీయెడ; నీవు పంచతం
గొలిపితి వొంటిఁ గామిజనుఁ గొట్టి యసంఖ్య శిలీముఖంబులన్. ౪౫

[ఆలోచించి] నేను, నిందుతోపమును లోలోన నడంచుకొన్న దేవికంటె కగ్గమయి నయాదీనురాలు సాగరికకోసము ఎంత చింతింతునో అంత ఇట్టియవస్థకు పాలయిన నాకో సము చింతింపను. అట్లే.—

చ. *ఎఱుఁగుదు రెల్లరుం దనదువృత్తము నంచు శిరంబు వాంచు ని
ద్దఱు శమలోనఁ బల్కికొనఁ దన్నుగుఱించియె యంచు నుల్కుడున్
వెఱకతలన్ సఖు ల్నగినఁ బెల్లుగఁ బూను విలక్షభావమున్ ;
మఱిఁగాదు నిల్లుప్రాణసఖి మానసనిష్ఠభయంబు పెంపునన్. ౪౬

ప్రియావార్తను విచారించుటకై వసంతకుని పంపియున్నాను. ఏల తామసించు చున్నాఁడు ?

[అంతట హృష్టుఁడు వసంతకుఁడు ప్రవేశించును.]

వసంతకుఁడు.—[సంతోషముతో] హీహీ ! ఓహోహో ! ఆశ్చర్య మాశ్చర్యం. ఇప్పుడు నావల్ల ప్రియవచనం వినడంచేత నాప్రియవయస్యుడికి ఎంతహృదయానందము కలుగుతుందో అంతఆనందము కౌశాంబీరాజ్యము రావడంచేతకూడా కలగలే దని

* 'ప్రియా సర్వస్యాగ్రే' An excellent stanza.

అనుకొంటాను. కనక వెళ్లి ప్రియవయస్యుడికి చెప్తాను. [పరిక్రమించి చూచి] ఏమి! ఇదుగో ప్రియవయస్యుడు ఈదిక్కునే చూస్తూఉండడం చూడగా నాకోసమే ఎదురు చూస్తూవున్నా డని తోస్తుంది. ఇతణ్ణి సమీపిస్తాను. [అని సమీపించి] జయం జయం ప్రియవయస్యుడికి. వయస్యా. నీఅదృష్టం పండింది ; నీకోరిక సిద్ధించింది.

రాజు.—[హర్షముతో] వయస్యా, ప్రియకు సాగరికకు కుశలమా !

విదూ.—[గర్వముతో] ఓహోయి, త్వరలో నీవే చూచి తెలుసుకొంటావు.

రాజు.—[పరితోషముతో] వయస్యుఁడా ప్రియను చూడనుగూడ చూచెదనా?

విదూ.—[అహంకారముతో] ఓయి, ఎందుకు చూడవు, బృహస్పతిబుద్ధివిభవాన్ని పరిహసించేవాణ్ణి నేను నీకు మంత్రినై ఉండగా ?

రాజు.—[నవ్వి] ఇది చిత్రముగాదు, నీప్రభావమునకు మితి యెక్కడిది? చెప్పుమిక, విస్తరముగా వినఁగోరెద. [విదూ.—చెవిలో ఇట్లు ఇట్లు అని చెప్పును.

రాజు.—[పరితోషముతో] వయస్యుఁడా ఇదిగో నీకు పారితోషికము.

[అని చేతినుండి తివిచి కడియము నొసంగును.

విదూ.—[కడియముం దాల్చి తన్ను తాఁ జూచికొని] ఈలా గగుగాక. శుద్ధసువర్ణకడియముతో అలంకృత మైనయీనాచేతిని ఇంటికి వెళ్లి నాభార్యకి చూపిస్తాను.

రాజు.—[అతనిచేయి పట్టుకొని పోనీక అడుగుచు] మిత్రమా, తర్వాతఁ జూతువుగాని, ఇంకను పగలు ఎంతమాత్రము శేషించియున్నదో కనుంగొనుము.

విదూ.—[పరిక్రమించి చూచి సంతోషముతో] ఓయి, చూడు చూడు. మిక్కుటంపుటనురాగము తనహృదయాన్ని ఈడుస్తూవుండగా ఇదుగో వేయివెల్గుల భగవానుఁడు సంధ్యావధువు ఏర్పరిచినసంకేతస్థానానికి బోలె అస్తాద్రిశిఖరపు అడవికిపోతూవున్నాడు.

రాజు.—[చూచి హర్షముతో] మిత్రుఁడా చక్కఁగా కనుంగొంటివి. పగలు ముగిసినది. అట్లేగదా,—

చ. అరద మి దేశ చక్రము మహాధ్వము లోకమితంబు దాటియుం
బరగున వేకువన్ మరల సాగ నశక్త మటన్న చింత నా
తర్ర మిడి సంజ తేర్కొనఁగఁ దక్కిన రశ్మి లె పైఁడియాకు లా
చారిదురుచక్రముల్ నడపు చర్కుఁడు నిల్చెను పశ్చిమాద్రిపై. ౧౧

మఱియు,

తే. సమయ మిది నాకుఁ బద్మాక్షి, చనఁగవలయుం, నిద్రితను నిన్ను మేల్కొల్ప నే నవత్తు;
ఇట్లని ప్రమాణ మొనరించునట్లు తోఁచు, *నస్తమస్తకమునఁ గరం బత్తి హేళి. ౧౨

* Cf. "శిలమెట్టుసాన్నపముట్టు శిఖుపుందిట్టున్"

మఱి శెలవు. అమాధవీలతా మంటపమునకే పోయి ప్రియతమా సంకేతసమయమును నిరీక్షించుచుందము,

విదూ.—శోభనముగా పలికినావు. [అని లేచి, చూచి] వయస్యుడా, చూడు చూడు. ఇదుగో చీకటిమొత్తము పలుపలని వనరాజిన్ని వేళాన్ని దట్టముచేస్తూ, దట్టంగా ఋరదలు ధరించడంచేత వాస్తవంకంటె ఎక్కువబలుపుగా కనబడుతూవుండే అడవికందుల యొక్కాను అడవిదున్నలయొక్కాను కారునలుపుతో దిక్కుల నన్నిటిని కనబడకుండా చేస్తూ, వ్యాపిస్తూ వున్నది.

రాజా.—[మార్గములో, కలయం దిలకించి] వయస్యా, చక్కగా కంటివి. అట్లే సుమా,—

తే. క్రమ్మం దొలిం దూర్పునే, లాంతికడను బిదప, ముంచు నొయ్యన గిరితరుపురభిదలను,
బఋపు గొని మాపు జనులదృక్ఫలము వెనుక, హరిగళద్యుతిం గెరలు మోహారపుటిరులు.

మఱి దారి చూపు.

విదూ.—రావయ్యా, రా ప్రియవయస్యుడా. [పరిక్రమింతురు.

విదూ.—[నిరూపించి] వయస్యుడా ఇదే మకరందోద్యానం, దగ్గరనే వుంది, చెట్లబాహుళ్యంచేత ఒకటే చీకటిముద్దగా వుంది. మరి యిందులో దారి యేలాగ అగపడుతుంది!

రాజా.—[గంధము నాఘ్రాణించి] వయస్యుడా, ముందు నడువుము. ఇట దారి మనకు చక్కంగా తెలిసినట్టిదే గదా. అట్లో—

మ. ఇది సంపెంగలవాటి, యీయదియె యూహ్యాద్యంఘ్రినిగ్గండి, యీ
యది శీతైనకదంబపాళి, యిది సుమ్మా పాటలాపంక్తి; యి
ట్లదితామ్రాకవిభిన్నగంధములచే నుర్వీజము ల్గుర్తుగాఁ,
బదవిన్ వ్యక్తముగా నెఱింగితిఁ దమోహైన్యగుణ్యాసంఘాదితన్. ౧౪

[పరిక్రమింతురు.

విదూ.—ఓయి, ఇది మకరందపానంచేత మత్తెక్కిన తేంట్లు వాలడంచేత కిందికి రాలుతూవున్న పొగడపువ్వులపరిమళాన్ని దశదిక్కులకు నెఱుపుతూవున్నది, మృదువైన పచ్చంతోటిన్ని మనశ్శిలలతోటిన్ని కట్టిన రాకట్టుమీది యీ నడకలో మన యడుగులకి సుఖం గలిగిస్తూ వున్నది, మాధవీలతామండపం. ఇందు ప్రవేశించాము గదా. ఇక్కడనే నీవు కూర్చో, నేను వెళ్లి దేవివేషము వేసుకొనివున్న సాగరికని క్షణములో తోడ్కొని వస్తాను.

రాజా.—వయస్యుడా, అటులనే త్వరపడుము.

విదూ.—వయస్యుడా, ఉత్తలంపడకు. ఇదుగో వస్తున్నాను. [నిష్క్రమించును.

రాజు.—అందాక నేనును పచ్చలరాతిన్నియపైఁ గూర్చుండి ప్రియాసంకేత సమయమును నిరీక్షించుచుండెద. [కూర్చుండి సచింతముగా] అహో! కామిజనునికి తన యిల్లాలికూటమిని పరిభవించువానికి క్రొత్తచెలువమీఁద ఏమో పక్షపాతము! అట్లేగదా,

చ. దయితముఖంబుఁ బ్రేమవిశదం బగుచూపునఁ జూడ దల్కనన్,
హాయలుఁగ నిక్కుఁజన్నుఁగవ నొత్తదు కంఠముఁ గౌఁగిలించుచోన్,
నయమునఁ జిక్కఁ బట్టినను నన్నన నిమ్మని పల్కు మాటి, కి
ట్లయినను నిశ్చితస్థలము నందినకామిని ప్రీతిఁ బెంచెడిన్. ౫౫

ఏమి! వసంతకుఁడు ఆలసించుచున్నాఁడే? ఈవృత్తాంత మే మయిన దేవికి వాసవదత్తకు ఎఱుకవడి యుండునా?

[అంతట వాసవదత్తయు కాంచనమాలయు ప్రవేశింతురు]

వాస.—ఓసీ కాంచనమాలా, నిజమేనా నావేషముధరించి సాగరిక ఆర్యపుత్రుణ్ణి అభిసరిస్తుం దన్నమాట?

కాంచ.—కాకపోతే భట్టినికి నివేదింతునా? కాక, చిత్రశాలికాద్వారమందు కూర్చున్నవిదూషకుడే నీకు తార్కాణ మగును.

వాస.—అటయితే అక్కడికే వెళ్దాము.

కాంచ.—రా భట్టినీ రా. పరిక్రమింతురు.

[అంతట కూర్చున్నవాఁడు ముసుఁగిడికొన్నవాఁడు వసంతకుఁడు ప్రవేశించును.]

విదూ.—[చెవియొగ్గి] చిత్రశాలికాద్వారాన అడుగులచప్పుడు వినబడుతూ వుంది, కనక సాగరిక వచ్చిం దని తలుస్తాను.

కాంచ.—భట్టినీ, ఇదే ఆచిత్రశాల, ఇందులో ప్రవేశించి వుండు, నేనున్ను వసంతకుడికి సన్న చేస్తాను. [అని చిటిక వైచును.

విదూ.—[హాస్యములో సమీపించి చిఱునవ్వుతో] సుసంగతా, నీవు సరిగా వేసుకొన్నావే కాంచనమాలవేషాన్ని! మరి సాగరిక ఏదీ?

కాంచ.—[వ్రేలితో చూపుచు] ఇదుగో.

విదూ.—[*చూచి ఆశ్చర్యములో] ఈమె స్ఫుటంగా దేవి వాసవదత్తే.

వాస.—[ఆశంకతో ఆత్మగతము] ఏమి వీడు నన్ను ఆనవాలుపట్టినాడే! కనక కదలిపోతాను. [అని పో నుంకించును.

* 'దృష్ట్వా.'—Darkness thinned very much by the brightness of the east, as the moon is just about to rise.

విదూ.—అమ్మా, సాగరికా, ఇటు రావమ్మా.

[వాసవదత్త నవ్వి కాంచనమాలను చూచును.

కాంచ.—[అపవారించి ప్రేంకతో విదూషకుని బెదరించుచు] హతాశుడా, ఈమాట మరవకు.

విదూ.—త్వరగా పద, త్వరగా పద, సాగరికా. ఇదుగో తూర్పుదిక్కున చంద్రుడు ఉదయిస్తున్నాడు.

వాస.—[సంభ్రమముతో అపవారించి] స్వామీ, మృగలాంఛనుడా. నీకు నమస్కారము రవంతసేపు నీదేహమును మఱుగున ఉంచు, ఈలోపల ఇతని భావాను బంధాన్ని చూస్తాను గాక. [అందఱు పరిక్రమింతురు.

రాజు.—[ఉత్కంఠతో ఆకర్ణకతము] ప్రియాసమాగమము సమాసన్నమై యున్నను ఏమి యిది నామనస్సు మిక్కిలి ఉత్తలపడుచున్నది. కాకేమి?

తే. *ఇంచువిల్తునిశిఖ తీవ్రంబు సేయ దట్టు లెట్టు లేచునొ పొందుసమీప మగుడు,
 కారున న్నికటోదకాగమము దినము పుటము పెట్టెడుం గాదెయపూర్వగరిమ. ౧౬

విదూ.—[విని] అమ్మా సాగరికా, ఇదుగో ప్రియవయస్యుడు నిన్నెగూర్చి ఖాళీ గొని తాళలేక యీలాగ పలుకుతూవున్నాడు. కనక నీ విట వుండు. నీవు వచ్చినావని ప్రియవయస్యుడితో చెప్పి వస్తాను. [వాసవదత్త శిరఃసంజ్ఞ నొసంగుచున్నది.

విదూ.—[రాజును దఱిసి] వయస్యా, అహా నీవు వర్ధిల్లుతున్నావు. ఇదుగో నేను సాగరికను తెచ్చినాను.

రాజు.—[హర్షముతో తటాలున లేచి] ఏదీ ఎక్కడ ఎక్కడ!

విదూ.—[భ్రూసంజ్ఞతోఁగూడ] ఇదుగో.

రాజు.—ప్రియా సాగరికా,

మ. అమృతాంశుండు ముఖంబు, కల్వలు కనుల్, హస్తంబులంభోజముల్;
 విమలోరుల్ కదళీదరంబులు, బిసాభిఖ్యంబు లౌ బాహువుల్;
 రమణీ,హ్లాదకరాఖిలాంగకవు, మారప్రరబాణాగ్ని చేఁ
 గమలం గ్రాఁగిన నాదుగాత్రములకాఁక గ్రాఁగిట స్తాన్పవే ౧౭

వాస.—[బాష్పములతో అపవారించి] కాంచనమాలా, ఈలాగు ఆర్యపుత్రుడు స్వయంగా పలుకుతున్నాడు. మళ్లీ నాతో యేలాగ మాట్లాడుతాడో! అహా ఏ మాశ్చర్యము!

---

* Cf స్మరదీప తాపహేతు ర్నిర్వాపయితా సమీపమేతాతః
 దివస ఇవాభ్రశ్యాము స్తవాభ్యయే జీవలోకస్య.

కాంచ.—[అపవారించి] భట్టిని, ఈలాగే ఇది. సాహసికు లయినపురుషులు ఏమి చేయరు!

విదూ.—అమ్మా సాగరికా, ఎందుకు విశ్వాసము వహించి ప్రియవయస్యుణ్ణి పలకరించవు? ఎప్పటికిన్ని నిష్ఠురోష యైనయీవాసవదత్తాదేవి పలికే దుర్వచనాలచేత ఈయన చెవులు చేదెక్కిపోయినవి, నీ మధురవచనోపన్యాసము వాటికి సుఖ మొసగుగాక.

వాస.—[అపవారించి సరోషస్మితముగా] ఓసీ కాంచనమాలా, నేను ఇటువంటి దానను చేదులు పల్కెడానను, ఆర్య*వసంతకుడైతే ప్రియంవదుడు.

కాంచ.—[అపవారించి, వ్రేలితో బెదరించుచు] హతాశుడా, ఈమాట మరవకు.

విదూ.—[చూచి] వయస్యుడా. చూడు చూడు, ఇదుగో కోపగించినకామిని చెక్కిలితో సమానుడై మృగలాంఛనభగవానుడు తూర్పుదిక్కును వెలిగించుచు ఉదయించినాడు.

రాజు.—[చూచి సస్పృహముగా] ప్రియా, చూడు చూడు.

క. తన కాంతి నెల్ల నీయూననము హరింపంగ, రజనినాయకుఁడు బదుల్
పొనరింప జొక్కి †గిరికోనఁ, గను మదె నీమ్రోల, నూర్ధ్వకరతఁ దపించున్. ౫౮

ప్రియరో, ఈతఁడు పొడతెంచుచు తనజడత్వమును ప్రకటించుకొన్నాడుసుమా. ఎట్లనఁగా,

మ. నయనానందకరుండు గాఁడొ, యరవిందశ్రీని ఖండింపఁడో,
నయనాంతేక్షణమాత్ర దర్పకునికిన్ సామ్రాజ్యముం గూర్పఁడో,
ప్రియకందర్పుఁడు నీముఖేందుఁ డుఱఁ, దా వేతెందుఁ డుపొంగునే!
స్వయమేనిన్ సుధచేతఁ, బూర్ణ మది నీసారోష్ఠబింబంబునన్. ౫౯

---

* వసన్తక—She does not like to utter the name of her rival సాగరికా.

†, 'శైలశిఖరమ్'—నారదీయే—

'శివస్య సన్నిధానేచ సూర్యాగ్న్యోర్వా గురోరపి,
దీపస్య జ్వలితస్యాపి జపకర్మ ప్రశస్యతే.
గృహే జపం సమంవిద్యాత్, గోష్ఠే శతగుణం భవేత్,
నద్యాం శతసహస్రంస్యాత్ అనన్తంశివసన్నిధౌ.
సముద్రతీరే చ గిరౌ ప్రాణే దేవాలయేషుచ,
పుణ్యాశ్రమేషు సర్వేషు జపః కోటిగుణో భవేత్.'

వాస.—[రోషముతో మెల్లమెల్లగా విడిచి] ఆర్యపుత్రా, నిజంగా నేను సాగరికను గాను, నీహృదయాన్ని నీవు సాగరికమీద వేసినందున నీకు సర్వమూ సాగరికామయం గానే కనబడుతూ వున్నది.

రాజు.—[చూచి వైలక్ష్యముతో అపవారించి] అరెరే! అక్కటా! కట్టా! ఏమీ దేవి వాసవదత్త! వయస్యుడా, ఇదేమి?

విదూ.—[విషాదముతో] వయస్యా, మరి వేరే మున్నది. ఇది మనకు ప్రాణసందేహాకరముగా వచ్చినది.

రాజు.—[కూర్చుండి కేలుమోడ్చి] ప్రియా, వాసవదత్తా, మన్నింపు మన్నింపుము.

వాస.—[అతనిరుదురుగా కన్నీళ్లు కార్చుచు] ఆర్యపుత్రా, అలాగనకు, ఈయడుగులు వేరొకతెవి అయినవి.

విదూ.—[ఆత్మగతము] ఇందులకు ఇప్పుడు ఏమి చేయుదును? కానీ, ఇట్లు అందునుగాక. [ప్రకాశము] అమ్మా, నీవు మహానుభావురాలవు. కనుక ప్రియవయస్యుడియొక్క యపరాధమును మన్నించుము.

వాస.—ఆర్యా, వసంతకా, మరి తొలికూటమిలో విఘ్నము చేసి నేనే ఈయనకు అపరాధము చేసితిని, ఈయన నాకు చేయలేదు.

రాజు.—ఇట్లు నాదోషము ప్రత్యక్షమై యుండగా నేనేమి వచింతును! అయినప్పటికి విన్నవించెదను—

తే. దేవి, నీపదముల కెంపు నే వెలార్తు, లాక్షికము నాశిరముచే విలక్షుడతిని;
ఆస్యశశియందుఁ గోపగ్రహణజనితము, గెడపుదును నీకు నాకయిఁ గృప గలిగిన. ౨౦

[అని పాదముల వ్రాలును.

వాస.—[చేతితో వారించుచు] ఆర్యపుత్రా, లే లే, ఆర్యపుత్రుని యిటువంటి హృదయాన్ని యెరిగియుం మళ్లీ కోపగించునది లజ్జ లేనిది గదా. కనక ఆర్యపుత్రా, నీవు సుఖముండు, నేను వెళ్తాను. [అని పోనుద్యమించును.

కాంచ.—భట్టిని, మన్నించుము. ఈలాగ పాదాలలో పడినమహారాజును వదిలి వెళ్తే నీవు అవశ్యం పశ్చాత్తాపంచేత దుఃఖపడతావు.

వాస.—పోవే బుద్ధిహీనురాలా; యిక్కడపశ్చాత్తాపాని కేమికారణ మున్నది! చాలు, వెళ్దాం రా. [నిష్క్రమింతురు.

రాజు.—దేవీ, మన్నింపు మన్నింపు. ("దేవి, నీపదముల" ఇత్యాది మరల పఠించును.)

విదూ.—లేవోయి లే, ఆమె వెళ్లింది దేవి వాసవదత్త.

రాజు.—[మెల్లగ మెత్తి] ఏమి! ప్రసాదము సేయకయే పోయినది దేవి!.

విదూ.—ప్రసాదం చేయలే దంటా వేమి? ఇప్పటికిన్ని అక్షతశరీరులంగా వున్నాము గామా?

రాజు.—ఓ మూర్ఖుఁడా, ఏమి ఇట్లు నన్ను హేళనము చేసెదవు? ఈ యనర్థము నీవలననే సంభవించినది. ఎట్లన,

చ. *ప్రణయబహూకృతిప్రభవబంధురరాగము గల్గి నాపయిన్
గని యిట నాకువాళిమ సకల్పితపూర్వము, ఱిచ్చపాటు గాన్,
దనువు దొరంగ కున్న దయితామణి మానిని? యేమి సెప్పుదున్,
ఘన మగుప్రేమలో స్ఖలితకంబును దుస్సహ మాట ప్రాప్తయే? ౬౧

విదూ.—ఓయి, దేవి కోపము చెందినది, ఏమి చేయునో తెలియదు. మరి సాగరిక ఇక ప్రాణాన్ని ధరించడం దుష్కర మని నే ననుకొంటాను.

రాజు.—వయస్యుఁడా నేనును అట్లే తలంచుచున్నాను. హా! ప్రేయసీ! సాగరికా!

[అంతట వాసవదత్తావేషధారిణి సాగరిక ప్రవేశించును.]

సాగ.—[ఉద్వేగముతో] ఈదేవీవేషంతో ఈసంగీతశాలనుంచి వెడలివస్తూవున్న నన్ను నాపుణ్యాన ఎవరున్ను చూడ్డంలేదు. మరియిక్కడ నే నేమి చేయుదును?

[అని కన్నీళ్లు విడుచుచు చింతిల్లును.

విదూ.—ఏమోయి, మూఢుడిలాగ నిల్చిపోయినావు? ఇందు కేమయినా ప్రతీకార మాలోచించు.

రాజు.—వయస్యుఁడా అదే ఆలోచించుచున్నాను. దేవిని ప్రసన్నురాలిని చేయుటకన్న వేఱుపాయము కనఁబడదు. రా, అక్కడికే పోదము. [పరిక్రమింతురు.

సాగ.—[కన్నీళ్లతో నవ్వి] ఇప్పుడు స్వయంగానే ఉరిబోసుకొని ప్రాణము విడవడం మేలు. అలాగే చేస్తాను. సంకేతవృత్తాంతము తెలిసిపోయినప్పుడు సుసంగతవలె దేవిచేత అవమానపడి బ్రతికివుండడం సరిగాదు. కనక అశోకవృక్షముకింద నాయీయిష్టం నెరవేర్చుకొంటాను!

[అని పరిక్రమించును.

విదూ.—[విని] ఉండవోయి ఉండు అడుగులచప్పుడు వినబడుతూవుంది. ఒకవేళ దేవియే పశ్చాత్తాపము పొంది మళ్లీ వచ్చినా వచ్చు నని అనుకొంటాను.

---

* cf. మయ్యేవ ప్రియూవ్వ్రకమనాస్తస్యాః ప్రణిపాతలబ్ధ నంసేవాప్
ఏవం ప్రణయవతీసా నహితక్యముపేక్షితుం కుపితా. హా.

రాజా.—వయస్యుఁడా మహానుభావురాలు కుమారి దేవి, ఒకవేళ ఆజ్ఞ చేసినను చేయును, కావున త్వరగా కనుఁగొనుము.

విదూ.—నీయాజ్ఞ. [అని పరిక్రమించును.

సాగ.—[సమీపించి] కనుక ఈ బండిగురివెందతీగతో ఈ అశోకవృక్షమునకు ఉరిదీసుకొని ప్రాణము వదులుతాను. [అని తీగతో త్రాడు చేసికొనుచు] అయ్యో నాయనా! అయ్యో అమ్మా! నే నిక్కడ అశరణనై మందభాగ్యను పడిపోతున్నాను.

[అని మెడకు తీగయుంగరం దగిలించుకొనును.

విదూ.—[చూచి] ఏమ దీనె? ఏమి వాసవదత్తాదేవియే! [సంభ్రమముతో దిగ్గరగా] వయస్యా, కావవోయి కావు. ఇదుగో దేవి వాసవదత్త ఉరిదీసుకొని ప్రాణము వదులుతూ వున్నది!

రాజా.—[సంభ్రమముతో సమీపించి] వయస్యా, ఏదీ ఏదీ!

విదూ.—ఇదుగో ఇక్కడ.

రాజా.—[మెడనుండి ఉరిం దివియుచు] ఓసి సాహసకారిణీ, ఏమి యీయకార్యము చేసెదవు?

తే. కంఠగత మయ్యెఁ బ్రాణంబు కలికి నాకు, నీకుఁ బాశంబు కంఠసన్నిహిత మగుడు;
అకహాతస్వార్థ మగుట నీయక్షమిట్లు, వదలు మీసాహసంబును బ్రాణదయిత! ౬౨

సాగ.—[రాజును చూచి] అహో! ఏమి ప్రభువే! [హర్షముతో ఆత్మగతము] నిజముగా ఈయన్ని చూడగానే నాకు మళ్లీ ప్రాణంమీద ఆశ కలుగుతూవుంది. కానీమి! ఈయన్ని చూచి ధన్యురాలినై సుఖంగా ఉరిబోసుకొని ప్రాణం వదులుతాను. [ప్రకాశము] నన్ను వదులు ప్రభూ, నన్ను వదులు. పరాధీనురాలినిగదా నేను! నాకు మరణానికి ఇటువంటి సమయము మళ్లీ దొరకదు. నీవున్ను దేవియెడల అపరాధివి గాక ఉందువు. [అని మరల మెడకు పాశమును తగిలించుకొన నుంకించును.

రాజా.—[చూచి హర్షముతో] ఏమి నాప్రియ సాగరికయా! [అని కంఠమునుండి పాశమును తివిచివైచి]

మాలిని. *విడుము విడుము గోలా వెఱ్ఱియీసాహసంబున్;
విడుము విడుము దీనిన్ వే లతాపాశకంబున్;
వడిఁ దరలినప్రాణంబు నిల్పన్ ముధాంగీ
వడి నిడు మఱుకన్ని బాహుపాశంబు నాకున్. ౬౩

* 'సఖలు న ఖలు యుక్తం సాహసంకార్యమీదృశ్' న్యాయ్యః. 'న ఖలు న ఖలు బాణః...' కావ్యస్థల. 'విరమ విరమ వహ్నే ముంచ ధూమానుబంధమ్' రత్నా.

[అని బాహుపాశమును విడిచి తనకంఠంబున నుంచుకొని స్పర్శసుఖము నభిన యించి విదూషకునంగూర్చి] సఖుఁడా, ఇది మేఘములేనివృష్టి.

విదూ.—ఓహో! అలాగే యిది, అకాలపుసుడిగాలి యై వాసవదత్తాదేవి రాకుంటే.

[అంతట వాసవదత్తయు కాంచనమాలయు ప్రవేశింతురు.]

వాస.—ఒసే కాంచనమాలా, అలాగునపాదాల్లో బడినఆర్యపుత్రుణ్ణి ధిక్కరించి రావడంచేత నేను మిక్కిలి నిష్ఠురంగా ప్రవర్తించితిని. అందుచేత ఇప్పుడు వెళ్లి స్వయం గానే ఆర్యపుత్రుణ్ణి ఊరడిస్తాను.

కాంచ.—దేవి తప్ప యీలాగ చెప్పగలవారు మరెవ్వరున్నారు! అతడే దుర్జ నుడు కావడం మేలుగాని, దేవి కఠినురాలు కాగూడదు. మరి రా దేవీ, రా.

[పరిక్రమింతురు.

రాజు.—ఓసి చెలా, ఏమి ఇప్పుడును నీవు ఉపేక్షచేత నా మనోరథమును విఫలము చేయుచున్నావు?

కాంచ.—[చెవి యొగ్గి] భట్టిని. ఈచెంతనే ప్రభువు మాటలాడుతూవుండడం చూడగా నాకు తోస్తున్నది నిన్నే ఓదార్చడానికి వస్తున్నా డని. కనక భట్టినీసమీపించు.

వాస.—[హర్షముతో] ఆయనకు కనబడకుండా వెనుకవైపు వెళ్లి కంఠము కౌగి లించుకొని ప్రసాదింప జేస్తాను.

విదూ.—అమ్మా సాగరికా, భయము మాని ప్రియవయస్యుణ్ణి పలకరించు.

వాస.—[విని విషాదముతో] కాంచనమాలా, ఏమి! సాగరికకూడా ఇక్కడనే ఉన్నది! కనుక విందాముకాక తర్వాత సమీపిస్తాను. [అని అట్లు చేయును.

సాగ.—ప్రభూ ఎందుకు ఈకపట*దాక్షిణ్యము? నీకు ప్రాణముకంటె ప్రియ మైన దేవియెడల మళ్లీ యెందుకు అపరాధి వవుతావు?

రాజు.—ఓసి అన్నృతము పల్కుచున్నావు. ఎట్లనఁగా,

ఉ. ఊరుపులన్ ఘనస్తనము లుబ్బినపిడిన్ వదఁకన్ వడంకిలిన్,
చేరఁగ బొమ్మ లంఘులిలను జేరితి, మానికఁ దియ్యఁ బల్కిలిన్;
ఆగసీ దేవి కేఁ గులజతార్థ్వతఁ జేసెడి సేవమాత్ర మాఁ,
గూఁమినో రసోద్ధరముఁ, గ్రుచ్చితి నీయెడనే తలోదరీ. ౩౪

వాస.—[సమీపించి రోషముతో] ఆర్యపుత్రా, ఇది తగును! ఆర్యపుత్రా, ఇది తగును!

---

*దాక్షిణ్య—In the నాటకs of శకున్తలా, మాళవికా, ప్రియదర్శికా, కమలినీ, కర్ణసున్దరీ, కర్పూరమఞ్జరీ,—the నాయక is దక్షిణ.

రాజా—*[చూచి వైలక్ష్యముతో] దేవీ, కారణము లేకుండ నన్ను నిందించుట సరిగాదు. నీవే అనుకొని వేషసాదృశ్యముచేత మోసపోయి నే నిక్కడికి వచ్చితిని. కావున క్షమింపుము. [అని పాదముల వ్రాలును.

వాస—[రోషముతో] ఆర్యపుత్రా, లేలే. మీ యిప్పటికిన్ని సమాగమాభిలాషజనితమైన ఖేదముచేత దుఃఖ మనుభవింతువు!

రాజా—[స్వగతము] అహో దీనినికూడ దేవి విన్నదే! కావున ఎల్లవిధములను దేవీప్రసాదనము నుగూర్చి నిరాశుడ నైతిని. [అని యధోముఖుడై యుండును.

విదూ—అమ్మా, నీవే ఉరిపోసుకొని ప్రాణం వదలుతూ వున్నావని వేష సామ్యముచేత మోసపోయి ఈయన ప్రియవయస్యుణ్ణి ఇక్కడికి తోడ్కొని వచ్చినాను. నామాట నమ్మవేని చూచుకో ఈ లతాపాశం. [అని లతాపాశమును చూపును.

వాస—[కోపముతో] ఓసీ కాంచనమాలా, ఈ లతాపాశముతోనే కట్టి యీ బాపణ్ణి కట్టుకో. ఈదుర్వినయపు కన్యను ముందర నడిపించు.

కాంచ—దేవి ఆజ్ఞ. [లతాపాశముతో వసంతకుని కంఠమును కట్టి, కొట్టును.] హతాశుడా, నీయవినయానికి ఫలము అనుభవించు. నీవిదురుచనములచేత చెవులు చేదక్కిన వన్నావి ఆమ టని స్మృతికి తెచ్చుకో. సాగరికా, నీవున్ను ముందరనడువు.

సాగ—[స్వగతము] పుణ్యము చేసుకొని నాకు నాయిచ్ఛప్రకారము మరణించ దానికికూడా [illegible] గాదు!

విదూ—[విషాదముతో] ప్రియవయస్యుడా, దేవిగారిచేతిలో మృతి చెందేనన్ను తలచుకో. [అని రాజును చూచును.

[వాసవదత్త రాజును చూచుచు, సాగరికను వసంతకునిం గొనిసి, కాంచనమాలతోకూడ నిష్క్రమించును.

రాజా—[ఖేదముతో] హా కష్టం! హా కష్టం!

మ. తలఁగన్ దేవిముఖంబు బెట్టిదపుఁగోపంబాన స్థితిన్ ;
బలుగ్రోవ్వాడి దేవి నాంగక నిర్భగ్నాళ్ళ యయ్యెన్ వెతన్ ;
[illegible] వెలి ఫైచె నేఁడు; యిట వేచేతం దలంతుం గటా!
[illegible] డైతిని ముద్వేలన్ మునిఁగి; యింకం గందునో నిర్వృతిన్ !

ఇంక నిప్పుడు ఇక్కడ నుండిన నేమి ప్రయోజనము? దేవినే ప్రసన్నను చేయుటకు లోపలికే పోయెదను. [అందఱు నిష్క్రమింతురు.

సంకేత మను తృతీయాంకము సమాప్తము.

---

*Does the king think that వాస has not heard [illegible] ([illegible]) etc.? Yes, see the king's next speech.

ప్ర వే శ క ము.

[అంతట రత్నమాలం గేలఁ గొని సబాష్ప సుసంగత ప్రవేశించును.]

సుసం.—[సకరుణముగా నిశ్వసించి] అయ్యో ప్రియసఖి సాగరికా, అయ్యో లజ్జాశీలా, హా సఖీజనవత్సలా, అయ్యో ఉదారశీలా, హా సౌమ్యదర్శనా, *ఎక్కడికి వెళ్లినావు? నాకు బదులు పలకవే. [అని యేడ్చును. ఊర్ధ్వము చూచి నిశ్వసించి] అయ్యో హతవిధీ! కరుణాహీనుడా! అటువంటి ఆ అరుదైన సౌందర్యంతో సృజించిన వాడవు ఎందుకోస మని ఇటువంటి అవస్థపాలు చేసినావు. అందువల్లగదా, ప్రియసఖి ప్రాణంమీద ఆశ వదులుకొని ఈరత్నమాలని ఎవడైనా బ్రాహ్మడిచేత పెట్టు మని చెప్పి నా చేత నుంచినది. మఱి అందుకోసము ఎవరినైనా ఒకబ్రాహ్మణ్ణి వెదకుతాను. [నేపథ్యము వైపు చూచి] ఆహా! ఏమి! ఇదుగో బ్రాహ్మడు వసంతకయ్య, యిక్కడికే వస్తున్నాడు, ఈయనకే ఇస్తాను.

[అంతట హృష్టుఁడు వసంతకుఁడు ప్రవేశించును.]

వసం.—హీహీ బళిబళి ప్రియవయస్యుడు అలక తీర్చగా, దేవి వాసవదత్త మహోత్సురాలు ఇప్పుడు నన్ను చెఱనుండి విడిపించి తనచేతులతో తానే పెట్టిన మోదకాలని లడ్డుకాలని కడుపునిండా తినిపించినది. మరిన్నీ, ఈ పట్టుపలిపాలజోడున్నూ ఈ కర్ణాభరణాలనున్ను ఇచ్చినది. మరి వెళ్లి ప్రియవయస్యుణ్ణి చూస్తాను.

[అని పరిక్రమించును.

సుసం.—[ఏడ్చుచు తటాలున సమీపించి] వసంతకయ్యా, నీవు ఒక్క నిమిషం నిలు.

విదూ.—[చూచి] ఏమి సుసంగతా, సుసంగతా, ఏడుస్తున్నావేమి? సాగరికకి ఏమయిన అపాయం కలిగిందా?

సుసం.—వసంతకయ్యా, చెప్తాను విను. పాపము! దాన్ని దేవి ఉజ్జయినికి పంపినట్లు ప్రవాద కల్పించి అర్ధరాత్రి వేళప్పుడు, ఎక్కడికో తెలియదు, తీసుకొని పోయింది.

విదూ.—[ఉద్వేగములో] అయ్యో సాగరికమ్మా! అసాధారణసౌందర్యశోభితురాలా, హామృదుభాషిణీ, ఎక్కడున్నావు? నాకు బదులు పలుకు. నీమీద బొత్తిగా కనికరం లేక దేవి ఈలాగ చేసింది!

సుసం.—వసంతకయ్యా, చెలి ప్రాణంమీద ఆశ వదలుకొని ఈరత్నమాలని

* కళింగదాసి—see ll. 22 & 23.

*వసంతకయ్య చేతులో అప్పించమని సాగరిక ఇచ్చింది. కనుక దీన్ని పుచ్చుకోవయ్యా.

విదూ.—[సబాష్పము సకరణము చెవులు మూసికొని] సుసంగతా, ఇటువంటి యీ ప్రస్తావంలో దీన్ని పుచ్చుకోవడానికి నాకు చేయి యేలాగు ఆడుతుంది!

[ఇరువురు నేడ్తురు.

సుసం.—[అంజలి కూర్చి] అయ్యా ఆమెకే అనుగ్రహం చెయ్యదలంచి దీన్ని పుచ్చుకో.

విదూ.—[చింతించి] అలాగే కానీ, దీనితో సాగరికా విరహపీడితుడికి ప్రియ వయస్యుడికి వినోదం కలుగజేస్తాను.

[సుసంగత వసంతకుని చేత రత్నమాల నుంచును.

విదూ.—[గ్రహించి చూచి ఆశ్చర్యముతో] సుసంగతా, ఇటువంటి యీ అలంకారం సాగరికకు ఏలాగ వచ్చింది?

సుసం.—అయ్యా, నేనే ఆమెని కుతూహలపడి అడిగినాను; ఆమె ఈలాగ చెప్పింది.

విదూ.—ఆమె ఏమి చెప్పింది?

సుసం.—అంతట ఆమె మీదు చూచి, నిట్టూర్పు పుచ్చి; 'నీకు దీనికథ ఎందుకే?' అని పలుకక ఏడవసాగింది.

విదూ.—ఆమె చెప్పినట్టే, సామాన్యులకు దొరకని యీ ఆభరణం చూస్తేనే తెలుస్తూవుంది, ఆమె యెవరో గొప్పయింట పుట్టిందని. సుసంగతా, యిప్పుడు ప్రియ వయస్యుడు ఎక్కడున్నాడు?

సుసం.—అయ్యా, ఇప్పుడుగో ప్రభువు దేవిగారింట్లోనుంచి వెడలి †స్ఫటికశిలా మండపానికి వెళ్ళినాడు. నీవున్ను వెళ్ళు. నేను వాసవదత్తాదేవి కొలువుకు వెళ్తాను.

[నిష్క్రమింతురు.

ప్రవేశకము ముగిసినది.

---

* ఆర్య వసన్తక స్వస్తి సాగరికయా శ్లోకమ్. తథా త్వయా మే ప్రియ సుసంగతా మృషా పతి—అన్యథా సనగృహీతేతి.

†స్ఫటికశిలామణ్డప—చంద్రకాంతశిలావేదిక. పుట 30, పం 37. ద్రష్టవ్యం (ప్రియదర్శిక)

చతుర్థాంకము.

[అంతట రాజు ఆసనస్థుఁడు ప్రవేశించును.]

రాజు.—[చింతించి]

చ. హరుసము గొల్పువర్తనము, హాళి, ప్రయోక్తలు, *మాయబాసలున్
జరణనతుల్, విలక్షతయు, సాఁకు సెచ్చెలు లాడుసాంత్వముల్
తెరలుపవాయె నాక్రియను దేవిరుషన్ దనుఁదానె యేక్రియన్
బ్రరుదిత యై తుదిన్ గడిగి వైచెనొ దేవి నిజాశ్రుధారచేన్. ౬౬

[ఉత్కంఠతో నిట్టూర్పు వుచ్చి] ఇట్లు దేవి ప్రసన్నురాలైనందున ఇప్పుడు కేవలము సాగరికచింత యొక్కటే నన్ను బాధించుచున్నది. ఏల యన—

తే. తామరసగర్భసుకుమారతనువు దయిత, యపుడు నవ రాగకంఠగ్రహమునఁ గరఁగి
తోడ మరుముల్కులకు నైనయాంట్లవెంట, నాయెడదఁ జొచ్చిన దటంచు నాతలంపు.

[చింతించి] మఱి నావిశ్రామస్థాన మెవఁడో ఆవసంతకునిఁగూడ దేవి చెఱలో వైచినది. †ఇఁక నెవరితోఁ జెప్పుకొని బాష్పములు విడుతును. [అని నిట్టూర్చును.

[అంతట వసంతకుఁడు ప్రవేశించును.]

వసం.—[పరిక్రమించి చూచి ఆశ్చర్యముతో] బలారే, ఇదుగో ప్రియవయస్యుడు ఎడ తెంపులేని వలవంతచేత కృశించివున్నా అద్భుతమైనలావణ్యం కలవాడై ఉదయించిన విదియచంద్రునిలాగ మరీ ప్రకాశిస్తూ వున్నాడు. [సమీపించి] నీకు మేలుకలుగుగాక. ఓహో బళీ! వర్ధిల్లుతున్నావు; నేను దేవిచేతులలో బద్ధప్పటికీ మళ్లీ ఈకళ్లతోటే నిన్ను చూచినాను గదా.

రాజు.—[చూచి హర్షముతో] ఆహాహా! వసంతకుఁడు వచ్చినాఁడు! మిత్రమా నన్ను కౌఁగిలించుకొమ్ము.

విదూ.—[కౌఁగిలించి] వయస్యుడా, దేవి నన్ను అనుగ్రహించినది.

రాజు.—దేవీప్రసాదము నీవేషముచేతనే తెలియుచున్నది. మఱి చెప్పుమిప్పుడు సాగరికవార్త యేమో. [విదూ—వైలక్ష్యముతో అధోముఖుఁ డగును.

రాజు.—వయస్యా, చెప్ప వేమి?

విదూ.—నీకు అప్రియాన్ని చెప్పలేకున్నాను.

---

* సవ్యాజైః శపథైః—Is not అవ్యాజైః better?

† cf. స్నిగ్ధజనసంవిభక్తం హి దుఃఖం సహ్యవేదనం భవతి.

రాజు.—[ఉద్వేగముతో, సంభ్రమముతో] వయస్యుడా! ప్రియ యెట్లు? ఏమి? జీవితమును వదలనే వదలినదా ప్రియ? అక్కటా! ప్రియా! సాగరికా!

[అని మూర్ఛను నటించును.

విదూ.—[సంభ్రమముతో] లేవండి లేవండి ప్రియవయస్యా.

రాజు.—[శోకాశ్రు కన్నీళ్లతో]

తే. నను వదలి యిటు విదూషక ప్రాణంబులారా, ...

వడిఁ బలపరేని చేదుస్తురో నెడఁగులార, యిప్పటికి దూర ... మతేధయాన

విదూ.—అయ్యో అంతదూరం శంకించకు. పాపము! ఆమెను దేవి ఉజ్జయినికి పంపిందని వినిక. అందుచే నేను ప్రియ మని చెప్పితిని.

రాజు.—ఏమి ఉజ్జయినికి పంపినదా? ఆహా నాయందు కొంచెమైనను కనికరము లేదాయెను దేవికి! వయస్యుడా, ఆమె నీతో ఏమని చెప్పినారు?

విదూ.—... చెప్పింది మరి ఒకటి, ... ఆమె నా చేతికి ఈరత్నమాలను ఇచ్చింది.

రాజు.—ఏమి యెందుకు? నన్ను అడించుటకు కాబోలు తెమ్ము.

[విదూషకుడు అందిచ్చును.

రాజు.—[చేకొని రత్నమాలను పరికించి ఎదయం దుంచుకొని] అహాహా!

క. పడఁతుక కంఠాశ్లేషముఁ బడసియు నీరత్నమాల ప్రభ్రష్టం బై
పడి సమదశలో సఖావలెఁ దడయక ... నాదుకనువుం గింటే.

వయస్యా, నీవు ... తెల్పుము, అందువలన నేను దీనిని కనుచు ధృతిం జెందెదను.

విదూ.—నీయాజ్ఞ. [అని శిరమునం దాల్చును.

రాజు.—[బాష్పము నిశ్వసించి] వయస్యా, దుర్లభము గదా ప్రియాదర్శనము ఇంక!

విదూ.—[భయముతో దిక్కులు చూచి] ఓయి అలాగని బిగ్గరగా అనకు. ఒక వేళ దేవికి చెప్పేవారు ఎవరైనా ఇక్కడ తిరుగుతూ వుండేరు.

[అంతటఁ జేత్రము కేలం గలది వసుంధర ప్రవేశించును.]

వసుంధర.—[సమీపించి] జయంజయం ఏలినవారికి. ఇదుగో రుమణ్వంతుడు గారి మేనల్లుడు విజయవర్మ ఏలినవారి కేమో నివేదించడానికి వచ్చి ద్వారములో కనిపెట్టి వున్నాడు.

రాజు.—వెంటనే అతనిని ప్రవేశ పెట్టుము.

వసుం.—ఏలినవారి ఆజ్ఞ [అని నిష్క్రమించి విజయవర్మను తోడ్కొని మరల ప్రవేశించి] విజయవర్మా వారుగో ఏలినవారు, దగ్గరికి వెళ్లు.

విజయవర్మ.—[సమీపించి] జయము జయము ఏలినవారికి. దేవా, రుమణ్వంతుని విజయముచేత ఏలినవారు వర్ధిల్లుచున్నారు.

రాజు.—[పరితోషముతో] విజయవర్మా, కోసలులను జయించితిరా?

విజ.—ఏలినవారి ప్రభావముచేత.

రాజు.—బళీ! రుమణ్వంతుఁడా బళీ! స్వల్పకాలములో గొప్పప్రయోజనమును సాధించితివి? విజయవర్మా, చెప్పుము కడు విరివిగా వినఁగోరుచున్నాను.

విజ.—దేవరా, చిత్తగింపవలయును. మేము ఇటనుండి ఏలినవారియాజ్ఞచేత కొలఁదిదినములకే అనేకగజతురగపదాతిదుర్భర మయినమహాసేనతో పోయి *వింధ్యదుర్గస్థుఁడైన కోసలరాజు ద్వారము ముట్టడించి సేనలను ఆయాయితావుల పన్నుందోడంగితిమి.

రాజు.—అంతట? అంతట?

విజ.—అంతట కోసలరాజు అతిగర్వముచేత అవమానము సహింపలేక ప్రధానమైన తనదండంతయు సన్నద్ధము చేసెను.

విదూ.—ఓయి వడివడిగా చెప్పి ముగించు. నాగుండె అదురుతూ వుంది.

రాజు.—అంతట అంతట?

విజయ.—దేవా, అతఁడు నిశ్చయము చేసికొని,—

ఉ. †వంత మెలర్ప వింజమును బాసి, యతం డెదిర్చి తా రుమ
ణ్వంతుని లాఁతివింజమున నాగజకోట్ దశదిక్కు లొత్తుచున్
‡దంతులచేఁ బదాతిగమిఁ ద్రచ్చుఁగ, నీఁడదర్చు చంపఁబన్
లంతితసిద్ధిఁ దేర్చి కదిసెన్ రిపు నక్కటిఁ బోర గ్రక్కునన్. ౨౦

మఱియు,

క. కత్తులు బొమ్మిడికములపై, హత్తి పగిల్చినవి, నెత్తు లగలెన్, మిఁగులన్
నెత్తురుటేఱులు పారెన్, మొగ్గలు మిడుఁగుఱులు దూల మ్రోఁగెన్ మఱువుల్. ౨౧

---

* చూ. పుట ౪. పం. 12.

† వత్స's army of elephants was victorious over that of an actual ruler of వింధ్య for the former had the best elephants of వింధ్య in his army having caught them by enticing by ఘోషవతీ.

‡ 'సమదగజ' belonging to the army of రుమణ్వత్; vide below 'ప్రకారప్రతికహస్తిప్రాయ మశేషసైన్య మనువర్తమానః'—వీఁడుగుపింఛ్ల లోనుగా గాయపడిన. పుట. 47. 'ఉచ్ఛిన్నపత్రిః' The పత్రిs belong to కోసలేశ్వర.

తే. గుంటి యిడి కోసి రిరుపు నొంటరీలు;
క్షణములో ముఖ్యబలములు సడిసిపోయె;

రాజా.—ఏమి! మన బలములు గూడ భగ్నములా?

విజ.—
అంతః గోడలు దలకడి వాలోంతకా
యొక్కటీము రిమణ్ణంతుం డుక్కుమడిచె. ౭౨

విదూ.—జయం జయం నీకు. మనకు జయించ ప్చసద. [అని నృత్యము సేయును.

రాజా.—బళీ! కోసలపతీ! బళీ! శత్రువులు సయితము నీ పురుషకారమును ఇట్లు మెచ్చుచున్నారు! నీ మృత్యువుకూడ శ్లాఘ్యముసుమా. శర్వాశ శగర్వశ!

విజ.—దేవా అంకట రుమణ్వంతుడు కోసలదేశమున నాయన్నను జయవర్మను నియమించి ఏనుగుపిండ్ల తోడుగా గాయపడిన మనబలము నంటయు తోడ్కొని మెల్ల మెల్ల నివయనములతో వచ్చుచున్నాడు.

రాజా.—వసుంధరా, నా ప్రసాదము యొక్క విభవమును చూపు మని యౌగంధరాయణునితో చెప్పుము.

వసుం.—ఏలినవారియాజ్ఞ. [అని విజయునితో నిష్క్రమించును.

[అంతట కాంచనమాల ప్రవేశించును.]

కాంచ.—దేవి ఆజ్ఞాపించింది.— ఒకే వెళ్లి ఈ ఐంద్రజాలికుణ్ణి ఆర్యపుత్రుని దరిశనం చేయించు అని. [పరిక్రమించి చూచి] ఇదుగో ప్రభువు. మరి యీయన దగ్గిరికి వెళ్తాను. [సమీపించి] జయం జయం ఏలినవారికి. దేవరా, దేవి విన్నవిస్తున్నది, ఉజ్జయినినుంచి వచ్చినాడు ఈ ఐంద్రజాలికుడు, శంబరసిద్ధి అని యితడి పేరు. ఇతణ్ణి ఏలినవారు చూడవలె నని.

రాజా.—మాకును ఐంద్రజాలికునియందు కుతూహలము కలదు. కావున శీఘ్రముగా ప్రవేశపెట్టుము.

కాంచ.—ఏలినవారియాజ్ఞ. [అని నిష్క్రమించి *నెమలిఈకల కుంచె కేలంగల యైంద్రజాలికునితోడ గూడ బ్రవేశించి.] ఇటురా అయ్యా, ఇటురా.

[ఐంద్రజాలికుడు పరిక్రమించును.]

* cr. వాణీవిలాసమవరత్రగతానుభావ మమ్భోజభూరసమాన ఇవావిరాసీత్
ఆభాతి యత్కృతిరనేకవిధప్రపఞ్చ వ్యాజేన్ద్రజాలవిధిసాధకపిఞ్ఛికేవ. భో. చం.
పఞ్చసాయక మహేన్ద్రజాలినా పాణిపద్మసముదఞ్చితాగ్రయా
వర్ధనాయ మనసః ప్రగల్భతే పిఞ్ఛికేవ మమ పఞ్చలేక్షణా. మల్లికా. ౧. అం.
సుమసికథావళిప్పయగు చందనశైల... ఆముక్తమాల్యద. వేసవివర్ణ...

కాంచ.—వీరుగో ఏలినవారు. నీవు దగ్గరికి వెళ్లు.

ఐంద్రజాలికుఁడు.—[సమీపించి] జయం జయం ఏలినవారికి. [కుంచెను త్రిప్పి బహువిధముల హాస్యము గావించి]

క. దండ మిదం బింద్రునికిన్, దండ మిదం బింద్రజాలకృత్వ మఖండేతాన్;
దండ మిదుఁడు శంబరునికి, దండ మిదుఁడు మాయ కలఁడె ప్రఖ్యాతము గదా. ౨౩

దేవరా,

క. ధరణీతలమున శశి, నం బరమున భూస్థలము, నీట పావకమున్ గన్,
సరిమధ్యాహ్నంబున నిశి, బఱగించెద, నానతిమ్ము వసుధారమణా. ౨౪

క. హరిహరచతుర్ముఖులనున్, సురలన్ సురరాజు, నీకుఁ జూపెదనయ్యా;
సురసిద్ధచారణవధూవరహాస్యసముల౯ జడల వతిలింతు నయా. ౨౫

కాకేమి,

తే. హెచ్చుపల్కు లేల? హెచ్చరింతువనేని, యీవు దేని జూడ నిచ్చగొనుదొ,
దాని దెచ్చి నీకు దర్శింతు దేవరా, గురుని మంత్రమహిమ గుటికి రాఁగ. ౨౬

విదూ.—వయస్యా, హెచ్చరికగా వుండు ఇతడి స్థైర్యం చూస్తే ఇతడు ఇంతా చెయ్యగలవాడే.

రాజు.—భద్రా, ఉండు రవంత. కాంచనమాలా, దేవితో విన్నవింపుము. "మీ వాఁడే యీ యైంద్రజాలికుఁడు. ఈ ప్రదేశమును విజనముం గావించితిమి. కావున నీవును రమ్ము, కలసియే చూతము." అని.

చేటి.—ఏలినవారియాజ్ఞ [అని నిష్క్రమించి వాసవదత్తతోఁగూడ ప్రవేశించును.

వాస.—కాంచనమాలా, ఉజ్జయినినుంచి వచ్చినవాఁడని నాకు ఆ యైంద్రజాలికునిమీద పక్షపాతం కలదు.

కాంచ.—ఇది దేవికి పుట్టింటిమీఁది గౌరవం కదా. రా మరి దేవీ రా.

[అని పరిక్రమింతురు.

కాంచ.—భట్టినీ, వీరుగో ఏలినవారు, సమీపించు దేవీ.

వాస.—[సమీపించి] జయం జయం ఆర్యపుత్రునికి.

రాజు.—దేవి, ఈతఁడు పెల్లుగా గర్జిల్లుచున్నాఁడు. ఇతనివిద్యను ఇటనే చూతముగాక. [వాసవదత్త కూర్చుండును.

రాజు.—భద్రా, చూపుము నానావిధ మయిన యింద్రజాలమును.

ఐంద్ర.—ఏలినవారియాజ్ఞ. [నానావిధముల నాట్యమాడి కుంచెను త్రిప్పుచు "హరిహర" ఇత్యాది మరల పఠించును. [అందఱును అద్భుతపడి చూతురు.

విదూ.—ఆశ్చర్య మాశ్చర్యం.

రాజు.—దేవీ, చూడు చూడు.

మ. ఇతఁడే బ్రహ్మ సరోజమం,దతఁడె చంద్రాపీడుఁ డంబాసఖుం,
డతఁడే శార్ఙ్గకరాసిచక్రగదను స్ఫారాంగుఁ డు లక్ష్మీయుతుం,
డితఁ డైరావణవాహుఁ డింద్రుఁడు సురాధీశుండు, వీరల్ సురల్
నుతమందారములన్ నభంబున నటించెన్ స్వర్గ దేవాంగనల్. 22

వాస.—ఆశ్చర్య మాశ్చర్యం.

విదూ.—[అపవారించి] ఓరిమూర్ఖ ఇంద్రజాలికుడా, ఏమి ప్రయోజనం ఈ దేవతలని అచ్చరలని చూపడంచేత ? ఈతని సంతోషంలో నీకు పనివుంటే సాగరికని చూపించు.

[అంతట వసుంధర ప్రవేశించును]

వసుం.—[రాజును తలఁచి] మంత్రి యౌగంధరాయణులుగారు ఏలినవారిచరణములకు విన్నవిస్తున్నారు. ఏమంటే "విక్రమబాహువు కంచుకి బాభ్రవ్యునితోఁగూడ తన ప్రధానమంత్రిని ఈయనను వసుభూతిని పంపించినాఁడు. కావున ఈ శోభనముహూర్తమందే ఏలినవారు ఈయనకు దర్శన మొసంగుట తగును, నేనును కార్యశేషములు ముగించుకొని ఇప్పుడే వచ్చెదను" అని.

వాస.—ఆర్యపుత్రా, ఇంద్రజాలము ఉండనీ. మాతులగృహమునుంచి ఆర్యుడు ప్రధానమంత్రి వసుభూతి వచ్చినాడు. ఆయనను చూడుము ఆర్యపుత్రా.

రాజు.—దేవి చెప్పినట్లే చేసెద. [ఇంద్రజాలికునితో] భద్రా, ఇప్పటికి నీవు విశ్రమింపుము.

ఇంద్ర.—[మరల కుంచెం త్రిప్పుచు] దేవరయాజ్ఞ [అని నిష్క్రమించుచు] ఇంకొక్కటి నా విద్య ఏలినవారు అవశ్యం చిత్తగించవలెను.

రాజు.—కానీ తర్వాత చూచెదము.

వాస.—కాంచనమాలా, నీవు వెళ్లి ఇతనికి బహుమాన మియ్యి.

చేటి.—దేవియాజ్ఞ. [అని ఇంద్రజాలికునిం దోడ్కొని నిష్క్రమించును.

రాజు.—వసంతకా, ఎదురువోయి వసుభూతిని తోడ్కొని రమ్ము.

విదూ.—దేవరయానతి. [అని నిష్క్రమించును.

[అంతట బాభ్రవ్యుఁడును, వసంతకునివలనం బ్రత్యుద్గమన సత్కారమును బొందుచు వసుభూతియును, ప్రవేశింతురు]

విదూ.—రావలెను అమాత్యుడు రావలెను.

వసుభూతి.—[కలయం గాంచి] అహో! వత్సేశ్వరుని ప్రభావము! అట్లే కదా.

మ. జయహస్తిం గని డిల్లవోయి, కని అచ్చెర్వున్ పల్లభాశ్వంబులన్,
భయితై గీతికి, రాజగోష్ఠి క్షణ మాకర్ణించి, సాధ్వస్యమై,
స్వయవిస్మితసింహళేంద్రమహితైశ్వర్యుండనై కష్టనే
యయితి *గ్రామ్యుఁడ నాకుతూహలితచే ద్వాస్థుండు నన్నవ్వఁగన్. ౭౦

బాభ్రవ్యుఁడు.—వసుభూతీ చిరకాలమున కిప్పుడు ఏలికను చూడ నున్నా నని అది యేమో గాని ఆనందాతిశయము చేత అనిర్వచనీయ మైన దశావిశేషము ననుభవించుచున్నాను. ఎట్లన—

తే. †వణఁకు నెచ్చించె సాధ్వసవశతచేత, నస్ఫుటను దృష్టి నాఁపిన దశ్రుకతులఁ,
గొదుకనా ొడపలిచె దగ్గుత్తిచేతఁ, దోడ్పడియె నాజరకుఁ బరితోష మిపుడు. ౭౧

విదూ.—[ముందు నడచి] రావలెను అమాత్యుఁడు రావలెను.

వసు.—[విదూషకుని మెడలోని రత్నమాలం గని, అవధారించి] బాభ్రవ్యా, ఈ రత్నమాల తరలినప్పుడు మా యేలినవారు రాజపుత్త్రికి ఇచ్చిన యారత్నమాలయే యని నాకు తోఁచుచున్నది.

బాభ్ర.—అమాత్యా, పోలిక యున్నది. ఇదివచ్చినవిధము వసంతకునడుగుదునా?

వసు.—బాభ్రవ్యా, వలదు. ఎన్నెన్నియో రత్నము లుండెడి యింతవిభవంపు రాజగృహములో ఆభరణములపోలిక అరుదుగాదు. [అని పరిక్రమింతురు.

విదూ.—[రాజును ఉద్దేశించి] ఈయనే వత్సాధిపుఁడు ఆమాత్యుఁడు సమీపింపవచ్చును.

వసు.—[తలిసి] జయము జయము దేవరకు.

రాజు.—[లేచి] నమస్కారము.

వసు.—అతిశ్రేయస్కుఁడవు అగుదువుగాక.

రాజు.—ఆసన మాసన మార్యునికి.

విదూ.—[ఆసనము తెచ్చి] అయ్యా, ఇదిగో ఆసనము. అమాత్యా, కూర్చుండుము. [వసుభూతి కూర్చుండును.

కంచుకి.—దేవరా, బాభ్రవ్యుఁడు ప్రణమిల్లుచున్నాఁడు.

రాజు.—[వీఁపున చే యిడి] బాభ్రవ్యా, యిటఁ గూర్చుండుము.

---

* The gate-keeper observing my excessive curiosity tokome for a villager

† 'విప్పుద్ధిం కంటస్య.' An excellent stanza.

కంచు.—[కూర్చుండి] జేజే. బాభ్రవ్యుఁడు ప్రణమిల్లుచున్నాఁడు.

విదూ.—అమాత్యా యిదిగో దేవి వాసవదత్త ప్రణమిల్లుచున్నది.

వాస.—ఆర్యా, మ్రొక్కెదను,

వసు.—ఆయుష్మతి, వత్సరాజునకుఁ దుల్యుఁడగు పుత్త్రుని బడయుము.

[అని యిటు నటు చూచును.

రాజు.—ఆర్యా, వసుభూతి, సింహళేశ్వరునికి కుశలమా?

వసు.—[ఊర్ధ్వము చూచి నిశ్వసించి] దేవా, మందభాగ్యుఁడను ఏమి చెప్పుటకును తెలియక యున్నాను. [అధోముఖుఁ డగును.

వాస.—[విషాదముతో ఆత్మగతము] అమాత్య అమాత్య! ఏమి చెప్పునో కదా యిప్పుడు వసుభూతి?

రాజు.—వసుభూతీ, చెప్పుము. ఏల నన్ను దిగులొందించెదవు?

బాభ్ర.—[అపవారించి] ఎప్పటికైనను చెప్పక తప్పనిదానిని ఇప్పుడే చెప్పివైచుము.

వసు.—దేవా, నివేదింప శక్యము గాదు. అయినను మందభాగ్యుఁడను వచింపెదను. పూజ్యుఁడైన మా సింహళేశ్వరునికూఁతురు రత్నావళి యను పేరిటి, ఆయుష్మతి; ఆమెం బెండ్లి యగువాఁడు సార్వభౌముఁ డగునని సిద్ధుఁడు ఆదేశించియున్నాఁడు;

రాజు.—అటుపైని అటుపైని?

వసు.—ఆ ప్రత్యయముచే యౌగంధరాయణుఁడు ఆమెను దేవరనిమిత్తమై సింహళేశ్వరుని కలుమాఱు ప్రార్థించెను. వినక అతఁడు వాసవదత్తకు చిత్తఖేదము నొదవింప నొల్లనివాఁడై ఈయకయే యుండెను.

రాజు.—[అపవారించి] *దేవి, ఏమి యిది, మా మంత్రి యిప్పుడు అన్యము పల్కుచున్నాఁడు!

వాస.—[విమర్శించి] ఆర్యపుత్త్రా, ఇందు †ఎవరు అనృతము పల్కుచున్నారో నే నెఱుంగను.

విదూ.—తర్వాత ఏమైంది?

వసు.—అంతట లావాణకమున నిప్పులో దేవి కాలిపోయినదని ప్రవాద ముట్టించి, దేవర సింహళేశునికడకు బాభ్రవ్యుని గాని ఆలోచించి పనుప నామీదనైనా పేడీ

---

* This was all the doing of యౌగంధరాయణ, quite unknown to the king.

† ఎవరు. కః—ద్వంవా, మాతులామాత్యోవా!

కఁగా భ్రాభ్యుఁడు సింహళేశ్వరుఁడు ఆలోచించి దేవరతో మాకు సంబంధలోపము లేకుండునుగాక యని, ఆరత్నావళిని దేవరకు ఇచ్చినాఁడు. దేవరకు ప్రతిపాదించుటకు మేము తెచ్చుచుండఁగా సముద్రములో ఓడ పగిలి మునిఁగిపోయినది.

[అని యేడ్చుచు అధోముఖుఁడై యుండును.

వాస.—[బాష్పములతో] అయ్యో! చెడితిని మందభాగ్యను! అయ్యో! చెల్లెలా రత్నావళీ! ఎక్కడ నున్నావే యిప్పుడు? నాకు బదులు పలుకవే?

రాజు.—డోలిడిల్లు మూలడిల్లుము. దైవగతి దుర్బోధము! ఓడ పగిలి సముద్రములో పడియు వచ్చినవారు వీరే నీకు నిదర్శనము కాదా.

[అని వసుభూతిబాభ్రవ్యులం జూపును.

వాస.—ఆర్యపుత్రా, ఇదియు సంభవించునదే; అయితే, నాకు అంతటి భాగ్యమా?

రాజు.—[అపవారించి] *బాభ్రవ్యా, ఇదేమియు నాకు బోధపడకున్నది.

బాభ్ర.—దేవా వినుము.

[నేపథ్యమున మహాకోలాహలము]

ఉ. జ్వాలల మేలుమచ్చులకు బంగరుఁగ్రేవులయం గొంసగుచుక్,
గెలివనిక్ ద్రుమాగ్రతలఁ గేరి మహోజ్జ్వల సైకమర్చుచుక్,
కేళిగిరిక్ సతోయఘనకృష్ణముఁ జేయుచు సాంద్రధూమ్యచే
కాలుదు మంచు స్త్రీలడలఁ, గాల్చెడిఁ జిచ్చవరోధముం గటా! ౭౦

మఱియు.

క. లావాణకమునఁ బుట్టెనో, యేవా వనలుండు దేవి నేర్చి నటించుక్,
ఆవాదు నిజము సేయఁగ, నా వెలసె నళండు దేవినగరం బెలుచక్. ౭౧

[అందఱును సంభ్రాంతులై చూతురు.

రాజు.—ఏమి! అంతఃపురములో నిప్పు! [సంభ్రమముతో లేచి] ఏమి! దేవి వాసవదత్త కాలిపోయినదా! హా! అయ్యో! నాప్రేయసీ వాసవదత్తా!

వాస.—ఆర్యపుత్రా, కావుము కావుము.

---

*If బాభ్రవ్య's matrimonial embassy was not known to వత్సరాజ, how did the former leave the latter for సింహళ? When బాభ్రవ్య was about to solve this point he was interrupted by the conflagration produced by the ఐన్ద్రజాలిక.

రాజు.—ఆహా, అతిసంభ్రమముచేత పజ్జనున్నదానినే దేవిని ఎఱుఁగనైతిని. [దేవిచేతిని పట్టుకొని కౌఁగిలించి] దేవీ, లే! అడిల్లుము అడిల్లుము.

వాస.—ఆర్యపుత్త్రుఁడా, నన్ను కావు మని నే నడుగలేదు. మరేమంటే కనికరము లేని నాచేత సాగరిక సంకెళ్లలో అంతఃపురములో ఉన్నది. ఈనిప్పుచే మడిసి పోయ్యేని. కనుక రక్షించు ఆర్యపుత్త్ర రక్షించు.

రాజు.—ఏమి! దేవీ, ఏమి! సాగరిక మడియునా? ఇదిగో పోవుచున్నాను.

వసు.—దేవా, ఏల యకారణముగా *శలభవృత్తి నవలంబించెదవు!

బాభ్ర.—దేవా, వసుభూతి చెప్పినమాట యుక్తము.

విదూ.—[రాజుయొక్క ఉత్తరీయము పట్టుకొని ఆపి] ఓయి సాహసం చెయ్యకు.

రాజు.—[ఉత్తరీయము విడిపించుకొని] ఓరి మూర్ఖుఁడా, సాగరిక మడిసెడునురా. ఇప్పుడును నాప్రాణములను కాపాడుకోఁగలయునా? [జ్వాలనప్రవేశము నటించి తన్ను ధూమము క్రమ్ముకొన్నట్లు నటించుచు—]

మాలిని. †వలదు వలదు మందర జాఫు మిధూమ మగ్ని,
వెలిచెద విటు లేల పెల్లు జ్వాలోచ్చయంబుల్ ?
కలికివియుతి ఓర్చక ల్పలేదాయె వేఁగఁ
బ్రళయదహనకీలల్ వానిఁ దా నేమి సేయుఁగ ?

వాస.—ఏమి? ఈ దుఃఖభాగిని మాటవలన ఆర్యపుత్త్రుఁడు ఈలాగు పూనుకొన్నాఁడు. మరి యిక నే నేల ఉండడం! నేనున్ను ఆర్యపుత్త్రునివెంట అనుగమిస్తాను.

విదూ.—[పరిక్రమించి ముందాడి] అమ్మా, నేనున్ను దారి చూపుతాను.

వసు.—ఏమి! వత్సరాజు అగ్నిలో చొరనే చొచ్చినాఁడే. కనుక రాజపుత్త్రివిపత్తిని కన్నవాఁడనై ననాఁడును ఇక్కడనే అగ్నికి ఆహుతి యగుట తగును.

కంచు.—[బాష్పములతో] హా మహారాజా, ఏమి యిట్లు అకారణముగానే భరతవంశమును సంశయతుల నెక్కించితివి! మఱి ప్రలపించిన నేమి కలదు! నేనును భర్తకు తగినట్లు చేసెదను. [అని అందఱును అగ్నిప్రవేశమును నటింతురు.

రాజు.—[కుడిభుజ మదరుటను నిరూపించి] ఈదశలో నున్నవానకు దీనిఫల మెట్లు కలుగును? [మ్రోలఁగని సంతోషోద్వేగములతో] ఏమి! సాగరిక అగ్నిచెంతనే ఉన్నది! త్వరగా పోయి రక్షించెదను.

---

* cf. అహమేత్యపతఙ్గవర్త్మనా పునరఙ్కాశ్రయిణీ భవామి తే,
చతురైః సురకామినీజనైః ప్రియ యావన్న విలోభ్యసే దివి.
పతఙ్గవర్త్మనా-శలభమార్గేణ, అగ్నిప్రవేశేనేత్యర్థః.

† See note p. 39.

[అంతట నిగడితచరణ సాగరిక ప్రవేశించును.]

సాగ.—[కలయం గని] ఆహాహా ! అన్నివైపులా నాలుకలు సాపుతూ మండుతూవున్న యీయగ్ని దేవుడు నాదుఃఖానికి అంతం కలుగ జేస్తాడు.

రాజు.—[వడిగా దరిసి] ప్రియా, ఏమి యిప్పటికిని నాయెడ *ఉపేక్షతోనే వర్తిల్లెదవు?

సాగ.—[రాజును గని ఆత్మగతము] ఏమి! ఆర్యపుత్రుడే! ఈయనను కనగా నాకు మళ్లీ ప్రాణంమీద ఆశ కలుగుతూ వున్నది. [ప్రకాశము] ప్రభూ, కావు కావు.

రాజు.—ఓసి భయము మానుము.

తే. ఉక్కవడిఁ దేర్చుపొగ మొత్త మోర్వు క్షణము !
[మోహంబుఁ గని] కట్టు ! చనుఁ బాసి సుజసుజఁ గాలె నొల్లె ;
[చూచి] సారెఁ దడఁబడె దేల ? [నిపుణముగా కని] హా ! సంకెలయిలె !
పాతు నిచ్చటు నెదఁ గొని భామ రమ్ము. ౮౩

[కంఠమునం గొని కనులుమూసికొని స్పర్శసుఖమును నటించుచు] అహో ! క్షణములో నాసంతాపము తీఱినది ! ప్రియా, ఊజడిల్లు మాజడిల్లుము.

తే. అంటెనను నిన్నుఁ గాల్పఁడ హవ్యభుజుఁడు ; సిక్క మిది నమ్ము మెట్లుఁ నా సీరజాక్షి,
సీదుసంస్పర్శ తాసె మాన్పెదును గాదె, వెగ్గలపుఁధూపమును సుధావేణివోలె. ౮౪

[కన్నులు దెఱచి చూచి సాగరికనువిడిచి] అహో! ఏమాశ్చర్యము !

తే. అనల మేమాయెఁ ! దోఁయటల్లె యంతిపురియు
నలదు! [వాసవదత్తం గని] ఇదిగో నవంతినృపాత్మజాత !

వాస.—[రాజుదేహమును నిమురుచు సంతోషముతో] ఏమిపుణ్యము! అక్షతశరీరుడు ఆర్యపుత్రుడు!

రాజు.—చూతు బాభ్రవ్య !

బాభ్ర.—విజయ మగుఁగాక మహారాజునకు. దేవా, ఆహా వర్ధిల్లుచున్నావు ! మేము మరల బ్రతికినారము.

రాజు.— బలె ! వసుభూతి !

వసు.—దేవా! ఆహాహా వర్ధిల్లుచున్నావు!

రాజు.— సఖుఁడు !

విదూ.—జయము జయము నీకు.

---

* మధ్యస్థతయా — 'ఉపేక్షావిషయమధ్యస్థాః. కాను V.
"అలం సేవయా, మధ్యస్థతాం గృహీత్వా భణ." మాళ iii.

రాజు.—[ఆలోచించి వితర్కముతో]

స్వాప్నిక మతిభ్రమమో, యైంద్రజాలికమో!

విదూ.—ఓయి సందేహం లేదు, ఇంద్రజాలమే యిది. ఆదాసిపోయిన ఇంద్రజాలికుడు, వెళ్ళేటప్పుడు చెప్పినాడు గదా, అవశ్యం దేవర ఇక నొక్కయాట చూడవలె నని. కనుక అదే యిది.

రాజు.—దేవీ, నీమాటవలన నే నీ సాగరికను త్వరగ దీని తెచ్చినాడను.

*వాస.—[నవ్వి] ఆర్యపుత్రా, నీయత్నము నేను ఎఱుగుదును.

వసు.—[సాగరికంగని పరికించి] బాభ్రవ్యా, ఈమె రాజపుత్రి పోలి యున్నది.

బాభ్ర.—అమాత్యా, నాకును అట్లే తోచుచున్నది.

వసు.—[ప్రకాశము, రాజు నుద్దేశించి] దేవా, ఈ కన్యక ఎక్కడిది?

వాస.—అమాత్యా, ఈమె సాగరమునుంచి దొరికిం దని చెప్పి అమాత్యయౌగంధరాయణుడు నాచేతికి నిచ్చినాడు. అందువల్లనే సాగరిక అని పేరు పెట్టినాము.

రాజు.—[స్వగతము] ఏమీ! యౌగంధరాయణుడు నొసంగినాడా? ఏమి యితడు నాకు తెలుపకనే యేమేమో చేయును.

వసు.—[అవలోకించి] బాభ్రవ్యా, వసంతకుని మెడలోని రత్నమాల యింక పోలికగా నున్నది, ఈమెయు సాగరమునుండి దొరికినది. అందువలన స్పష్టముగా ఈమె సింహళేశ్వరుని కూతురు రత్నావళియే. [లేచి ప్రకాశము] ఆయుష్మతి, రాజపుత్రి రత్నావళీ, నీవు ఇట్టియవస్థపాలైతివి!

సాగ.—[వసుభూతింగని బాష్పములతో] ఏమి! అమాత్యుడు వసుభూతి!

వసు.—అయ్యో! చెడితిని మందభాగ్యుడను! [అని నేలం బడును.

సాగ.—అయ్యో! చెడితిని మందభాగ్యను! అయ్యో తాయనా! అయ్యో అమ్మా; ఎక్కడ ఉన్నావు? నాకు బదులు పలుకు.

[అని తన్నుఁ దాను క్రింద పడవైచికొని మూర్ఛిల్లును.

వాస.—[సంభ్రమముతో] కంచుకీ, ఈమె నాచెల్లెలు రత్నావళియా?

కంచుకి.—దేవీ, ఆమెయే యీమె.

వాస.—[రత్నావళిం గౌగిలించి] చెల్లెలా, ఊరడిల్లు ఊరడిల్లు.

రాజు.—ఏమీ! సన్నుతవంశమువాఁడైన సింహళరాజు విక్రమబాహునికూతురా ఈకన్య?

---

* 'జ్ఞాతం తే సర్వమ్'—You ran for her rescue more at your own desire than at my request. I know all your affair with her.

విదూ.—[స్వగతము] రత్నావళిని చూచి ఆదిలోనే నే ననుకొంటిని సామాన్యజనానికి ఇటువంటి ఆభరణం ఉండ దని.

వసు.—[లేచి] రాజపుత్రీ, ఊఱడిల్లు మూఱడిల్లుము. ఇదె నీయక్క మిక్కిలి దుఃఖపడుచున్నది. కావున ఈమెను కౌగిలించుకొమ్ము.

రత్నావళి.—[ఊఱడిల్లి రాజును ఓరచూపునం జూచి స్వగతము] నేను అపరాధము చేసినదాన్ని. దేవికి మొ ఖము చూపనేరను. [అని మొగము వాంచును.

వాస.—[సబాష్పముగా బాహువులు చాచి] ఓసి అతినిష్ఠురాలా అనుగుచెల్లెలా, రావే యిప్పుడు, సౌయ్యముం జూపు. [అని కంఠమునం గొనును.

[రత్నావళి తొట్రుపాటు నటించును.

వాస.—[అపవారించి] ఆర్యపుత్రా, ఈనాకఠినత్వానికి నేను లజ్జపడుతున్నాను. కనుక త్వరగా ఈమెసంకెళ్లని తీసివేయి.

రాజు.—[పరితోషముతో] దేవి మాట చెసెదను.

[అని సాగరిక సంకెలలను తొలఁగించును.

వాస.—ఆర్యపుత్రా, అమాత్యయౌగంధరాయణుడు నన్ను ఇంతకాలము చెడ్డదాన్ని చేసినాడు. ఎందుచేత ననగా ఎఱిగియుండిన్ని నాకు చెప్పడాయెను.

[అంతట యౌగంధరాయణుఁడు ప్రవేశించును]

యౌగం.

ఉ. నావచనంబునన్ కృపవయనాయకుఁ బాసెను దేవి యత్తఱిన్ ;
దేవిని శోకవార్ధిని ముంచితి నే నవతాలిఁ దెచ్చుటన్ ;
దేవికి హర్షమే యగు నధీశునిసర్వమహీశతాప్తిచే ;
నీవహిఁ గొల్చియున్ వెఱతు నేఁ బ్రభు దేవికి మోముచూపఁగాన్.

కాక మఱి యేమి చేయనగును! స్వామిభక్తివ్రత మనఁగా నిట్టిది! అత్యంతమానినియైనయెడల నయితము అనువర్తనకు అవకాశ మొల్లదు. [చూచి] వీఁడుగో దేవర మహారాజు. సమీపమునకుం బోయెద. [సమీపించి] జయము జయము దేవరకు. [పాదములందు వ్రాలి] దేవా, నేను దేవరకు చెప్పక చేసినదానిని దేవర క్షమింపవలయును.

రాజు.—చెప్పక యేమి చేసితివో చెప్పుము.

యౌగం.—దేవరా, ఆసన మలంకరింపుము, సర్వముం జెప్పెదను.

[అందఱును రాజులోఁగూడ వారివారిచోటఁ గూర్చుందురు.

యౌగం.—దేవా, వినవలయును. ఈమె గలదే ఆసింహళేశ్వరుని కూఁతురు, ఈమె మహార్షి సిద్ధుఁడు ఆదేశించినవాఁడు—ఈమెను చెట్టపట్టువాఁడు సార్వభౌముఁడు కాఁగల

నని. అందువలన అసమ్మకముచేత నేను దేవియొక్క ఎన్నిమాఱులు ప్రార్థించినను సింహళేశ్వరుఁడు దేవికి వాసవదత్తకు చిత్తఖేదము కానింపనొల్లక కన్యను ఇచ్చినాఁడు గాఁడు.

రాజు.—అంతట నేమి?

యౌగం.—[సిగ్గుతో] అంతట లావాణకములో మందిరమున బుట్టిన విప్లవముచేత దేవి కాలిపోయినదని ప్రచారపఱిచి మరల సింహళరాజునొద్దకు బాభ్రవ్యుని బంపితిని.

రాజు.—యౌగంధరాయణా, అటుపైవృత్తాంతమును నేను వింటిని. మఱి యీ బాలను నీ మూలముగా దేవిచేతిలో నుంచితివి?

విదూ.—ఓయి చెప్పకున్నా ఈయనయభిప్రాయం నాకు తెలియనే తెలిసింది. ఏమంటే అంతఃపురంలో ఉండేది అంతఃపురంలో వుండేవాడికి సులువుగా కంట బడుతుం దని.

రాజు.—యౌగంధరాయణా, నీయభిప్రాయమును వసంతకుఁడు సరిగా గ్రహించినాఁడా?

యౌగం.—దేవర యానతిచ్చినట్లే.

రాజు.—సంగ్రామికవృత్తాంతము కూడ నీ ప్రయోగమే అని తలంచెద.

యౌగం.—బంధువిధముగ అంతఃపురములో చెలి యున్నయీమెను ఏలినవారు చూచుటెట్లు? చూడకుండ వసుభూతి యెట్లు తెలిసికొనును? [నవ్వి] తెలిసినంతట ఇప్పుడు ఏమి చేయవలయునో అందులకు దేవి ప్రమాణము.

వాస.—[చిఱునవ్వుతో] ఆర్యా అమాత్యా, స్పష్టముగా నేల చెప్పవేమి? 'రత్నావళిని ఆర్యపుత్రునికి ప్రతిపాదింపుము' అని.

విదూ.—హిహ్హి. అమాత్యుడి యభిప్రాయాన్ని నీవు సరిగా కనిపట్టినావు.

వాస.—[రెండుచేతులుం జాఁచి] రావే రత్నావళీ రావే, ఇప్పుడయినా నాకు భగినీసదృశవృత్తము అగునుగాక. [అని తనయాభరణములతో రత్నావళిని అలంకరించి ఆమెచేయి పట్టుకొని రాజుకడకుం దఱిసి] దేవా, పరిగ్రహింపుము ఈమెను రత్నావళిని.

రాజు.—[హర్షముతో చేతులు చాఁచి] దేవిప్రసాదము ఏది బహుమతము గాదు? [అని సాగరికను కైకొనును.

వాస.—ఆర్యపుత్రా. ఈమెపుట్టింటివారు దూరానగదా ఉన్నారు. వారిని ఈమె స్మరింపకుండేలాగున ఆర్యపుత్రుఁడు ఈమెను చూచుకోవలెను. [అని అర్పించును.

విదూ.—[హర్షముతో నృత్యము సేయుచు] హీహీ! ఓహో! జయం జయం నీకు ప్రియవయస్యుడికి; ఇప్పుడు *పృథివియే హస్తగతమైనది గదా!

*పృథివీ—సిద్ధాదేశాత్.

వసు.—రాజపుత్త్రీ వాసవదత్తాదేవిని ప్రణామముచేత నర్చింపుము.

[రత్నావళి అట్లు చేయును.

బాభ్ర.—దేవీ, నీకు దేవీశబ్దము మిక్కిలి తగియున్నది.

[వాసవదత్త రత్నావళిని కౌఁగిలించుకొని దేవీపదమును అనుగ్రహించును.

బాభ్ర.—ఇప్పుడు నాపరిశ్రమ సఫలమైనది.

యౌగం.—దేవా, మఱి చెప్పుము, నీకు ఇంకను ఏమి ప్రియమును గావింతును.

రాజు.—ఇంకనుం బ్రియ ముండునా? ఎట్లన,

మ. చెలఁగ న్విక్రమబాహుఁడు * డాత్మసముఁడై; చేపట్టితిన్ సర్వభూ
వలయప్రాప్తివిధాత్రి సాగరికఁ; గంభగ్నులై కోసలుల్ ;
అలరన్ ప్రీతి వహించి దేవి భగినిం బ్రాణాధికం గూడుటన్ ;
వెలయన్ స్నిగ్ధ యమాత్యసింహుఁడవుగా, వేఱేమి నేఁ గోరుదున్ ? ౮౭

అయిన నిది యగుఁ గాక.—

[భరతవాక్యము]

మ. ఇల నింద్రుం డొనరించుతన్ సకలసస్యర్ధిన్ సువర్షంబు చేఁ ;
† నిలవేల్పుల్ వనియింత్రు గాత విధివద్వహ్ని ‡ న్నిష్టులన్ వేల్పులన్ ;
కలకాలం బుఱుఁగాత సాధువులసంగంబు న్సుఖోత్తుంగ మై;
§ ఖలవాగ్దుష్టయశఃప్రలేపము లణంగం గాతన్ సమూలంబుగాన్. ౮౮

[అందఱును నిష్క్రమింతురు.

[ఐంద్రజాలిక మనెడి చతుర్థాంకము సమాప్తము.]

---

* ఆత్మసమతా—అనేన శ్వశుర్యసంబద్ధః.

† విప్రముఖ్యాః Even in those ancient times it was only the Brahmins that were performing sacrifices.

‡ ఇష్టిః—యజ్ + క్తి. యజ్ఞః.

§ The last line suggests that this author was very much slandered and misrepresented by his rival poets and their favourites.

రత్నావళీప్రభ.

ఇందలి సంకేతములు.

నా. ల. ప్ర = నాటకలక్షణప్రతి.
ఆం. సా. ద = ఆంధ్రసాహిత్యదర్పణము.
అలం = అలంకారము.
సం = సంస్కృతమూలము
క. స. సా = కథాసరిత్సాగరము.
శా. వృ = మూలమునందలి శాబ్దలాక్షణికవృత్తి.
ఇక్కడ ఇతరములు ప్రకరణానుకూలముగ నెఱుంగునది.

నాంది.

క. శ్రీదయితుని కృపఁ బెంపున
మోదము సనుల్ భరింప నొసరింతుము వా
వేదము వెంబడిఁ రాస్తి
పాదుల రత్నావళికిన్ శ్రీభాగ్యాల్ భాగ్యాల్.

ఆశీర్నమస్క్రియావస్తునిర్దేశములలో ఆశీరూపమున నిందు తొలుతటి శ్లోకద్వయ ములచే మంగళాచరణము చేయఁబడినది.

౧ పద్యము. గౌరియొక్క శివపూజాకుసుమాంజలి సామాజికులకు సకలసంపదల నిచ్చునుగాక అని ఇట ఆశీస్సు.

తా. పార్వతి శివుని శిరముపై పుష్పాంజలినుంచుటకు (శిరము అందక) కాలివ్రేళ్ల ముంగాళ్లపై నిల్చెను, నిల్చినతనువును స్తనభారముచే పదల నమ్రభావము వహించినది. అప్పుడు శివుఁడు ఆమెను మహోత్కంఠతో మూఁడుకన్నులతోను చూడసాగెను. ఆకారణముచే నామె లజ్జను పొందెను. ఆమెకు పులకలు, చెమట, వణఁకు, (అను సాత్త్విక భావములు) కల్గెను. అట్టి తఱి శిరమును పూజింప నామె పైకి మీటిన పుష్పాంజలి శిరమును చేరక నడుమనే చెదరి పడిపోయినది. ఆపుష్పాంజలి ఓ సామాజికులారా, మీకు సకలసంపదల నొసంగును గాక.

స్తన+ఉచ్ఛ్రితకే=పాలిండ్ల వలుదతనమునకు. శశ్వత్+నమ్ర=మాటిమాటికి వంగినది. హైమవతీ=(వ్యు. హిమవంతుని కూఁతురు) పార్వతి; లజ్జా+ఆవేష్టిత=సిగ్గుతో కూడుకొన్నది; గగుర్పాటు=పులకాంకురము; సును+చెమట, సును వృత్తియుం దల్లార్థకము.

సాత్త్వికభావము గావున నించుకగా చెమటుం జెప్పుట; కుసుమ+అంజలి = పూలదోసిలి; అంతరమందు=నడుమ, అనఁగా శిరము చేరు లోపల ; ఆకులము=చెదరినది.

తన్ను పూజింపఁ బార్వతివడు పాటులు, తత్ స్తనోచ్ఛ్రితి, దానఁజేటవడు తద్భావ నాతిశయము, ఆమెసౌందర్యవిశేషమును శివుని చూపును హరించి, ఆయనమనసును చూఱకొన్నవి. అందుచే నతఁడు 'అసాసలఁజూచుట.' రెండుకనులు చాలలేదు. కావున 'దృక్త్రయిఁ'. (కోపముతోఁజూచననే మూఁడవకన్ను కాల్చును. "కినుక జ్వలియించు దృక్త్రయిఁ గనిన యంత మూఁడు పహ్నులనుఁ ముచ్చముడిఁగి నమసె." శివ. పద్యము) పార్వతికిని ప్రణయావిర్భావమయ్యెననుటకు ఆమె సాత్త్వికభావములు 'గరుపాటుఁ ననుఁజెమ్మటల్ వణఁకు,' ఆమె అట్టియవస్థలో ఎట్టకేలకు చేతిపూలు శివశిరముమీఁదికి మీటఁగా అవి సూటిగా శిరముపైఁబడక నడుమ చెదరిపోవుట సైజము రమణీయమును. ఇట్లు శివపూజ స్మరపూజయైనది.

కవిప్రపంచమున సుమములదియు, సుమాస్త్రునిదియుఁ గదా ప్రాభవము. అందుచే సుమాంజలియాశీస్సు చెప్పుట. మఱియు ఆసుమాంజలి గౌరిది కావునను, శివపూజా నియుక్తము గావునను, అనంతశ్రీలనిచ్చు ప్రభావము కలది. దేవతలంబోలెతత్సంబంధి వస్తువులును అభీష్టదాయకములు గదా. (ఇట్లే వేణీసంహారమునందును సుమాంజలిచే ఆశీస్సు కలదు.) గౌరిచేతిపూలు శివునిశిరము చేరకున్నను గౌరిహృదయము శివునిహృద యమును చేరినది. ఆమెకు శివుని ప్రణయము లభించినది. అట్లే సామాజికులకును మహా ఫలము కలుగును.

ఇది నాందీశ్లోకము. లక్షణము నా. ల. ప్ర. యందుఁ జూడవలయును.

నాందీశ్లోకములలో నెల్ల కావ్యార్థసూచన యుండవలయునని కొందఱమతము. వారు ఈపద్యమునందు ప్రథమాంకమున మదనమహోత్సవములో మదనపూజయందలి పుష్పాంజలి ప్రదానమునకు సూచన కలదందురు. ఇందు పుష్పాంజలి శివునిశిరము చేరక నడుమనే చెదరిపోవుట రత్నావళి సింహళముననే వత్సరాజున కర్పితయయ్యు నడుమ ఓడపగులుట ఇత్యాది కారణములచే ఆయనను కొంతకాలము చేరలేకపోవుటకు సూచన యని మఱికొందఱు.

అలం—"లజ్జాన్వితయై" మున్నగు పదములచే సుమాంజలి యాకుల మౌటకు హేతువు గమ్యమగుటచే కావ్యలింగము.

౨. పద్యము. నూత్నసంగత పార్వతి సామాజికులకు మేలుచేయును గాక యని యాశీస్సు—

తా. ప్రథమసంగమవేళ పార్వతి వరునిసరసకు ఔత్సుక్యముతో బయలు దేరెను. కాని, వధూజనసహజమైన సిగ్గుచే వెనుకాడెను. అప్పుడు బంధుస్త్రీలు ఆమెను

మంచిమాటలతో బలిమిగా వరుని సన్నిధానమునకుం జేర్చిరి. ఎదుట వరునిఁగాంచి సిగ్గుపడి, పులకలు జనింప, సరసోక్తులచే నా పార్వతిని నవ్వుచు నతఁడు కౌఁగిలించెను. ఆపార్వతి మీకు మేలు చేయును గాక.

మరులు = వలపు. నవోఢ = క్రొత్తపెండ్లికూఁతురు. తోడఁబుట్టువు. బంధుజనః = బంధుస్త్రీలు. త్రాసము = భయము. నిగుడు = పుట్టు. రోమాంచము. నర్మ+ఉక్తులు = మంచి మాటలు; భయము తీర్చి బుజ్జగింపు మాటలు. సరభసమ్ = సాహసముగను. పెనఁగొను = కౌఁగిలించు. శర్వాణీ = పార్వతి (శర్వుని భార్య).

పార్వతి ముగ్ధ, క్రొత్తపెండ్లికూఁతురు, ప్రియునిచే మనసులో నాక్రాంతి సంపాదించుచుండ, బయలుదేరి, స్త్రీసహజము, క్రొత్త పెండ్లికూఁతులకు మఱింత సహజమును, నగు లజ్జచే వెనుకకు మరలెను. 'సహసా' (ముగ్ధ 'సహాయుఁడు') సిగ్గు అను తోఁబుట్టువు చేత నని స్వారస్యము. క్రొత్తపెండ్లికూఁతును మరల్చుటయు నన్యబంధుస్త్రీలు వరుని సాన్నిధ్యమునకుం జేర్చుటయు స్వభావము.

అలం—స్వభావోక్తి.

ఇట ఔత్సుక్యము, లజ్జ, సాధ్వసము మున్నగు వ్యభిచారిభావముల స్వశబ్దముచే జెప్పుటయే వ్యాఖ్యాతల మతమున దోషము కాదనిరి. సాహిత్యదర్పణమున ప్రతిపాదితము. చూ. ఆం. సా. ద. 7. పరి. 3౬. పుట.

'వ్యావర్త్యమానా ప్రియోన్ముఖీ' అని శాస్త్రులవారి పాఠము. ఇది 'కృతకృత్యా', 'నీతాభిముఖ్యం' అను సమానవిశేషణములవలె కర్తరిప్రయోగ మగుటచే, 'వ్యావర్తమానా' పాఠమువలె, ప్రక్రమభంగ దుష్టము కాదు. ఔత్సుక్యాది మరులు, వెనకకు లాగినది లజ్జ, సాన్నిధ్యమునకు తెచ్చినది 'బంధులేనలు'. అన్నిటికీ కర్మము పార్వతి ఇట్లు 'వ్యావర్త్యమానా' పాఠమున ప్రక్రమసౌష్ఠవమున్నది. మఱి 'వ్యావర్తమానా' పాఠము బట్టి 'వెనుకకు మరలినది పార్వతి' అని చెప్పుడు ఒక్క మాత్రము పార్వతి కర్తయై ప్రక్రమభంగము ఉత్పత్తిల్లును.

ఇందు కొందఱు ౪-వ యంకమున వత్సరాజసమాగమకాలమున సాగరికయొక్క యౌత్సుక్యసాధ్వస ప్రవృత్తికి సూచన కలదందురు.

3. పద్యము. హరిహరాత్మకుఁడగు దేవుఁడు సామాజికుల రక్షించుఁగాక.

సవతిని తెచ్చినందులకు లక్ష్మీపార్వతుల యుపాలంభన వాక్యములు—

[హరిపరమైన యర్థము] మకరధ్వజాత్ = మొసలిటెక్కెము వానిని - సముద్రుని, మును = పూర్వము, (సముద్రమథనకాలమందు) నాఁటికే, త్రచ్చితివి గావె = చిలికితివి గదా; (సముద్రమథనమున కూర్మరూపమునఁ దోడ్పడి విష్ణువు ఆవిర్భవించిన లక్ష్మిని పరిగ్రహించెను. ఆఫలమునకై మథనశ్రమ మనుభవించినట్లు లక్ష్మీభావము.) కావున,

మత్స్యమత్తుసౌ = నారాయణుండనే, ఓ బహుమార్గ = పెక్కుదారుల (పోవు) వాఁడా, (పెక్కుపతారముల వాఁడా, తీరుతెన్ను లెఱిఁగియుండుట లేనివాఁడా) లేదా, 'మృగము యొక్క భావము మార్గము', బహువార్గ = అనేకమృగముల రూపములను (మత్స్యాదులను) తాల్చుటచే నానాస్వభావము కలవాఁడా; ధరను = భూదేవిని, మోహక్ = మోచుటకు (ఆదివరాహమూర్తి) తన కోఱపై భూమిని దాల్చెను; నీకుసగురు=నీకుసరిగానున్నది. మఱెవ్వరికిఁ గాదనుట. భూమి గోరూపయని ప్రసిద్ధి కావున ఆమృగము మృగమైన నీకు తగునని భావము; దానినే = ఆభూమినే, భావకుటిలను = కుజగోళాకారను, వంకరటింకరగా నున్నదానిని, తన్వురో = వాక్యవ్యాపారములచే నమ్మనయించుకొనుచు (ఇట నాత్మనేపదము సొంపుగనున్నది.) ఓకృష్ణ=ఓనారాయణుఁడా, ఇట కృష్ణశబ్దము మఱియొకటి కాదు, ('విష్ణు ర్నారాయణః కృష్ణః') నానాకంధరా+గ్రాహము = కంఠాశ్లేషమును, విడు, నాన గండ=సిగ్గుమాలినవాఁడా, అని, కన్యక్=కోపముతో, ఎవనిక్, అబ్ధిభవ = (క్షీరసాగర కన్యక) లక్ష్మి, అనుక్ = అని యుపాలంభించునో. ఆ దేవుఁడు=నారాయణుఁడు.

[హరపరమైన యర్థము] మును = పూర్వము (గౌరీకల్యాణమందు), నాకొఱకే, నీవు, ఆమకరధ్వజుక్ = మన్మథుని, త్రచ్చిపోని రావే = కాల్చి చంపలేదా, కావున, మత్స్యమత్తుసౌ, ధరక్ = లోకమందు, బహుమార్గక్ = త్రిపథగను గంగను, మోహక్ = తలపై కెక్కించుకొని మోచుటను, నీకుసగురు నీకు= నాకన్న మిక్కిలి నచ్చినది అని యుపాలంభవాక్యము; నీకుతగదనిభావము. దానినే= ఆగంగనే, భావకుటిలను = (నదిగావున వక్రముగా ప్రవహించు స్వభావము కలది, అన్యాసక్తస్వభావను, తన్వురో; కృష్ణకంధర = నల్లని మెడకలవాఁడా, (విషకంఠుఁడా, కనఁబడుచు కంఠమునను కనఁబడక నిలువెల్లను విషముకలవాఁడా) గ్రాహము = నీయొ పట్టును (ఆలింగనమును) ఉద్దగింపు = వదలు, నానగండ, అని, కన్యక్, ఎవని, నగ ప్రభవ = హిమవంతుని కూఁతురు పార్వతి, అనుక్, ఆదేవుఁడు = శివుఁడు, అనల్ప కరుణక్ = మిక్కుటపు దయతో, మీకు = సామాజికులకు, సర్వసౌభాగ్యములు = సకల సంపదలు, ఒసంగుఁగాక.

అలం—ఇందు ఉభయార్థములును శ్లేషచే నిర్వహింపఁబడినవి కావున శ్లేష.

ఇందు తృతీయాంకమున వత్సరాజును సాగరికా కాముకుని, వాసవదత్త ఉపాలభించుటను సూచన కలదందురు.

౪. పద్యము. దక్షయజ్ఞధ్వంస చరిత్రను పార్వతికి అభినయించు శివుఁడు మిమ్ము రక్షించును గాక.

తా. కోపముచే మండుచున్న మూఁడు కన్నులతో నేను జూడఁగనే (దక్షాధ్వర) త్రేతాగ్నులు పూర్తిగా చల్లారి పోయినవి. రక్షోత్సుకులు ప్రముఖులు దరటిరి

[illegible] నేలపై [illegible] [illegible] [illegible] [illegible]

[illegible] నిన్నలు [illegible]

[illegible]

[illegible] = [illegible]

[illegible]

[illegible] సూచించ [illegible]

[illegible]

[illegible] ఇట్లు [illegible] లేదు. [illegible]

[illegible] నారాయుడు.

[౪(a) [illegible] = [illegible] ముల రాజా, చంద్రుడు, [illegible] (ప్ర) [illegible] (ప్ర) ; [illegible] = [illegible] 'ప్రాప' [illegible] ప్రథమ. ఉత్తరపదమై

నప్పుడు వృషభ సింహ శార్దూల వతంస లలామ రత్నాదులు శ్రేష్ఠవాచకములు. “విధుఁడు చంద్రవపుఁడు...” చంద్రునివలె శోభాయమాన శరీరుఁడు రాజు పరాక్రమించుఁగాక.

ఇది ప్రక్షిప్తశ్లోకము. నాందీశ్లోకములలో చంద్ర కమలాది శబ్దములు లేవని ఎవఁడో వ్రాసి చేర్చిన శ్లోకము గానోపును.]

“ఈ శ్లోకములలో మొదటిది నాందీశ్లోకమని కొందఱును, కడమవి కూడ నాందిలో చేరినవే యని కొందఱును చెప్పుదురు. అయినను ఇట్టి రూపకారంభశ్లోకములు రంగద్వారముగాని నాంది కావని విశ్వనాథకవిరాజు మతము” విస్తరము ఆం. సా. ద. నం జూడవలయును. నాందిలక్షణము నా. ల. ప్ర. లో చూడనగును. నాందీపద్యములలో పదసంఖ్య సంస్కృతమునకే. అందును కాళిదాసుని విక్రమోర్వశీయ నాందికే అది సరిపడలేదు, తెలుఁగునకు మఱియుఁ జెల్లదు.

ప్రస్తావన.

1. ప్రస్తావించునది (=కథ నవతరింపఁజేయునది.) ప్రస్తావన. లక్షణము చూ. నా. ల. ప్ర.

2. ‘నాంద్యంతమున’ చూ. నా. ల. ప్ర.

3. సూత్రధారుఁడు - ‘సూత్రం కథాసూత్రం, ధారయతీతి సూత్రధారః’ కథాసూత్రమును ధరించువాఁడు గావున సూత్రధారుఁడు. ఇతఁడు ప్రధాననటుఁడు. సూత్రధారుఁడు నటిని ‘ఆర్య’ అనియు, నటి సూత్రధారుని ‘ఆర్యపుత్ర’ అనియు సంబోధించుట నాట్యశాస్త్ర సమయము.

‘అతివిస్తరమేల!’—శబ్దములవిరివి విస్తరము, ఇతరములయొక్క విరివి విస్తారము.

“విక్రమసింహపురీ శ్రీరంగనాయకస్వామి వసంతోత్సవములో” — నెల్లూరిలో ఉత్తరపినాకిని దక్షిణపుటొడ్డున శ్రీరంగనాయకస్వామి వారి యాలయము కలదు. “పెన్న దాఁటిన పెరుమాళ్లసేన” అని యుత్తరమండలములో ప్రసిద్ధి.

4. రసికవతంసులు = రసజ్ఞశేఖరులు. ‘కావ్యము రసాత్మకవాక్యము’ కావున కావ్యాత్మయైన రసమును గ్రహించు నేర్పరులు రసికులు. కావ్యము యొక్క గుణాగుణములకు వారె ప్రమాణము.

బహుమానంబుగ—దీనిచేఁ బూర్వకాలమున సూత్రధారునిపై నెట్టి గౌరవముండెడిదో ఎఱుక పడును గావుననే నాట్యశాస్త్ర మట్లు వ్యవస్థాపించినది.

5. పరిక్రమించి=కొంచెము నడచి.

9. నేపథ్యరచనంగావించి = వేషముదాల్చి, వేషము సిద్ధపఱచి అనియొండు. "నేపథ్యం రఙ్గభూమాస్యా న్నేపథ్యంచ ప్రసాధనే" విశ్వుఁడు. నేపథ్యము = వేషములు దాల్చు చోటు.

పరిషత్తు = సభ. 'పరితః సీద న్త్యస్యా మితి పరిషత్'

10. సామాజికులు = నాటకము చూచువారు (సమాజః సమావేశనం ప్రయోజనమేషా మితి సామాజికాః.)

౧౧. పద్యము. కృతి = నిపుణుఁడైన. "ప్రవీణే నిపుణాభిజ్ఞ విజ్ఞ నిష్ణాత శిక్షితాః, వైజ్ఞానికః కృతముఖః కృతీ కుశల ఇత్యపి." అమరము. ప్రణేత=రచయిత (మూ—నిపుణః కవిః) సదసు = సభ. సం. సదస్సు. హృద్యము = మనోహరము; "అటులోక్—ఇచ్చుట లోక్ అనునది లోను శబ్దముగాని, నిర్ధారణషష్ఠీవిభక్తి కాదు." ఈహాసిద్ధి = కోర్కి నెఱవేఱుట; భాగ్యము = అదృష్టము. ఆనంధరాజ్యంబుగాక్ — అతిమాతృకము.

౧౨. పద్యము, కోవిదసత్తములు = పండితోత్తములు; టెంకి = స్థానము; దైవము= భాగ్యము, అదృష్టము. 'దైవం దిష్టం భాగధేయం' అమ.

అలం— 'వేంకటరాయశాస్త్రి'— అనువిశేష్యము మహానిపుణుఁడు అని సాభిప్రాయము కావున పరికరాంకురము.

౧౧, ౧౨. పద్యములందు 'నేఁడు సర్వగుణంబులుం గలిగె' అనుటచే సముచ్చయాలంకారము.

ఈపద్యములు ప్రరోచన యనెడు ప్రస్తావనాంగము. కవి కావ్య నటాదుల ప్రశంస ప్రరోచన యనఁబడును. (నా. ల ప్ర.) ప్రరోచనయందు కవి తన్నుగ్గించుకొనుట రూపకలక్షణ మర్యాద.

20. సంగీతకము—' స్త్రీభిఃకృతంతు సంగీతం సంగీతక ముదాహృతమ్.' సంగీతక మనఁగా స్త్రీలుకలిసి చేయుసంగీతము.

26. పనిర్వేదము = దుఃఖములో; నీకుచింతలేదు—ఇంటివిషయములు మఱనునఁబెట్టవు కావున.

28. దేశాంతరంలో ఇచ్చిపాను = పరదేశప్రయాణము చేసితిని అని అర్థము. నటి గ్రామ్యము భాషించుట సరయుంనది. సంస్కృతనాటకమున స్త్రీలకును నీచపాత్రములకును ప్రాకృతము నిబంధింపఁ బడినది. తెలుఁగున ప్రాకృతస్థానమున గ్రామ్యము కల్పింపఁబడినది. ఇది శాస్త్రులవారి మతము, సహృదయ మతమును. శాస్త్రులవారి 'గ్రామ్య భాషా ప్రయోగ నిబంధనము'న ఈ మతము సిద్ధాంతితము.

౩. పద్యము. కడలి = సముద్రము. (కడలి = అల-కడలుకలది కడలి; ఆకారము

మతుబర్థక తద్ధితప్రత్యయము. కడ = దిక్కు, కడల కావలినుండి = దిగంతములనుండి; ఓంతుఉన్ని కానొక, తత్పూర్వము పరిచితముగాని; విధి = అదృష్టదేవత.

అలం— 'సమకూర్చుం బో విధి యభిముఖుండ యేని యభిమతమును' అను నప్రస్తుత వర్ణనచే సూత్రధారుని కన్యకకు దూరదేశ వరునితో వివాహము సుసంభవమే అను ప్రస్తుతము తోచుటచే ఇట నప్రస్తుతప్రశంస.

ఇందు కావ్యార్థసూచన కలదు— 'దవ్వులనున్న' సింహళ 'ద్వీపము'నుండి వత్సరాజు కడకుఁ బంపఁబడిన రత్నావళి ఓడపగిలి 'నడిసముద్రము పాలై' 'విధి యభిముఖుండగుటచే' వత్సరాజు నాస్థానము చేరి, కడకు అతని రాణియౌట యను 'నభిమతమును' బడసెనను కథయెల్ల సూక్ష్మముగా సూచితము.

ఇట ప్రస్తావనాంగము కథోద్ఘాతము కలదు. సూత్రధారుని వాక్యమునుగాని దానియర్థమును గాని కొని పాత్రము ప్రవేశించుట కథోద్ఘాతము. ఇచట 'కడలి నడుమ' ఇత్యాది సూత్రధార వాక్యముంగొని యౌగంధరాయణ పాత్రము ప్రవేశించును.

37. భరతపుత్త్రుఁడు—నాట్యశాస్త్రప్రవర్తకులలోఁ బ్రసిద్ధుఁడు భరతముని. భరత పుత్త్రుఁడు లక్షణచే నటుఁడెవఁడేనియు. 'భరతవాక్యము' నిట్లే.

40. 'వీఁడుగో నాత్మ్ముఁడు......వచ్చియున్నాఁడు'— ఇట ప్రస్తావనాంగమగు ప్రయోగాతిశయమును గలదు. 'వీఁడె' మున్నగు మాటలవలన పాత్రప్రవేశము నిర్దిష్టమైనచో ప్రయోగాతిశయము.

ప్రథమాంకాదిని.

విష్కంభకము.

కథాంశము—ఇందు 'సిద్ధనియాదేశము' మొదలు 'రుమణ్వంతునితోఁ గలిసె' అనుపఱకు పూర్వకథయెల్ల సూక్ష్మముగా నతినిపుణముగాఁ జెప్పఁబడినది. ఇందు యౌగంధరాయణుని నీతివిభవమును, 'ఎల్లవిధముల నాయోలికకు అభ్యుదయములు ఒనఁగూడుచున్నవి,' 'ప్రభుప్రయోజనము సిద్ధప్రాయము,'—అనుటచే తన్నీతిప్రభావ మహిమున కడకు రత్నావళీవివాహమును వత్సరాజసార్వభౌమత్వప్రాప్తియు కలుగనున్నవనియు, 'సౌఖ్యంబగు ధారి నగుచు' ననుటచే తత్ప్రయోగము రాజునకు తెలియదనియు వర్తిష్యమాణ కథ సూచితము.

4. సిద్ధని యాదేశము— "ఆమెను (రత్నావళిని) పెండ్లియగువాఁడు సార్వభౌముఁ డగు నని సిద్ధుఁడు ఆదేశించియున్నాఁడు" చూ. అం. ౧. పంక్తులు. 317-318.

12. కోసలుని సమయింపఁ బోయియున్న రుమణ్వంతునితో—చూ. అం. 4. శ్లో. 65. వత్సరాజ్యమునకు పొరుగురాజ్యము కోసలము. ఇట్టి కోసలము దక్షిణకోసలము. ఇది యమున కావల వింధ్యము వఱకు వ్యాపించి యుండెను. వత్సకోసల యుద్ధములు చరిత్రప్రసిద్ధములు. అందుచే నాటకమునందు కోసలుని యుద్ధమునకు కారణము చెప్పమి ఒకదోషము కాదు.

13. సిద్ధప్రాయము నైనను=ఇంచుమించు అంతగా నెఱవేఱినది. ప్రాయము, కల్పము, ఇత్యాదులు ఇట్టి యర్థమును తెల్పును. రాజాంతఃపురమున నున్న సాగరిక వలన రాజునకు మరులు గలుగుటయు, ఆమె రత్నావళియని యెఱుంగుటతోడనె వాసవదత్తయే ఆమె వివాహమును నెఱవేర్చుటయు సంభవింపనున్నను. అందుచే నీ ప్రకృతప్రయోజనము సిద్ధప్రాయ మని యౌగంధరాయణుని నిశ్చయము.

ధృతి=సంతోషము. యౌగంధరాయణునికి సంతోషము కలిగిన దానిని తెలుపునటులు ఇక్కడఁ దాఁ జేయుచున్న నర్తన భంగి చేత.

15. ఇప్పుడు దైవము చేయూఁత నిచ్చియుండె—1 సముద్రమున నోడపగిలి మునిఁగిన రత్నావళి కొకకాష్ఠము దొరకుట, 2 కౌశాంబీవర్తకుఁడు ఆమెను రక్షించుట, 3 అతఁడు రత్నమాలాచిహ్నమైన యామెను గుర్తించుట, 4 యౌగంధరాయణునికడకుఁ జేర్చుట, 5 కడపట సాగరిక రత్నావళియె అని గుర్తింప వీలుకలుగ బాభ్రవ్య వసుభూతులు సముద్రము నుండి బ్రతికి రుమణ్వంతుని జేరుట: ఇవి దైవ మిచ్చిన చేయూఁతలు. దైవసహాయ్యత మగు యౌగంధరాయణుని యుత్సాహము నాటకమునకు బీజము.

16. నిచ్చలు=నిశ్చయముగా. ప్రా. నిత్యమ్.

18. అనుగతము = తోడ జరుగునది.

19. చర్చరీధ్వనులు—చర్చరి గీతికావిశేషము.

‘‘ద్రుతమధ్యలయాం సమాశ్రితా, పతతి ప్రేమభరా స్ఫుటే యది,
ప్రతికర్తా ప్రపూరకేణ వా, ద్రుతమధ్యా ప్రథమా హి చర్చరీ.’’

౯. పద్యము. ఇందు వత్సరాజు మన్మథునిగా వర్ణింపఁబడినాఁడు. ప్రియవసంతుండు =(వత్స) వసంతకుఁడనువాఁడు నర్మసచివుఁడుగాఁ గలవాఁడు. (మన్మ) వసంతఋతువు సఖుఁడుగాఁ గలవాఁడు; విశ్రాంత విగ్రహుండు=(వత్స) ముగిసిన యుద్ధములు కలవాఁడు (మన్మ) (ముక్కంటిమంటచే) నశించిపోయిన శరీరము గలవాఁడు; జన మనోనిలయుఁడు=(వత్స) (ప్రజలమనములు రాజునందు అనురాగము కలవిగా నున్న) జనుల మనసులే వాసస్థానముగాఁ గలవాఁడు. (మన్మ) ('హృదయవసతిః పంచబా

ణస్తు బాణః.' ప్ర. రాఘవ.) అనురాగరూపమున జనుల మనసులయందు వసించువాఁడు; వసంతము మదనోత్సేకము గావున ఈవిశేషణము మఱియు నుచితము. రతిసంగతుండు= (వత్స) (ఈ జరుగుచున్న మదనోత్సవము నందు) ప్రీతి కలవాఁడు ; శృంగారప్రియుఁ డౌండె. (మన్మ) రతీదేవితోఁ గూడుకొన్నవాఁడు. స్వపుహామును =(వత్స) తానును పౌరులను జేయునట్టి యుత్సవమును, (మన్మ) మదనోత్సవము కావున తన్నుఁగూర్చి చేయు నుత్సవమును ; చూచు టిపుటక్ = చూచునుత్సుకతతో, సాక్షాత్కరించు=(శరీరము లేనివాఁడఁయ్యు) శరీరిగా ప్రజలకు పొడకట్టునట్టి, ప్రసవధనుఁడన = (పూవిల్తుఁడు) మన్మథుఁడో యన, ఆగు = వత్సరాజు. పచుక్ = ప్రాసాదము పైకి వచ్చుచున్నాఁడు.

అలం— ఇందు వత్సరాజ ప్రసవధనువుల సాదృశ్యము చెప్పఁబడుటచే నలంకారము ఉపమ ; ఉభయసామాన్యములుగా చెప్పఁబడిన విశేషణములు శ్లేషచే నిర్వహింపఁబడుటచే ఉపమ శ్లేషానుప్రాణితము. కొందఱు దీనిని ఉత్ప్రేక్షగను గ్రహించిరి.

ఇందు వత్సేశుని మన్మథునిగాఁ జెప్పుట, "ఏమి ప్రత్యక్షుఁడే అపూర్వుడు కుసుమాయుధుఁడు !" I. అం. పు. 187. అని సాగరిక రాజును సాక్షాత్తుగా పూజగైకొన వచ్చిన మన్మథునిగా పొరబడుటను పూర్వసూచకమయిమగ నున్నది.

24. అగు వత్సరాజు వచ్చు—ఇందు వత్సరాజప్రస్తావము వెంటనే ఆపాత్రము ప్రవేశించునని సూచించుచున్నది. సూచ్యముగాక పాత్రము రంగస్థలము ప్రవేశింపరాదని నాటకశాస్త్ర సమయము. ఇది ఈనాటకమున సర్వత్ర అత్యంతకుశలముగ నిర్వహింపఁబడినది.

విష్కంభకలక్షణము నా. ల. ప్ర. చూడుఁడు.

ప్రథమాంకము.

కథాంశము—సాగరిక వత్సరాజును మదనోత్సవములోఁ జూచి వలపుఁగొనును.

౧౦. పద్యము. నన్మంత్రిన్—యోగ్యుఁడైన మంత్రి చేతియందు ; యౌగంధరాయణుని ప్రభుహితైషిత్వము బహిర్ప్రసిద్ధము. వత్సరాజు ఉజ్జయినిచెఱ తప్పించుకొనుటయు, వత్సరాజునకు ఈనాటకమునందు రత్నావళీద్వితీయముగ సార్వభౌమత్వము ప్రాప్తించుటయు యౌగంధరాయణుని మహిమచేతనే. శమిత+ఉపద్రవతక్ = బాధలు తీఱుటచే ; వినుత—సేతు— ప్రాప్తి—రక్షల్—జనుల్ =ప్రశస్తమైన రక్షణము కలుటగుచే (రాజునందు) ప్రీతి కలవారు ప్రజలు ; ఆమని = వసంతఋతువు (సర్వసుఖోపభోగక్షమము); ఈవు=నర్మసఖుఁడవు, కామవ్యవహార దక్షుఁడవు నీవును అని భావము. (వసంతకుఁడు రాజునకు ఎంత సహాయుఁడో ఈనాటకమునఁ జూడనగును.) అవంతి భవయుక్ =

...ంతి దేశమునఁ బుట్టినది, వాసవదత్తయు (నుండఁగా); వాసవదత్తా వత్సరాజుల కర ...రానురాగము ప్రసిద్ధము. కథాసరిత్సాగరము నందును, స్వప్న వాసవదత్తా ... వసవత్సరాజనాటకము లందును విస్తరము తెలియవచ్చును. సంకేతమాత్రక్ = ...దిమదనోత్సవముగా వున) పేరునకు మాత్రము; ధృతిక్ = సంతోషమును.— ఇట్లు రాజు ...ఁ మన్మథునితో సామ్యము నాటకమునఁ బెక్కుపర్యాయములు చెప్పఁబడినది.

అలం— ఈపండుగు నాదియని తలంచుటకు 'సమయం జేసితి నైరలక్' మున్నగు ...వాక్యార్థములు హేతువులు అగుటచే అలంకారము కావ్యలింగము. పెక్కు హేతువులు ...కకార్యమందు అన్వయించుటచే సముచ్చయాలంకారమును. ఇట్టి కావ్యలింగము సము...చ్చయానుప్రాణితము.

వత్సరాజు యొక్క ధీరలలిత నాయికత్వమునకు ఇది చక్కని యుదాహరణము. "నిశ్చింతుఁడును, ఎప్పుడు మృదుస్వభావుఁడును, కళాపరుఁడు—ధీరలలితుఁ డగును." అం. సా. ద.

8. కమిత...రక్షాప్రాప్తి—సంయుక్తాక్షర యతి. క్షకారమును వైయాకరణులు సంయుక్తాక్షరముగ (క్ + ష = క్ష) గణించిరి. అందుచేతనే తత్పూర్వ లఘువునకు గురుత్వము.

11. విదూషకుఁడు—నాయకునకు నర్మసఖుఁడు. నా. ల. ప్ర. వత్సరాజునకు నర్మసఖుఁడు వసంతకుఁడు. అతని తండ్రి వత్సరాజు తండ్రియగు సహస్రానీకునకు నర్మసఖుఁడు; వసంతకుఁడు వాసవదత్త కట్లు కథావినోదముం గూర్చు చుండినదియు, ఉజ్జయినికారా విముక్తియందును వాసవదత్తాహరణ మందును వత్సరాజున కెట్లుపకరించినదియు క. స. సా. లో చదువవచ్చును.

12-13. ఈ మదనమహోత్సవం...బాపన వటువ నైన నా వొక్కనిదే — విదూషకుఁడు ప్రాయికముగ భోజనప్రియుఁడు. చూడు. 8. పుట. 90 పంక్తి. "మఱి తే, అక్కడికే వెళ్దాం ఎందుకంటే బాపనట్టువాడికి నాకు స్వస్తివాచనం ఏమయినా దొరుకుతుంది." అట్లే, "వాస—ఆర్యా యిదిగో స్వస్తివాచనం పుచ్చుకో" 12 పుట. 196. పంక్తి.

15. చిమ్మనగ్రోవి — (చిమ్మనము + గ్రోవి) జలక్రీడలయందు నీళ్లు చిమ్మెడి గొట్టము. మూ. 'శృంగక', 'క్రీడామ్బుయన్త్రక్'. మదనమహోత్సవము రూపు దాల్చినది. దిఙ్ముఖములె తన్ముఖములు; నృత్యమృదంగచర్చరీధ్వనులే తచ్ఛబ్దములు; పౌరుల నృత్యమే తచ్చేష్ట. వసంతకుని వర్ణనలు కొన్ని కావ్యస్పర్శ కలవిగ నున్నవి.

17. మొగాలు—ముఖములు, మొదళ్లు.

౧౧. పద్యము. తా. కుంకుమపొడితో కలసి పచ్చనైన గందవొడి జల్లులచేత దిక్కులన్నియుం ప్రాతస్సంధ్యారాగశోభను దాల్చినవి; అశోకపు సిగదండలు పౌరుల శిరములపై మెండుగ వెలయుచున్నవి. బంగారునగల కాంతులు వారల శరీరములం దంతటను వ్యాపించి యున్నవి. అందుచే కౌశాంబీ నగర మంతయు స్వర్ణవర్ణమయమై తన యలంకారముల సౌభాగ్యముచే కుబేరుని ధనగృహమును కొల్లగొనిన ట్లొప్పుచుండ నందలి జనులెల్ల తమ శరీరములకు బంగారు నీటి పూత పూసికొన్నట్లు చూపట్టుచున్నారు. ఎచటం జూచినను ఒకటే పచ్చందనము పరిఢవిల్లియున్నది.

కౌంకుమక్షోద...బుక్కాప్రవృష్టి— గీటంతయు నొక్క సమాసము కాదు. కౌంకుమక్షోదగౌర=కుంకుమపొడివలె పచ్చనిదైన, బుక్కాప్రవృష్టి=గందవొడి జల్లు ("క్షోదః పేషణచూర్ణయోః"). తొలుసంజసిరిని = ప్రాతస్సంధ్యాశ్రీని. వంజులశేఖరములు = అశోకపు సిగదండలు; శిరములనుకంక, (సిగదండల బాహుళ్యము తేటపడుచున్నది.) కడాని డాలు = బంగారుకాంతి; మేనులను-ముంప = శరీరములను ముంచివేయగా (నగల బాహుళ్యము తేటపడుచున్నది.) 'ధనేశధనగృహాంబు' — అట్టివిభవము మఱెచ్చటను ఉండదుగాన. జవురుకొనె నాగ = ఒక్కమాటే పూర్తిగా కొల్లగొట్టెనో యనునట్లు; మెలాము = పూత;

అలం—తొలుసంజసిరి ప్రాగ్దిశయందే యుండును. అట్లైనను తొలుసంజ సిరివంటి సిరి యిట సకల దిశలయందుం గలదని యభిప్రాయము. సంజసిరిన్ — అనుపదముయొక్క యర్థముచే సాదృశ్యమైన సిరి (ఉపమానము) ఆక్షిప్తమైనందున అలంకారము పదార్థవృత్తినిదర్శన. సనదు...కౌశాంబి; బంగరు...పంథవిల్లె — ఇం నుత్ప్రేక్షలు.

౧౨. పద్యము. తా. పౌరులు చిమ్మనగ్రోవులచే గురిపించిన యెడతెగని హిమాంబుపూరము ముంగిళ్లలో పరిపిలుగట్టి యున్నది. ఉత్సవపుటుదమకముచే ప్రమోదాతిశయమున నటించు పౌరుల మితిమీఱిన కాలిత్రొక్కుడులచే ఏర్పడిన రొంపి ప్రమదల చెక్కిళ్లనుండి జాఱుచున్న సిందూరము కలసి యెఱ్ఱనైనది. ఆయెఱ్ఱని రొంపిని త్రొక్కిన జనుల పదన్యాసములచే (పూర్వము తెల్లనై యుండిన) అంతిపురపు మొగసాల రాకట్టంతయు నెఱ్ఱనై యొప్పారినది.

హిమాంబుల్ = పన్నీరు. ధృతుల్—మీఱిన ఖోడ=సంతోషము—అతిశయింపగా,

"లీల మీఱిన నచ్చరతనుపిండు,

పలికె యభినందనము సేయ పొలిచె నిట్లు." భార. శాంతి. ౩.

రేపు = అతిశయము; చెక్కుసెందిరము = కపోలములయందలి సిందూరము; [illegible] = జాఱగా, నానాపదన్యాసమై = త్రొక్కిడుల యడుగులం గలదై, ఎఱ్ఱనై [illegible] త్రొక్కుటచేత నని భావము. రాకట్టు (రాతి+కట్టు). [illegible]

(సిం)దిరము+వి = సిందూరవర్ణము కలవై. ఎఱ్ఱకత్తెలు, రూ.-ఎఱ్ఱని త్తియలు + 'కత్తియ' (వా)చక ప్రత్యయము.

౧౩. పద్యము. ఎడ తెంపిలేక [illegible] చున్న [illegible] డీపమ్ములు [illegible] (క)ప్పిన చిమ్మచీఁకటిలో రత్నభూషణముల కాంతుల మొత్తములచే మాత్ర మొకించుక (క)ానవచ్చుచు, పడగల పైకెత్తినట్లు వసంతము: [illegible] చిమ్మన గ్రీవులఁ పై కెత్తుచు, భుజంగసమూహము నాకు పాతాళమును తలఁపునకుఁ దెచ్చుచున్నది.

రశ్మి=కాంతి; ఫణాలు (గ్రా. ఫణములు) పడగలు; అధ్యానము మీఱఁగ = ఉత్కంఠ హెచ్చఁగా. (ఉత్కంఠాపూర్వక స్మరణము అధ్యానము.)

అలం- ఇచ్చటి ఎఱ్ఱమబ్బుల చీఁకటి పాతాళపుఁజీఁకటి; ఇచటి భుజంగలోకము (= ఎఱ్ఱకాంత్ర సమూహము) పాతాళమున భుజంగలోకము (= పాములగుంపు); ఎఱ్ఱకాంత్ర గ్రీవులు పాముల పడగలు; ఇచట ఎఱ్ఱకాంత్రు గ్రీవల నెత్తుట పాతాళమున పాములు పడగలనెత్తుట; ఇచట మణిభూషణముల కాంతులచే నెఱ్ఱకాంత్రును, ఫణామణుల కాంతులచే పాములును కానవచ్చినవి. ఈసాదృశ్యముచే నాయకునికి పాతాళము స్మరణకు వచ్చినది కావున స్మరణాలంకారము.

౧౪. పద్యము. ఇందు వసంతధర్మములు చెప్పఁబడినవి. పలుకద = దక్షిణదిక్కు; తెమ్మెర (తెమ్మె+ఎర=గాలి.)చల్లనిగాలి, దక్షిణమారుతము; వలరాజు నానతి తెచ్చె నేని = మలయమారుతము మదనసందేశము దెచ్చునను కవిసంప్రదాయము. మదనోద్దీపకమని భావము;- పలనాఁగ-యువతిజనులకు తాపముకల్గించెను; ఎలమావులను = లేమామిడి చెట్లను, ననిపించెను = మొగ్గలొడుగునట్లు చేసెను. వసంతమున లేఁతమామిడి పూఁచును. (నన-పూవు)

పొగడ, మామిడి, చంపకము, అశోకము- ఇవి వసంతమునఁ బూచును. 'మగువల ......' కాముకుల యుపభోగమునకు అత్యంతము ప్రియమయినది వసంతము; 'తీఁగ కంటి యాలుక' - యువతిజనుల ప్రణయకోపము వసంతమున చిరకాలము సహ్యము కాదు. అలుక = మానము. 'చిగురుబోఁడుల......' - ప్రియవిరహము సహింపు యువతిజనుల ధైర్యము సన్నగిల్లెను.

చిగురుఁబోడి మున్నగునవి బహువ్రీహిసమాసములనియుఁ, చిగురువంటి మేను కలది అను నర్థమున మేను శబ్దమునకు ఆదేశముగ బోఁడి శబ్దము వచ్చెననియుఁ బాలవ్యా. చిగురు వలె, బోఁడి-మనోజ్ఞురాలు అని యర్థమనియుఁ, ఉపమానపూర్వపద కర్మధారయ మనియుఁ ప్రౌఢవ్యా. పూబోండు-బహువ్రీహి; పుష్పోడి-పూవు+బోడి; ప్రాకాది మాత్రముచే కాద్యతృత్వము [illegible]ంచును. [illegible] అను సూత్రముచే ఒరవర్ణము [illegible]

౫౪. పద్యము. తొలుదొల్త వసంతఋతువు ఇచ్చట జనులహృదయముల మెత్త పఱచి (యవకాశముకల్పింపఁగా) పిమ్మట ప్రవేశించుటకు వీలుకల్గుటచే, మదనుఁడు పుష్ప బాణములను నాటునట్లు వేయును.

అంతట = మెత్తపఱచిన పిమ్మట, నాఁడంగన్ (నాఁడు ధాతువు) = నాటు కొనునట్లు.

౫౫. పద్యము. చనుఁగొండల బరువుచే వంగినదైన నడుము త్రెగిపడునట్లు ఆ ప్రమద నటించుచుండ, ఆ పీడచేతనో యన, వేనలి, అందియలు, హారమును— ఇవి నడుమును రక్షింప నుద్యమించినవి, ఆ యాటగొమ్మెకత్తె జడ 'ఇసీ కౌను త్రెగంబడుచుండ నాకెందులకీ కైసేఁత' అని విరాగముదాల్చి తనసెలవు పీడి పర్యాకులమై, అల్లిన పూవుదండల సొగసుఁదనమును పరిత్యజించెను; అందియలు ఆటకత్తె పాదములను పట్టుకొని, విడువక "ఆడవద్దే, పాఁపము, కౌను త్రెగఁబడుచున్నది." అని ద్విగుణతరముగా బతిమాలుకొని యాక్రందించుచున్నవి. మఱి హారము "ఆ ! కౌను త్రెగంబడుచుండ నాడెదవా! ఆఁ." అని ఇటునటు రొమ్మును ప్రహరించుచున్నది.

మత్తాగొని యాటచేడియ ఆడునప్పుడు జడపీడి చెదరిపోవుచున్నది, అందెలు మ్రోయుచున్నవి, హారము కంపిలుచున్నది, కౌ నసియాడుచున్నది— అని భావము.

వేనలి = జడ ; ప్రస్తమై = జాఱి; ఎత్తు = పూలసరము ; పోణిమి - (రూ. పోడిమి) అందము; అఱ్ఱునన్ = ఉరమునందు ; కౌను = సన్నడుము ; కుచాద్రినమ్రము = కొండలవంటి పాలిండ్లచే వంగినది—ఇది కౌనుకు విశేషణము; మత్త = సారాయిచే కయిపుఁ గొన్న చేడియ.

అలం—ఇందు వేనలి ప్రస్తమాట మున్నగువానికి కారణముకాని పీడను కారణముగా సంభావించుటచే ఉత్ప్రేక్ష.

56. కాసెగట్టిన = (మూ. బద్ధపరికరాణామ్) ఆటకై నడుముగట్టిన, పూనికతో నున్న అనియు భావము. కాసె = దట్టి.

57. హోళిపండుగ = మదనోత్సవము.

63. ద్విపదీఖండము— ఇట ఖండము (= కలకండ) అను శబ్దమునుఁ బట్టి వసంతకుఁడు ద్విపదీఖండము నొక భక్ష్యవిశేషముగా గ్రహించెను. అందుచే నతని నోరూరినది.

"భవేద్ద్విపదికాగీతి ర్భరతేన ప్రకీర్తితా
యుక్తా చతుర్భిశ్చరణై శ్చతుర్దశకలాత్మకైః."
"త్రయోదశకలాత్మకైః" అనియుం గొందఱు.

64. మోదకాలు చేస్తారా—('మోదకైస్తాదయ,' క. స. సా. [illegible])

67. తిననిది కాకుంటే నాకెందుకిగి—ఇది = ద్విపదీఖండము. విదూషకుని భోజన క్రియకకు ఉదాహరణము.

73. నర్తించితిని—'నృతీ గాత్రవిక్షేపణే.' నృత్ ధాతువునకు అంగవిక్షేప మర్థము. అంగవిక్షేపము క్రీడనమునందును పలాయనమునందును గావచ్చును గదా.

80. దేవిగారు ఆజ్ఞాపిస్తున్నారు—మామూలుగా ఎల్లరతోను పల్కువిధమున చేటికలు రాజుతోనుం బల్కిరి— 'ఆజ్ఞాపిస్తున్నారు'అని.

103. మేలుకట్టు—చాందినీ. (మేలు = పైభాగమున, కట్టు = కట్టునట్టి వస్త్రము.)

తేనెతిండి = మధుభక్తము. తేఁటి-బహువ్రీహి.

౧౪ పద్యము. ఈ తరువుల పవడపుమోసులఁ బోలిన లేఁజివుళ్ల యొఱ్ఱనికాంతి కలుద్రావినవారి ముఖములయు నేత్రములయు గెఱ్ఱఁదనమువలెను, తేఁటితుటుముల యవ్యక్తమధురస్వనములు వారి యొడలు తెలియని కైపుఁగూఁతల వలెను, ఈ చెట్లు గాలికి కొమ్మలతో తూలుట వారు మత్తుచే తోడి స్త్రీలతో (=కొమలతో) తూలి యాడు నట్లును, చూపట్టుచున్నవి. అందుచే నీ మకరందోద్యానమునమునందలి తరువులు మధు భక్తము లగుటచే (= వసంతర్తు ధర్మములు గలవగుటచే) మధుభక్తములో యనునట్లు (= సారాయి త్రాగినవో యనునట్లు) కైపుగొని యున్నవియుం బోలె భాసిల్లుచున్నవి.

వైద్రుమ = విద్రుమసంబంధమైన. తద్ధితమున అణ్ ప్రత్యయము. మొట్టుట = మించుట, లక్ష్యార్థము. కొమలు = శాఖలు, స్త్రీలు. గాసటబీసట = అవ్యక్తధ్వని; అళుల క్రందుకల - ఆర్భటిన్ = తేంట్ల దట్టమయిన అవ్యక్త మధురమైన ధ్వనిచేత; కేలిఁ బల్కుచున్ = విలాసముగాఁ బలుకుచు; 'మహీజముల్, మధు భక్తములౌట, కైపు గాంచెనన భాసిలున్' – అని ౪ పాదమున నన్వయము. 'అనన్' 'కైపుగాంచెన్' తో నన్వయించును.

'కొమలు'– సంస్కృతమున శాఖా శబ్దముయొక్క స్త్రీలింగ సారస్యముచే గమ్య మగు స్త్రీపర్యాయార్థము తెలుఁగున 'కొమలు' అను శబ్దమునందలి శ్లేషసౌభాగ్యముచే నుపలబ్ధము.

అలం—ఇచ్చట నుపమేయములైన మహీజములందున్నట్టి యెఱ్ఱఁదనము, కలా ర్భటి, కొమలతోఁ దూలుట-అనుధర్మములు, ఉపమానమయిన మధుభక్తజనములందుండు టచే, ఉపమేయము ఉపమానముగ సంభావింపఁబడినది. అందుచే నలంకారము ఉత్ప్రేక్ష. మధుభక్తము లౌట చేతనా అనుటచే హేతూత్ప్రేక్ష. 'మధుభక్తము' అనుచో శ్లేష కలిమిచే అది శ్లేషానుప్రాణితము.

౧౫. పద్యము. ఇందుదోహదక్రియలు చెప్పఁబడినవి. 'తొగడ......ననఁగ'– తొగడపూవులు పుక్కిలిసారాయి—మొదలగు దోహదక్రియగా కవి కల్పితములైన కల్ల

గండదూషకములను పొగడనీకుండ ముఖముల వెలిగ్రక్కినను నట్లున్నది. జవ్వనుల కళ్లు పుక్కిళ్లచే తడుపుట పొగడకు దోహదము. 'వెనుకఁజిక్కినసంపెంగ'-అనుటలో ఎంతయు ముందు లేక పిక్కుట — వసంతపుష్పములలో నెల్ల వెనుక-పూచును. ('గంధఫలి బుల్కాకం దకుం బంది' యను.) అట్లు వెనుకఁజిక్కి పూవవలసిన చంపకము ఇట దోహదముచే ముందు పూచినది.- జవ్వనుల ముఖరాగము చంపకమునకు దోహదము.

మద్య-తామ్ర-తరుణీ-ముఖేందు-సంధాన-గరిమ = సారాయిచే-నెఱ్ఱనైన-జవ్వనుల-చంద్రసదృశ ముఖముల-చేరిక-పెంపుచే. 'అలకించి,....,చెలంగు' =దోహదార్థము జవ్వనులు అశోకమును తన్నఁగాఁగ్గన యందెల నిస్వనమును ఝంఝమ్మను ధ్వనులచే తేఁటుల గుంపులు అనుకరించి నట్లున్నది. జవ్వనుల నూపురక్వాణములు భ్రమరఝుంకారములవలె నున్నవని భావము. అశోకమునకు యువతీపాదతాడనము దోహదము.

అలం—ఉత్ప్రేక్ష.

'కాంచనమాల' వాసవదత్తకు పుట్టింటినుండి వచ్చినచెలి. వత్సరాజుతోడ వాసవదత్త పలాయనమునకుఁ బూనినప్పుడు ఆమె గుట్టుకాచి కాంచనమాల ఆమెతోడ కౌశాంబికిఁ బోయెను. (క. స. సా. చూడుఁడు)

131, 132. 'దీని కవల...నవమాలిక.' దీని దోహదవృత్తాంతము 'చూ. 13. పుట. 13. పంక్తి. నవమాలిక—వెన్నెలతీగ. (శకుంతలకుఁబ్రియమైనది) శా. జ్ఞా.

౧౯. పద్యము. వాసవదత్త మదనధనువునకుఁ బోల్పఁబడినది. కుసుమ సుకుమార మూర్తి=పువ్వువలె కోమలమైన శరీరము కలదియైన, ఈ బిసరుహాక్షి = ఈ వాసవదత్త; వ్రతముచేతన్ = మదనపూజానియమముచే; కౌను = నడుము ; సూక్ష్మతరంబుగాఁగన్ = (తొలుతనే సన్నమైనది, ఇపుడు వ్రతకార్శ్యముచే) మిక్కిలి సన్నము కాఁగా ; ధనుః పక్షమున — కుసుమసుకుమారమూర్తి = పుష్పమయమగుటచే సుకుమారమయినదియు, వ్రతముచే=ధనుశ్శాస్త్రనియమమునుఁబట్టి, కౌను=ధనుర్మధ్యప్రదేశము, సూక్ష్మతరంబు గాఁగన్ =మిగుల సన్నమైనది కాఁగా, మకరకేతనుఁడు=మన్మథుఁడు, పట్టన్ + ఊనిచికొన్న=ప్రక్కనుంచుకొన్న, ధనుర్యష్టియో యనంగన్ =వింటి దబ్బయో యనునట్లు, తనరుచున్నది.

మన్మథుఁడు ప్రక్కనుంచుకొన్న ధనుర్యష్టి యెట్లుండునో, ఈ వాసవదత్త ఇచట మదనపూజావిగ్రహముపజ్జ నున్నప్పు డట్లుండెనని భావము.

అలం—ఉత్ప్రేక్ష.

133. ఆసనగ్రహం చేత—ఆసనగ్రహణము చే=కూర్చుండి.

134. నాట్యముచే కూర్చుండుటను=కూర్చుండుటను అభినయించుచు.

౨౦. పద్యము. అప్పుడే స్నానముచేసి, మేలి చెంగావియంచుల చీర ధరించి ప్రకాశించునట్టి వాసవదత్త నూతనజలసేకశోభతోడను, కెందివుళ్ల కాంతితోడను ఒప్పారు లేఁత పవడపుఁ దీవ వలె నలరారుచున్నది. చూ. శా. జ్ఞా.

అబ్జదళ+అయత+నేత్ర రో = (తామరరేకులవలె నిడుపైన కన్నులు గలదానా) ఓ సుందరీ; నూతన...శోభతన్ -నూతన=క్రొత్త (అప్పుడే చేసిన), మజ్జన=స్నానము వలన [లతాపక్షమున జలసేకము వలన], ప్రభవ=పుట్టినదియు, మూర్చ్న = అపూర్వమైనదియు, విరిక్త=పవిత్రమయినదియు, ('విరిక్తాపూతవిజనా' అమ), విశిష్ట = ఉత్తమమయినదియును అగు, శోభతన్ =కాంతి కలిమిచేతను, ఖ్యాత...కాంతతన్ -ఖ్యాత =(అందమయినదిగ) ప్రసిద్ధమయిన, కుసుంభరాగ=కుసుమపూవుయొక్క కెంజాయవంటి కెంజాయచే, రుచిర =మనోజ్ఞమయి, పరిస్ఫురత్ = మిక్కిలి ప్రకాశించుచున్న, అంశుక+అంతతన్ = ఓర యంచుల కలిమిచేతను, [లతాపక్షమున,-అంశు+కాంతతన్ = కిరణములచే మనోజ్ఞ మగుటచేత] (నీవు) మనోజాతుని = మదనుని, నోముచున్ = పూజించుచు, మృదుల... కైవడిన్ -మృదుల=కోమలమైన, శైశవ=లేత, విద్రుమశాఖకైవడిన్ = పవడపుదీగవలె, (నాకు) అతత మోదమున్ = మిక్కుటమగు సంతోషమును, కొలిపెదు = కలిగించు చున్నావు. కుసుంభరాగము = కుసుమపూవన్నె, పాలచెంగావి వన్నె, కవులకు ప్రియ మైనది.

ఉపమాలంకారము శ్లేషానుప్రాణితము.

౨౧. పద్యము. కైతో=చేతితో; నవోదయ......అనన్ -నవోదయ=క్రొత్తగాఁ బుట్టిన, మృదుతర=మిక్కిలి కోమలమయిన, అపర=మఱియొక (అపూర్వ) ; కిసాలయము అనన్= (రూ. కిసలయ) చివురు కలదియో అనునట్లు ; కంగేళి (రూ) కంకేళి = అశో కము, నానేత్రయుగళి=నారెండుకనులకు, లాలనగొల్పన్ =ప్రీతిని కల్గించుచున్నది.

అలం-చేయి చివురువలె కోమలముగ, నెఱ్ఱగ నుండుటచేతను, పూజార్థము అశోక వృక్షమును దాఁకుటచే దానిని అంటియుండుటచేతను అయశోకము మఱొండు మేలి చిగురుకలదియో అని ఉత్ప్రేక్ష.

౨౨. పద్యము. అనంగుఁడు=మన్మథుఁడు ; అనంగతను = శరీరము లేమిని; భవత్- కర-హేలా స్పర్శోత్సవంబు = నీచేతియొక్క సవిలాసస్పర్శము అను సంతోషమును, ఎన యున్=పొందును. 'నిజముగ' అన్నను దూఱుట అసత్యమే.

అలం-ఉత్ప్రేక్ష.

187. ఏమి! ప్రత్యక్షుఁడే...కుసుమాయుధుఁడు - మఱల రాజునకు కుసుమా యుధసాదృశ్యము. కుసుమాయుధుఁ డనుకొని సాగరిక తాను కామింపఁబోవు రాజుపై పూవులు చిమ్ముట - ప్రణయ నాటకమునకు పూర్వరంగము సొంపుగనున్నది.

191. శుభదర్శనుఁడవు...కమ్ము - రాజువిషయమున పిమ్మట నెంతయు సాగరిక కోర్కె ఫలించెను.

19[illegible]. వైతాళికుఁడు - స్తుతి పాఠకుఁడు.

౨౦౩. పద్యము. ఓ యుదయనమహారాజా, సూర్యుఁడు తన కాంతులెల్లఁ గోల్పోయి ఆకాశము తుదిభాగమున (=అస్తాద్రి సమీపమున) చేరఁగా, ఈసంజప్రొద్దున, కనుల పండువుసేయునట్టియు, కమలముల కాంతుల మాయించునట్టియు, నీ పాదములను చంద్రకిరణములనుంబోలె సేవించుటకై నీసభయందు ఇపుడు సామంతరాజులు గుమిగూడి యున్నారు.

చరమగిరి = అస్తాద్రి; రుచి=కాంతి ; హారువుగ=మనోజ్ఞముగ ; 'కనువిందులు' 'సారసప్రభాహారములు' —ఈరెండు విశేషణములును ఉదయనుని పాదములకును చంద్రుని పాదములకును సమానములు. సారసప్రభాహారములు = (వత్స) సౌకుమార్యారుణత్వము లందు పద్మములకన్న మిన్నలు. కావున వత్సరాజు పాదములును. (చం) చంద్రోదయ వేళ కమలములు మొగిడి కాంతి గోల్పోవును. కావున చంద్రకిరణములును సారసప్రభాహారములు. హేళి=సూర్యుఁడు. అబ్జుఁడు=చంద్రుడు. పాదము=కిరణము, అడుగు.

205. ఈయన నన్ను మానాయన యిచ్చిన ఆయుదయన మహారాజా — తత్పూర్వము రాజును ప్రత్యక్షుఁడైన వత్సరాజునుగా భావించుచుండిన సాగరిక వైతాళికుఁడు ఉదయనా అని సంబోధింపఁగా ఆయనను వత్సరాజునుగా నెఱింగినది.

206. నొగులు=తపించు. 'తగిలినకాలే తగులును నొగిలిన కొంపే నొగులును.' అని సామెత. (=కాలిన).

207. వ్యగ్రుఁడు=ఆసక్తుఁడు ;

సంధ్యాతిక్రమము = సంధ్యాకాలము గడచిపోవుట.

౨౦౮. పద్యము. ఉదయగిరి-తట-అంతరితునిన్ =పొడువుకొండ-చఱియను-మఱుఁగు పఱుపఁబడిన వానిని ; ప్రాచి=తూర్పుదిక్కు ; యామినీనాథున్ = చంద్రుని ; వదనపరిపాండిమము = (దిక్కు) దిఙ్ముఖముల యొక్క తెల్లందనముచే ; (ప్రియ) విరహముచే గల్గిన మోముయొక్క తెల్లఁదనముచే; హృదయస్థితుఁడు= (దిక్కు) (ఉదయగిరి) చఱియలో నున్నవానిని ; (ప్రియ) హృదయమందున్నవానిని. కొండచాటున చంద్రుఁడున్నాఁడు. ఇంకను ఉదయింపలేదు. అతని కాంతులుమాత్రమే పైకి వ్యాపించియున్నవి. అట్లే ప్రియుఁడు హృదయమున నున్నాఁడు, ఇంకను తత్సమాగమాభ్యుదయము కలుగలేదు. అందుచే కార్శ్యము పాండిమము. ప్రాచికి ప్రియతోను, ఉదయగిరి తటమునకు ప్రియా హృదయముతోను, అందు మఱఁగియున్న చంద్రునికి - ప్రియాహృదయస్థుఁడగు దయితునితోను సాదృశ్యము.

పాండిమము—పాండు శబ్దముపై భావార్థమున ఇమనిచ్ ప్రత్యయము. 'యామినీనాథుఁడు' సాధ్యసమానము.

అలం— ఉపమ. నాలవపంక్తిలో ఋవళి.

౨౯. పద్యము. దేవీ చూడుము, అమృతాంశుని కాంతిని జిన్నవుచ్చు నీముఖకాంతిని గాంచినంతనే పద్మములు సిగ్గుపడి కాంతి హీనములై వెలవెలఁబోవుచున్నవి. నేర్పరులగు నీ పరివారవేశ్యల గానము వినినంతనే ఈ యూఁడు తేఁటి కదుపులు సిగ్గుతో పూలమొగ్గలలో డాఁగికొనుచున్నవి.

అమృత+రుక్కు=అమృతకిరణుఁడు. వేవే=తక్షణము. నాన=సిగ్గు. విచ్ఛాయతక్=కాంతివిహీనతను. విన్నాణము=నేర్పు. నిస్తంద్రతక్—నిర్+తంద్రతక్ = తూఁగులేక, అనఁగా లెస్సగా. పుష్పంధయము=తేఁటి. వ్యు. పుష్పమును (మకరందమును) పానము చేయునది.

అలం—ఉత్ప్రేక్ష.

ప్రవేశకము.

కథాంశము — రాజు నవమాలికకు దోహదము చేయించును. సాగరిక చిత్రఫరికరములతోడ అరఁటిచెట్లు యింటికి పోయినదని విని సుసంగత అచ్చటికే పోవును.

12. ధార్మికుఁడు—సాధువు, యోగి.

ద్వితీయాంకము

కథాంశము— సుసంగత సాగరిక వ్రాసిన రాజప్రతిమను చూచి ఆమె వలపు గ్రహించును, అందు సాగరిక ప్రతిమను తాను వ్రాయును. సాహిణపుఁగోఁతి యుడావుడి. సాగరికా సుసంగతలు చిత్తరువు నట వదలి చీఁకటి చెట్లలోసికిఁ బోవుదురు. రాజు శారికచే సాగరిక వలపు వృత్తాంతమును వినును, చిత్తరువును చూచును, సాగరికను పలచును. వాసవదత్త చిత్తరుఁ బలకను చూచి రాజుపై అలిగి పోవును.

2. చిత్రఫలకము = చిత్తరుఁబలక. చిత్తరువు (ప్ర) చిత్రము. వృత్తియందుఁ గదపటివర్ణము వికల్పముగ లోపించును - చిత్తరుఁబలక.

పత్తిక=చిత్తరువు వ్రాయుఁ కుంచె — 'పత్తిక' (వి) వత్తి.

4. దుర్లభజనప్రార్థనావాతము=పొందుటకు సాధ్యముకానివానిని కోరు పట్టుదల.

9. మేనులేనివాని నారసాలధాళ = అనంగుని బాణముల ధాటి. నారసము (ప్ర) నారాచము.

12. ఈదుర్నిమిత్తం = రాజదర్శనము, అతనిపై వలపు — ఈరెండును దుస్సాధ్యములు కావున దుఃఖకారణములు. సాగరికకు కీడు, ప్రాణాపాయశంకయు, రాజును కామించుటచే కలుగనే కలిగినవి.

15. సావష్టంభముగా = ప్రయత్నముతో ; మనసును చిక్కఁబట్టి.

24. కమలాకరానగాక రాజహంసి మరియొక్కడ ప్రియపడుతుంది?=ఉత్తములు ఉత్తములపొత్తే కోరుదురు.

అలం—అప్రస్తుతప్రశంస. ఇట్లె శాకుంతలమున—'తీయమావి తప్ప మఱియేది చిగిర్చిన గురివెందతీవకు తగును.'

45. మేధావిని = (వ్యు. 'ధీర్ధారణావతీమేధా' ధారణాశక్తితోఁ గూడిన బుద్ధి గలది మేధావిని) ఇది శారిక పేరు, సార్థకము.

46. యథాక్షరంగా — ఉన్నదున్నట్లు (ఒకయక్షరముకూడ వదలక.) శారిక ముందు రాజునకీ వృత్తాంతము సర్వమును తెలుపునని సూచింపఁబడినది.

56. గేయము=పాట.

58. గళము పట్టెను = గొంతు పట్టుకొనెను అని వాచ్యార్థము. ఎక్కువగ బాధించెను అని లక్ష్యార్థము.

59. ఉసురు తక్క = ప్రాణము వదల; విరాళి=వియోగవ్యథ.

61. సకరుణము=దుఃఖముతో.

౬౨. పద్యము. రాజుగుఱ్ఱపుసాలయందలి పెంపుడుకోఁతి మెడకుఁగట్టియున్న బంగారు గొలుసును త్రెంపికొని, తెగఁగా మిగిలిన గొలుసును — మెడను వ్రేలుచున్న దానిని—ఈడ్చికొనుచు, దాని కాలి గజ్జెలు మ్రోయుచుండ, ఆకులులై యశ్వపాలకులు దానిం బట్టుటకు వెన్నంటి పరువిడుచుండ వేవేగ ద్వారములను దాఁటి స్త్రీలను భయపెట్టుచు అంతఃపురములోఁ జొచ్చెను.

దారితశిష్టన్ = త్రెంపఁగా మిగిలినదియు ; కంఠగన్=మెడనంటుకొని యున్నదియు ; అధఃస్థితన్ = క్రిందికి వ్రేలుచున్నదియు నయిన, హైమశృంఖలన్ = బంగారు గొలుసును. దాఁటుచున్ = చొచ్చుచు ; ఉదారరణత్-పదకింకిణీకము = హెచ్చుగా మ్రోయుచున్న — కాలిమువ్వలు గలది. అనువిద్రవత్-ఆకుల — అశ్వపాలము = వెన్నంటి పరువిడుచున్నట్టియు, కలఁతనొందినట్టియు అశ్వపాలురుకలది. సాహిణంపుఁగపి=గుఱ్ఱపు సాలయందలి కోఁతి.

సాహిణము+కపి=సాహిణంపుఁగపి — తత్పురుషసమాసము. 'కర్మధారయంబులందు మువర్ణకంబునకుఁ బుంపులగు' అను సూత్రమున 'కర్మధారయంబులంసు' అను బహువచన ప్రయోగము అన్యత్రకూడ కొన్నిచోట్ల పుంపాదేశములు కలుగునని సూచించుచున్నది. సింగపుఁగొదమ, గరుడపుమ్మరువు అను వాని. సంధి ౨౫. సూత్రంపుటుదాహరణములను శీతచంద్రికలోని 'కంచరపుటెద్దు' అను ప్రయోగమును పైయభిప్రాయమును దృఢపఱుచుచున్నవి. విస్తరము చూ. మా 'ముగ్ధబోధబోధిని' పుటలు 28-29.

రాజుల యశ్వశాలలయందు కోఁతిని కట్టిపెట్టుట ఆచారము.

"సరటం వారయేద్యత్నాత్ ప్రతిశస్తం హయాలయే
మన్దురాగ్రే తథాధార్యో రక్తవక్త్రో మహాకపిః." శార్ఙ్గధరః. శా. జ్ఞా.

పశ్చిమదేశములయందును ఇట్టి యాచారమున్నట్లు **King Robert Of Sicily** అను కథచేఁ దెలియును. అందు సాహిణములో కపితోడ విదూషకుని భోజనమువర్ణితము. సాహిణముల్లోఁ గోఁతిని కట్టిపెట్టుట దృష్టిదోషనివారణార్థ మనియు అశ్వవ్యాధికలిపయ నివారణార్థమనియుఁ గొందఱు చెప్పుదురు.

63. దాతితశిష్టఁగంతగ — మూ. కంఠే కృత్వావశేషమ్.

౬౮. పద్యము. ఇందు వామనాదిశబ్దముల వ్యుత్పత్త్యర్థములు గ్రహింపఁబడినవి. వామనుఁడు=పొట్టివాఁడు; కంచుకి=కంచుకము (=పెద్దయంగీ) కలవాఁడు; కిరాతకులు-(కీరమ్=) గ్రామసీమను, (అత స్తి=) తిరుగువారు; కుబ్జులు = మఱుగుజ్జులు, వ్రంగుటచే మఱియు కనఁబడనంతటి పొట్టివారైరి.

"అంతఃపురమునందు గుజ్జులు, షండులు, కిరాతులు, మ్లేచ్ఛులు, ఆభీరులు, శకారులు, మఱుగుజ్జులు లోనగువారు సహాయులు" — అం. సా. ద.

75. చీకటిచెట్లు—కావుననే దాఁగుటకు తగినవి.

80. పెరుగుకూటి యాసపోతు—మూ. దధిభక్తలంపటః.

86. మళ్లీ ఆచెడుకోతే—వసంతకుని రూపసౌభాగ్యము !

92. ఇత్తట్టు చూడపలసిందేసుమా—ఏలినవారి పార్శ్వవర్తి కావున. 87.

౭౯. పద్యము. రాజు ఇచట దోహదక్రియచే పూచిన నవమాలికాలతను మదనార్తిం బొందుచున్న తనప్రియావిశేషముగ నుత్ప్రేక్షించుచున్నాఁడు. (లత) పాండువును = తెల్లనిదియు, (వనజ్యోత్స్న కావున); (కాంత) విరహబాధచే పాలినదియు; (లత) స+ఉత్ = (ఉద్గత)+కలికల్ = పైకి పొటమరించిన మొగ్గలతోఁ గూడినదియు, (కాంత) ఉత్కంఠగలదియు; ప్రారబ్ధజృంభల్ =(ల) వికసనము పొందినదియు; (కాం) మదనార్తిచే ఆవులింతలు గలదియు; అవిరళశ్వసన+ఉద్గమ+ఆయాసిత+ఆత్మక్ = (ల) ఎడతెగని గాలిసోఁకుడులచేత బాధింపఁబడిన మేను కలదియు; (కాం) తెంపులేని నిట్టూర్పుల యావిర్భావముచేత బడలిన శరీరము గలదియు; అయినట్టి, లతల్ = ఈ యుద్యానలతను; కంతురయుతలాఁతి సకిఁబోలెల్ =మదనార్తితోఁ గూడిన (దేవికన్న) వేఱయిన ప్రియను బోలె, కనుచుల్ =చూచుచు, దేవిముఖమునల్, కినుక కెంపు=కోపారుణిమను, పొనరిచెదల్ = కలిగించెదను.

ఇచట దోహదవశమున రాజునవమాలిక పుష్పించినది. ఇంకను రాణిమాధవి పుష్పింపలేదు. అందుచే రాజు తన నవమాలికను చూచి సంతోషించినపుడు దేవికి కోపముకలుగుట సైజము. ఆ కినుక— రాణికన్న వేఱు కాంత రాజునువలచి యతనిచే చూడఁబడినపుడు దేవికి కలుగు సాగ్రహముతో పోల్పఁబడినది.

ఇందు తుల్యవిశేషణములచే చెప్పఁబడిన నాయికాదర్శన వృత్తాంతము సాగరికను రాజు చూచినపుడు వాసవదత్తకు కలుగఁబోవు కోపమును సూచించుటచే నిది పతాకా స్థానకము.

ఉపమాలంకారము—సాధారణశ్లిష్టవిశేషణములచే సాధర్మ్యము నిర్వహింపఁబడెను. అందుచే నుపమశ్లేషానుప్రాణితము.

ఈశ్లోకమును క్షేమేంద్రుఁడు శృంగారరసౌచిత్యమునకు నుదాహరణముగా నిచ్చెను. చూ. ఔచిత్యవిచారచర్చ.

30. పద్యము. ఇందు వరుసగ మూఁడువాక్యములయందు మణిమంత్రౌషధముల ప్రభావములు దర్శితములు.

కలనే = యుద్ధమునందు ; పన్నగంబులు=పాములు ; దాఃకోవే = దాఁగికొనవా ? రామానుజ-వీరవానర భటాదుల్ = లక్ష్మణుఁడును — వీరులగు వానరభటులును-మొదలగు వారు; మేఘనాద-ఆహతుల్=ఇంద్రజిత్తుచే కొట్టఁబడినవారు ; బలు=శ్రేష్ఠమైన ; అని= మూర్ఛ్ఛని.

31. పద్యము. అ+నిర్హ్రాది=అల్పధ్వనికలది. శారిక=గోరువంక.

140. కొండెగాళ్ల హృదయంలాగ కుటిలమైన — ఖల వా గ్దుర్జయు వజ్రలేప ములు. చూ. భరతవాక్యము.

33. పద్యము. కంతుబారి = కుసుమశరవ్యథ. శుకశిశు శారికల్ = చిలుకలు శిశు వులు గోరువంకలు. ఇందులకు సంవాదము.

"దంపత్యో ర్నిశి జల్పతో ర్గృహశుకే నాకర్ణితం యద్వచ,
స్తత్ప్రాత ర్గురుసన్నిధౌ నిగదత స్తస్యాతిమాత్రం వధూః,
కర్ణాలంబిత పద్మరాగశకలం విన్యస్య చంచూపుటే,
వ్రీడార్తా విదధాతి దాడిమఫలవ్యాజేన వాగ్బంధనమ్." అమరుకము.

34. పద్యము. ఇందు, స్త్రీకిని రాజహంసికిని పోలిక చెప్పఁబడినది.

ఈచిత్తరువునందలి తొయ్యలి యెవరో నామానసమును హరించుచున్నది.

లీలావధూతపద్మ=(స్త్రీ) ఒయ్యారముచే తిరస్కరింపఁబడిన లక్ష్మిగలది, లక్ష్మికన్న నందగత్తె అని భావము. (హం) క్రీడయందు కదలింపఁబడిన తామరలు గలది ; పక్ష పాతంపుఁ జేష్ట=(స్త్రీ) స్నేహానువర్తిత్వము యొక్క యతిశయమును, (హం) ఱెక్కల కదలికయొక్క యతిశయమును; చిత్రగత=(స్త్రీ) చిత్తరువునందున్నది, (హం) విచిత్ర మైన నడకగలగి ; మానసము=(స్త్రీ) మనస్సు, (హం) మానససరస్సు ; హేమంతాది ఋతువులందు మానససరస్సున మంచు ఉండును. మంచు హంసలకు రోగకారి, కనుక హంసలు ఆ మంచుదినములను ఇతర స్థలములందుఁ గడపి వర్షాకాలమునందు మానస సరస్సునకు పోవును అని ప్రసిద్ధి.

అలం — ఊకము, శ్లేషసంకీర్ణ.

3౫. పద్యము. ఇంచుక = హెచ్చైన. ఉక్కిరిబిక్కిరి చెందెను = ఊపిరియాడక కష్ట పడెను. అపూర్వ పూర్ణచంద్రు — అపూర్వత్వ మేమనఁగా పూర్వము ధాతసృజించిన పూర్ణ చంద్రుఁ డాయన పీఠమైన యంబుజమును ముకుళింపఁ జేయలేదు, ఇతఁడు చేసెను.

అలం — ధాతకు దుఃస్థితికలిమితో లేనిసంబంధము నున్నట్లు చెప్పుటచే నసంబం ధమున సంబంధరూపమగు నతిశయోక్తి, ఉత్ప్రేక్షాసంకీర్ణ.

3౬. పద్యము. నాచూపు. ఎట్టులో కష్టపడి యూరుద్వయిని దాఁటి నితంబమందఁ లిని చాలకాలము తిరిగి యలలంబోలిన వళిత్రయముచే నెగుడుదిగుడుగ నున్న కొనుకడ నిలిచి దప్పి గొన్నదియుంబోలె ఇపుడు నెమ్మదిగ చనుఁగొండలపైకెక్కి, బాష్పాంబువులఁ గురియుచున్న నీకనులను మాటిమాటికి ఆసతో చూచుచున్నది. (చూ. శా. జ్ఞా. పుట23.

ఊరుభ్రమించి = ఊరిని చుట్టినంతసేపు (చాలసేపు) తిరిగి, చాల చుట్టు తిరిగి అని యొండె; హారివళిత్రయీవిషమము = అందమైన మూఁడు వళులచే నెగుడు దిగుడైనది; దుర్వార — తృషక్ = అఁపరాని దప్పిచే; కుచధరంబులు = చనుఁగొండలు; వారక = ఉడుగక, మాటికి; బాష్పలవవాహినిక్ = కన్నీటి బిందువులను ప్రవహింపఁ జేయునదైన; విలోచనద్వయిక్ = కండోయిని.

అలం — ఒక్కటేదృష్టి పెక్కింటియందు క్రమముగ నున్నట్లు చెప్పుటచే పర్యా యాలంకారము. ప్రాణిధర్మములను అప్రాణియగు దృష్టియం దున్నట్లు చెప్పుటచే సమాధి.

3౭. పద్యము. తా. సాగరిక చిత్రరువునందు రాజును వ్రాయునపుడు భావావేశ ముచే నామెకు పొడమిన కన్నీటి తుంపురులు చిత్రమునం దంతటను పడియుండెను. వానిని రాజు సాగరికకరస్పర్శచేఁ దన నెమ్మేనఁ బొడమిన స్వేదబిందువులనుగా నుత్ప్రే క్షించెను.

వపువు = నెమ్మేను; ఘర్మాంబు పుంజము = స్వేదజల సమూహము.

అలం — ఉత్ప్రేక్ష.

3౮. పద్యము. ఈ లేఁదామరాకుల పాన్పు బరువైన చనుదోయి యొక్కయుఁ, గురు నితంబముయొక్కయు నొత్తిడిచే రెండుకొనలను వాడియున్నది; సన్నని నడుము పాన్పును తాఁకమిచే నడుము మాత్రము వాడక పచ్చగ నున్నది; విరహబాధ తాళలేక చేతుల నిటునటు విసరుటచే ప్రక్కల చెల్లాచెదరై యున్నది — ఇట్లు ఈపాన్పు లేమ విరహబాధను తెల్పుచున్నది. ఒకప్పుడు విరహిణి తుడిపైపునను ఒకప్పుడు ఎడమపైపున నను పొరలిన కారణమున పాన్పునఁ జైఁ జెప్పిన విరహతాప లక్షణములు ముద్రితము లై యున్న వనుట.

ఇరుగడలు(=రెండుకడలు). వృత్తియందు 'ఇరు' రెండునకు సర్వాదేశము. సమిద్ధ= గొప్ప; హారితము = పచ్చనిది. నభఃప్రతిమము = ఆకసమువంటిది. కరము = మిక్కిలి — ఈయర్థమున నిది దేశ్యము, అవ్యయము. ఓరలన్ = ప్రక్కల; పీటతాటము = చెల్లాచెద రైనది. మృణాలినీచ్ఛదన తల్పము = తామరపాకుల సెజ్జ.

అలం — కార్యములగు శయ్యా మ్లానతా వికారములం జూచి కారణమును విరహతాపము నూహించుటచే అనుమానము.

౩౯. పద్యము. తా. తాపాపనోదనమునకై ఆతన్వి పైఁటగా నుంచుకొన్న పెద్ద తామరాకున పాలిండ్ల స్పర్శచే కమలి యేర్పడిన వలయములు, ఆస్తన వైపుల్యమును దెలిపినట్లు ఆమె విరహతాపమును దెలుఁపుట లేదు.

పయ్యెద (పయి+ఎద) = పైఁట. రూ. పయ్యద. (సంధియందు వర్ణవికారము) మండలములు = వలయములు. కడిమి = అతిశయము, పరాక్రమము. పాలిండ్ల దండిత నము = స్తనముల వలఁదతనము.

౪౦. పద్యము. గిండి = కలశము. పసివాడు = మిక్కిలివాడు. మృణాలసరము = తామరతూండ్ల దండ.

అలం — (1) సన్నని పోఁగునకే చోటులేకుండఁగా (2) తూడునకు చోటెక్కడ — అని కైముత్యన్యాయమున నొక యర్థముచే (=1), మఱియొక యర్థము (=2) సాధింపఁబడుటచే కావ్యార్థాపత్తి.

౪౧. పద్యము. నలుమోములు — నాలుగునకు వృత్తియందు నలు సర్వాదేశము. తనదు గద్దియ = తనసింహాసనము - కమలము, కమలాసనుఁడు గావున ; రుచి = కాంతి. అబ్బురంపోయి — (అబ్బురము+పోయి) పడ్వాదులు పరఁబులగునపుడు ముపర్ణకంబునకు లోపపూర్ణబిందువులు విభాషనగు — అను సూత్రముచే పూర్ణబిందువు. తెఱ+వా=తెఱవ.

అలం — అతిశయోక్తి.

౪౨. పద్యము. కనలు= కోపము. భామిని = కోపశీల, ప్రకరణోచితమగు సంబోధనము. రూక్షభావమును = పారుష్యమును ; అకుంఠితము = మొక్కవోనిది, అధికమైనది. అమందఖేదము = అధికాయాసము.

అలం — ఇందు హేతువు లోకము ఉన్నను కార్యములు కలుగమిచే విశేషోక్తి.

౪౩. పద్యము. పైదలి = స్త్రీ ; శ్రీదేవియయగున్ - 'రూపేచలక్ష్మీః' అను ప్రసిద్ధిచే నిట్లు చెప్పఁబడినది. సౌందర్యమునందు ఈమె లక్ష్మియే అనిభావము. కేళీ పారిజాతపల్లవమయగున్—లక్ష్మివంటి రూపవతియైన సాగరిక చేతికి సుఖమానముగాఁ జెప్పాటకు దివ్యమగు పారిజాత పల్లవము గాక అన్యతరుపల్లవము అనర్హము. ఈమెను చేపట్టిన మనోరథము సిద్ధించుననియుం స్వారస్యము. కరతలమునకు పల్లవముతో సామ్యము అరు

లేమ యందును; కోమలత్వమునందును. కాదేని యేల తొరఁగుఁగాక స్వేదచ్ఛద్మమున నమృతశీకర గణముఁగా — కాదేని = ఈమె చేయి పారిజాత పల్లవము కాదేని; పారిజాతము (పాలసముద్రమునఁ బుట్టుటచే) అమృతమునకు తోఁబుట్టువు, అందుచే నదియు నమృత నిష్యందకముగాఁ జెప్పఁబడినది. మఱియు నిగుడ్కాఁడు పండితుఁడు "అమృతస్రావో హి పారిజాతపల్లవా త్ప్రసిద్ధః" అని వ్రాసెను. స్వేదచ్ఛద్మమున = చెమట అను నెపముచేత. శీకరము = తుంపురు.

అలం — రూపకము. స్వేదచ్ఛద్మము — అపహ్నుతి.

౨౪. పద్యము. చిక్కక-చిక్కక యెట్లో అదృష్టవశమున చిక్కి నాపై గాఢానురాగ మూనిన యీకాంత ఎఱ్ఱని కాంతులనీను రత్నహారముంబోలె, నేను కంఠమునఁ దాల్పక మునుపే (కాంతపక్షమున ఆలింగనము చేయుట, హారము పక్షమున మెడ నలంకరించుకొనుట) నీ తెలివితక్కువ తనముచే జాఱిపోయెను.

కథితరాగ = ప్రకటింపఁబడిన ప్రేమగలది. అని కాంత పక్షమునను, ఎఱ్ఱని కాంతి గలది అని హారపక్షమునను అర్థము. తుడుకు+తుడుకు=తుందుడుకు=ఆలోచింపక త్వరపడుట, క్షోభము. 'ఇది ద్విరుక్తముగానే ప్రయోగములం జూపట్టెడు.' -శ.ర.

ఈ పద్యమున రాజు వాక్యములలో (తదపరిచితయయ్యు) రత్నావళి దైవవశమున దొరకుటయు, నంతలో నితఁడు గ్రహింపక పూర్వమె ఎడసిపోవుటయు ననువృత్తాంతము ధ్వనించుచున్నది.

373. ఆర్యపుత్రుని ముఖదర్శనంచేతనే — ముఖము ప్రసన్నముగా నుండుటకు వాస్తవమగు కారణము సాగరికా ప్రథమదర్శనము.

397. ఘుణాక్షరన్యాయం - మ్రానియందు నుసి పురుగు తొలుపఁగా నేర్పడినయక్షరము. అది అక్షరాకారముగ తొలువదు. కాని అలవోకగా నక్షరాకృతి యేర్పడును. అట్లె ఊరకవ్రాసిన చిత్తరువు అలవోకగా సాగరికాకృతిఁ దాల్చెనని భావము.

౨౫. పద్యము తా. నాపై నీకు కోపము కలదో లేదో ఎఱుఁగను. కినుకలేనిచో, 'నన్ను దయఁ జూడుమా' అనుట పాడిగాదు కదా. 'ఇఁకముందు నేను అపరాధము చేయను' అందమన్న ఇపు దపరాధము చేసినట్లు ఒప్పుకొన్న ట్లగును. 'నేను నిరపరాధిని' అన్నచో నామాట అసత్య మందువు. మఱి యిపు డేమి పల్కిన నుచితముగ నుండునో తెలియక నేను వగచుచున్నాఁడను.

నాయము. ప్ర. న్యాయము. పౌనరుక్త్యము=చేయను. పొచ్చెము=దోషము. అనాగస్కుఁడు = నిరపరాధి. మృష=అసత్యము.

అలం - ఇచ్చట రాజు తనమాటలను తానే ఆలోచించికొని నిషేధించికొనుటచే ఆక్షేపము అలంకారము.

413. ఓ మూర్ఖుఁడా -విదూషకుడు దేవి గూఢకోపమును గ్రహింపలేదు. కావు ననే రాజు 'మూర్ఖుఁడా' అనుట.

౪౬. పద్యము. తా. వాసవదత్త రాజుపై కోపముచే, కనుబొమలు ముడిఁచి కొన్నను, వినయముచే మోము వాంచియుండెను. కోపముచే నించుక నవ్వియు, వినయముచే పరుషోక్తులఁ బలుకదాయెను. కోపముచే కనుల నీరు గ్రమ్ముచుండినను వినీతిచే వానిని లోనడంచి కొనెను. ఇట్లు ఆమె వినయము తొలంపకయుఁ గోపమును బ్రకటించెను.

వెరక = అల్పముగా ; అంతరశ్రుజడము= లోపలి కన్నీటిచే మొద్దుపడినది; వినీతి= వినయము.

419. అరణ్యరుదితం – నిర్జనస్థానమున అసహాయస్థితిలో చేసిన విలపనము; వ్యర్థమని యర్థము.

ప్రవేశకము.

కథాంశము –సాగరిక వాసవదత్త వేషముతో వత్సరాజు నభిసరించునని దేవిచెలి కత్తె లెఱింగిరి.

3. [ఆకాశమున] కౌశాంబికా... – ఆకాశ భాషితము. చూ. నా. ల. ప్ర.

7. కాంచనమాల రాణికడకు తిరిగి పోవుచు దారిలో సాగరికా వత్సరాజ సమాగమమునకై వసంతకుఁడు సుసంగతతో కలిసి చేసిన ప్రన్నాగమును వారి సంభాషణమూలమున నలవోకగా తెలిసికొనుచు ఆలసించినది. ఆవృత్తాంతము దేవితో చెప్పి ఆమెను చిత్రశాలాద్వారము కడకుఁ దెచ్చుట 3. వ యంకమునఁ గలదు.

8. సోత్ప్రాసముగా = ఎగతాళిగా.

9. సంధివిగ్రహచింత – రాజనీతిలో చతురుపాయములలో సంధి, విగ్రహము (= యుద్ధము) అనునవి రెండు. అంతె మంత్రి యౌగంధరాయణుని చింత. వసంతకుఁడు సాగరికా వత్సరాజులకు సంధి (సమాగమము) సమకూర్చుటకు, అందుచేఁ గలుగు వాసవదత్తా వత్సరాజుల విగ్రహము (= కలహము, అలుకయొండె) పాపుటకు – ఈరెంటిని గూర్చిన యాలోచనలో ఆఱితేఱినవాఁడు. ఈతార్పులను తీర్పులను నీతివిశేషములను బోల్చ, నీతియందు సిద్ధహస్తుఁడైన యౌగంధరాయణునికన్న వసంతకుఁడు గట్టివాఁడనుట ఉత్ప్రాసము.

10. మదనిక చిఱునగవునకు కాంచనమాలా సోత్ప్రాస శ్లాఘయే కారణము.

13. దంట = సమర్థురాలు

20. ప్రతీకారం — అస్వస్థత తీఱు నుపాయము.

23. చిత్రఫలకవృత్తాంతం — 2. అం. చూ.

24. నాచేతికప్పగిస్తూ — రాజు కంటఁబడకుండ కాపాడుమని భావము.

నేపథ్యాన్ని — వాసవదత్త అపుడు తాల్చియున్న యలంకారములను. సుసంగతకు దేవి బహుమానము చేయుట ఇఁకమీఁద జాగరూకత వహించి రాజుకంట పడకుండ సాగరికను గట్టిగా కాపాడుమని ఎచ్చరించుటకు.

35. తిన్ననిది — మూ. 'అతెబుజుకా సాదేవీ' = సరళహృదయ.

37. దంతతోరణవలభి = దంతనిర్మితమైన బహిర్ద్వారముయొక్క వాచూరు; ఆచోటు విజనముగను మంచిగాలి తగులునదిగను ఉండును. అందుచే రాజు అట ఆసీనుఁడగుట.

తృ తీ యాం క ము.

కథాంశము — రాజు సంకేతస్థలమున వాసవదత్తావేషయైన సాగరికకై నిరీక్షించుట — వాసవదత్తయే వచ్చుట — రాజు ఆమెను సాగరిక యనుకొని అనునయించుట — గుట్టు బయలుపడుట - అందులకై భయపడి సాగరిక లతాపాశమున నసువులు వాయ ప్రయత్నించుట - రాజు రక్షించుట - వాసవదత్త సాగరికావసంతకులను చెఱనుంచుట.

౪౯. పద్యము. తా. ఓహృదయమా, మదనబాధను ఓర్చుకొనుము. దీని కిప్పుడు నివారణోపాయము లేదు. ఏల నిరంతరము ఆ బాలకొఱకు పరితపించెదవు? అదెల్ల వ్యర్థము ఏలన, ఆప్రియను ఎట్టులో పొందియు, అపుడు మూఢుఁడవై మంచి గందపురసమువలె చల్లనైన తత్కరమును నీపై చిరకాలము ఉంపనైతిని గదా.

నివారణోపాయము చేతికి దొరకినను, దాని నుపయోగించుకొనమిరయే ఇట 'మూఢత.'

వందురెదు = దుఃఖించెదవు. పొరసియు = పొందియు, కైకొనియు. చందనద్రవ — సుశీతము = మంచిగందపు రసమువలె చల్లనైనది. పొరసియుం గొట్టకేని — 'కైవశమున సెట్లొకో తాదొరకియుం.' 2 అం. ౪౪. పద్య. శిలీముఖంబులు = బాణములు (నానా. తుమ్మెదలు)

వృథా, సదా — సంస్కృతావ్యయములు ఏమార్పులనుం బొరయక యుం తత్సమములుగా ప్రయోగింపఁ బడును. 'వృథా' మాత్రము వైకల్పికముగ వ్యాప్తమంత [illegible]గును.

8. అహో! ఎంతయాశ్చర్యము. - ఈ యాశ్చర్య కారణమే పద్యమున చెప్పఁబడినది.

౪౮. పద్యము. మనసు సహజముగనే చంచలమైనది. (అందుచే గుఱిపెట్టి యేయుట దుర్ఘటము) మఱియుఁ బరమాణు స్వరూప మగుటచే దృష్టి కగోచరము. అట్టినామనస్సును మన్మథుఁడు ఎట్టులేసెను. అందును ఒక్కసారిగనే ఎల్లనారసములతోను ఎట్టులేసెను. ఆశ్చర్యము ;

మనస్సును అణు స్వరూపముగఁ దార్కికులు చెప్పియున్నారు. 'నలినదళాయతేక్షణ మనః పరమాణువునందు'? శృం. నై. ఆ 3.౨3.

చలలక్ష్య వేధనము విలుకాని నేర్పునకు నిదానము – 'కాదో లోలశరవ్య వేధనమహోత్కర్షంబు విల్కానికిన్.' శాకుం.౨ అం. ౫. పద్య. లోలమును, అగోచరమును, శరములోఁగొట్టుట, ఒక్కమాటే ఒక్కలక్ష్యమునే అన్నిశరములతోను, దాఁకునట్లు కొట్టుట ధానుష్కకౌశల పరమావధి.

అలం – ఇట్లుత్తరోత్తరోత్కర్షము చెప్పుట సారాలంకారము.

౪౯. పద్యము. అలుఁగులు = బాణములు ; చిత్తజాతుఁడు = మన్మథుఁడు ; లక్ష్యులు = గుఱిపెట్టి యేయఁబడువారు – శరవ్యులు. దర్పక = మన్మథ – దర్పించు (గర్వించు) వాఁడు. ఇటఁ ఈసంబోధనము సార్థకము. కామిజనున్ = కాముకుని (నన్ను) ఒంటిన్ = ఒకనిన్ ; పంచతంగొలిపితివి = 1 అయిదుగురనుగాఁ జేసితివి, 2 చంపితివి. అసంఖ్యశిలీముఖంబులన్ = లెక్కలేని బాణముల చేత.

మన్మథుని బాణము లైదని లెక్క కలదనియు, వానికి లక్ష్యులు నాబోఁటివారలు లెక్క కెక్కువ యనియు లోకప్రసిద్ధము. కాని ఓమదనుఁడా ఈప్రసిద్ధి నీవిషయమున తారుమారైనది (1) నీయైదుబాణములు అసంఖ్యములైనవి; (2) అసంఖ్యులు లక్ష్యులు ఇప్పుడు నేనొక్కఁడ నైతిని (3) బాణముల పంచత్వము (ఐదగుట, మృతి) ననుఁబొందినది. ఇట్లు వైరుధ్యము. పంచత = పంచభూతాత్మకమగు శరీరము మరణసమయమున పృథక్త్వమును చెందును. వడ్రంగి ఒక్కబొమ్మనే అయిదుగాఁ జెక్కినట్లు నీవు నన్ను పంచత్వ మొందించుచున్నావు, (అయిదుగా చెక్కి చంపుచున్నావు).

అలం – చిత్తజాతుని బాణముల పంచత్వము కామిజనునికిని, కామిజనుల యసంఖ్యాకత్వము చిత్తజాతుని బాణములకును సంక్రమించుటచే పరివృత్తి. 'పంచతం గొలిపితి వొంటిఁ గామిజను' అనుచో తొలుత విరోధము తోఁచి పిమ్మట పంచత్వమునకు మరణార్థము చెప్పుటచే నా విరోధము నివర్తిల్లుటచే విరోధాభాసము.

16-17. నేను,...ఎంత చింతింతునో – అని యన్వయము.

అగ్గమైన = పాత్రమైన, గుఱియైన.

నిండుశోకమును లోలోన నడచుకొన్న దేవి – భూ. 'అంతర్గూఢ శోక సంరమ్భాయామ్'. లోనను గుములు నిప్పు మిక్కిలి వెతపెట్టును. 'అనిర్భిన్నో గభీరత్వా దంతర్గూఢ ఘనవ్యథః, పుటపాక ప్రతీకాశో రామస్య కరుణో రసః.' ఉ. రా. చ. అం. 3

౫౦. పద్యము. వృత్తము = వృత్తాంతము ; పల్కకొని – తనకువినరానియట్లు అని అక్క నేకద ప్రయోజనము. ఈల్కెడుక్ = భయపడును. పెఱతలక్ = అన్యసందర్భములయందు ; 'సఖులు' ఇతరలు నవ్విన వారలకు తన వృత్తాంతము తెలిసియేయుండక పోవచ్చును గాన భయములేదు. సఖులే నగిన తన్నుఁగూర్చియే యని వైలక్ష్యము. విలక్ష భావము = సిగ్గు. మఱుఁగెడుక్ = తపించును; మానసనిష్ఠ భయంబు పెంపునక్ = మనసులోనున్న భయాతిశయముచే. ౧ బంతిలో బుత్వసంబంధ యతి.

అలం – స్వభావోక్తి.

25. హృష్టుఁడు = కార్యలాభముచే సంతుష్టుఁడు.

27. 'ఇప్పుడు నా ప్రియవచనం వినడంచేత నా ప్రియవయస్యుఁడికి ఎంత ఆనందం కలుగుతుందో అంత ఆనందం కౌశాంబీరాజ్యము రావడం చేతకూడా కలుగలేదు.' - ఇట్లె విక్రమోర్వశీ. 3–అం 'నా కేకాతపవారణం బిడ దటుల్ ...'

కౌశాంబి = వత్సరాజు రాజధాని. గంగాయమునా మధ్యమున వత్సరాజ్యముండెను. అది అలహాబాదని కొందఱును తత్ప్రాంతమందలి 'కోసమ్' అనుగ్రామమని కొందఱును చెప్పుదురు.

38. చిత్రముగాదు = వింతకాదు, ఎఱింగినదే.

40. పారితోషికము = బహుమానము. [యున్నది.

43. శుద్ధసువర్ణకడియము - సమాసగ్రామ్యత విదూషకుని భాషలో సరిగనే

47. మిక్కుటంపుటనురాగము... అడవికి పోతున్నాడు – ఈ వర్ణనము ప్రకృతోపయోగి. సాగరికను గూర్చి రాజు సంకేతమునకుఁ బోవుటకు పూర్వసూచన.

49. రాజు - ...హర్షముతో – హర్షము పగలు ముగిసినందులకు; రాత్రికదా సాగరికను సంకేతస్థలమున కలసికొనుట.

౫౧. పద్యము. తా 'ఒక్కటే చక్రముగల యారథము లోకపరిమితమైన గొప్పమార్గమును గడచి పోలుఁ ద్వరగా మరల రేపు పేకువ ఉదయగిరిని చేరున్నట్లు దారి సాగింప శక్తితకలవాఁడు.' అను చింతచేతనో యన సూర్యుఁడు (రెండవ చక్రమును కల్పించుకొన నుద్యోగించినవాఁడై) సంధ్య క్రమక్రమముగా త్రెంపి వేయఁగా మిగిలిన కిరణములె బంగారాకులుగాఁ గలదియైన దిక్చక్రమును తన రథచక్రముగా ధ్యానించుటకై తనరథమును నిలుపుచు పడమటికొండపై నిలిచి యున్నాఁడు.

లోకమితము = లోకము మేరగాఁ గలది. అంత పెద్దది. వరగునర్ = త్వరగా; తరమిడి = క్రమముగా; త్రెక్కొనఁగర్ + తక్కిన = త్రెంపి వేయఁగా మిగిలిన; హరిత్ + ఉరు + చక్రము = పెద్దదగు దిక్చక్రము. పెద్ద చక్రమైనచో మహాధ్వము త్వరగా ముగి యును. రశ్మి = కిరణము, సూర్యుని రథ మేకచక్ర మనుటకు - 'సప్తయుంజంతి రథ మేకచక్రమ్.' 'నభ స్సమాక్రామతి కృష్ణవర్త్మనా స్థితైకచక్రేణ రథేన భాస్కరః'. సూర్యుని రథము బంగారుది- 'హిరణ్మయేన సవితా రథేన దేవో యాతి భువనాని పశ్యన్.' అందుచే తద్రథచక్రమును తచ్చక్రారములును బంగారువి. సాయంకాలమున సూర్యకిరణములు స్వర్ణవర్ణములుగఁ దోఁచును కావున 'పైఁడియాకులు' అనుట.

అలం — సూర్యుఁ డస్తాద్రిపై నిల్చుటకు హేతువుకాని మహాధ్వగమనచింతను హేతువుగ సంభావించుటచే హేతూత్ప్రేక్ష, రూపకసంకీర్ణ.

౫౨. పద్యము. తా. 'ఓపద్మాక్షీ ఇది నాకు నియత సమయము. నేనిదే పోవల యును. నిదురించుచుండు నిన్ను మేల్కొల్పుటకై నేను ప్రొద్దుపొడుపువేళకు మఱల వచ్చెదను.' అని (తన ప్రియురాలైన) తామరతీఁగకు విశ్వాసము కల్గించుటకై అస్తాద్రి శిఖరశిలపై (కరము=) కిరణమను చేయి పెట్టి సూర్యుఁడు ప్రమాణ మొనరించు చున్నట్లు తోఁచుచున్నాఁడు;

హేళి = సూర్యుఁడు; పద్మాక్షి = (తామరతీవ పక్షమున) పద్మములు అను కనులు గలదానా; (ప్రియాపక్షమున) పద్మములవంటి కనులు గలదానా; తీవ స్త్రీగను, పద్మ ములు తన్నేత్రములుగను ఉపమింపఁ బడినవి. నిద్రితను = (ప్రియ) నిద్రించిన దానిని, (తామర) ముకుళితను; మేల్కొల్ప = (ప్రి) మేలుకొలుప, (తామర) వికసింపఁజేయ. ప్రమాణమొనరించుట నాయికకు విశ్వాసము పుట్టించుటకు.

'అస్తమ స్తకమునఁ గరంబత్తి'— క్రుంకుకొండ శిఖరముపై కిరణమను చేయి యుంచి. రాతి మీఁద చేయిపెట్టి ప్రమాణము చేయుట ఆచారము. చూ. శా. జ్ఞా.

అలం— ఇందు ప్రకృతధర్మియైన హేళియందు పద్మాక్షీశబ్దగతమైన స్త్రీలింగ స్వారస్యము చేతను, హేళిశబ్దగత పుంలింగ స్వారస్యము చేతను, 'నిద్రితను' మేల్కొల్పుట' 'ప్రమాణ మొనరించుట' ఇత్యాది చేతన వ్యాపారముల చేతను 'పద్మాక్షి' 'కరము' అను శబ్దము లందలి శ్లేషమహిమ చేతను, ప్రియను విశ్వాసించుటకై ప్రమాణ మొనరించు నప్ర కృత నాయక వృత్తాంతము తోఁపింపఁ జేయఁ బడుచున్నది కావున సమాసోక్త్యలంకా రము. ఇట ప్రమాణము సంభావితము కావున ఉత్ప్రేక్ష, సమాసోక్త్యనుప్రాణితము.

సూర్యాస్తమయము క్రమ క్రమముగ వర్ణితము. పేడి వెల్గుల భగవానుడు...' పిమ్మట 'వంట త్రెక్కొనఁగఁ దక్కిన రశ్ములు' పిదప 'అస్తమస్తకమునఁ గరంబత్తి' [illegible]

కిరణముల యొక్క క్రమ నిర్యాణమును, పిమ్మట చీకటి యొక్క క్రమావరణమును వర్ణింపఁ బడినవి.

60. శోభనముగా పలికినావు — లెస్సగాఁ బల్కితివి.

61. చీఁకటి వర్ణనము — తత్పూర్వము విరళములుగా నుండిన చెట్ల బంతులు, ఇపుడు చీఁకటి బలుపుచే నడిమిప్రదేశములు కానరాక పోఁగా, నంతటను చెట్లున్నట్లె తోఁచుచున్నవి. దట్టముగా బురద పూసికొని మఱింత నలుపెక్కిన కారు దున్నలయు, కారడవిపందులయు నలుపువంటి నలఁపును చీఁకటి మొత్తములు దిక్కులకుఁ గల్గించు చున్నవి. అందుచే నంతటను నలుపై దిక్కులు వేర్వేఱుగాఁ దోఁపలేదు. దున్నలు పందులు కదలుచున్నట్లు చీఁకట్లు వ్యాపించుట.

౬౩. పద్యము. తా. నీలకంఠుని కంఠ నైల్యమునకన్న నల్లనైన చిమ్మచీఁకట్లు మొదట తూర్పు దిక్కును, పిమ్మట పడమటి దిక్కును ఆవరించును. తర్వాత క్రమముగా కొండలు, చెట్లు, పురములు, అను విభాగములఁ గ్రమ్మి వేయును. పిమ్మట జనులకు కన్నులున్న ప్రయోజనమును పోఁగొట్టును.

భిద = భేదము ; హరగళద్యుతి = శివునికంఠకాంతి ; లాఁతిశద = తూర్పుగాక మిగిలిన దిక్కు - పడమటి దిక్కు ; తూర్పు పడమరల చీఁకట్లు ముంచుకొనఁగా నుత్తర దక్షిణములు మిగిలియుండవు. మోహారపుటిరులు = దట్టమగు చీఁకట్లు; కెరలు = ఉత్సహించు. చీఁకటి రాత్రులు అభిసరణ యోగ్యములు. ఇట సాగరిక యభిసరణమునకును, వాసవదత్త దానిని గనిపట్టు జతనమునకును, రాజు ఒకరిని మఱియొకరినిగా భ్రాంతి గొనుటకును ఉపయుక్తములు.

అలం—స్వభావోక్తి. కడపటిపాదమున నుపమ.

౬౪. పద్యము. కన్నుకానరాని చీఁకటిలో పూలచెట్ల గంధమునుబట్టి దారి తెలిసికొన్నట్లు ఇందు వర్ణితము.

వాటి=వీథి, చాలు; నిర్గుండి = వావిలి; జీబైన=దట్టమైన ; కదంబపాళి=కడిమిచెట్ల సమూహము ; ఉదిత...చేత్-ఉదిత=పుట్టిన (తెలియఁబడుచున్న), ఆఘ్రాత=మూర్కొనఁబడిన, విభిన్న = వేర్వేఱు, గంధములచేత్ = (పూల) పరిమళముల చేత, ఉర్వీజములే =చెట్లు, గుర్తుగాక్ =ఆనవాలుగా, తమోద్వైగుణ్యసంఛాదితక్ = చీఁకట్లు రెట్టించుటచేత కప్పఁబడినట్టి, పదవిక్ = దారిని, వ్యక్తముగాక్ =స్పష్టముగా, ఎఱింగితిక్.

తా. చీఁకటి దట్టముగా నున్నను పైఁజెప్పిన నానాపుష్పముల సౌరభములచే, అచట చెట్లుండునట్టి చోటులను పూర్వ పరిచయమునుబట్టి గుర్తించి రాజు దారిని స్పష్టముగా దెలిసికొనును.

అలం—ఇచ్చట జీకటిచే చెట్లభేదము తెలియక పడియుండె, అయా తావుల చే అయా చెట్ల భేద మెఱుక పడుటచే ఉన్మీలితాలంకారము.

82-83. మృదువైన పచ్చలు- కాలికి నున్నగా తగులుట వాని మార్దవము.

మనశ్శిల = మణిశిల.

85. దేవివేషము వేసికొన్న సాగరికని—ఒకవేళ రాజు వేషసాదృశ్యముచే వాసవదత్తనుగా భావించునేమో అని హెచ్చరింత. 'బృహస్పతి బుద్ధివిభవాన్ని పరిహసించే వాఁడు' కదా వసంతకుఁడు.

౫౫. పద్యము. ప్రాఁత చెలువ కాలము సాఁగఁగా, సిగ్గెడలఁగా ప్రేమవిశదదృష్టిని చూచును, కంఠాశ్లేషము చేయును, కౌఁగిట నిల్చును. మఱి క్రొత్తచెలువ భయకారణమైన నిందోక్కుటియుఁ జేయదు. అట్లయినను కామిజనునికి క్రొత్తకామినిపై పక్షపాతము; తన యిల్లాలిని కనుఁబ్రామి దొంగయైనను నూతనప్రియను గూడ నతఁడు వేడుక పడును.

నిశ్చితస్థలము = సంకేతస్థలము ; ప్రేమవిశదంబగు చూపునన్ = ప్రీతి చక్కఁగా తెలియవచ్చుచున్న చూపుచేత ; నయమునన్ = మంచిమాటలతో - (భయముదీర్చి) ; చిక్కఁబట్టినను = కౌఁగిటఁ జేర్చినను ; కామిని = కాముకురాలు. (మనసులో నేమో ప్రేమయున్నది, కాని క్రొత్తఁదనపుఁ గారణముచేఁ బ్రకటింప వెఱచును.)

ఇట నాయిక ముగ్ధ — 'ప్రథమావతీర్ణ యౌవన మదనవికారరయు, రతియందు ప్రతికూలయు, మానమందు మృదువును, సమధిక లజ్జావతియు ముగ్ధ."— అం. సా. ద.

96. ఈ వృత్తాంత మేమయిన దేవికి వాసవదత్తకు ఎఱుకపడి యుండునా ?— వాసవదత్త ప్రవేశమునకును, సాగరికా వత్సరాజుల సంకేతస్థలసమాగమ రహస్యమును వాసవదత్త కనిపట్టుటకును, ఈవాక్యమున పూర్వసూచన కలదు.

100. అభిసరించు = అభిసారికావృత్తి నవలంబించు = సంకేతస్థలమునఁ బ్రియునిం జేరు.

అభిసారిక— "తాను మదనవశంవదయై కాంతుని తనకడకు రప్పించుకొనునో, లేక తానే అతని కడకుం బోవునో ఆనాయిక అభిసారిక." అం. సా. ద.

105. ముసుఁగిడుకొన్నవాఁడు — ముసుఁగిడుకొనుట గుఱుతు తెలియకుండుటకు.

109. సన్న=సైగ. ప్ర. సంజ్ఞ.

113. హాతాశుఁడా = చెడిబ్రదికినవాఁడా, ఇదియిట్లు.

119. తెలియుట మరువక— వాసవదత్తను 'సాగరికా' అని తాల్చు మాటను- 'దీని విషఫలముల ననుభవింతువు లే' అని భావము.

120. త్వరగాపద... చంద్రుఁడు ఉదయించుచున్నాఁడు—వెన్నెలలో నెవరేని గుఱుతింతురు. వాసవదత్త చేటికలు చూచిన కష్టము. అందుచే వసంతకుఁడు త్వరపెట్టుట.

[illegible]. మృగలాంఛనుడా-రాజు తన్ను కన్నులకాంతిలో కుబలించునని వాసవ దత్త భయము. అట్టిచో దొంగను సొత్తుతోఁ బట్టినట్లు రాజును సాగరికతోఁ బట్టుకొనక వీలుండదు. అందుచే చంద్రుని, 'రవంతసేపు నీదేహమును మఱుఁగున ఉంచు' అని ప్రార్థించుట. ఇట్టి కట్టున మృగలాంఛనుఁడా అను సంబోధనము ఉచితము. వీలన లాంఛనముచే కాంతి కొంత కొఱఁతపడును కావున. చంద్రునిలో మచ్చను కొందఱు జింక యందురు, 'సారఙ్గం కలిచిచ్చ సంజగరికే' —విల్హణుఁడు.

గీ. పద్యము. తా. వానరాకకు ముందు తాపము తొంటికన్న నత్యంతము హెచ్చుగ నుండును. అట్లే సమాగమమునకు ముందు మదనతాపము తొంటికన్న నధికముగ బాధించును.

ఇంచువిల్తుని శిఖ=మదనాగ్ని, ఇంచువిల్తుఁడు=ఇంచు (చెఱకు) విల్తుఁడు (విల్లుగా కలవాఁడు) బహువ్రీహి సమాసము. చూ. బాలవ్యా. సమాస. 20. ఇట్టివే ముక్కంటి, నలువ మున్నగునవి. పొందు = (ప్రియా) సమాగమము, కారు = వర్షఋతువు. నికట+ఉదక+ఆగమము=సమీపముననున్న వానరాక గలది (దినము). పుటము వెట్టెడుఁ గాక— పుటము = ఊఁకనిప్పు, పైకి తెలియక లోలోన కుమలు నిప్పు. పుటము వెట్టుట=హెచ్చుగ తపింపఁ జేయుట అని ఇట నర్థము. అంతర్గూఢత్వము ఇట నభిప్రేతము గాదు. అపూర్వగరిమ = పూర్వమున కన్న హెచ్చుగా; ఇది పూర్వవాక్యము నందలి 'తొలుత సేఁపడు' అనుమాటకు సమానము.

అలం—ఇందు రెండు వాక్యములయందు రెండుధర్ములందు (1 ఇంచువిల్తుని శిఖ, 2 నికటోదకాగమదివసము అనువానియందు) ఉన్న ఒక్కటే సమాన ధర్మము (=తపింపఁ జేయుట) వేఱు వేఱు మాటలచే (1 ఏఁపడట్టులు, 2 పుటము వెట్టెడు, అనువానిచే) చెప్పఁబడుటచే ప్రతివస్తూపమ.

129. బాళి = విరహము.

131. వాసవదత్త శిరఃసంజ్ఞ నొసఁగుచున్నది— మాటాడిన శ్వాసు బయల్పడుదునని వాసవదత్త భయపడి శిరస్సంజ్ఞ నొసఁగఁగా, ముగ్ధయగు సాగరిక నిజమనోగతమును వావిచ్చి చెప్పనోడి శిరస్సంజ్ఞచేఁ బ్రకటించిన దని విదూషకుఁడు గ్రహించెను.

132. అహా! నీవు వర్ధిల్లుతున్నావు— **I congratulate you.**

135. భ్రూసంజ్ఞతోఁగూడ —ఇది వసంతకుని కార్యసిద్ధ్యుత్సాహమును సంతోషమును స్వాభావికముగ బ్రకటించుచున్నది.

[illegible]. పద్యము. కదళీతరులు - అరఁటిమ్రాకు చల్లనిది. దాని లోపలిభాగము మఱియును చల్లగ నుండును.

" వికాంత శైత్యా త్కదళీ విశేషాః" కుమారసం.

" సలి యూరుద్యుతిఁ జెందఁబూని నిజదుశ్చర్మాపనోదక్రియా
రతిఁ బాథోలవపూరితోదరములై రంభేభహస్తంబు లు
న్నతతిన్ వీడెమరుద్విభూతిఁగదళిన్ ద్వర్దోషమాచంచలో
ద్ధతి కుండాతతిఁబాయదయ్యె, నదివో తద్వైరమూలంబిలన్" వసు.

బిసాభిఖ్యంబులు = (బిస+అభిఖ్యంబులు) తామర తూండ్ల శోభ కలవి ('అభిఖ్యా నామ శోభయోః' — అమ ; 'చాంద్రమసీమభిఖ్యామ్' — కుమార ; అమృతాంశుండు — (కూ. శీతాంశుః) ఇట నమృతశబ్దముచే నభిప్రేతమగు శైత్యమే గాక, ఆహ్లాదకరత్వము, సంజీవకత్వము, మొదలగు ననేక గుణాతిశయములు స్ఫురించుచున్నవి. ఇందలి యుపమానములెల్ల శైత్యప్రయోజనార్థము చెప్పఁబడినవి. కావున 'హ్లాదకరాఖిలాంగక' (=ఆహ్లాదముఁగొల్పు సర్వావయవములు గలది.) కావుననే 'మార క్రూర బాణాగ్నిచే' సంతప్తములైన రాజు నవయవములతాపమును కౌఁగిట హరింప సమర్థ. మారుఁడు (వ్యు) చంపువాఁడు, తద్బాణములు క్రూరములు. ఇందుచే రాజు తాపాతిశయము స్ఫురించును. 'కమలం గ్రాఁగిన' (కమలిపోవునట్లు తప్తములైన) కావున విరహమింక నెంతమాత్రమును సహ్యము గాదు, తదపనోదనము కౌఁగిటనే సాధ్యము, అని భావము.

141. వాస - (బాష్పములతో) - బాష్పములు తన ప్రియుఁ డన్యాసక్తుఁడై నందులకు.

142. అహో! ఏమాశ్చర్యం - హృదయము మఱొకతీరున ఉన్నను తియ్యని మాటలాడు రాజు చరితమునకు వాసవదత్త ఆశ్చర్యపడెను.

151. హతాశుఁడా, ఈమాట మరవకు— 'రాణి దుర్వచనములు పలుకును' అను విదూషకుని మాటను.'నీకు తగిన ప్రాయశ్చిత్త మగును లే' అని భావము.

ఇట చంద్రోదయము రాజు సాగరికను నిర్వర్ణించుటకును, వాసవదత్త మేల్ముసుంగు తీసినప్పుడు ఆమె చక్కఁగా గుఱుతు తెలియుటకును ఉపయుక్తము.

153. శోభించిన కామిని చెక్కిలితో సమానుడు - ఎఱ్ఱందనము సమాన ధర్మము. ఈ యుపమానమును విదూషకుఁడు అవలోకగాఁ బల్కెను గాని వాసవదత్త మోముఁజూచి కాదు. అయినను అని ప్రకృతోచితమే యైనది.

గుఱు. పద్యము. అవతారిక, - పవలంతయు నుబ్బిల్లారుచుండి చీఁకటి పడినపిమ్మట సంకేతస్థలమున ప్రియురాలిని జేరినవాఁడు నాయకుఁడు, చంద్రదర్శనముచే మోహ మధురములగు భోగాభిలాషలు చిత్తమున సందడింపఁగా, కాంతానువృత్తి, చాటువులను మెఱయు— ఆ నవోదయవేళ జాజువాటి కాంతి తగ్గియుండిన చంద్రుని తగ్గించి, శోభాయమానమును అతిచంద్రమును అగు ప్రియామదనమును అగ్గించుచుఁ బల్కెను.

తా॥ తన కాంతినంతయును నీ ముఖము హరింపఁగా చంద్రుఁడు తాఁ గోల్పోయిన కాంతిని మరలఁ బొందుటకై (తూరుపు) కొండపై ఊర్ధ్వకరుఁడై (కిరణములను చేతులు పైకెత్తి) ఏదియో దేవతను గూర్చి (= నీవేదిక్కు, కోల్పోయిన కాంతినిమ్ము, ఓదేవుఁడా, అని) తపస్సు చేయుచున్నాఁడు. ప్రియా, అదె అట ప్రాల నవలోకింపుము.

ఇట చంద్రునకన్న ముఖమును గుణోత్తరముగాఁ జెప్పుట ప్రియానువృత్తి చతురుఁడగు నాయకుని హృదయము.

రజనీనాయకుఁడు = చంద్రుఁడు, బదుల్ పొనరింపన్ = ప్రతిక్రియ చేయుటకు. తాఁగోల్పోయిన కాంతిని మరల సంపాదించుకొనుటే ఇట ప్రతిక్రియ. ఊర్ధ్వకరతఁ దపించున్ = కిరణములనెడి చేతులను పైకెత్తి తపము చేయును. కరము = కిరణము, చేయి; తపించున్ = పరితపించును; తపస్సు చేయును. (ఇది అతిమాత్రృకము). "ఊర్ధ్వకరతఁదపించున్"— చేతులెత్తి తపము చేయుట తపోవిశేషము,—

"కరములు...మీఁదికెత్తి...ఘోరతపము గావింపఁ దొడఁగిరి. భాగ. ౬ స్కం.

"ఏషోఽక్షమాలావలయం మృగాణాం
కండూయితారం కుశసూచిలావమ్
సభాజనే మే భుజ మూర్ధ్వబాహుః
సవ్యేతరం ప్రాధ్వమితః ప్రయుక్తే" రఘు. 13.

'గిరికొనసెక్కి' కొండపై తపస్సుచే ఫలము కోటిగుణముల విశేషించును.

"సముద్రతీరే చ గిరౌ హ్రదే దేవాలయేషు చ
పుణ్యాశ్రమేషు సర్వేషు జపః కోటిగుణో భవేత్." నారదీయము. చూ. శా. ద్యా.

జపతపములు దేశకాలనియమములలో భిన్నములు కావు. అట్లే చంద్రునకును కొండమీఁద చేసినతపస్సునకు సద్యఃఫలము కలిగెను. ఎట్లన - ఉదయమప్పుడు కాంతి తఱిఁగియుండినవాఁడు చంద్రుఁడు ఇంచుకసేపటికే మెయి మెఱుఁగెక్కి వెలుఁగొందెను. చంద్రుఁడు ఉదయించి క్రమక్రమముగా నింగి పైకిఁబ్రాఁకుకొలఁది తత్కాంతి హెచ్చుచుండుట సైజము.

"తపించున్"— ప్రతిస్పర్ధికి నోటుపడి విజయార్థము ప్రతిక్రియాకరణమునకై తపమాచరించుటకు ఉదాహరణములు మెల్లుగాఁ గలవు. శత్రువు అసాధారణమహిమాన్వితుఁడై, దుర్జయుఁడై నపుడు అతని నతిక్రమించు ప్రయత్నమును అసాధారణము కావలసియుండును. అట్టిదే తపస్సు. "తపంబువ...నఖలసిద్ధులు నరచేత నావహిల్లు." భార. మఱియు పర్జన్యపుటుత్కృష్ట మును సంపాదింపఁ దివురు నపర్ణ్యమునకు తపస్సును సాధనవిశేషముగా వర్ణించుట కవిసంప్రదాయమును. ఉదా,—

శా॥ నాథానూన [illegible] వాసనల కానందించు సారంగ మే
లౌ న [illegible] గంధవలి బల్కాఁకం దపంబునది చెూ

[illegible] వాహోత్పలిం [illegible] భవ్యనుమన సౌన్దర్య సంవాస సై
ఖూరెక్ శ్రేషణమాలికా మధుకరీ పుంజంబు లిర్వంకలన్. వసు.

అట్లే వసుచరిత్రలో (3) 85; నరసభూపాలీయములో (2) 84, 129 మున్నగు నుదాహరణముల నరయునది.

ఇట్లు నాయికాముఖోత్కర్ష ముచెప్పుట కవిహృదయమని స్థితి.

మూలమున కీపద్యము అమూల్యవ్యాఖ్యాప్రాయము. కవిహృదయము మూలవ్యాఖ్యాతలకేగాక ఇతరాంధ్రీకర్తలకును గోచరించినదేకాదు.

మూ. "ప్రియే, పశ్య,
ఆరుహ్య శైలశిఖరం త్వద్వదనాపహృతకాంతి సర్వస్వః,
ప్రతికర్తు మివోర్ధ్వకరః స్థితః పురస్తాన్నిశానాథః."

ఇందు "ఊర్ధ్వకరః స్థితః" అను వాక్యమునకుఁ గొందఱు అన్యరార్థముతోనో అపార్థముతోనో తనివిఁజెందిరి. ఒక యాంధ్రీకర్త,—

"నీదు వదనాపహృతకాంతి నిచయుఁడగుచుఁ
దాఁ బ్రతిక్రియ చేయంగఁ దలఁచినట్టు
లెదుటఁ గాన్పించుచున్నవాఁ డుదయగిరిని
కరములను జాఁచి యల్లదె కమలవైరి."

ఇందు 'ఊర్ధ్వ' ఊర్ధ్వలోకము పట్టినది. అర్థము అధోలోకము పాలైనది.

మఱి శారదారంజన రే గారు "The moon has lost his brightness and becomes copper-coloured. On looking round for the thief he notices his property in possession of your face. He takes the face for the thief and raises his hand to beat in retaliation—" అని వ్యాకరించినారు.

'అపహృతసర్వస్వ' అనుపదముల చే వీరు ముఖమునకు చౌర్యమునంటఁగట్టి చోరదండనార్థము 'ఊర్ధ్వకరఃస్థితః' అను విశేషణమును సమర్థింపఁజూచినారు. ఆదండనముచే అపహృతకాంతి సర్వస్వము మఱల లభించునా? మఱియు మొగముమీఁదఁ గొట్టునట్లు వర్ణించుటగాని, నీమొగమును చంద్రుఁడు కొట్టనున్నాఁడు, చూడుమని అసాధుగా అనువృత్తి చతురుఁడు నాయకుఁడు తొలికూటమిని నాయికకుఁ జెప్పుటగాని సరసము గాదు; కవులమార్గము గాదు. మఱియు నీయర్థమున చంద్రుఁడు ముఖమును దండించి అపహృతకాంతి సర్వస్వమును లాగికొన సమర్థుఁడని తేలుచుండుటచే నాయికాముఖకాంతి పాటవము హీనపడినట్లు వర్ణించువాఁడు నాయకుఁడ యగుట సిద్ధము. ఇది సరసముకాదు, ప్రకరణోచితము కానేకాదు, ఏలన ముఖమునకు అపకర్షము చెప్పినట్లగును.

'ఊర్ధ్వీకరణస్థితః' అనుటచేతనే అది తన క్రియార్థమని రసజ్ఞుల కెఱుక. ఇది సరసార్థము, ప్రకృతాంగీకరణమునకు యుపలబ్ధము.

159. ఈతఁడు పొడతెంచుచు తన జడత్వమును ప్రకటించుకొనుచున్నాఁడు.— జడత్వము = 1 జలమయత్వము. ఇట లడలకభేదము. 2 మూఢత్వము. చంద్రుఁడు జలమయుఁడని ప్రసిద్ధి.—

"సలిలమయే శశిని రవేర్దీధితయో మూర్ఛితాః క్షపయన్తి తమో నైశమ్"

(అని రే పండితుఁడు ఉద్ధరించెను.)

గీ. పద్యము. చంద్రునిధర్మములెల్ల ముఖచంద్రునియందున్నట్లు చెప్పఁబడినది. అట్టి ముఖచంద్రుఁ డుండఁగా చంద్రుఁడుదయించుట తజ్జడత్వము.

"నయనానందకరుండు"—చంద్రుఁడును-ముఖచంద్రుఁడును చూచువారలకు ఆనందము కల్గింతురు. 'అరవిందశ్రీని ఖండింపఁడో'— చంద్రోదయమున పద్మములు మొగడును. అదే వానిశోభాహీనత్వము. కమలములకన్న నెక్కుడు శోభకలదగుటయే ముఖము కమలములసొంపును ఖండించుట. 'నయ...గూర్పఁడో' తన కనుఁగొనలకు చంద్రుఁడు చూపట్టినంతనే జనులకు మదనోద్దీపనము కలుగును. ముఖచంద్రుఁడు తనకటాక్షము ప్రసరింపఁజేసినంతనే ఎవనికేని మరులు కలుగును. 'శ్రీయ...ఉప్పొంగునే'— కందర్పుఁడు సఖుఁడుగాఁగల నీముఖచంద్రుఁడు ఉండఁగా నింకొకచంద్రుఁ డుల్లసిల్లునా? 'స్మయమేనిక్...బింబముననే'— అతనికి నమృతము కలదని గర్వమేని దొండపండువంటి నీకెమ్మోవిలో నది కొల్లగానున్నది.

'ప్రయోజనమనుద్దిశ్య న మన్దోపి ప్రవర్తతే' అను న్యాయముబట్టి ముఖేందుఁ డుండఁగా తానుదయించుట అప్రయోజకమని యెఱింగియు చంద్రుఁ డుదయించుట జడత్వము.

నయన+అంత+ఈక్షణ+మాత్రక్ = క్రేగంటిచూపుమాత్రముననే. ఉండక్ = ఉండఁగా; స్మయము = గర్వము. సార+ఓష్ఠ+బింబము = శ్రేష్ఠమైన దొండపండువంటి మోవి. సార— 'రతిసర్వస్వమధరమ్'— 'మరుకొల్లలసారము మోవిబింబముల్.' శాకుం.

అలం— ఇచ్చట వేఱిందుఁడనుటచే ముఖేందువునకు ప్రసిద్ధచంద్రునితోడ భేదమును ప్రకటించి, ఆముఖమునకు చంద్రునితో నభేదముచెప్పక, తత్కార్యకారిత్వమును (ధర్మమును) మాత్రము చెప్పుటచేత నిది తాద్రూప్యరూపకాలంకారము.

173. ఆర్యపుత్రా అనఁగనగు— ప్రియా అని అనకు.

174. వేళోకతె పాలు— ఈ వేళోకతె సాగరిక. రాజు సాగరికను గూర్చి 'ప్రియతరో, నయనానంద...' అని పల్కెను గావున. ఇంక పిమ్మట నీయంకమున రాజు వాసవదత్తను 'ప్రియా' అని సంబోధింపలేదు. 'దేవి' అని సంబోధించెను.

౬౮. పద్యము. శా. ఓదేవీ, నీయెడ నిట్లు స్పష్టముగా దోసమొనర్చి లజ్జితుఁడనైన నేను తత్పరిహారముగ నీపదముల లాక్షారాగమును నాశిరముచేఁ దుడిచివేయఁ జాలుదును గాని నీకు నాపై కృపకలిగిననే నీ ముఖచంద్రునియందు కోపోపరాగముచేఁ గలిగిన రక్తిమను మాన్ప సమర్థుఁడ నగుదును.

లాక్షికము=లత్తుకచే కలిగినది. లత్తుకను ఉవిదలు పాదములకు పారాణించు కొందురు. విలక్షమతిని=సిగ్గుపడిన హృదయము కలవాఁడను. ఆస్యశశి=ముఖచంద్రుఁడు. కోపగ్రహణ జనితము=కోపమను గ్రహణముచేఁ గలిగినది. ముఖమే చంద్రుఁడు. కోపమే గ్రహణము. కెడపుదును=పోఁగొట్టెదను.

అలం– నీపాదములకు మ్రొక్కెదను, ప్రసన్నవు కమ్ము అను భావము గమ్యమగునట్లు భంగ్యంతరమునఁ జెప్పుటచే పర్యాయోక్తము.

నాయకుఁడు దక్షిణుఁడు– "అనేకస్త్రీలయందు సమరాగుఁడు దక్షిణుఁడు–." అం. సా. ద.

186. మళ్లీ కోపగించునది లజ్జలేనిది– తనయందు ప్రేమ యున్నప్పుడే కోపము చేయుటకు అధికారము. ప్రీతిలేనివానిపై కోపము చేయుట సిగ్గుచేటు, వ్యర్థము.

190. ఇక్కడ పశ్చాత్తాపాని కేమి కారణ మున్నది. – నేను వెళ్లిపోవుట ఆయనకు ప్రియమే కదఁటే, అట్టి ప్రియము చేసి వెడలిపోవు నేను పశ్చాత్తాపపడు టెట్లు? తప్పు చేసినకదా పశ్చాత్తాపము అని భావము.

౭౧. ప్రణయ-బహుమాన్య-ప్రభవ-బంధుర-రాగము = రాజుచేయు ప్రేమానువర్తనసత్కారముచే (అతనియందు వాసవదత్తకు) కలిగిన గాఢానురాగము. అకల్పితపూర్వము (అగు) కువాళము – ముందెన్నఁడుఁ జేయని (ప్రణయభంగ) దోషము. కువాళము – ప్ర. కువాటము. రూ. కువాడము, కువ్వాడము, కువ్వాళము. ఆచ్చెపాటుగాఁ = 'ఓరి నాయందంత ప్రీతిగలవాఁడిట్లొనర్చెనే!' అని వింతపడుట. చూ. పుట 35. పం. 142; దయితామణి – కావుననే దేవికి రాజకాపట్యము దుర్భర మగుటయు, ఆచ్చెపాటును. మానిని (మూ. అసహనా)-దోషము నెంతమాత్రము సయిరింపని స్వభావము కలది. కావుననే ఆమె మేనుఁదొఱంగునను భయము. స్ఖలితకము = స్వల్పమగు ప్రణయభంగదోషము. కప్ప్రత్యయము అల్పార్థకము.

అలం – అర్థాంతరన్యాసము.

212. ఇందు కేమయినా ప్రతీకారము – సాగరికామరణము తప్పించుటకు ఉపాయము.

216. సాగరిక - (కన్నీళ్లతో నవ్వి) - "సింహళేశ్వరునిపుత్త్రికను, వత్సరాజునకు పత్నిగాఁ బంపఁబడిన దానను - అట్టినేను పరాధీననై సంకేతవృత్తాంతము బయల్పడ-

దేవిదండనమునకును — తదవమానమునకును పాల్పడనై - వానినుండి తప్పించుకొనుటకై ప్రాణములు విడువ జతనపడ వలసిన దాన నైతినిగా!" — అని ఈ తన సంవిధానమునకు తానే ఆశ్చర్యపడి సాగరిక నవ్వినది; ఈ విషమ పరిణామమునకు దుఃఖించినది.

226. అయ్యో! నాయనా! అయ్యో! అమ్మా! నేనిప్పుడు అశరణనై మందభాగ్యను మడిసిపోతున్నాను— ఈ సాగరిక మాటలు వాసవదత్తకును సమన్వయించుచున్నవి. రాజుయొక్క ప్రణయభంగమునకు పాత్రమగుటచే వాసవదత్త 'అశరణయు', మనస్వినికి అంతకన్న దౌర్భాగ్యము లేదు కాన 'మందభాగ్యయు'. అవసానదశలో దలిదండ్రులఁ దలంచుకొనుటయు, వేషమును, (రాజు భయపడు చుండినట్లే) ఆ ప్రాణత్యాగోద్యమమును — ఇట్లు వేషభాషోద్యమములెల్ల సాగరికను వాసవదత్తనుగా రాజు భ్రమింప ననుకూలపడినవి.

౬౧. పద్యము. తా. ఓప్రాణేశ్వరీ, నీవు నీమెడకు పాశము తగిలించుకొనఁగనే నాకు మృత్యువు సన్నిహితమగుచున్నది. ఇట్లు నీవుద్దేశించిన ప్రయోజనము (నీమృతి) కలుగనేరదు; కావున ఈ సాహసము మానుము.

పాశము=ఉరి. అపహృత+స్వ+అర్థము = కొట్టఁబడిన (= నెఱవేఱని) తన (సాగరికయొక్క) ప్రయోజనము కలది. ఇది యత్నమునకు విశేషణము. 'ప్రాణదయిత'- కావుననే నాయిక మరణప్రయత్నము రాజునకు స్వప్రాణాపాయకరముగఁ దోఁచినది. ఇష్టబంధుక్లేశము ఆత్మక్లేశము వంటిదే. కలికి = ప్రియురాలు.

అలం — పాశము కంఠగతమగుటయు (హేతువు) ప్రాణములు కంఠగతము లగుటయు (ఫలము) ఒకరియందే (=ఒక్కచోటనె) కలుగుట లోకప్రసిద్ధము. అట్లుండఁగా వేర్వేఱు చోటులందు ఆ హేతుఫలములు కలిగినట్లు చెప్పుటచే అసంగత్యలంకారము.

242. నాకు మరణానికి ఇటువంటి సమయము మళ్లీ దొరకదు - మరల రాజు సామ్ముఖ్యము దొరకినపుడు మరణమునకుఁగాక వివాహమంగళమున కైనది.

౬౩. పద్యము. నీకంఠమునుండి ఈ మాధవీలతాపాశము తీసివేయుము, నాకంఠమున నీబాహులతాపాశమును చేర్పుము అని భావము.

బాహుపాశము — పాశము కావుననే ప్రాణములను కట్టి నిలుప సమర్థము. అటులగ్న=కంఠమందు. 'కంఠగతప్రాణంబు' నిలుప బాహుపాశమును కంఠమున నిడుట ఆవశ్యకము. సుధాంగీ- కావుననే (తరలిన) ప్రాణములను నిలుపఁజాలును. గోల= ముగ్ధ, బాల- కావుననే ఆత్మహత్యారూపమగు వెఱ్ఱి సాహసము పూనుట. తరలిన=కదలిన.

బాహుపాశము - పాశశబ్దము ఇట శోభనార్థకము, అందమైన బాహువని యర్థము. అట్లై కర్ణపాశము. కచాంతమైనప్పు డది నిచయార్థకము.

ఇది మాలినీ వృత్తము. అతిత్వరితగతి కలది. ఉప్పతిల్లనున్న మహోపాయమును కేటుకున నిషేధింపఁబలుకు నావేగ సూచక సందర్భములందు 'న ఖలు న ఖలు' ఇత్యాది ప్రతిషేధాక్షర ప్రారంభముతోడ మహాకవులు ప్రకరణోచితముగ ఈవృత్తమును నిబంధించిరి. ఉదా—ఆశ్రమమృగమును చంపనున్న దుష్యంతుని వారించుకణ్వశిష్యునిచే ''న ఖలు న ఖలు బాణస్సన్నిపాత్యోయమస్మిన్'' అని కాళిదాసుఁడును, అట్లె నాగానంద రత్నావళీ రూపకములలో నాయికా కంఠపాశవిమోచనవ్యాపృతులగు నాయకులచేత శ్రీహర్షుఁడును చెప్పించిరి. ఇట్లే ఇందు చతుర్థాంకమునను ఇంద్రజాలకల్పితాగ్నినుండి సాగరికను రక్షించు వత్సరాజు వాక్యము మాలిని యందున్నది. ఇట్లు కవులు వృత్తౌచిత్యమును రక్షింతురు, సన్నివేశసౌభాగ్యమును పోషింతురు. శాస్త్రిమిశ్రులును తమ యాంధ్రీకరణమున నీమార్గమును లెస్సగ ననుసరించిరి.

251. ఇది మేఘములేని వృష్టి - ముందను కొనకయే కలిగిన సుఖాతిశయము.

252. అకాలపు సుడిగాలియై వాసవదత్తాదేవి రాకుంటే — ఆసుడిగాలి యీ వృష్టిని కొట్టుకొని పోయి నీతాపమును పూర్వమునకన్న హెచ్చు చేయనిచ్చునో అని భావము. ఇది వాసవదత్తరాకకు పూర్వసూచన. విదూషకుని భీతి సావకాశమని వాసవదత్తరాకచే నేర్పడినది.

265. ఆయనకు కనబడకుండా వెనుకవైపువెళ్లి కంఠము కౌఁగిలించుకొని ప్రసాదింప జేస్తాను-వాసవదత్త అట్లు చేయలేక పోయినను విక్రమోర్వశిలో ఊర్వశి చేసినది.

270. నీకు ప్రాణముకంటె ప్రియమైనదేవి - ౬౩ పద్యమున సంవాదము. - 'కంఠగతమయ్యె ప్రాణంబు కలికి నాకు, నీకుఁ బాశంబు కంఠసన్నిహిత మగుడు.'

272. ఓసీ అనృతము పల్కుచున్నావు - రాజు కపట దాక్షిణ్యము. ఈమాట చాటుననుండి వాసవదత్త వినుచున్నదని రాజు అనుకొనలేదు. విన్నదని తెలియఁగనే వైలక్ష్యము, ప్రణిపాతము, అధోముఖత్వము అతనికి సంభవించినవి.

౬౮. పద్యము. ఇందు వాసవదత్తవిషయమునఁ దాఁబ్రకటించిన యనునయములు ప్రేమను ప్రకటించునవిగ పైకి వాసవదత్తకు తోఁచినను - వానిని ఆమె మహాకులీనతకుఁ దగిన సేవాప్రకారములుగఁ దాఁజేసినట్లును ప్రేమచేతఁ గానట్లును రాజు దాక్షిణ్యమును ప్రకటించుచున్నాఁడు.

ఊరుపులన్ = నిట్టూర్పులచేత. ఉద్దవిడిన్ = మిక్కిలి. బొమలుచేరఁగన్ = కనుబొమలు ముడిపడఁగా - కుటిలములుకాఁగా. మౌనితన్ = మౌనముదాల్చినపుడు. అరహిన్ = అవిధముగా. కులజ+తా+అర్హ తకు = సత్కుల జాతత్వమునకుఁ దగినట్లు. రస+ఉద్ధురమున్ - కూరిమినో = అనురాగము మెండుకొన్న - ప్రేమనున్ననో, నీయెడనే = నీయందే-

(సాగరికయుందే) గ్రుచ్చితిక్ = తిరముగ పాదుకొల్పితిని - నాటితిని. తలోదరి - (తల + ఉదరి) = తనుమధ్య.

288. నామాటను నమ్మవేని చూచుకో యీపురితీగని - అని విదూషకుఁడు లతాపాశమును జూపుట తన్నుఁ గట్టఁద్రాళ్లు తాఁదెచ్చి కొనుటగా నసిపడి యున్నది. ఇది (36పుట, 151పం క్తి -) 'హతాశుఁడా, ఈమాట మరవకు' అను కాంచనమాల మాటల ఫలము.

౬౫. పద్యము. రాజు దేవి కోపవ్యాపారములను గూర్చి తలపోయుచున్నాఁడు,—

దేవి ముఖము రోషాతిశయముచే నెర్ర్యపుఁజూపులను కోల్పోయినది. దేవి మిక్కిలి బెదరించుటచేఁ గల్గిన వెఱపుచేత సాగరిక దుర్భర దుఃఖపరవశ యయ్యెను. నా చెలికానిని వసంతకుని దేవి చెఱపాలుఁ గావించినది. ఇం దేకార్యమును గూర్చి విచారింతును! నే నీమూఁడు దుఃఖముల మునిఁగి దిక్కుదోఁచనివాఁడ నైతిని. ఇంకను నాకు సుఖము కలుగునా?

కాంతాళము = ఈర్ష్య, రోషము, గోహరు = బెదరింపు - భయము; నిర్భగ్న + ఆర్తి = (దుఃఖముచే) పగిలినగుండెకలది (భరింపరాని దుఃఖాతిశయముగలది.) ముమ్మెత= మూఁడు + వెతలుఁ (మూఁడువ్యథలు) ద్విగుసమాసము. ద్విగువున నేకవచనంబు ప్రాయికంబుగ నగును.

305. దేవిని ప్రసన్నను చేయుటను లోఁగిటికే పోయెదను - దేవి ప్రసన్నురాలైనచో సాగరికకు దుఃఖనివృత్తియు చెలికానికి బంధన విముక్తియు అప్రయత్నముగ సిద్ధించును. కావున మొదట దేవీప్రసాదనమునకు రాజు పూనుకొనెను.

ప్ర వే శ క ము.

కథాంశము - రాణి సాగరిక నెటనో దాఁచెను. సాగరిక జీవితాశమాసి రత్నమాల నొక బ్రాహ్మణుని కిమ్మని పంపెను. అది వసంతకుఁడు రాజు నూఱుటకై పరిగ్రహించెను.

2. రత్నమాల కేలఁగొని సబాష్పు సుసంగత ప్రవేశించును-రత్నమాల రత్నావళి యొక్క యభిజ్ఞానమునకు సాధనముగా మొదటినుండియు నాటకమున నిబంధింపఁబడినది. వత్సరాజుకడకు తరలునపుడు సింహళేశ్వరుఁడు రత్నావళికి దానినిచ్చెను. పుట 50. పంక్తి 318. అప్పటినుండి యామె దానిని ధరించి యుండినది. ఈహారము మిగుల ప్రసిద్ధముగఁ గాన్పించుచున్నది. సింహళరాజపుత్త్రికి రత్నావళి యను పేరు ఈహారము చేతనే కలిగియుండఁ బోలును. కౌశాంబివర్తకుఁడు సింహళమున ఆ మహాప్రసిద్ధహారమును జూచి యుండును. కావుననే అతఁడు 'యూనభంగ ఘనోన్నత్థితను' రత్నావళిని

ఆరత్నహారముచే గుర్తించి (41పుట. 7పంక్తి.) యౌగంధరాయణుని కడకుఁ జేర్చెను. వత్సరాజాంతఃపురమున నుండినపుడును ఆమె దానిని ధరించియే యుండెను. మహా విభవోత్తరమైన వత్సరాజాంతఃపురమున ఆరత్నమాల యెవరికిని విస్మయము గొలుపమి సైజము. ప్రాణముపై నిరాశగొని సాగరిక అమూల్యమును దానిని బ్రాహ్మణుని కీయఁ బంపెను (42పుట. 8పంక్తి). వసంతకుఁడు రాజునూఱటకై దానిని పరిగ్రహించెను (43పుట. 35పంక్తి). తాను సదామాచి ధృతింబొందుటకై రాజు దానిని వసంతకునే ధరింపుమనెను (45పుట. 45పంక్తి). అతనిమెడనున్న రత్నమాల రత్నావళీ ప్రత్యభిజ్ఞాన మునకు వసుభూత్యాదుల కుపకరించినది. 50పుట. 318పంక్తి, 55పుట. 455 పంక్తి.

శాకుంతల నాటకమున అంగుళీయకము వలెను, మృచ్ఛకటిక నాటకమున మృచ్ఛ కటి వలెను, కుందమాలలో కుందమాల వలెను స్వప్నవాసవదత్తలో ఘోషవతి వలెను రత్నావళీనాటికయందు రత్నమాల కథానిర్వహణమునకు లెస్సగా తోడ్పడినది.

29. ఈవాక్యము విదూషకుఁడు కోమలభావయుతుఁడనుటకుఁ దార్కాణ.

చతుర్థాంకము.

కథాంశము - వసుభూత్యాదులు రాజదర్శనము చేసికొనుట - ఇంద్రజాలము - ఐంద్రజాలికాగ్నినుండి రాజు సాగరికను తప్పించుట-రత్నావళియభిజ్ఞానము- వివాహము.

౬౬. పద్యము. తా. నేను దేవికి ఎంతయు సంతోషము గొల్పునట్లు వర్తించి ఆసక్తి కనుపఱచినను, ఎంతతియ్యఁగఁ బల్కినను, ఎన్నికపటశపథములు చేసినను, ఎన్నిమాఱులు పాదములపైఁ బడినను, ఎంతసిగ్గు గనుపఱచినను, సఖులు మాటిమాటికి ఎంత యోదార్చి నను, దేవి రోషము మానదాయెను. కాని ఏడ్చి యేడ్చి దేవి ఎట్టకేని తనంతతానే కన్నీటి వెల్లువలచేత తనకోపమును కడిగివైచికొనెను.

హారుసము. రూ. అరుసము - ప్ర. హర్షము; హేళి = ఆసక్తి; బాస = శపథము, ఒట్టు; విలక్షత = సిగ్గరితనము. ఆక్రియను తెగలుపవాయెను = ఆవిధముగా ప్రసన్నురా లిని చేయలేక పోయెను. రోదనము దుఃఖశాంతికి అద్భుతోపాయము.

“ వెల్లిదరులఁ బొరలి పొల్లు కల్లోలమా
కొలనిఁ ద్రెవ్వనీక కలుఁకు గాచు ;
శోకవేగమునకు క్షోభించు డెందముగా
విలపనంబు గాచు ప్రీలనీక.   ఉ. రా. చ. అం. 3.

“She must weep or she will die”   Tennyson.

౬౬ వ పద్యమునఁ జెప్పిన 'ముత్పాతలో' మొదటిది దేవికోపము నివర్తిల్లినది.

అలం— దేవి ప్రసాదము అను కార్యమునకు రాజు యొక్కయు, చెలుల యొక్కయు, సాంత్వన ప్రయత్నములు అను కారణము ఉండఁగా, రోదన రూప కారణాంతరము చెప్పుటచే ఆకార్యసిద్ధి సులువాయెను గావున సమాధి.

8. ఇట్లు దేవి ప్రసన్నురాలైనందున — దేవి సాగరికను దాఁచి రాజునకీక నామె లభింపదను విశ్వాసము పెంపునఁ బ్రసన్నయైనది.

9. సాగరికచింత యొకటే - ౬౬వ పద్యములోని 'ముత్పాత' యందు రెండు మిగిలి యున్నను దేవి ప్రసన్నురాలైనది కావున, వసంతకుని తోడ్తోన చెఱనుండి ఆమె విడిపించునని అనుకొని రాజు 'సాగరికచింత యొకటే నన్ను బాధించుచున్నది' అని తలఁచెను. మఱియు నేదేది యనుభూతమైనప్పుడు అది యొక్కటివోలె దుఃఖము హృదయము నంతయు నాక్రమించుట సైజము. సాగరికను గూర్చిన చింతకు కారణము తర్వాతి పద్యమున చెప్పఁబడినది.

౬౭. పద్యము. తా. పద్మంపు లోరేకు వోలె మృదుతరమైన మేనుగల నాప్రియురాలు నే ననురాగంపుఁ గ్రొత్తలో బిగ్గ కౌఁగిలించినపుడు ద్రవీభూతయై, అప్పుడు మదన బాణము లొనరించిన రంధ్రముల మార్గమున నాహృదయమును చొచ్చినదని నాతలంపు.

సుకుమారతనువు — కావుననే కరఁగుట. తామరసగర్భ — లోరేకు మఱింత కోమలము. ("మొగలి లోరేకును శిరత్తు సెగయుఁ బోలె = శరదిజ ఇవ ఘర్మాః కేతకీ గర్భపత్రమ్." ఉ. రా. చ.) నవరాగ — నవము కావుననే గాఢము, ద్రవీకరణ సమర్థము. తూంట్లవెంట — జల్లెడలో నీటివలె. మన్మథుఁడు హృదయమును జల్లెడవలె తూంట్లు పడు నట్లు కొట్టెను. అందుచే నామె (దయిత) కరఁగి యతనిహృదయమునఁ బ్రవేశించినది. కౌఁగిలించుకొనక పూర్వము దారిదొరకలేదు. కౌఁగిలించుకొనఁగనే అపూర్వమైన యనురాగాతిశయముచేత ఆమె స్త్రీసై సులువుగా అతని హృదయమును ప్రవేశించినది. 'వెన్నవలెం గరంగు నలివేణుల చిత్తములు' ఇత్యాది స్థలములందు చిత్తము కరఁగుట ఎట్లౌపచారికమో అట్లే 'దయిత' కరఁగుటయు. రెండు చోటులను కరఁగుటకు లక్ష్యార్థమున తాత్పర్యము.

సాగరిక రాజునం దంతర్లీన యౌటచే సాగరికచింత యొక్కటే బాధించుట. అందులకే 'ఏలయన' అని ఇదికారణముగఁ జెప్పఁబడినది. కడమవి అంతర్గతములుకాని కారణమున నట్లు బాధించుట లేదు.

12. నా విశ్రామస్థానము = నాకు ఊఱట ('విశ్రామో హృదయస్య' = 'మనం బెందాఱడిల్లుక' ఉ. రా. చ.)

13. ఎవరితోఁ జెప్పుకొని బాష్పములు విడుతును! — తనకష్టమును ప్రియజనముతో చెప్పికొని దుఃఖించుటకూడ మనసునకు ఊఱట గల్పించును. వసంతకుఁడు ప్రతి

క్రియ్య నుపదేశించుటకును, చేయుటకును గూడ సమర్థుఁడు. అందుచే రాజునకు ఆశ్వాస ప్రారణము.

16 - 17. కృశించిపున్నా...ప్రకాశిస్తూవున్నాడు - విదియ చంద్రునిలో కార్శ్యలావణ్యములు ప్రస్ఫుటములు. చంద్రుని కాంతి యెల్ల నొక్క గీఱలో పైకుబుకుటచే లావణ్యాతిశయము; ఓకటి పెల్లిదము గూడ కాంతిని హెచ్చించును.

'ద్వితీయాచంద్రః' అనుదానిని వీరేశలింగము పంతులవారు 'రెండవచంద్రుఁడు, అని తెలిఁగించినారు !

విరహకార్శ్యము లావణ్యమును హెచ్చించు ననుటకు సంవాదములు,—

"అలఁతం జింత నని ద్రతాంత నయనుండై స్రుక్కియున్ భాసిలున్
గలయం జెక్కిన హీరమోయన నలక్ష్యత్యామశన్ స్వప్రభన్." శాకుం. 2.

"ప్రియాయాః స్ఫాబాధం తదపి కమనీయం వపురిదమ్" శాకుం. 3.

వేసఁగితాపము, మదనతాపము ఈరెండును తాపనమున సమానములయ్యు, లావణ్య సౌభాగ్యమును మదనతాపమే కల్గింపఁజాలునని శాకుంతలమున నిట్లు చెప్పఁబడినది.

'సరియే గావునఁ గామఘుర్మరచితోష్మం బైన వేసంగికిన్
దరమే జవ్వనులం దొనర్ప నపరాధంబిట్లు కాంతంబుగాన్.' శాకుం. 3. అం.

18. వర్థిల్లుతున్నావు – లన విముక్తి రాజుభాగ్యమని వసంతకుఁడు పల్కుట అతని హాస్యశీలతకుఁ దగియున్నది.

23. నీ వేషము చేతనే – చూ. పుట. 42. పం 15-16.

26-27. అప్రియమనఁగనే రాజునకు సాగరిక మృతించినపనియే తోఁచినది. 'అతిస్నేహము పాపశంకి' శాకుం. 2.

ఉగా. పద్యము. దక్షిణుఁడు=1 దక్షిణదిక్కు (యమస్థానము) ను గూర్చి పోయినవాఁడు, అనఁగా మృతుఁడు. 2 దయగలవాఁడు. దక్షిణుఁడు కానివాఁడు (ఉభయార్థములందును) అదక్షిణుఁడు.

నను నదక్షిణున్ – రాజు అదక్షిణుఁడు. 1 ప్రియ సాగరిక మృతినొందినను మృతినొందనివాఁడు, 2 కావున సాగరికపై దాక్షిణ్యము లేనివాఁడు.

ప్రాణములను దక్షిణులరగుఁడని రాజు ప్రార్థనము— ఏనపలెఁగాక, సాగరిక వెంటఁ బోయినచో వానికి దక్షిణదిశాగమనము (= మృతి), దాక్షిణ్యము కలుగును.

తా. ఓ నాప్రాణములారా, నేను మిమ్ము వదలక (సాగరికతోడఁ బోవక) నిర్దయుఁడనై యున్నాఁడను; మీరు అట్టి నన్ను వదలి సాగొదను, (సాగరిక వెంటఁ బోయి)

ఆ నా ప్రియయెడను దయావంతుల రగుదు. వీరు మూర్ఖులై తరస్నిన చో ఇప్పటికే దూరమేగిన యీ మదగజయానను గలసికొనఁ జాలరు. ఇంతటిలో వడిగాఁ బోయి నచోఁ గలసికొనఁ గలరు.

మత్తేభయాన — ఇది మందయానమునకు స్ఫోరకము. కావుననే — ఇంక నాలస్యము చేయక వడిగాఁ బోయినచో కలసికొనఁ గలరని చెప్పఁబడినది. ఈ నుండి మనార్థము సుప్రసిద్ధము. —

"మదగజరాజయాన మదమంథర బంధుర యానవామనముల్." కవిక్ష్మి. I

మఱి, 'గజఇవా వ్యాకులితవాపి ద్రుతంగ త్తుంశీల యస్యాః తస్మాత్ సతి విలంబే యుష్మాభిః ప్రాప్తుమశక్యా ఏవ" — అను శారదారంజన రే వ్యాఖ్యను బట్టి మత్తేభయానత్వము శీఘ్రగమన సూచకము. (కాని దీనికి ప్రమాణాంతరము మృగ్యము.)

చెడుదురు = కోల్పోవుదురు ; వెడఁగు = అవివేకి ; జడుఁడు, మూర్ఖుఁడు.

౬౯. తా. పద్యము. ఈరత్నములు ప్రియాకంఠాశ్లేషమును పొందియు వెంటనే దానిని గోల్పోయి, తనవలెనే ప్రియా కంఠాలింగనమును పొందియు వెంటనే దానిని గోల్పోయినట్టి నాశరీరమును — సమానమైన కష్టదశలో నెచ్చెలివలె — ఓదార్చుచున్నది.

సమదశలో — రాజు శరీరమునకును, రత్నమాలకును దశాసామ్యము సాగరికా కంఠాశ్లేషమును బొందుటయు, వెంటనే కోల్పోవుటయు. 'సమదశలో సఖవలె నోదార్చు'- సమాన సుఖదుఃఖములు గలవారు ఆకారణమున నెచ్చెలులై అన్యోన్యము ఓదార్చుకొనుటో, పరామర్శించుకొనుటో ప్రసిద్ధము.

'అడిగినవారు ప్రాణసఖు లాత్మసమల్ సమఖేద మోదనల్. శాకుం. సమఖేదమోదనత్వము స్నిగ్ధత్వము. ఇట్లే శాకుంతలమున దుష్యంతుఁడు ప్రియాకరపరిభ్రష్టమైన యంగుళీయకమునుగూర్చి పరిదేవించెను.

45. వయస్యా, నీవుదీనినితాల్పుము - తానే ఆరత్నహారమును ధరించినచో రాజునకు దానిని కనుచు ధృతింజెంద వీలులేదు. కావున నతనికిఁగన్పడునట్లు వసంతకుఁడు ధరించును. పిమ్మట వసుభూతి విదూషకుని మెడలో దానిని జూచి శంకించుట సుకర మయ్యెను.

53. ఈ విజయవర్మ వృత్తాంతము ప్రథమాంకాదిని యౌగంధరాయణుని విష్కంభకములో కలదు. ఇట దాని వర్ణనము బాభ్రవ్యవసుభూతుల ప్రవేశమునకు.

రుమణ్వంతుఁడు — వత్సేశుని సర్వసేనాపతి.

65. గజ తురగ పదాతి — పర్వతదేశముకావునరథము లుజ్జగింపఁబడెను.

66. పన్నం దొడంగిలిమి = సిద్ధపఱుప సాగిలిమి.

70. ఓయి, వడివడిగా చెప్పి ముగించు. నాగుండె అదురుతూ వుంది – విదూషకుని భీరము! రాజు తనమనసు సాగరికయందే యున్నను, మర్యాదకై 'విరివిగా వినఁగోరుచున్నాను' అని యన్న మాటపై విజయసేనుఁడు ఎంతచెప్పునోఅనుకొని సంగ్రహింపుమనుటకై 'నాగుండె...'అని విదూషకుఁడు పలుకుట.

౭౦. పద్యము. తా. ఆ కోసలరాజు శౌర్యము దీపింప వింధ్యదుర్గము వదలి రుమణ్వంతుని ఎదిరించెను. మఱియొండు వింధ్యముచేతనుంబోలె తన గజబృందముచే నతఁడు (వైరిబలముల) నలుదెసల నాక్రమించెను. అతని మదగజములు మన కాల్బలములను నుగ్గుచేయఁగా, రుమణ్వంతుఁడు బాణవర్షములు గురియుచు, తాను కోరిన కార్యము (కోసలుఁడు వింధ్యమును వెడలివచ్చుట) సిద్ధించుటచే విజృంభించి వేవేగ ఒక్కఁడే వింధ్యుని యుద్ధమున నెదుర్కొనెను.

వింజము. ప్ర. వింధ్యము; లాఁతి వింజమునన్ - పూర్వ మొక వింధ్యము దిక్కులు గ్రమ్ముటచే, ఇప్పుడు మఱియొండు వింధ్యము చేతనుం బోలె; గజత = గజ సమూహము. గజసమూహమునకు వింధ్యపర్వతముతో నౌపమ్యము; ఒత్తుచున్ = ఆక్రమించుచు; దంతులు=ఏనుఁగులు; త్రచ్చు=నుగ్గుచేయు; అంపఱ (అమ్ము+పఱ) బాణసమూహము; పేర్చి=విజృంభించి; కదిసెన్ = మార్కొనెను; ఎక్కటిన్ = అసహాయశూరుఁడైన; రిపున్=శత్రువును.

అలం— 'లాఁతివింజమునన్' అనుచో నుత్ప్రేక్ష.

2. పంక్తిలో సరసయతి.

౭౧. పద్యము. బోమిడికములు = కిరీటములు, హత్తి = తగిలి; నెత్తులు-అగలెన్ = తలలు పగిలినవి; మొత్తుల...మఱువుల్ = ప్రహారణములచే నగ్నికణములు రాలఁగా, కవచములు మ్రోఁగినవి.

౭౨. పద్యము. గుంటెయిడి కోసిరి- గుంటె=దున్నుట పైరుకోయుట మున్నగు సమయములయందు కర్షకులు చేసికొను భూవిభాగము. గుంటెయిడి = మునుము పెట్టి, వరుస పెట్టి, కోసిరి = (పైరునుబోలె) సైన్యములనెల్ల ఖండించిరి. ఒంటరీలు (ఏ. ఒంటరీఁడు) = అసహాయశూరులు. ఇరుపరిన్ = ఉభయసైన్యములను; (పరి = సేన- "పరిసను దెంచి గోగణము పట్టె" విరాటపర్వము) చదియు=చచ్చు; వహింతకారి=జెట్టికాఁడు, శూరుఁడు; ఊక్కుమడఁచెన్ = సంహరించెను.

యుద్ధవర్ణన తిక్కనమార్గమున నాంధ్రీకృతము. పటిమ రక్షితము. వింధ్యుని 'మత్తద్విపస్థః,' రుమణ్వంతుని 'ఆహూయాజిముఖే' అను విశేషణములు తెలుఁగులోలంపములు.

87. బళీ! కోసలపతీ! బళీ—శత్రువిక్రమ శ్లాఘచే నాయకుని మహౌదార్యము పరిస్ఫుటము.

పురుషకారము = పౌరుషము, విక్రమమని భావము.

90. పిండ్లు = సమూహములు (ఏ. పిండు)

92. వ్యాఘ్రపాదము యొక్క విభవమును జూపుము — తగినట్లు బహూకరింపుము అని భావము.

98. ఉజ్జయిని ...ఐంద్రజాలికుడు — వాసవదత్త రాజునకు ఐంద్రజాలికుని పంపుటకు వాడు ఉజ్జయిని వాడను పక్షపాతము కారణము. చూ, 18 పుట. 265 పంక్తి. సాగరికమరులనుండి మఱలించి రాజు మనసును వేఱురీతి వినోదపెట్టుటయు దేవి యుద్దేశము. దేవి తనయూరివాడని పక్షపాతము వహించి, తప్పక రాజదర్శన మిప్పించి, అంతిపురమున ఇంద్రజాల ప్రయోగమునకు అవకాశము కల్పించునని, యౌగంధరాయణుడు ఉజ్జయిని యైంద్రజాలికుని సాధించెను.

101. మాకును ఐంద్రజాలికునియందుఁ గుతూహలము కలదు—రాజునకుఁగూడ సాగరిక వర్తమానస్థితిని ఇంద్రజాలమహిమచే కనుఁగొనుటకు కుతూహలము కలదుగదా.

౭౩. పద్యము. ఇంద్రజాలము = మాయ, కపటమొండె; 'జాలం కపటోప్యస్త్రమ్' హాలాయుధుఁడు. ఇంద్రకృతమైన జాలము(=మాయ)ఇంద్రజాలము-నేర్చినవాఁడు ఐంద్రజాలికుఁడు. శంబరుఁ డు=మాయలలో పేరెక్కిన యసురుఁడు, మన్మథుని చేఁ జంపఁబడెను.

౭౪. పద్యము. వాయువయస్యుఁడు = అగ్ని ; సరిమధ్యాహ్నము = మట్టమధ్యాహ్నము. హల్లీసములు=నృత్యవిశేషములు. చదలన్=ఆకాశమున; దరిసింతు=కాన్కపెట్టెదను, చూపెదనని భావము. గురుని మంత్రమహిమ గుఱికి రాఁగ = నాగురు వుపదేశించిన మంత్రముయొక్క ప్రభావమున; గుఱికి రాఁగ = నిర్ణయమునకు రాఁగా, లెక్కకురాఁగా, (ప్రకటముకాఁగా)

ఈవు దేనిఁజూడ నిచ్చగొనుదో...దాని దరిసింతు—రాజు చూడఁగోరునది సాగరికను. ఆమెనే తెచ్చి చూపెదనని ఐంద్రజాలికుని భావము.

261. భద్రా = మంచివాఁడా, శుభదర్శనుఁడా.

262. విజనము = పరజనము లేకుండ.

271. గర్జిల్లుచున్నాఁడు — (=బీరములుపల్కుచున్నాఁడు) మఱి చినుకుపడునో లేదో (=ఇతని విద్యను ఇటనే చూతముగాక.)

౭౭. పద్యము. చంద్ర+ఆపీడుఁడు = (ఆపీడమనఁగా శిరోమాల్యము) చందురుని సిగదండఁగా గలవాఁడు, శివుఁడు; శార్ఙ...ందు - శార్ఙ=వింటిని, గదా=గదను, అసి=ఖడ్గమును, చక్ర=చక్రమును, 'గ' = బొందిన, చతుర్హస్తుండు = నాల్గుచేతులు గల వాఁడు; ఐరావణము = ఐరావతము, ఇంద్రుని యేనుఁగు. మంజీరము = అందె.

కి బంతిలో ప్రాదియతి.

283. అపవారించి = ఇతరులు విననట్లు.

284. ఈతని సంతోషంతో నీకుపనిపుంటే = పుష్కలముగా పారితోషికము కావలయునేని. ఐంద్రజాలికునికి ఇప్పుడు విదూషకుఁ డుపదేశించినది పూర్వమే యౌగంధరాయణుఁ డుపదేశించినాఁడు. ఆ ప్రకృతము సాధింప సమకట్టియే ప్రత్యాయనార్థము ఐంద్రజాలికుఁడు ఈయద్భుతములఁ దొలుతఁ జూపుట.

288. బాభ్రవ్యుఁడు = వత్సరాజు కంచుకి. బాభ్రవ్యుని రాకయందు సాగరికను గూర్చి (జేని) విస్మృతి అంగియొక్క యననుసంధానము అను దోషమునకు ఉదాహరణముగా నుక్తము. అం. సా. ద. 2 పరి.

289. శోభన ముహూర్తము- కోసలుని విజయముచే.

290. కార్యశేషములు— ఇట నాటకములో కొఱవడిన కార్యములు. 1 మంత్రి చేయవలసిన కార్యము. 2 తాను వచ్చులోపల తన నీతి ప్రయోగమెల్ల రాజునకు తేటపడుట. 3 ఇంద్రజాలముచే సాగరికను వసుభూత్యాదులు చూచి గుఱుతు పట్టుట. 4 రత్నావళి వృత్తాంతమును రాజెఱుంగుట.

297. ఇంకొక్కటి— విదూషకుఁడు హెచ్చరించినది, సాగరికా ప్రేక్షణమునకై యౌగంధరాయణుఁడు పన్నినది— ఐంద్రజాలికాగ్ని. ఏలినవారు అవశ్యం చిత్తగించవలెను- యౌగంధరాయణుఁడు ఐంద్రజాలికునికి తప్పక చేయవలసినదిగా నాజ్ఞాపించిన మాయాగ్నిజాలమును వసుభూత్యాదుల రాకచే-రాజు చూచునో చూడఁడో అని ఐంద్రజాలికుఁడు 'అవశ్యం చిత్తగించవలెను' అని పలికెను.

298. కానీ తర్వాతచూచెదము— రాజు ఇంద్రజాలమని తెలిసి కాదు గాని, ఎట్టకేని తర్వాత చూడగనే చూచెను.

299. నీవువెళ్లి...బహుమానమియ్యి— ఈ కారణమున ఇంద్రజాలము పూర్తి యని మఱి చూచుట లేదని తోఁచుటకు. అట్టితలంపే కల్గనిచో తర్వాతి యంతఃపురాగ్ని యథార్థమను భ్రాంతికలుగదు. దాని ప్రయోజనము నెఱవేఱదు.

301. వసుభూతిని తోడ్కొనిరమ్ము — వసంతకుఁడు రాజసఖుఁడుగాన వసుభూతికి ప్రత్యుత్థానసత్కారము చేయ నర్హుఁడు. దానిచే రాజుద్దేశించిన ప్రయోజనము మఱొకటును కల్గినది. అదేదన, వసుభూతికి రత్నమాలను గూర్చిన సంశయము.

303. బాభ్రవ్యుఁడును...వసుభూతియు ప్రవేశింతురు — ఇంద్రజాలమునకు ముందే వసుభూత్యాదులను ప్రవేశపెట్టియుండిన రాణి రాకకై 'విజనము' చేయించుటలో వారెల్లరు నట నుండక పోవుదురు. ఇప్పుడు దేవివచ్చిన తర్వాత ఆయక్కఱ లేదు.

32. పద్యము. జయహస్తి = రాజు విజయమంగళ సమయములం దారోహించు భద్రగజము ; డెల్లపోయి=ఆశ్చర్యముచే డిల్లపడి, గిలికి=సంగీతమునకు ; హృదయు=పరవశుఁడ

నై, నిర్విణ్ణుఁడనై ; రాజగోష్ఠీః = సామంతరాజుల సల్లాపములను. సాద్యస్క = అప్పుడు కల్గిన, విస్మయ = ఆశ్చర్యముచేత, విస్మారిత = మఱచునట్లు చేయఁబడిన, సింహళేంద్రుని యొక్క, మహైశ్వర్యుండనై = గొప్పయైశ్వర్యము గలవాఁడనై ; (సింహళేశ్వరుని యైశ్వర్యము గొప్పది, కాని వత్సరాజు నైశ్వర్యముకడ నది లెక్కకు రాదాయెను.) కక్ష = కల వాకిలిముందరి చావడి. అందే ఇవెల్లను చూచుట. రాజభవనంపు వాకిటిముందరి చావడి యే ఇంత యద్భుతములతో నిండియున్నప్పుడు రాజభవన మెట్లుండునో కదా. ద్వాస్థుఁడు - (ద్వార్ + స్థుఁడు) ద్వారపాలకుఁడు. (సింహళేశ్వరుని మంత్రికి వింత యౌఁగాని వత్సరాజద్వారపాలకునికి అచ్చోట సర్వము నిత్యపరిచితమే). ద్వారప్రదేశ మునందే యపూర్వములఁ జూచు నద్భుతపాటుచూచి అచటి ద్వారపాలకుఁడు నన్ను నవ్వునట్లు నేనొక పల్లెటూరివాఁడనైతిని. గ్రామ్యుండః - పల్లెటూరివాఁడు నగరమునకు వచ్చి తాను మున్నెన్నఁడుఁ జూచి యెఱుంగని యందలి వింతల నాశ్చర్యముతో నోరు దెఱచుకొని చూచుట ప్రసిద్ధము.

ఈ బంతిలో నిత్యసమాసాఖండయతి. 'ద్వే అరే పార్శ్వే యస్యతత్ ద్వారమ్'.

అలం— ఉదాత్తాలంకారము.

ఇట వత్సేశ్వరుని ప్రభావము సింహళేశ్వరుని ప్రభావమునకన్న హెచ్చని వసు భూతిచే చెప్పించుట 318 పంక్తిలో అతనికి రత్నమాలావిషయమున జనించిన సందేహ మునకు— 'ఎన్నెన్నియో రత్నములుండెడి యంత విభవంపు రాజగృహములో ఆభరణముల పోలిక అరుదు గాదు' అను సమాధానము కుదురుటకు.

26. పద్యము. ఆనందాతిశయముచేఁ గల్గిన యవస్థావిశేషములు ముసలితనము నకు సహజములైన యవస్థావిశేషముల మెండుగొల్పినవి.

హర్షముచేఁ గల్గిన భయము ముసలితనపు వణఁకును హెచ్చించినది. హర్షముచే గల్గిన బాష్పము(ఆనందబాష్పము)ముసలితనముచే మొదలే మందమైన చూపును మఱింత తగ్గించినది. హర్షముచేఁ గల్గెడు డగ్గుత్తిక ముసలితనపుఁ గొతుకుఁదనముచే మొదలే మోదువాఱిన మాటను మఱింత మోదుపడఁ జేయుచున్నది. ఇట్లు చిరకాలమునకు రాజ దర్శనముచేఁ గల్గిన హర్షము ముసలితనమునకు తోడ్పడుచున్నది.

కొతుకుఁదనము = అక్షరములు ఉచ్చారణలో జాఱిపోవుట. జడపఱుచు = మొద్దు పడఁ జేయు.

హర్షము — ఇష్టప్రాప్తివలన కలుగు మనఃప్రసాదము, అశ్రుగద్గదభయకంపాది కరము. అం. సా. ద.

327. అతిశ్రేయస్కుఁడవు = అతిప్రశస్తుఁడవు. 'శ్రేయో ముక్తౌ శుభే ధర్మే ఽతి ప్రశస్తే చ వాచ్యవత్.' మేదిని.

336. వత్సరాజునకు తుల్యుఁడగు పుత్త్రుని— వాసవదత్తకు నరవాహన దత్తుఁ డుదయించి విద్యాధరచక్రవర్తి పదమునకు పట్టభద్రుఁడయ్యెను. అతఁడే కథాసరిత్సాగర నాయకుఁడు.

353. సీమామమంత్రి— మూ. 'త్వదీయమాతులామాత్యః'. మఱి, 461 వాసవదత్త 'నాచెల్లెలు రత్నావళియా?' 466 'చెల్లెలా,' అని తన మాతులుఁడైన సింహళేశ్వరుని పుత్త్రిని రత్నావళిని సంబోధించుచున్నది. ఇదెట్లు? లోకమునందు గోత్రభిన్నతను బట్టి వివాహసంబంధములు జరుగుటయు తొంటివరుసలు తాఱుమాఱగుటయు, అట్లయ్యు అవి పిమ్మటను వ్యవహారమున పూర్వరీతినే యుండుటయుఁ గలదు. ఇటను అట్లే సమాధేయము. ఒండె, ప్రియదర్శికలో సమసన్నివేశమున 'మాతుల' అనుటకుమాఱు 'మాతృష్వసృపతి' అనికలదు. ఆపాఠమే ఇటనుం దగునేమొ.

355. అనృతము—పైని వసుభూతిచెప్పిన వృత్తాంతము యౌగంధరాయణుఁడు రాజునకుఁ జెప్పలేదు. అందుచే రాజు దానిని అనృతమనుట.

వాస.— (విమర్శించి)— వాసవదత్తకు తనబంధువగు సింహళేశ్వరునిమంత్రి అనృతము చెప్పుచున్నాఁడనుట ఇష్టము కాదు. యౌగంధరాయణుఁడును మహామతియౌటచే గౌరవపాత్రుఁడు. అనృతము చెప్పుచున్నాఁడనుట సుసంభవముగా తోఁపలేదు. 'ఎవరు అనృతము పలుకుచున్నారో నేనెఱుంగను' అని యామె పలికెను. రత్నావళీవివాహము రాణియెఱింగినదే కావున 'విమృశ్య' అనుటకుమాఱు 'విహస్య' అను పాఠమును రేఁ పండితుఁడు స్వీకరించెను. కాని, ఇట నీయుద్వేజక సందర్భములలో 'విహసించి' అను పాఠము సముచితము కాదు.

358. లావాణకమున నిప్పులో దేవి కాలిపోయినదని ప్రవాద పుట్టించి— ఈ వృత్తాంతము కథాసరిత్సాగరమున నిట్లున్నది,— "దేవిని నృపుని యుక్తిచేత లావాణకమునకు తోడ్కొని పోవుదము. అదే మగధదేశమునెల్లను తాఁకుచుండు మనదేశము. అది వేటకు అనుకూలము. మనదేశముగాన అందు రాజు దేవియొద్ద లేని సమయము సులువుగా దొరకును. అట్లు అతఁడు లేనప్పుడు అంతఃపురమునకు నిప్పుపెట్టి మన యాలోచన జరిగింపవచ్చును. దేవిని కొనిపోయి యుక్తిచేత పద్మావతియింట నుంచెదము. గుప్తముగా నచ్చటనున్న యామెశీలమునకు పద్మావతియే సాక్షిణియగును."

360. సంబాధలోపము=వత్సరాజుతో బాంధవ్యము భంగమౌట.

365. చెల్లెలా రత్నావళీ- (పుట 51-353 పం.) వ్యాఖ్య చూ.

366. ఓడఁగిలియు... —ఆకారణముచే నీ చెల్లెలు రత్నావళియు సముద్రము నుండి గట్టెక్కి బ్రదికియుండవచ్చునని భావము.

372. బాభ్ర—దేవాదినుము- బాభ్రవ్యుఁడు ఏమిచెప్పియుండునో! అతనికి రత్నావళి తర్వాతి వృత్తాంతము తెలిసియుండుగా! యౌగంధరాయణుని పంపున నూర

కుండి యుండునా? కాకున్న బాభ్రవ్యుఁడు అంతకాలము వసుభూతితో నుండుటేల?

౮౦. పద్యము. తా. ఈయగ్ని పైకెగయుచున్న జ్వాలలచేత పైమేడలకు బంగారు శిఖరములయందమును కల్పించుచు, మిక్కిలి మండి పైకెగసి ఉద్యానవనమున చెట్ల కొనల సమూహమును మాడ్చుచు, క్రీడాపర్వతమునకు దట్టంపుఁబొగమొత్తములచే నీటితో నిండిన కారుమబ్బుల పోల్కమును కల్గించుచు, కాలిపోవుదుమని (యంతఃపురము లోని) స్త్రీలెల్ల భయపడుచుండ అంతఃపురమును భీతిగొల్పుచున్నది.

మేలుమచ్చులు=చంద్రశాలలు, శిరోగృహములు, మిద్దె పైయంతస్తులు; క్రేపులు =శిఖరములు **Turrets**; అంగు=అందము; బంగరుక్రేపుల-అగ్నిజ్వాలలు ఎత్తుగఁ బోను పోను సన్నగవ్యాపించున కోట చేతను, బంగారువన్నె గలవి యగుట చేతను; కేరి=ఎగసి, విజృంభించి; కమర్చు=మాడ్చు; ధూమ్య=ధూమముల సమూహము; అవరోధము=అంతః పురము; కేళిగిరి=క్రీడాపర్వతము. పూర్వపురాజులు విలాసవిహారార్థము ఒకకొండను నిర్మించుకొనువారు. 'కృత్రకాద్రికందరా కేళీసిగూహన హేళా పరస్పరావేల్లనములు.' పారిజాత. ౭-౧.

ద్రుమాగ్ర-అనుటచే ఎంతో యెత్తునకు వ్యాపించెనని తేటపడును.

౮౧. పద్యము. వాదు=కింపదంలి. 358 పంక్తి. వ్యాఖ్య చూ.

388. సాగరిక అంతఃపురములో- గనిచే రాణి యుజ్జయినికి సాగరికను పంపె ననుమాట కల్లయని స్పష్టము.

391. అకారణముగా=అప్రశస్తకారణమునకై. "తత్ సాదృశ్య మభావశ్చ తదన్యత్వ న్తదల్పతా అప్రాశస్త్యం విరోధశ్చ నఞర్థాః షట్ ప్రకీర్తితాః." ఇట చేటి ప్రాణము రక్షించుట అప్రశస్తకారణము; శలభవృత్తి=మిడుతవృత్తి- మిడుత తాన అగ్నిలో దుమికి చచ్చును. సాగరికాప్రాణరక్షణార్థము పోవు రాజును ఆమె రత్నావళి యని తెలియక వసుభూతి వారించెను.

393. ఓయి సాహసం చెయ్యకు- విదూషకునికిఁ గూడ అది ఇంద్రజాలకల్పి తాగ్ని యని తట్టినది కాదు.

౮౨. పద్యము. వెలిచెదవు=విస్తరింపఁజేసెదవు; జ్వాలోచ్చయంబుల్=మంటల మొత్తములు; కలికి వియుతి చిచ్చు=ప్రియావిరహాగ్ని.

ప్రళయాగ్ని, విరహాగ్ని - ఈరెంటిలో రెండవదియే పటీయసనియు, అట్టి పటీయము నే ఓర్చుకొనఁజాలిన తన్ను ఇది యేమియు చేయఁజాల దనియు భావము. (ఐంద్ర జాలికాగ్ని కావున రాజునకు వేఁడి తగులలేదు. వృత్తౌచిత్యము నరయునది. ౬౩ పద్య ము వ్యాఖ్య చూ.

401. ఆర్యపుత్రుఁడు ఈలాగు పూనుకొన్నాడు- రాజే పూనుకొని యగ్నిలో చొచ్చునని వాసవదత్త యనుకొనలేదు.

402. అనుగమిస్తాను = అనుసరిస్తాను.

403. మున్నాడి = ముందుపోయి. వయస్యునితో మృతినొందుటలో తానగ్రేసరుఁడుగా నుండవలెనని వసంతకుని భావము. వసంతకుని స్వామిభక్తిపరాయణత ఇటఁ దేటపడుచున్నది.

404. రాజపుత్త్రి = రత్నావళి.

407. సంశయతులను ఎక్కించితివి = సంశయమను త్రాసు నెక్కించితివి. భరతవంశప్రతిష్ఠ సంశయము పాలు చేసితివి.

408. అందఱు అగ్నిప్రవేశము నటింతురు. అందుచే నందఱును సాగరికయున్నచోటికే చేరుదురు. ఇట్లందఱ నొకచోట చేర్చుటే యైంద్రజాలికాగ్ని ప్రయోజనము; యౌగంధరాయణుని నీతిఫలము.

412. నిగడిత. రూ. నిగళిత = సంకెళ్లుగలది.

413. మృతిచే తనదుఃఖమును అగ్ని తుదముట్టించునని సాగరిక భావము. కాని ఐంద్రజాలికాగ్ని ఇంకొక తెఱంగున ఆమెదుఃఖమును పోఁగొట్టినది.

౪౩. పద్యము. ఉద్దవడి. రూ. ఉద్దవిడి = మిక్కిలి. చనుఁబాసి = స్తనతటమునుండిజాఱి ఒల్లె = స్తనాంశుకము-పైఁట; సంకలియలు + ఎ = సంకెలలా? కాళ్లు మాటిమాటికిఁ దడఁబడుచున్నవే ఓహో, సంకెలలచేతనా? సంకలియ. రూ. సంకెల (ప్ర) శృంఖల. పాతు నిచ్చటు = ఇచ్చోటినుండి నిన్ను (పాయఁజేయుదు) తొలఁగింతును. పాయుధాతువు ప్రేరణార్థకము పాచు. తద్ధర్మాద్యర్థరూపము-పాతును.

౪౪. పద్యము. సుధావేణివోలెన్ = అమృతప్రవాహమువలె. తాపమార్చుటకు సమర్థము. అత్యుచితమగు నుపమ, అతిమాత్రకము.

౪౫. స్వాప్నిక మతిభ్రమయొ యైంద్రజాలికంబొ — ఈరెంటనే ఇట్టి యలౌకిక సామాన్య వృత్తములు సాధ్యములు.

ఐంద్రజాలికంబొ అని రాజనుట అది ఇంద్రజాలమని తెలిసికాదు. "ఇది ఇంద్రజాలమే" ఇత్యాది విదూషకవాక్యములచే జరిగిపోయిన ఇంద్రజాలముతో రాఁబోవు కథ ననుబంధింప ననువు పడెను.

445. రాజు వాస్తవముగా సాగరికాకాముఁడై ఆమెను తెచ్చినను 'నీమాట వలన నేనిదే సాగరికను దెచ్చితిని.' అని రాజు తనతో దాక్షిణ్యమునకై పల్కుటచే వాసవదత్తకు నవ్వువచ్చెను. 'సందేహమేమి నామాటవలననే తెచ్చితివి లే'-అని ఆమె సోత్ప్రాసముగాఁ బల్కెను.

451. ఏమి యితఁడు నాకు తెలుపకయే ఏమేమొ చేయును- అందుచేతనే యౌగంధరాయణుని భయము. 'పతిని బంధుచుఁ గొంకుచుండు భృత్యుండదాని [illegible]' అం 1. విష్కంభకము.

460. తన రాజపుత్త్రి వత్సరాజు రాణిగాఁ గాక 'నిగడితచరణ'గా, నొక దాసిగా, నుండుట చూచి వసుభూతి దుఃఖ మాఁపికొనలేక పోయెను.

461. రాజు ఊరకుండుటచేత, అతనియొుక్క లేకయే యౌగంధరాయణుఁడు తన్ను తెప్పించెనని, సాగరిక 'చెడితిని' అనుట. 1 దాస్యము, 2 ఖయిదు, 3 నిప్పులోఁ బడుట, 4 రాజు తన్ను తప్పించియు నూరకుండుట— ఇవెల్ల సాగరికకు దుఃఖహేతువులు.

అయ్యో! నాయనా! అయ్యో అమ్మా! — దుఃఖముచేతను నైరాశ్యముచేతను ప్రియబంధువుల తలంచుకొనుట.

467. ఉన్నతవంశమువాఁడైన— రత్నావళి మహాకులీన, రాజపుత్త్రి యగు.

469. అదిగోనే నే ననుకొంటిని— చూ. పుట 43. పంక్తి 15.

484. ఇప్పటికి యౌగంధరాయణుని 'కార్యశేషములు' పూర్తియైనవి. కావున తత్ప్రవేశము.

౭౯. పద్యము. సవతాలు (సవతి+ఆలు) మానినులకు సవతికన్న హెచ్చుశోక కారణము లేదు. ఏలన, తాను పూర్వము అప్రతిహతముగ నేలుకొనుచుండిన ప్రాణేశ్వర ప్రణయసామ్రాజ్యమున సవతి పాలు పంచుకొనుటే గాక తన ప్రాభవమును డిందఁ జేయుననుఁ గూడ. చూ. నాంది 3వ పద్యము. సవతి (ప్ర) సపత్ని. త్రపా = సిగ్గుచేత; సర్వవిధముల నావ్యవసాయము ప్రభుహితపరాయణమైనను, అందుచే దేవికిని ప్రియమే యైనను ఆమెకు ప్రియవిరహతాపము సపత్నీసంఘటనము ఇత్యాద్యప్రియములు మత్కృతములగుటచే ఆమెకు మోము చూప లజ్జించుచున్నాఁడను.

504. వసుభూతి చెప్పఁగా రాజు వినెను.

506-507. బృహస్పతిబుద్ధివిభవాన్ని పరిహసించు విదూషకుని బుద్ధికి తార్కాణ.

513. ఒండు విధమున— ఇంద్రజాలప్రయోజనము ఇదియే. యౌగంధరాయణుని నీతి ఫలించినది.

522. దేవిప్రసాదము ఏది బహుమతము గాదు-రత్నావళికై కుములుచుండియు వాసవదత్త ప్రసాదమును బహూకరించుటకై తాను రత్నావళీపాణిగ్రహణము చేసినట్లు రాజు వాసవదత్తయందు దాక్షిణ్యము ప్రకటించుచున్నాఁడు.

530. బాభ్ర— దేవీ, నీకు దేవీశబ్దము తగియున్నది — దేవి-ఇది వాసవదత్తకు సంబోధనము. తనంతతానే అన్యను తనప్రాణప్రియునకు పెండ్లిచేసిన యౌదార్యమునకై బాభ్రవ్యుఁడు ప్రశంసించెను. మఱియు రత్నావళికిఁ గూడ దేవీపదము ననుగ్రహింపుమని సూచన. 'దేవీకృతాభిషేకాయాః.' అను. ఆసూచన నందుకొనియే తోడ్తోన వాసవదత్తయు రత్నావళికి దేవీపదము ననుగ్రహించెను. దేవీపదమున్నచో సంతానమునకు రాజ్యము వచ్చును.

[illegible]. బాభ్రవ్యుఁడు తనతోడి రత్నావళిన్విలీయను సర్వపృథివిని కూర్చు యౌగంధరాయణునిపంపున [illegible]ంతయు వివ్రక్రమించెను. యౌగంధరాయణుని ప్రజ్ఞాసమంత [illegible] వతనికిఁ దెలిసియుండదుగోపుసు. ఒండె, రత్నావళిని దెచ్చుటకై తాను [illegible]నకుఁ బోయినవాఁడు కావున అక్రమము రత్నావళివివాహముచే ఫలించెనని [illegible] భావము కావచ్చును.

౧౫. పద్యము. సర్వభూవలయప్రాప్తివిధాత్రి — సర్వభూ[illegible] లాభమును [illegible]ంచునది.

౧౬. పద్యము. సకలసస్య+ఇద్ధ్ఙ్ = అన్ని పంటలచేఁ గొనియా[illegible] ; ఇల వేల్పులు = బ్రాహ్మణులు; విధివత్ + వృత్త + ఇష్టులత్ = శాస్త్రోక్తరీతిని [illegible] యజ్ఞములు ; సాధుసంగమము = మంచివారలతోడి సాంగత్యము.

సుఖ + [illegible] + వి = సుఖముచే నతిశయించినది ; [illegible] = [illegible].

[illegible] - [illegible] వజ్రలేపములు—ఖల = కొండెగాండ్ర [illegible] ; [illegible] మాట [illegible] ; వజ్రలేపములు = వజ్రమును [illegible]. "వజ్ర [illegible]గా [illegible] సిద్ధ[illegible] ; [illegible] [illegible]. [illegible]గాండ్ర [illegible] ప్ర[illegible] [illegible]. [illegible]ందలి [illegible] ఎవరికిని [illegible]గాదు. [illegible] నశిం [illegible] ప్రా[illegible]" ప్రియ. శా. క్లా. [illegible]

[illegible] రత్నావళీప్రియదర్శికల [illegible] ఒకటే. ప్రియదర్శికా భరత వాక్య[illegible] [illegible],—

ఉ. [illegible] [illegible] [illegible] [illegible] ;
భూ[illegible] [illegible] [illegible]హుల దనిమింత్రు [illegible] ;
[illegible] [illegible] [illegible] [illegible] ;
[illegible] [illegible] [illegible] [illegible] [illegible] కొండెకుంత్.

భరతవాక్యము—చూ. టీక. పుట [illegible]. [illegible] [illegible].

'[illegible] [illegible] [illegible] [illegible] ముక్తమాన్' అను [illegible] [illegible] [illegible] [illegible] ముక్త[illegible] [illegible] [illegible].

భరద్వాట వేంకటసుబ్బయ్యచేతను, వంగల్పోట్ల నారాయణశర్మచేతను రచియించిన

యీ రత్నావళీప్రభ సంపూర్ణము.

ఓం తత్సత్.
